
శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౫. { ధాతృనామసంవత్సరము. చైత్ర వైశాఖమాసములు. } సంచిక ౧.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యారావుచే బరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

విడిసంచిక రు 0-౮-0.

సం. 1936 మార్చి, ఏప్రిల్ మాసములు.


విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)



కాకినాడ:

ధాతృ నామసంవత్సరము.

సంపుటము ౨౫

1936-37.



ధాతృనామసంవత్సర విషయసూచిక.

---

౨౫ వ సంపుటము.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౧. { ధాతృనామసంవత్సరము. చైత్రవైశాఖమాసములు. } సంచిక ౧.

స్వవిషయము.

ఆంధ్రసాహిత్యపరిషత్తును స్థాపించి యిరువదియైదేండ్లయినది. పరిషత్పత్త్రిక మొదలిడి యిరువదినాల్గేండ్లు గడచి యిరువదియైదవయేఁడు జరుగుచున్నది. మొత్తమున రెండిటికిని రజతోత్సవసమయ మనియే చెప్పవచ్చును. పరిషత్తున కింతదనుక మహారాజులు నుదారులు నగువారిచేతనే పోషణము జరుగుచున్నది. కాని భాషాభిమానులు, భాషావేత్తలు, విద్యాధికులు చేయు సాయము చాలఁ దక్కువ. పరిషత్తున కేమి మహారాజులెల్లరుఁ దోడ్పడుచున్నా రని తక్కినవారు కొందఱు తలంచుచున్నారు. సత్యమేకాని వారుచేసిన సాయము పరిషత్కార్యము లన్నియు నిర్విఘ్నముగా జరగుటకుఁ జాలదు. చెఱకు తీపి యని వేళ్ళతో నమలఁ జూడరు. ఇచ్చిన మహోదారు లిచ్చిరి. ఇచ్చిరికావుననే యీరజతోత్సవము లోకము చూడఁ దటస్థించినది. ఇఁకమీఁదఁ బరిషత్తునకు దేశాభిమానులు, భాషాభిమానులు నగు ధనికులు విద్యాధికులుఁ దోడ్పడిన మఱికొంతకాలము నిర్విఘ్నముగా జరుగఁగలదు. తమతమ మిత్రులం బ్రోత్సహించి పూర్వపాఠకులును గ్రొత్తపాఠకులం జేర్చి విద్యాభిమానులును దోడ్పడఁ గోరుచున్నారము.

దేశమునకుఁ గావలసినది మొదట విద్య, దానితోడ్పాటులేదు, మఱి దేని కెవ్వ రెన్ని చేసినఁ బ్రయోజనమేమి? మూలమునకుఁ దోహదము చేయనిదే శాఖలలో నంటుగట్టఁదలఁచిన నతుకొనక వెఱ్ఱితలలు

వేయును. శుష్కవాదములను విని మెచ్చువారే కాని నిక్కముగఁ బని చేయుచున్నవారి నాదరించువారు తక్కువ.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు ప్రథమసంపుటము ముద్రణము పూర్తియైనది. వేయిపుటలలో నచ్చులుముగిసినవి. త్వరలోనె తక్కిన సంపుటములు వెలువడును. ఇప్పుడీప్రథమసంపుటము, వెల రు. 5-0-0. పోస్టువ్యయములు కొనువారే భరింపవలయును.

ఈవత్సరమున రఘునాథరాయల రామాయణమును*, చిత్రకవి పెద్దనార్యుని లక్షణసారసంగ్రహమును బ్రకటింపఁదలఁచితిమి. ఆంధ్రభాషావాతావరణమున విప్లవసూచకములు గన్పడుచున్నవి. కర్ణాటకేరళాదివాఙ్మయముల యాధునికస్థితిని గూర్చి పండితాభిప్రాయములఁ బ్రకటించితిమి. వారినిశ్చితాభిప్రాయములే యాంధ్రలోకమునకు మార్గదర్శకము లగుఁగాక. ప్రథమమునుండియు నీపరిషత్తు భాషవిషయమై తన యుద్దేశమును స్పష్టముగఁ దెలుపుచునేయున్నది. ప్రాచీనులవలె సుసంస్కృతభాషాపాండిత్యము నాధునికులు తమతమ రచనములఁ గన్పఱుప నక్కఱలేదు. సులభశైలిని సలక్షణముగ వ్రాయవచ్చును. భాష నియమరహితము గా దనియే మామతము. ఆంధ్రభాషాభ్యుదయమే పరిషత్తునకు ముఖ్యకర్తవ్యము. ఆసదుద్దేశముతోడనే యింతవఱకు భాషాసేవ యొనర్చినది. ఇంకను జేయఁగలదు.

చిన్నిపూలు.

—: నిడుదవోలు వేంకటరావుగారు బి. ఎ. కాకినాడ. :—

క. శ్రీవాగ్దేవీత్రయమూ, పావిర్భావములఁ ద్రిజగదాధారం బౌ
శ్రీవిద్యాశక్తికి నై, శ్రీవాగ్దేవినిఁ దలంతుఁ జిత్తములోనన్. ౧

గీ. తమ్మినెఱిచూలి నెమ్మోముఁదమ్మితోఁట
నాడుకొనునట్టి మేటి రాయంచకోదమ
సర్వశుక్ల, సరస్వతి, సర్వకాల
మధివసించుత మామానసాంతరముల. ౨

---

* దీనికి సంపూర్ణప్రతి [illegible] మాకు [illegible] పంపఁగోరెదము.

గీ. త్రిభువనోపాస్యయై బుధోద్గీత యగుచు
నమృత మాత్మకళామయియైన వాణి
నక్షరగ్రంథరూపాప్తి నలరఁజేయు
ప్రాక్కవుల కెల్ల మన్నమోవాక మిదియ. ౩

గీ. ప్రకృతివికృతుల భేదంబు వర్ణసంజ్ఞ
నాగమక్రియ ద్రుతగతి నతకరించి
కళకుఁ గళయైన దానినిఁ గాంచుఁ డంచుఁ
దెలుపు నిన్నొల్చువారలపలుకు వాణి ! ౪

గీ. గురువులనుబొందు సర్వలఘుత్వసరణి
యతులనుం గల్గు పెక్కుసంగతు లటంచుఁ
దుదవివర్ణంబుఁ జెందక మొదలఁ దుదల
వర్ణసంబంధమునఁ గీర్తివఱలుసుకవి ! ౫

క. మొలఁబాడలతోలుమేనం,బొలుపగుజవరాలు, కేల ముమ్మొనవాలుం
దలపై వెన్నెలజాలును, మలద్రోలును వెల్లడాలమరు నీకుశివా! ౬

క. కడలకడ,తలఁపుకొన,ప్రా,నుడువులతుది, మెఱుకచివరనుంగలనిన్నుఁ
ముడిసడలునెడఁదచూపుల, గడిఁగనుజడదారులేని గనలేరు శివా ! ౭

క. మను, నీరు, నిప్పు, వలి, విను,
వినురతనము, నెలయు, గేస్తు పేరులు గా నీ
యెనిమిదిరూపుల నెల్లర
మనఁ జూచెదునీకు నివియె మన్ననలు శివా ! ౮

క. కలిమియు లేమియు నొకటిగఁ
దలఁచుచుఁ బెన్గొలల రోసి, తాలిమికొలుకుల్
దలఁగిన వారల నెఱుకలు
నెలవులుగా నుండుదీవు నెఱిదోఁప శివా ! ౯

క. ఇక్కన్నుగలుగుదొరలకు,నెక్కటియై,మెఱుకగలుగునెల్లరకును దాఁ
జక్కటియై, యలరారెడు,ముక్కంటీ! నీకుఁ జిన్నిపూ లివిగొనుమా!

ఆంధ్రభాషయందలి ద్రుతస్వరూపములు.

ఈవిషయమునుగూర్చి ఎర్నాకులము కాలేజియందు ప్రధానాంగ్లోపన్యాసకు లగు యల్. వి. రామస్వామి అయ్యరుగారిచే బెంగుళూరు మిథిక్ పత్రికయం[1]దొకవిపులమగువ్యాసము ప్రకటింపఁబడినయది. వీరు భాషాశాస్త్రపరిశోధకులు- ద్రావిడభాషాచరితమునకు సంబంధించిన పెక్కు వ్యాసములను వ్రాసి యాంగ్లభాషాపత్రికలయందు ప్రచురించుచున్నారు. అవి ద్రావిడభాషలలోనికిఁ బరివర్తింపఁబడినచో నాయావిషయములఁ బండితులు చర్చించుట కనుకూలముగ నుండియుండును. ఆంధ్రమునఁ గలద్రుత మిటీవల వచ్చినది కాదు. ప్రాచీనభాషలయందలి ప్రత్యయములు కొన్ని మాఱి మనభాషయందు ద్రుతస్వరూపమును గాంచినవి. వైయాకరణులు "ద్రుతాఖ్యో నః" అనుసూత్రముచే ద్రుతమును నిర్ణయించి "లుక్సంశ్లేషానాచి" యిత్యాదిసూత్రములచే సంధిసమాసాదుల నదిపొందు మార్పులను విధించియున్నారు. పాశ్చాత్యులీద్రుతస్వరూపమును సరిగ గ్రహించి యుండలేదు. కాల్డ్వెలు తనద్రావిడభాషావ్యాకరణమున దీనినిగూర్చి విమర్శించుచు (పు. 175. తృతీయముద్రణము) నది యచ్చులకలయికను నిరోధించుటకై గైకొనఁబడినదని యూహించిరి (Hiatus-filler). కాని యాయూహ పొరపాటని రామస్వామి అయ్యరుగారు, రామకృష్ణయ్యగారు మొదలగు భాషాశాస్త్రపరిశోధకులు వ్రాయుచున్నారు. ద్రుతమును గూర్చి రామస్వామి అయ్యరుగారు సిద్ధాంతీకరించిన విషయము లివి:—

(1) గ్రాంథికాంధ్రమునఁ గన్పడు ద్రుతసహితప్రత్యయములకు సాజాత్యప్రత్యయము లితరద్రావిడభాషలలోఁ గలవు. తెనుఁగుభాషలోని (1) భూతార్థక ప్రథమపురుషైకవచన మగు- ఎన్; (2) తద్ధర్మాద్యర్థక ప్రథమపురుషైకవచనమునఁ గల- ఎడున్- ఎడిన్; (3) ఆశీరాద్యర్థక మగు- ఎడున్ (4) ఆనంతర్యార్థక మగు- డున్ ప్రత్యయములఁ బోలినవి తమిళకన్నడముల లేవు.

1. Vol' XXIII-Parts 2 & 3, Vol. XXIV-Parts 1 & 2).

(2) ద్రుతనకార మొక్కొకచోట నాంధ్రభాషయొక్క వ్యక్తిత్వ మును (individuality) నిరూపించుచున్నను జాలవఱకు దమిళ కన్నడప్రత్యయముల మార్పుగాఁ గన్పడుచున్నది. కొన్నిస్థలముల సము చ్చయనకార మితరప్రత్యయములఁ జేరి సముచ్చయార్థమును వదలినది. (ఉదా:- కొఱకున్, శత్రర్థక చున్ ప్రత్యయము.)

(3) ద్రుతనకారము ప్రథమమున హలంతరూపమై(న్)యిటీవల నజంతమయినది.

(4) ద్రుతసంధినియమములు ద్రావిడభాష లన్నిటిలోవలెఁ గన్పడు భాషాశాస్త్రనియమముల (philological principles) ననుసరిం చియే యున్నవి.

(5) గ్రాంథికాంధ్రమున ద్రుతస్వభావము స్పష్టముగఁ గన్పడు చున్నది. కాని వ్యావహారికమునఁ జాలభాగము విడువఁబడినది. కొన్ని తావుల గ్రాంథికద్రుతస్వరూప మింకను స్మరణకు వచ్చుచున్నది. (ఉదా: రానక్కఱలేదు. ఆరంభించినాఁడు, రాఁగానే, చెయ్యనేల......).

ఈవ్యాసమునఁ దమిళ కర్ణాట భాషల నేయేప్రత్యయము లాంధ్ర మున ద్రుతము వచ్చుతావులఁ గన్పడుచున్నవో, విపులముగఁ జర్చింపఁ బడినది. తమిళమళయాళకన్నడముల ల, న, ర, య, ళ, ణ, లు హలం తములుగ నుపయోగింపఁబడును. కాని ద్రుతనకారమే యాంధ్రమున హలంత మననగును. విశేషవిధిచేఁ గొన్నిస్థలముల ర ల లు హలంతము లుగఁ బ్రయోగములు గలవు. (వనమాల్, వారల్...) కాని వ్యాసకర్త లీక్రిందివిషయములఁ గమనింపవలసియున్నది.

(1) ఊరన్- కాలన్- కంటన్... (పు. 5) యివి ఔపవిభక్తిక క్రియలు గావు. ఔపవిభక్తికప్రత్యయసహిత నామవాచకము లనఁ దగును.

(2) తృతీయార్థమున మెయన్, మయన్, మెయ్యన్ కుఁ బదులు (పు. 2, 10)- మైన్, మెయిన్ అనిమాత్రమే యుండవలయును.

(3) అనియెను మొదలగువానిలోని ఇ ప్రత్యయము భూతార్థ ద్యోతక మగు ప్రత్యయమా యని వీరు సందేహించిరి. (పు. 12). అని, కొట్టి, చంపి మున్నగు క్త్వార్థకములయందలి యికారము భూతార్థమునే సూచించుచున్నది. అట్టి ఇకార మితరద్రావిడభాషలందును గలదు. (Caldwell, P. 502, 503, 505). కాని యది ప్రథమమున నొకవేళ సముచ్చయమై ధాతువును, భూతార్థప్రత్యయమును గలుపుటకై ప్రయోగింపఁబడి యుండవచ్చు నని కాల్డ్వెలుగా రూహించుచున్నారు.

(4) షష్ఠీప్రత్యయ మగు 'లో' తమిళమున 'ఉళ్లమ్' నుండి వచ్చినదని కలదు. (పు. 10). కన్నడ (ఒళ్) తమిళ (ఉళ్) ప్రత్యయముల వర్ణవ్యత్యయముల (metathesis) చే నిది వచ్చియుండునా ?

(5) వ్యాసాదిని ద్రుతము లోపించు తావులు పేర్కొనఁబడినవి. సమాసమునందును, అవసానమునందును ద్రుతమునకు లోపము గలుగునని కూడ నెఱుంగునది. (ఉదా: వాడువచ్చెన్- వాడువచ్చె- ఎల్లయర్థములు ... ...).

ఒక్కొకచోట ద్రుతముపై నకారము కూడఁ గనఁబడుచున్నది. (ఉదా. అదియునున్గాక).

ద్రుతము కొన్ని చోటులఁ బూర్ణానుస్వారముగను, మఱి కొన్ని స్థలముల నర్ధానుస్వారముగను మాఱుచున్నయది. ఒకచో సంశ్లేషము, గజడదబాదేశమును గలుగుచున్నది. తమిళాదిభాషల ఉమ్ మున్నగు ప్రత్యయములు పరంబగుచోటుల నాంధ్రమున ద్రుతము వచ్చుచున్నది. అర్ధానుస్వారమనునది ప్రథమమున వర్గానునాసికాక్షరమై యుండు ననియు సరళాదేశము తమిళకన్నడభాషలయందుఁ గూడ నచ్చటచ్చటఁ గల దనియు, నాంధ్రమున ద్రుతముమీఁది పరుషము లెప్పుడును సరళము లగుచున్నవనియు వీరు వ్రాసియున్నారు. ఇంకను బెక్కువిషయములు వివరింపఁబడినవి. భాషాశాస్త్రసామ్యము నెఱుంగఁగోరు ప్రతియాంధ్రుఁడు నువీరివ్యాసములఁ జదివి యందలిసారమును గ్రహింపవలసియున్నది.

గ్రంథస్వీకారము.

౧. శ్రీరామబాల్యము—ఐదంకముల స్వతంత్రనాటకము. ఒంగోలు నివాసులు శ్రీమాన్ ఆదూరి వెంకటరంగస్వామి అయ్యంగారురచించినది. గుంటూరు పి. వి. రమణయ్య అండు సన్ వారిచేఁ బ్రకటింపఁబడినది. కథ, దశరథుఁడు వేఁటవోయి మునిబాలకుని వధించుట మొదలు శ్రీరామవివాహానంతరము పరశురామభంగమువఱకుఁ గల రామబాల్యచరిత్రతో నిండినది. కథాకల్పనము నుచితముగ నున్నది. భాషనిర్దుష్టము. అల్లికజటిలమైనది, యింపైనది. మచ్చుపద్యములు—

చ. చిఱుతలు తల్లిచాటుల వసించెడికూనలు, కేళి కెన్నఁడో
శరముల దాల్తు రాక్షసులజాడ లెఱుఁగరు రాత్రులెల్ల ని
ద్దురగొనువారు రాత్రిచరదోర్బలముల్ సహియింతు రొక్కొ మీ
రరసి యనుజ్ఞనిచ్చిన రయంబునఁ గాచెద నేన యాగముల్. 3 అ.

శరములఁదాల్తు అనుటకంటె శరములఁగొందు రనుట తగునేమో యనుకొందుము.

చ. జడికిని నెండ కోర్చి హిమశైలమునందున వాయుభోక్తనై
కడిఁదితపంబున న్గనకగర్భునిచే వరమంది వేల్పులన్
గడగడలాడఁ జేసి కరకంఠమహానగ మెత్తినట్టి నా
పిడికిటిఁవ్రేటుచే శిరముఁ బిండియొనర్చెదఁ గాచుకొమ్మికన్. ४ అ.

దీనివెల రు 0-12-0. కావలసినవారు కవిగారికి శ్రీరామానుజభవనము, కోర్టువీథి. ఒంగోలు-గాని, పి. వి. రమణయ్య అండ్ సన్-వారికి గుంటూరు గాని వ్రాయఁదగును.

౨. బ్రహ్మోత్తరఖండము—(వచనకావ్యము) శ్రీశైవగ్రంథమండలి ద్వితీయగ్రంథము. రాజమహేంద్రవరములో వెలువడినది. వి. విశ్వనాథముగారు కర్త. శ్రీ కాళహస్తి తమ్మయ్యదేవరగారు శ్రీశైవగ్రంథమండలిపక్షమునఁ బ్రకాశకులు. పూర్వకవి యగు శ్రీ ధరమల్లె వేం

కటరామకవికృతపద్యకావ్యము ను బట్టి రచింపఁబడినవచనము. "ఎల్లరు సులభముగఁ జదువుకొని గ్రహింపఁదగిన పురాణములు ప్రబంధములు నిక్కాలమున నెల్లరకును దుర్గ్రాహ్యంబు లై నామమాత్రావశిష్టంబు లై యుండెను. మతజ్ఞానవైరాగ్యోపదేశములు పురాణమూలమునఁ బ్రబోధింపవలయునను పురాణపురుషోద్దేశములు కాలవైపరీత్యంబున నివ్విధముగఁ బరిణమించె"నను విచారమునఁ బురాణాదు లర్థముచేసికొనఁజాలని వారికై యీవచనము రచియింపఁబడినయది. ఉద్దేశము చక్కనిది. భాషయెంతయు సలక్షణముగ నున్నది. రచన చక్కగనున్నది. సంస్కృతాంధ్రపదసమత్వమున నాతికఠినరీతి నలరారుచున్నది. శైవులేకాదు, భాషాభిమానులెల్లరు నాదరించి చదువవలసినగ్రంథము. వెల రు. 1. నైజాంరాష్ట్రాంధ్రుల సౌకర్యమునకై సికింద్రాబాదు బుక్కుడిపోలో కొండ శంకరయ్యగారియొద్ద నీపుస్తకము లుంపఁబడినవి. తక్కినవారికి రాజమహేంద్రవరములో దొరకును.

3. శ్రీ విద్యార్థికల్పతరువు—రాజమహేంద్రవరము ఔ౯మిడిల్ స్కూలు తెనుఁగుపండితులగు బ్ర. మునునూరి వేంకటశాస్త్రిగారుకూర్చిన నిఘంటువు. వెల రు 1-8-0. ఇందు సాంకేతికపదములు, నానార్థములు, పర్యాయపదములు, వ్యుత్పత్త్యర్థములు, జంటపదములు, ప్రకృతివికృతులును దెలుపఁబడినయవి. ఇది ప్రవేశపరీక్షావిద్యార్థులకే కా దితరులకు నత్యంతోపకారముం జేయఁగలదు. వ్యాకరణసంగ్రహము, ఛందః పరిచ్ఛేదము, ఉపమేయోపమానము, శకటరేఫవిభాగము మున్నగు ననేకముఖ్యవిషయములు విద్యార్థికిఁ గరతలామలకముగఁ దెలియును. ఇందు సాధారణముగా నే విషయము కావలసి వచ్చినను దెలిసికొనుటకు సాధనము లున్నయవి. వేంకటశాస్త్రిగారు శ్రమపడి లోకమునకుఁ జేసిన యుపకారమునకుఁ బ్రత్యుపకార మాంధ్రులు చేయవలసినది, యేతత్కల్పతరువును వారికిఁ గల్పతరువునుగాఁ జేయుటయే. అత్యల్పకాలములో నీరిట్టి యుపయోగగ్రంథమును సమకూర్చుట కష్టమే గాని విద్యార్థుల కష్టమును తగ్గించినారు గావున వారిని బ్రశంసింపఁ దగును. ఇది కవిగారి యొద్దనే దొరకును.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

ఆంధ్ర సాహిత్యపరిషత్సభ.

శ్రీ పిఠాపురము మహారాజావారగు శ్రీ రావు వేంకట కుమార మహీపతి సూర్యరావు బహదరువారి ధనసహాయమున, ఆంధ్రసాహిత్య పరిషత్తువారు రచియింపించి ప్రకటించిన శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు ప్రథమసంపుటమును శ్రీ మహారాజావారికి సమర్పించుటకై ది 5 ఏప్రిల్ 1936 సంవత్సరము ఆదివారము సాయంకాలము 4 గంటలకు, చెన్నపట్టణము, మైలాపూరులో రానెడీ భవనమున సభ కావింపఁబడినది. అడ్వొకేటు జనరల్ సర్. అల్లాడి కృష్ణస్వామయ్యగారు సభ కగ్రాసనాధిపత్యమును వహించిరి.

శ్రీ పిఠాపురము మహారాజావారు, శ్రీయువ మహారాజావారు, సర్. యస్. రాధాకృష్ణగారు, సర్. వేపా రామేశముగారు, ముత్తయ్యమొదలియార్ సి. ఐ. ఇ. గారు, టి. ఆర్. వెంకట రామశాస్త్రియార్ సి. ఐ. ఇ. గారు, డాక్టర్ యస్. కృష్ణస్వామయ్యగారు, గంటి లక్ష్మన్న గారు, పప్పు సోమసుందరముగారు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, వింజమూరి గోవిందరాజాచార్యులుగారు, బండి శ్రీహరిరావు నాయుఁడుగారు, మంత్రిప్రెగడ నరసింహారావు పంతులుగారు, చావలి నాగేశ్వరరావుగారు, చల్లా జగన్నాథముగారు, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, కస్తూరి శేషగిరిరావుగారు, నేత్రకంటి శ్రీనివాస కోనేటిరావు పంతులుగారు, దాసు త్రివిక్రమరావుగారు, జి. వి. శ్రీనివాస రావుగారు, అల్లాడి సుబ్రహ్మణ్యముగారు, కాశీ కృష్ణాచార్యులుగారు, పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు, కోరాడ రామకృష్ణయ్యగారు, డాక్టరు యన్. వేంకటరమణగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, గన్నవరము సుబ్బరామయ్యగారు, గరిమెళ్ళ సత్యగోదావరి శర్మగారు, ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, డాక్టరు పి. వి. సుబ్బారావుగారు, ఎనమండ్ర సూర్యనారాయణగారు, దువ్వూరి రామి

రెడ్డిగారు, శిరోభూషణము వేంకటరంగాచార్యులుగారు, యం. రామానుజరావు నాయఁడుగారు, బులుసు వెంకటరమణయ్యగారు, విద్వాన్ ఆర్ముగంపిళ్లెగారు, యం. యస్. రామచంద్రరావుగారు, యం. కృష్ణారావుగారు, త్రిపాసూరి వేంకటరావుగారు, ఉప్పులూరి కాళిదాసుగారు, మండలీక వేంకటరత్నము పంతులుగారు, పెనుమెత్స సత్యనారాయణ రాజుగారు, సాధు వరదరాజుపంతులుగారు, సమర్థి రామానుజంసెట్టిగారు, సి. హెచ్. రాఘవరావుగారు మున్నగు ననేకులు న్యాయవాదులు సంపన్నగృహస్థులు, నధికారులు, భాషాభిమానులును, విద్వాన్ కంచనపల్లి కనకమ్మగారు, విద్యాసుందరి బెంగుళూరి నాగరత్నముగారు మొదలగు విదుషీమణులు, సభ నలంకరించిరి.

తొలుత కాశీ కృష్ణాచార్యులుగారు, ఓలేటి వేంకటరామశాస్త్రులుగారును దైవప్రార్థనము గావించిరి. పిదప సభకు రాఁజాలమైతిమని కట్టమంచి రామలింగారెడ్డిగారు, పెద్దాడ రామస్వామిగారు, వడ్డాది సుబ్బరాయఁడుగారు, జనమంచి శేషాద్రిశర్మగారు, దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు పంపిన లేఖలు చదువఁబడినవి. వడ్డాది సుబ్బారాయఁడుగారును, దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారును బంపిన పద్యములు చదువఁబడినవి.

అంతట శ్రీజయంతి రామయ్యపంతులుగారు తమకృషిని గూర్చియి ట్లుపన్యసించిరి.

— శ్రీజయంతి రామయ్యపంతులుగారి యుపన్యాసము. —

"అధ్యక్షమహాశయా! మహారాజ! సభ్యులారా!

తెలుఁగుభాషను, వాఙ్మయమును అభివృద్ధి నొందించుటయు, ఆవిషయమునఁ బరిశ్రమచేయువారలకుఁ బ్రోత్సాహ మొసంగుటయు" ప్రయోజనములుగా నాంధ్రసాహిత్యపరిషత్తీ చెన్నపురియందు ఆ 1911 వ సంవత్సరమందుఁ బ్రతిష్ఠింపఁబడినది. ఏ తత్పరిషత్ప్రయోజనముల నెఱవేర్పు మార్గములలో "తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వంకషమగు నిఘంటు వొకటి రచించి ప్రకటించుట" ప్రథమమార్గముగా నిరూపింపఁబడినది.

ఇట్లు నిరూపింపఁబడిన వెనువెంటనే శ్రీ పీఠికాపురవరాధీశ్వరులగు మహారాజా శ్రీరావు వేంకట కుమారమహీపతి సూర్యారావు బహద్దరుగారు మాతృభాషాభిమానమును బురస్కరించుకొని నిఘంటునిర్మాణమునకుఁ గావలసిన ధన మంతయుఁ దామె యిచ్చెద మని ప్రతిజ్ఞ చేసి యాప్రకారము నడపుచున్నారు. శ్రీవారి యౌదార్య మనన్యాదృశ మని వేఱ చెప్పనక్కఱలేదు గదా! ఇది జరిగిన యచిరకాలముననే మదరాసు దొరతనమువారు తెలుఁగు నిఘంటువునకై రు 20,000 లు వ్యయపెట్టుదుమని తమ Budget లోఁ బ్రకటించిరి. అది తెలిసి మహారాజావారు నాతో "నిఘంటువునకుఁ గావలసిన ధన మంతయు నేనే యిచ్చెద నని చెప్పియుంటిని గదా! వేఱొకరిసొమ్ము దానిలోఁ గలియ నేల? ఆసొమ్ము వచ్చినయెడల మఱియొక కార్యముక్రింద వినియోగ పఱుపరాదా?" అని సెలవిచ్చిరి. దొరతనమువారేకారణముచేత ధన మీయఁదలఁచిరో తెలియదనియు, పరిషత్తువారడుగలేదనియు, ఆసొమ్ము నిఘంటువునకై వినియోగింపఁబడ దనియు నేను బదులు చెప్పితిని. పిదపఁ గొలఁదిదినములకే యూరోపు మహాసంగ్రామ మారంభమయ్యెను. దొరతనమువారాధనము నిచ్చెద మని చెప్పలేదు. మే మడుగనులేదు. నిఘంటువు నిర్మాణవిషయమై మహారాజావారికిఁగల యభినివేశమును సూచించుటకై యీచిన్న విషయము నుదాహరించినాఁడను.

ఆటుపిమ్మట నిఘంటువును రచియింపవలసిన పద్ధతిని గూర్చి నేనొక వ్యాసమును గూర్చి యది తెలుఁగునను ఇంగ్లీషునను బ్రకటింపఁగాఁ బలువురు పండితులు తమ యభిప్రాయముల నంపిరి. ఆంగ్లేయ భాషా నిఘంటువులను, అందులోను ముఖ్యముగా Oxford Dictionary of English language అను నుత్తమ నిఘంటువును, ఆదర్శముగా నుంచుకొని నే నావ్యాసమును గూర్చినాఁడను. పలువురు పండితులు మొత్తముమీఁద నామార్గము నామోదించిరి.

మఱికొంతకాలమునకు నీ చెన్నపురమందే యాంధ్రసాహిత్యపరిషత్కార్యస్థానమందు నిఘంటునిర్మాణకార్య మారంభమైనది. దానికి, కళాప్రపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రులుగారు సంపాదకులుగా నియమింపఁ

బడిరి. సంస్కృతశబ్దముల నుద్ధరించి వ్రాయుటకు శ్రీమాన్ తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు నియమితులైరి. ఓ. సి. దొరసామయ్యగారు సంపాదకులకు సహాయులుగా నేర్పాటయిరి.

ఈరీతిని గొంతకాలము పని జరిగిన పిమ్మట, అనఁగా 1917 వ సంవత్సరము సెప్టెంబరు నెలలో నిఘంటుకార్యము తృప్తికరముగా జరుగుచుండ నట్లు తమకుఁ దెలిసిన దనియు నిఁకముందు దాపని పిఠాపురములోఁ గాని కాకినాడలోఁ గాని కార్యస్థాన ముంచి తాము చేయించెదమనియు, నందులకుఁ బరిషత్తువా రంగీకరింపవలయు ననియును శ్రీ మహారాజావారు జాబు వ్రాసిరి. పరిషత్తువా రందుల కంగీకరించిరి. నిఘంటు కార్యస్థానము పిఠాపురములో 1918 వ సంవత్సరములో-అనఁగా, కాళయుక్తి సంవత్సరారంభమునఁ బ్రతిష్ఠింపఁబడినది. తేవప్పెరుమాళ్లయ్యగారు పిఠాపురము వచ్చిరి కాని వేదము వేంకటరాయశాస్త్రిలుగారు వచ్చుట కంగీకరింపలేదు. వేఱొక సంపాదకుని నియమింపవలసి యుండెను. నే నంతకుఁ బూర్వము కొలఁదికాలమునందె రాజకీయోద్యోగమునుండి విరమించి యుండుటచేతఁ గాఁబోలు నిఘంటుసంపాదకత్వము వహించి కార్యనిర్వహణము చేయవలయునని మహారాజావారు నా కొకజాబు వ్రాసిరి. ఇట్టి జాబువచ్చునని నేనెన్నఁడునుదలఁచియుండలేదు. తలవని తలంపుగాఁ బైబడనున్న యీ కార్యభారము భరింపఁజాలనను భీతి పొడమినది. ఈభారము ను దప్పించుకొనుటకు వేఱొక సంపాదకుని శ్రీవారికిఁ గనఁబఱచుట తప్ప నుపాయాంతరము కనఁబడలేదు. కార్యము నిర్వహించుటకు సమర్థులైన వారును, పిఠాపురములో నివాసముగా నుండుట కిష్టపడువారును నాకెవ్వరు నప్పుడు స్ఫురింపలేదు. ఉపాయాంతరమును సూచింపకయే నేను దప్పించుకొన్నచోఁ గార్యభంగమగు నని తోఁచినది. ఇంతధన మిచ్చి పుచ్చుకొమ్మనెడు దాత యుండఁగా దానిని బ్రతిగ్రహింపక పోవుట "సిరి రా మోఁకా లొడ్డినభంగి" నుండు నని భీతికలిగినది. ఇప్పుడే పూనుకొననిచో నిఁకముందీపని సాధ్యమగునో కాదో! కావున సర్వవిధములఁ గార్యారంభము చేయుటయే కార్యముగాఁ గనఁబడినది. నాశక్తి సామర్థ్యములు తలంచుకొన్నప్పుడు "నృహరీ నాధము లేల లేరె ఖలతరుల్ నీలీల

కుంబాత్రములే' అను విష్ణుచిత్తునివాక్యము స్ఫురించి సంకోచించు చుండఁగా నా విష్ణుచిత్తునకే మహావిష్ణువు ప్రసాదించిన—

"నీ యిచ్చయె మిన్నక పో
వోయి మునిప్రవర నిన్ను నొప్పింతును భూ
నాయకుసభ నిందులకై
నీయత్నము వలవ దవల నే నున్నాఁడన్".

అను ప్రత్యుత్తరము కూడ మదికిఁ దట్టి కొంతధైర్యము గలుగఁ జేసినది. ఆంధ్రభారతియే మహారాజావారిముఖమున న న్నీకార్యమునకుఁ బురికొల్పుచున్నదనియు నాభారతియే నన్ను నిమిత్తమాత్రముగా నుంచుకొని కార్యము నిర్వహించుకొను ననియుఁ, బండిత సహాయమునఁ గార్యము సాధ్యము కాకపోవ దనియు, దృఢసంకల్ప మున్నచోఁ గ్రియాసిద్ధి తప్పక తనంతటఁ దానే వచ్చునను నార్యోక్తి సత్యము కాకపో దనియు నమ్మి యాంధ్రభారతీసేవయే పరమ ధనముగా గ్రహించి తమసెలవు ప్రకారము చేసెదనని మహారాజావారికిఁ బ్రత్యుత్తరము వ్రాసినాఁడను.

పనిలోఁబ్రవేశించి చెన్నపట్టణములోఁ బనియెంతవఱకు జరిగినదో చూత మని యక్కడనుండి వచ్చిన కాగితములు పరిశీలింపఁగా సంస్కృతపదములవిషయమై జరిగిన పనితప్పఁ దక్కిన పని యంతయు మొదటినుండియుఁ జేయవలసినట్లుగఁ గనఁబడినది. ప్రమాణములుగా గ్రహించిన గ్రంథము లన్నియుఁ బండితులకుఁ బంచిపెట్టి యందుఁ గల తత్సమేతరశబ్దముల నొక్కొక్కటి నొక్కొక్క కాగితపుముక్కమీఁద వ్రాయించి యాముక్కమీఁదనే యాపదమున కాసందర్భమునఁ గలయర్థమును సంగ్రహముగాఁ బ్రమాణవాక్యములను వ్రాయించితిమి. ఇట్లు వ్రాయుట యైనపిదప నొక్కొక్కపదమునకు సంబంధించిన కాకితపుముక్కలన్నియు నొక్కొక్కగుదిగాఁ గూర్చి పిదప నాగుదు లన్నియు నక్షరక్రమముగా నేర్పాటుచేసి యనంతర మాయర్థాదులను బరిశీలించి సిద్ధాంతీకరించుట యైనది. ఈవిధాన మంతయు నిఘంటు పీఠికలో వివరింపఁ బడినది. పై నుదాహరించిన పని యంతయుఁ దత్సమేతరపదములవిషయమైనదే.

తత్సమశబ్దముల విధానము వేఱు. ఆప్తే (Apte) సంస్కృతాంగ్లేయ నిఘంటువులోని పదజాల మధికముగా నున్నట్లు తోఁచి యా పదములను, వానికి నిఘంటువునందుఁ జూపఁబడినయర్థములకుఁ దెనుఁగును వ్రాసినఁ జాలునని తొలుత నెంచితిమి. కాని, కొన్ని దినములు పనిజరిగిన పిదప "ఆప్తే"లోని యర్థములు కొన్ని సరిగా లేనట్లు కనఁబడినది. అంతటి నుండి యితర సంస్కృతనిఘంటువులను బట్టియు నావశ్యక మయినప్పుడు కావ్యాది మూలగ్రంథములను బట్టియుఁ గూడ నర్థముల సిద్ధాంతపఱుప వలసివచ్చినది. ఈవిషయముగూడ నిఘంటు పీఠికలో వివరింపఁబడినది.

ఈ ప్రకారము పాటుపడి యజాదిపదజాలము గల 1000 పుటల ప్రథమ సంపుటమును నేటికిఁ బ్రకటింపఁ గంటిమి. మిగిలిన సంపుటముల నచిరకాలమందే ప్రకటించు యత్నములు జరుగుచున్నవి. ప్రతి సంపుటమునకుఁ నీమొదటి సంపుటమునకుఁ బట్టినంత కాలము పట్టు ననుకొన నక్కఱలేదు. వానికిఁ గావలసిన శబ్దాది సాధన సామగ్రి సిద్ధముగ నుండుటచేత నింతకాల మావశ్యకము కాదు. సంస్కృతపదవిమర్శనము చాల వఱకు ముగిసినది. ముఖ్యముగా నచ్చతెనుఁగుపదముల విమర్శనమే ముందుఁగావలసియున్నది.

ఇంతవఱకుఁ బూర్తియైనగ్రంథము ప్రకటించుచున్నారము. అంది లి గుణదోషముల విచారము సహృదయ విద్వదధీనము.

"ప్రకటిత మగుదాఁకన కృతి కర్తధనము
పిదప నద్ది సారవిదులధనము
కన్నె యైనకాంత కన్నవారల సొమ్ము
పెండ్లియైనపిదపఁ బ్రియుని సొమ్ము."

తదజ్ఞులు సమబుద్ధితోఁ జేయు నిర్ణయము శిరసావహింపఁ దగిన దే యగునుగదా!

అర్థములు, వివరణములు మొదలగునవి తెనుఁగులో నుండవలయునా లేక యాంగ్లేయభాషలో నుండవలయునా యను విషయమును విమర్శించి తెనుఁగులోనే యుండవలయు నని పరిషత్తువారు నిర్ణయించి రి. ఈవిషయము ఆంగ్లభాషలో నున్నచో ప్రపంచభాషలకుఁ గల పరస్ప

ర సంబంధమును నిర్ణయింప యత్నించుచున్నట్టియు, నాంధ్ర భాషాప్రవేశ మంతగా లేనట్టియు విద్వాంసుల కుపయోగముగా నుండవచ్చును, గాని, యాంగ్ల భాషాపరిచయము లేని తెలుఁగువారల కెంతమాత్రమునుపయోగింపదు. ఆంధ్రులు రచించు నాంధ్ర భాషానిఘంటు వాంధ్రులకుఁ బనికిరాకున్న-నో నది తనకుమాలినధర్మ మగును. భాషాతత్త్వపరిశోధకులు తెనుఁగుశబ్దముల యర్థాదులఁ జక్కగాఁ దెలిసికొనఁ గోరినచో వారు ముందుగాఁ దెలుఁగుభాషను గొంతవఱ కైన నభ్యసింపవలయును. అట్లు కానియెడల శబ్దార్థముల సాధించుటకై గ్రంథములనుండి యుదాహరింపఁబడు వాక్యముల భావము వారి కెట్లు బోధ పడఁగలదు? ఈహేతువుల నన్నింటినిబట్టి యీ నిఘంటువు తెనుఁగునందే యుండవలయు నని పరిషత్తువారు నిర్ణయించిరి.

ఈనిఘంటునిర్మాణ కార్యనిర్వహణ మందు నాకు సహాయులై యత్యంతశ్రద్ధతోఁ బనిచేసి నాకుమాట దక్కించినట్టియుఁ దక్కించుచున్నట్టియుఁ బండితుల నామముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

1. తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు
2. పురాణపండ మల్లయ్యశాస్త్రులుగారు
3. పేరి పేరయ్యశాస్త్రులుగారు
4. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులుగారు
5. శ్రీపాద పాపయ్యశాస్త్రులుగారు
6. కూచి నరసింహముగారు, బి. ఎ.
7. చర్ల నారాయణశాస్త్రులుగారు
8. పిసుపాటి చిదంబరశాస్త్రులుగారు
9. వెంపరాల సూర్యనారాయణశాస్త్రులుగారు
10. దర్భా సర్వేశ్వరశాస్త్రులుగారు

మొదటి ముగ్గురును సర్వేశ్వరశాస్త్రులుగారును గేవలము సంస్కృతపదముల పని చేసిరి. కూచి నరసింహముగారు కేవల మాచ్ఛికపదముల పనిచేయుచున్నారు. మిగిలినవారు సమయానుకూలముగా రెండు పనులును జేసిరి. తేవప్పెరుమాళ్లయ్యగారు, మల్లయ్యశాస్త్రులు

గారును దివంగతులైరి. వేరయ్యశాస్త్రులుగారును, లక్ష్మీపతిశాస్త్రులు గారును, పాపయ్యశాస్త్రులుగారును నిప్పుడీపనిలోనుండి విరమించినారు.

రావు సర్వజ్ఞసింగమహీపాలుని కాలమునాఁటికే వీరి వంశములో సుప్రతిష్ఠితమై యున్న సరస్వతీపీఠము నేఁటివఱకును విరాజిల్లుచున్నది. మహారాజా శ్రీ సూర్యారావు బహద్దరువారి యాంధ్రభాషాభిలాష యనన్యాదృశము. చదువఁదగిన తెలుఁగుపుస్తకములలో వీరు చదువనివి పెక్కు లున్న వని నేను దలంపను. వీరి పాండిత్యము చదువున కనుగుణముగానే యున్నది. కాని వీరికిఁ బాండిత్య మెంతయున్నదో దానిని గుప్తముగా నుంచునేర్పును నంతయున్నది. సన్నిధానవర్తులకుఁ గాని యది పూర్తిగా గోచరింపదు. వీరి పెద్దకుమారుఁడు మా గంగాధరరామారావు బహద్దురుగారు పాండిత్యముతో సమానముగ లలిత కవితాశక్తికూడ నలవఱుచుకొనుచున్నారు. రెండవకుమారుఁడు సూర్యారావు బహద్దరుగారు తెలుఁగు లిపికి Type Writer ఒకటి నిర్మించినారు. ఇది యపూర్వసృష్టి. శ్రీవారికుటుంబము దినదినప్రవర్ధమానమై యాంధ్రభాషాపోషకు నిత్యాశ్రయమై యుండుఁగాత.

మ హా రా జా !

మీయానతి ననుసరించి యీ కార్యమునకుఁ బూనుకొన్నప్పుడు నేను మీకు ఋణగ్రస్తుఁడ నైతిని. నాఁటినుండియు నప్పు పెరుఁగుచునే యున్నది. నేఁటికిదే మొదటి 'వాయిదా' సొమ్ము చెల్లింపఁగలిగితిని. శేషము రెండుమూఁడు 'వాయిదా'లలో నేనే తీర్చెదను. నేను దీర్పలేకపోయినచో నాతరువాతివారు తీర్చెదరు. మీసొమ్మునకు భంగమురాదు."

ఇందులకు శ్రీ మహారాజుగారు ప్రత్యుత్తర మిచ్చుచు నిట్లు చెప్పిరి.

— శ్రీ మహారాజాగారి ప్రత్యుత్తరము. —

"సభాధ్యక్షా! సభ్యులారా!!

శ్రీయుత జయంతి రామయ్య పంతులుగారు నన్నుగుఱించి విశేషమైన వాత్సల్యాతిశయములతో వాక్రుచ్చిన వాక్యములకై వారికి నాకృతజ్ఞతాపూర్వక నమస్కృతులు. నేనస్తుతికిఁ బాత్రుఁడను గానని సవి

యముగ విన్నవించుచున్నాను. ఆంధ్రభాషాభిలాష నాకొకింత కలదని యొప్పుకొనక తప్పదు. కాని మాతృభాషాభిలాష యున్నంత మాత్రమున నది యొక విశేషముగఁ జెప్పనొప్పదు. మఱియు నీయభిరుచి మాకు వంశపరంపరగా వచ్చుచున్న దగుటచే నిందులో వింత యేమంతయు లేదు.

ప్రాపంచికవ్యావహారికవిషయ మైన విచారమునుండి యించుకసేపైన మనస్సును దొలఁగించి చదువరుల నమందానందకందళితహృదయారవిందులఁ జేయుచు, మానవస్వభావము మొదలైన విషయములను వ్యక్తపఱచుచు, నుపనిషత్తు లాదిగాఁ గల యుత్తమ వేదాంతగ్రంథములందలి సత్యముల విశదీకరించు పుస్తకము లనేకములు మన తెలుఁగునఁగలవు. ఇట్టి సద్గ్రంథముల పఠన మకుంఠితముగ జరుగుటకై సమగ్రమైన నిఘంటు వుండుట యవసర మని తోఁచినది. ఇందులకై దైవదత్తమైన ద్రవ్యము నొకింత వ్యయపఱచుట భావ్యముగాఁ దలంచి యీలాగునఁ గావించుచున్నాను. అత్యంతాదరమున నవలోకించు నుదారస్వభావులకు గొప్పకార్యముగాఁ దోఁచవచ్చును గావునఁ బరమపూజ్యులైన మజ్జనకులనాఁటినుండి నేటివఱకు మాయందు మిత్రత్వముతో మెలఁగుచుండిన మా రామయ్యగారికి నేఁజేయునది గోరంత యైనఁ గొండంతగాఁ దోఁచుటసహజమే గదా?

నే నెంత వల దని విన్నవించినను వినక యీ యుద్గ్రంథమునకు నాపేరు పెట్టి, నాకు గొప్పగౌరవమును గలిగించిరి. నా యెడల నిట్టి యాదరముఁ జూపిన యాంధ్రసాహిత్యపరిషత్తువారికి నాకృతజ్ఞతా పూర్వక నమస్కార సహస్రము లర్పించుచున్నాను.

శ్రీ రామయ్యగారు చిరకాలమునుండి యీ గ్రంథమునకుఁ బ్రధాన సంపాదకులుగా నున్నారు. మనమార్గములను మఱవక యితరదేశభాషారీతులుగూడ బాగుగఁ బరిశీలించి నిఘంటునిర్మాణపద్ధతులు నిర్ధారించియున్నారు. కడుంగడువృద్ధులును, అనారోగ్యవంతులు నయ్యు, వీరీవిషయమున విశేషముగ శ్రమపడుట శ్లాఘనీయమైన యంశము. దీనికై వీరు వేతన మిసుమంతయైనఁ గైకొనుట లేదు. ఈపగిదిని భాషాసే

వ చేయుచున్న వీరు, నాయొక్కయు సాహిత్యపరిషత్తు యొక్కయు నాంధ్రలోకముయొక్కయుఁ గృతజ్ఞతకుఁ బాత్రు లగుచున్నారు. వీరి, కీశ్వరుఁ డాయురారోగ్యైశ్వర్యము లొసంగుఁ గాత !

ఈ నిఘంటురచనా కార్యనిర్వహణమునకు, ఆంధ్రలోకవిఖ్యాతులైన యుద్దండపండితుల సాహాయ్యభాగ్యము మాకు లభించుచున్నది. ఇది యమూల్యమైన సంగతి యగుటకు సందియము లేదు.

ఈ కార్య మారంభించి విశేషకాల మైనదనియు విలంబ మైనదనియుఁ, గొందఱు అందురుగాక; కాని, యీనిఘంటు నిర్మాణము దుర్ఘటమైనకార్యము. తేలికగాఁ దేలునది కాదు. ఇది సాధ్యమైనంతవఱకు సమగ్రముగను నిర్దుష్టముగను, నుండుట మాయుద్దేశము; కావున నాలస్యమనివార్యమైనది. మాయుద్యమమునందలి కష్టమును దయార్ద్రదృష్టితోఁ దిలకించి, మమ్ము మన్నింపవలయునని మనవి చేయుచున్నాను.

ఇపు డీమొదటిసంపుటము సంపూర్ణమైనది. మిగిలిన భాగములు కొలఁదికాలములోనే వెలువడఁగల వని నమ్ముచున్నాను. దైవము మా యత్నమునకుఁ దోడుపడుఁ గాత !"

— అధ్యక్షులు. —

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు ప్రప్రథమమున నుపన్యసించుచు సంస్కృతాంధ్రములయం దాఱితేరిన పండితవంశమునకుఁ దాము చేరినవారగుటచేత, నుద్దండులగు పండితు లనేకు లలంకరించిన నాఁటిసభయందుఁ దమకును స్థానముండవచ్చునని తమ మనస్సును తాము సంతృప్తి చేసికొంటిమనిరి. తెలుఁగు పండితులలో నగ్రగణ్యులలో నొకరైన స్వర్గీయ వేదము వేంకటరాయశాస్త్రులవారీ నిఘంటునిర్మాణ విషయములో నాఁటియందుఁ గొంత సంబంధము కలిగియుండిరనియు, నుభయభాషల యందును వారికిఁగల ప్రజ్ఞావిశేషము లనుపమానము లనియు, మద్రాసు క్రైస్తవ కళాశాలయందు వారియొద్దశిష్యులుగ విద్యనభ్యసించు భాగ్యము తమకబ్బెననియు శాస్త్రులవారు జీవమున్న నిఘంటువేయని చెప్పఁదగుననియు వారితరువాత సంస్కృతభాషయం దంతటి ప్రతిభగలవా రిప్పటిలో శ్రీ కుప్పుస్వామిశాస్త్రిగా రనియును, వేంకటరాయశాస్త్రులువారు రచియిం

చిన యాంధ్ర గ్రంథములు జగత్ప్రసిద్ధములే యనియుఁ బల్కిరి. తెలుఁగుభాషయందు తమకంతటి యభినివేశము లేకున్నను, ఆభాషయెడలఁ దమకుండు శ్రద్ధ యత్యంతమైన దగుటచేతను, మీఁదుమిక్కిలి శ్రీపీఠికాపురాధీశ్వరులను భాషాపోషకులుగను, మహాదాతలుగను, దామెఱింగి యుండుటచేతను నాఁటిసభ కధ్యక్షత వహించుట కంగీకరించితి మనిరి.

శ్రీనాథాది మహాకవులు రాజపోషణముననే వర్ధిల్లిరి. తెలుఁగులో ననేకమైన యుత్తమ కృతులు ప్రభువులకంకిత మొనర్పఁబడి, ప్రభువుల యాదరణచే లోకమున వెలసియున్నవి. అట్టిరాజకుటుంబమునకుఁ జెందినవారు పీఠికాపురాధీశ్వరులు. రాజులు, జమీందారులు మొదలైన పాలక జాతులు గాని, తదితర శ్రీమంతులు గాని తమతమ ధనము నిట్టి సదుద్యమములకుఁ, బ్రజాసేవకు వినియోగించునంతవఱకే వారి ధనసంపదలును సార్థకము లగును. శ్రీ పిఠాపురము మహారాజులవారెన్నెన్నో దానధర్మములను గావించు చున్నారు. కాని లోకమున కవి యంతగా వెల్లడియగుట లేదు. శ్రీవారిది గుప్తదానము. నేఁటికిని 'దశరా' యుత్సవములయందు నేఁటేఁట వారు పండితసత్కారము కావింతు రని విందును. ఇట్టి విద్వత్సన్మానములవలననే పూర్వపు రాజు లెల్లరు వాఙ్మయపోషణము కావించిరి. వివిధ శాఖలయందును బ్రజాస్వామ్య సూత్రములకు ప్రాబల్యమేర్పడుటచేతను, తదితర బలవత్తర కారణములచేతను వర్తమానకాలమునం దట్టిస్థితి మాఱిపోయినది. రాజులు, శ్రీమంతులును, మొదలైనవారు తమ ద్రవ్యము నిట్టి సత్కార్యములకు వినియోగింపకుండు రేని తమ స్వప్రయోజనములకు ముప్పువాటిల్లునను విషయమును మఱవరాదు. ఇంగ్లండు మొదలైన దేశములలోఁ బ్రభువులు, ధనాఢ్యులుఁ బ్రజోపయోగకరములయిన కార్యములకుఁ దమ ద్రవ్యమును వినియోగించుట విధ్యుక్త ధర్మముగాఁ బరిగణింతురు. ఈసందర్భములో పిఠాపురముమహారాజావారాదర్శప్రాయు లనుట నిస్సంశయము. "దశరా" యుత్సవాదికములందు, పండితపోషణము, విద్వత్సభలు మొదలైనవానిని నిర్వహించి, యీ రాష్ట్రమునందలి ప్రభుసత్తములు, శ్రీమంతులు, తదితరులును స్వార్థ

స్వతకళాసేవను జేయుదురు గాక యని కోరుచున్నాను. అట్లు జరుగని చోఁ బ్రభుత్వము లెన్ని మార్పులకు లోనైనను గాని ప్రయోజన మంత గా నుండఁబోదు. సారస్వతము, కళలు, పరిశ్రమలు మొదలయినవాని యందు ప్రజాశయముల నెంతవఱకు నెఱవేర్చునో యంతవఱకే ప్రభుత్వ ము దేశాభ్యుదయకారక మగును. ఈరాష్ట్రమందున్న తక్కిన జమీందారు లెల్లరును, పిఠాపురాధీశ్వరుల యాదర్శము ననుసరింతు రని యాశించు చున్నాను" అనిరి.

సర్ వేపా రామేశం పంతులుగారు-వీరు మాటలాడుచు 1911 సం లో నాంధ్రసాహిత్యపరిషత్సభ మదరాసులో నెలకొల్పఁబడుటయు,నప్ప టిలోఁదామాసభకు,కోశాధిపతులుగానుండుటయు నాదిగ నీవలివృత్తాం తమును సంగ్రహముగ నెఱుకపఱిచిరి. పరిషత్తువారు, అతి ప్రయాసతోఁ బ్రకటింపఁ జాలిన యీయాంధ్ర నిఘంటువు కేవలము తెలుఁగువారలకే గాక సంస్కృతభాషావేత్తలాదఱకును బ్రయోజనకారియగుట నిర్వివాద మనిరి. అందుల కుదాహరణములను గొన్నింటిని చూపిరి. ఒక్కొక పద మునకుఁగల వివిధ ప్రయోగములును, వానియర్థ భేదము లెల్ల సప్రమా ణముగ నీనిఘంటువునందు సేకరింపఁబడిన వనియు నీనిఘంటువును రచిం చుటకై సర్వభారము తలపై నిడుకొని యనల్పమైన భాషాసేవ చేసిన శ్రీజయంతి రామయ్య పంతులుగారు కేవలము పండితు లగుటయే గాక భాషా తత్త్వవిశారదు లగుటయుఁ, బరిశోధకు లగుటయును, ఆంధ్రుల భాగ్య మనియుఁ, గడచిన యెనిమిది శతాబ్దములనుండి యాంధ్రభాష యేయేపరిణామములకు లోనయ్యెనో శ్రీ రామయ్య పంతులుగారు తెలిసి పరిశీలించినవా రనియు, నట్టివా రీకార్యమునకుఁ గడంగుటయు, శ్రీ పిఠా పురము మహారాజావా రీసంస్థకుఁ బోషకులుగ నుండుటయును నాంధ్ర భాష కదృష్టమనియుఁ బ్లికిరి.

శ్రీమతి బెంగుళూరు నాగరత్నముగారు సందర్భోచితముగ నిఘం టుకావ్య నిర్మాణమును గూర్చియు, పిఠాపురము మహారాజులవారు కృతి నందుటను గుఱించియు సహజవాక్సుమత్వ ప్రతి మెఱయునట్లుగా మాట లాడిరి. నిఘంటుపుత్రిక దీర్ఘసుమంగళి యగుఁగాక యని యాశీర్వదించిరి

కృతిభర్తయగు మహారాజులవారిని సూర్యునితోఁ బోల్చి, వారి దాతృత్వమును, సాహసౌదార్యములను సంస్తుతించిరి.

— ఉపసంహారవాక్యములు. —

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు కడపట మరల నాంగ్లముననే యుపన్యసించుచు, నిఘంటు రచన సులభముగా నిర్వహింపఁజాలిన కార్యము కాదనిరి.

భాష, వాఙ్మయము నెల్లప్పుడును వృద్ధియగుచు, వికాసమునందుచు, నుండునేగాని యొకస్థితిలోనే నిలిచిపోవు. భాషయొక్క సంప్రదాయమును, ప్రామాణ్యములను భేదించి, భాషను నీచస్థితికిఁ దెచ్చుటకుఁ బ్రయత్నించువారు కొందఱుందురు. భాషావికసనమునకుఁ బ్రతిబంధకము కలుగఁజేయు పూర్వాచారప్రియులు కొందఱుందురు. ఈ యుభయుల మధ్యమునను రెండతివాదములకుఁ జెందని మితవాద మార్గమును నిఘంటుకర్త లవలంబింపవలసియుండును. భాషయొక్క యభివృద్ధి నరికట్ట నెవ్వరితరము కాదనిరి. తెలుఁగునకును, సంస్కృతమునకును వైరుధ్య మెన్నఁడుగాని యేర్పడియుండుటలేదు. సంస్కృతాంధ్రముల కవినాభావసంబంధ మేర్పడియున్నది. అంతయేల? మొన్నమొన్నటివఱకు సంస్కృతభాషాభిజ్ఞతలేనివార లాంధ్రభాషయందు పండితు లనిపించుకొనఁజాల కుండిరి. మాతృభాష తక్కఁ దదితరభాష నభ్యసించి, యా భాషా సంప్రదాయమును స్వభాషయం దలవఱచుకొనినచో నయ్యది పరభాషకు దాసులగుట యనెడి వాదము తెలుఁగువారి కెన్నఁడు గాని నచ్చలేదు. ఆంగ్లభాష తన వ్యక్తిత్వమును బాపుకొనకుండఁగనే, తదితర ఐరోపియను భాషలలో ననేకపదములను దనలో నిముడ్చుకొనఁ జాలినది. ఆపరిణామము భాషకు సహజమె.

సమగ్రమగు భాషానిఘంటువును రచియించుట సామాన్య విషయము కాదు. భాషాతత్త్వమును, భాషాసంప్రదాయమును, భాషయొక్క జాతీయతను, విశిష్టగుణములనెల్ల నెఱింగియున్నవారే యీ కార్యమునకు సమర్థులు. వాడుకలోనికివచ్చిన యాధునికమైన పదములను, ఈ నిఘంటువులోఁ జేర్చుటెంత యావశ్యకమో ప్రస్తుతము వాడుకలో లేన

ప్పటికిని నొకప్పుడు ప్రయోగింపఁబడుచుండెడి పదములనిందు చేర్చు యు నంతటి యావశ్యకమే. వానివలన భాషాచరిత్ర తెలియఁగలదు భాష యనుదినము వర్ధిల్లునట్టిది. ఈవిషయము పట్ల తెలుఁగుభాష మఱి యేభాషకుఁ గాని తీసిపోదు.

నిఘంటువు త్వరగా రచింపఁబడకపోయెనే యనెడి భావము కొ దఱకుండవచ్చును. ఇంతటి మహోత్కృష్టగ్రంథ మొక్క నాఁటిలో నయ్యె డిది గాదు.

ఆక్సుఫర్డు నిఘంటువును రచించుటకెందఱు సమర్థుల సాయము తో, నెంతటి ధనసాకర్యములతో ప్రొఫసర్ మర్రేప్రభృతు లెంతకాలము కష్టించిరో యందఱకుఁ దెలిసినవిషయమే. కావున- నిట్టిపనులకుఁ గొంత కాలవిలంబనము సహజమే. ఈవిషయమై శ్రీ జయంతి రామయ్య పంతు లుగా రొనర్చిన కృషి ప్రశంసార్హము. ఉద్యోగములనుండి విరమించు కొని, పెన్షనులను బుచ్చుకొని విశ్రాంతిఁబడయువా రెల్లరు వీరిని మా ర్గదర్శకులుగా గ్రహింపనగు ననిరి.

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు:—అధ్యక్షులకు, శ్రీ మహారాజావారికి, సభ్యవర్గమునకు వందనము లర్పించుచు నాఁడే లాహోరు నుండివచ్చి కాకతాళీయన్యాయముగ, తా మాసభ కేతెం చితి మనియు, నీమహోత్సవమందు పాల్గొనుటకుఁ దమ కవకాశము కలుఁగ జేసినందులకు సంతసించుచున్నార మనియును, సాహిత్యపరిషత్తు ప్రారంభము చేసిననాఁటనుండి శ్రీ జయంతి రామయ్యపంతులుగారిని తా మెఱింగియుంటి మనియు, నీనిఘంటురచనకై వారు పడుశ్రమ యంతయుఁ దమ కెఱుకయేయనియుఁ బల్కిరి.

"దైవదత్తమైన ద్రవ్యమును ఇందులకై కొంతవ్యయపఱుప నెం చితి" మని శ్రీ మహారాజుగా రనిరి. ద్రవ్యము వ్యయముచేయు టందఱ కును సాధ్యమే. దైవదత్తమైన బుద్ధిని వినియోగించుటమాత్రము చాల గొప్పవిషయము. కావున నింతటి మహోత్కృష్టకార్యమునకుఁ బూని కొనినందులకు పిఠాపురము మహారాజుగారికి మనమందఱమును బుుణప డియున్నాము. వా రొనర్చుచున్న సత్కార్యములనన్నింటిని, ఆంధ్రులందఱుఁ

గని, విని, యానందించుచునేయున్నారు. నిఘంటు వసతికాలములో ముగియలేదని యాంధ్రదేశములోని పండితులు కొందఱు రేయుంబవళ్లు నెపములెన్నుట నేను విని యున్నాను. ఇంతటి గొప్పకార్యమును నిర్వహించునప్పుడు, ఆకార్యమును సమర్థించుటయందలి కష్టము నిర్వాహకులకు మాత్రమే తెలియునుగాని యన్యు లంతసులభముగాఁ దెలిసికొనఁజాలరు.

వర్తమానకాలము పరివర్తనయుగము. భాష యొకస్థితిలో నిలుచునట్టిదిగాదు. అట్టిస్థితిలో, కాలానుగుణమైన మార్పులను గమనించి యిట్టి యుద్గ్రంథ రచనకుఁ బూనుకొనవలెను. శ్రీ పిఠాపురము మహారాజుగారట్టి యుత్తమకార్యమునకుఁ బూనుకొనియున్నారు. కావున నాంధ్రదేశమంతటిపక్షమునను వారికి వందనము లర్పించుచున్నాను.

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు తమ ప్రతిభా సంపదచే నేమి, దానధర్మములచే నేమి యాంధ్రుల కీర్తిని వెలయింపఁజేసినవారు, నేఁటిసభకధ్యక్షత వహించినందులకు వారికిని, సభ్యవర్గమునకును వందనములు" అనిరి.

—పండితులపద్యములు—

శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులుగారు రచించిన పద్యములు.

—: శ్రీ మహారాజావారినిగూర్చి :—

శ్లో. శ్రీరావు గంగాధర రామరాయ
మంగాంబికాగర్భసముద్భవోయమ్;
శ్రీ సూర్యరాయః సహ పుత్రపౌత్రైః
శతాయురారోగ్యసుఖాని విన్ద్యాత్.

గీ. ఆంధ్రసాహిత్యపరిషదధ్యక్ష, పీఠ
పురమహారాజ! సూర్యరాడ్వరగుణాఢ్య
నీదుభాషాభిమానంబు నిజము దెలుప,
గాఢగూఢాంధ్రపాండిత్య ఘనముగాదె.

గీ. సంస్కృత శ్రుతపాండిత్యశాలి వీవు;
ఆంధ్రభారతమన్న నీకమృతరసము
నైషధాషధసేవ నీనాల్కగోరు,
కృష్ణరాయప్రబంధంబు ప్రియము నీకు.

గీ. కవిచరిత్రంబు కృతినందు ఘనుఁడ వీవు,
రామయార్యుఁడుఁ బండితుల్ రచనసేయు
సూర్యరాయనిఘంటువు సూర్యరాయ,
స్వీకరింపుము పండితాశీస్సుతోడ.

గీ. నీవుపెట్టిన భిక్షయే నిపుణరచన,
శ్రీసరస్వతి దేవతా శ్రీప్రసాద
మయ్యె రుచిచూడు సరసపదార్థయుతము,
సూర్యరాయ నిఘంటువు సూర్యరాయ!

గీ. ఈప్రసాదంబు నెల్లరు నీప్రసాద
మున భుజింతురు పరిపూర్ణమోద మొంది
యవని నాంధ్రాక్షరం బున్నయంతదనుక,
ధాతృచైత్రంబు సితచతుర్దశియె మొదలు.

—: లోకమునుగూర్చి :—

చ. ఉచితపదార్థదాతలము నుత్తమకోశవిశేషసాధన
ప్రచితయశోవిశాలులము ప్రాజ్ఞజనోద్ధృతభావగర్భవాక్
ఖచితమహాప్రబంధులము గావున రాజులు మేము నొక్కటై
రచనముచేసి తెచ్చితిమి రాజనిఘంటువు రండు గైకొనన్.

— దైవప్రార్థనము. —

శతావధాని, ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు.

ఉ. ఆదియు నంతముం దెలియనట్టి మహాద్భుతశక్తి వేదశా
స్త్రాదినిరూపణంబులకు నందనిరూపగుణక్రియాప్రభా
వాదులనొప్పు తేజము, మహామహిమాఢ్యము నిర్వికల్పని
ర్భేదనిరంజనాత్మకము విశ్వమయంబు భజింతునాత్మలోన్.

శా. శ్రీకల్యాణగుణాకరుం డయి జగత్క్షేమక్రియోద్యత్కృపా
లోకుండై నిజభక్తరక్షణసుశీలుండై యమేయ ప్రభా
వైకావాసముగా నుతింపఁబడు విశ్వేశుండు వాత్సల్యల
క్ష్మీకల్యం బగు చూడ్కిఁగన్గొనుచు, నెమ్మిన్ మిమ్ము రక్షించుతన్.

గీ. ఆర్యలోకమునకు, సధ్యక్షునకు, మహో
రాజునకుఁ గుమారరత్నములకు
నఖిలసభ్యజనుల కాపరమేశ్వరుం
డీప్సితంబు లిచ్చి యేలుఁగాత.

— కవిశేఖర, వడ్డాది సుబ్బారాయఁడుగారు. —

సీ. 'బ్రాహ్మణు లింట సంభాషించు తెలుఁగు గ్రా
మ్యంబు నాఁ జన' దని యనెద రొకరు
'బాఁపల యింటిలోపలఁ దూఁటినంతఁ గు
క్షనుగో వనం జన' దనెద రొకరు;
'స్వచ్ఛమౌ భాష నభ్యాసం బొనర్చుట
మనపిల్లలకుఁ గష్ట' మనెద రొకరు;
'శ్రమ మటంచును బ్రాలు సలిపి వండక వడ్లు
తినరు మానవు' లంచు ననెద రొకరు
బడుల నెట్లొ వచ్చి పడె బల్మి గ్రామ్య; సా
హిత్యసమితి వాని కెడపె దాని;
గిడుగు రామమూర్తి నుడుగు నిల్వకపోయె;
నొగిఁ జయంతి రామయోక్తి గెల్చె.

ఉ. శ్రీనరసింహకృష్ణనృపశేఖరుఁ డేలెడునాళ్లనుండి కా
సీనసమాను భోజనిభుని సభ నవ్విభుఁ జూడఁగన్నవ
ర్ణానను లెంతధన్యులొ యటంచు వగ మాకిట మానె నిగ్గఁగన్;
మానిత రావు వేంకటకుమారమహీపతిసూర్యరాట్ప్రభూ.

సీ. గ్రామ్యసంపర్కదౌర్భాగ్య మాంధ్రమునకు
బడులఁ జేకుఱ నిష్టపడని సుమతి,
రాజమహేంద్రమున విభ్రాజితసౌధంబు
గట్టించి బడి కిచ్చినట్టి దాత,
కాకినాడను బీఠికాపురంబునఁ దన
కాలేజిహైస్కూలు గలవలంతి,

యనదబిడ్డలకు విద్యాబుద్ధు లబ్బఁగా
శరణాలయం బిడ్డ సదయహృదయుఁ
డాంధ్రసాహిత్యపరిషదధ్యక్షుఁ డాంధ్ర
కోశరచనాదికప్రేరకుండు రావు
వేఁకట కుమార మహిపసూర్యాంకుఁ డెట్లు
కృష్ణరాయప్రశంస స్ఫురింపకుండు !

— దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు. —

క. చిరకాలవాంఛితం బిది,
నెఱవేఱెను నేఁటి కనుచు నిర్భరహర్ష
స్ఫురితమతు లైరి ప్రాజ్ఞులు
నరివస్యిత యయ్యె నాంధ్రవాగ్దేవతయున్.

శా. సూర్యారాయధరాధినాయకయశస్సూర్యార వారంభ మై
సూర్యాబ్జగ్రహతారకానికరవిస్ఫూర్తిన్ జిరస్థాయిమై
సూర్యానందదమై కళార్థులకు నెచ్చోఁ గల్పకల్పాజమై
సూర్యారాయనిఘంటు వాంధ్రజగతిన్ శోభిల్లెడుం గావుతన్.

క. జ్ఞానవయోవృద్ధుఁడు వి
ద్యానుతుఁడు "జయంతి రామ"యామాత్యుననను
ధ్యానంబునఁ "బరిషత్తి" ది
పూని యితోధికయశంబు పొందునుగాతన్.

— పురాణము సూర్యనారాయణతీర్థులుగారు. —

అ ప్ప గిం త లు.

సీ. వావిళ్ల వేంకటేశ్వరవజ్రియత్నస్య
కారత్నజనికిఁ దాఁ బ్రేరకుండు,
అపరవిశ్వామిత్రుఁ డైన యీతీర్థు లే
బిడ్డపుట్టున కాదిబీజవప్త,
గీ. నాగరత్నాఖ్య మేనక యేముద్దుఁ

...మి... బ్రహ్మసి...స్నతల్లి,

గోటేటి కనకరాజాటోప మది యేకు
మారి వెల్వడఁజేయు మంత్రసాని

తే. గీ. కడఁగి రామయ్యపంతులు లక్షణ్వమాని
దేనిఁ బెంచుచు వృద్ధిఁ బొందించు నట్టి
యాంధ్రపరిషచ్ఛకుంతల యనెడి కన్య
తనర మనుఁగాత నాచంద్రతారకమ్ము.

తే. గీ. రాధికాసాంత్వనపు మంచిశ్రతిమె యాది
బీజమై ముద్రణమ్మె గర్భీకృత మయి,
పెద్దగాలంబు లోలోనఁ బెరిఁగి పెరిఁగి
యాంధ్రపరిషత్తు మారిదై యవతరించె.

ఉ. మేము నిదానమై గుణసమృద్ధికిఁ బట్టగు సిట్టిపట్టి శ్రీ
రామయపండితేంద్రుని కరమ్మునఁబడ్డది గాన నెట్టులో
ప్రేమను బెంచు చెంతయును బెద్దగఁ జేయుచుఁ గీర్తిఁ దెచ్చినాఁ
డామహనీయు నింకను శతాయుపేతుని జేయు మంబరో!

గీతమాలిక.

అల శకుంతల మున్ను దుష్యంతవిభుని
దయకు భాజన మయి సర్వదమనుఁ డైన
భరతునిం గని; తనుఁ బుత్రికరణిఁ బెంచు
జనకుచేతను దగురీతి సంస్కృతుఁ డయి
పరఁగువానిని సభలోన భర్తచేతి
కప్పగించినయట్టులే యట్టిద యగు
నాంధ్రసాహిత్యపరిషత్సమాఖ్యసతియు
నట్టివాఁడైన సూర్యరాయక్షితీంద్రు
దయకు భాజన మయి సర్వదమన మగు ని
ఘంటు వను పుత్త్రుఁ దాతసంస్కరణ గన్న
వాని గొనివచ్చి సభలోన భర్తచేతి
కప్పగించెను విద్వత్సమక్షమందు.

* * * *

శ్రీపిఠాపురరాజ్యలక్ష్మీవిభుఁడు
దానకర్ణుఁడు నిత్యసత్యవ్రతుండు
దీనవత్సలుఁ డఖిలాంధ్రమాననీయుఁ
డాంధ్రభోజుండు వేదశాస్త్రాశ్రయుండు
వినుతసదయుండు సతతపవిత్రహృదయుఁ
డర్థికల్పుండు సూర్యరాయప్రభుండు
ప్రథితసత్కీర్తి శుద్ధసత్త్వగుణమూర్తి
యాయురారోగ్యములు గల్గి యలరుఁగాత
మంచు దీవించు నీతీర్థు లనుదినమును.*

---

*ఇది యాంధ్రపత్త్రికలోఁ దొలుతఁ బ్రకటింపఁబడినది.

సంధి.

(ఆంధ్రభాషాసంధినియమముల చారిత్రకపరిశీలనము) మదరాసు విశ్వ విద్యాలయప్రాచ్యపరిశోధనాశాఖయం దాంధ్రప్రధానోపన్యాసకు లగు బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం.ఏ. గారిచే రచియింపఁబడి విశ్వ విద్యాలయమువారిచే నాంధ్రశాఖయం దైదవగ్రంథముగఁ బ్రకటింపఁ బడినది. (వెల రు. 1-8-0) గ్రంథరచయిత లగు రామకృష్ణయ్యగారు సుప్రసిద్ధభాషాశాస్త్రపరిశోధకులు. భాషాశాస్త్రసంబంధములగుపెక్కు వ్యాసములఁ బత్రికలయందు వ్రాసి యున్నారు. విశ్వవిద్యాలయమున నిటీవల ద్రావిడభాషాశాస్త్రమను (Dravidian Philology)నొక్క గ్రంథమును వీరు ప్రకటించియున్నారు. భాషాశాస్త్రపరిశోధన మనునది వాఙ్మయప్రపంచమున నూతనవిషయము. పాశ్చాత్యపండితులు సంస్కృ తభాష నభ్యసించుచు దానిని దమభాషలతోడను లాటిను, గ్రీకు, మ న్నగుభాషలతోడను బోల్చి యందలివిశేషముల గ్రహించి యీశాస్త్ర విషయములఁ జర్చించుచున్నారు. ఇంకను బెక్కువిషయములు వివాదగ్ర స్తములైయున్నవి. ఆంధ్రభాష సంస్కృతప్రాకృతభాషలలోని పదములఁ గైకొనినను, ఆయాభాషలతో జన్యజనకసంబంధము లేని దనియు, ద్రా విడభాషలగు తమిళ, కన్నడ, మళయాళములతో సాజాత్యము కలిగి ద్రావిడభాషాకుటుంబమునకుఁ జెందిన దనియు భాషాపరిశోధకులు మన కు నిర్ధారణ మొనర్చి యున్నారు. అందు ముఖ్యముగ, కాల్డ్వెల్ మొదల గు భాషాశాస్త్రజ్ఞు లేర్పఱచిన మార్గముల నేఁటిపరిశోధకులు భాషా శాస్త్రవిషయములఁ జర్చించుచు నాంధ్రమున కితరద్రావిడభాషలతోడ నెట్టిసంబంధము గలదో నిర్ణయ మొనర్ప యత్నించుచున్నారు. అందుఁల కాంధ్రు లందఱుఁ గృతజ్ఞులై వీరిపరిశోధనాఫలితములను గ్రహింపవలసి యున్నది.

సంధిస్వరూపము, లోపాగమాదేశములు, అత్వ, ఇత్వ, ఉత్వసం ధుల లక్షణములు మున్నగునవి యీగ్రంథమున నూతనదృక్పథము నను సరించి వివరింపఁబడినవి. కాని యిందు నిర్ణయమొనర్పఁబడిన విషయ

ములు సర్వజనాంగీకారముం బడయఁజాలవు. 'వ్యాక్రియంతే వివిచ్య దర్శ్యంతే అనేన శబ్దాః ఇతి వ్యాకరణ'మ్మని పెద్దలువచింతురు. అట్టి దేశముతో రచింపఁబడినవ్యాకరణములు వేఱు. భాషాశాస్త్రపరిశోధ విషయములఁ దెలుపు గ్రంథములు వేఱు. వానికిఁ బరస్పరసంబంధ కలదు గాని వానిమార్గములుఁ బద్ధతులు భిన్నములు. ఈవిషయము గ్రంథకర్తలు గుర్తెఱింగినచో గ్రంథమునందుఁ బ్రాచీనవైయాకరణ సనప్రధానము లగు వాక్యముల వ్రాసియుండరు. వివిధభాషలఁ బ ధించి వానితారతమ్యముల గ్రహియించి యందలి సామ్యభేదముల ఉప యత్నించుట యాధునికప్రయత్నము. అట్టిపద్ధతులు తొల్కాప్పి ము, శబ్దమణిదర్పణానుశాసనములు, చింతామణి, బాలవ్యాకరణ మున్నగు గ్రంథములఁ గానరావు. వీరి పరిశోధనలవలన వ్యాకరణ త్రములు మాఱనేరవు. ఆయాసూత్రముల వివరింపఁబడిన విధానము యుద్దేశమును మాత్రమే స్పష్టపఱచును. 'కలన్వాదుల నువర్ణం కుజ్జగు' అను బాలవ్యాకరణసూత్రముపై వీరివిమర్శనమును జూడు ద్రావిడభాషాసాహచర్యమున కలను, కొలను, మ్రాను మున్నగు ములు బహువచనప్రత్యయములగు కళ్, గళ్ యనువానిలోని క గకారముల గ్రహించిన వనియు నందువలన 'కుజ్' విధానము నా భాషా ప్రాచీనచారిత్రకచిహ్న మనియు(Historic Survival) మంగీకరించినను, భాషయందు బహువచనమున కొలఁకులు, యేక మునఁ గొలను కానవచ్చుటచేఁ జిన్నయసూరిగారి సూత్ర మిసుమంతై ను మాఱనేరదు. ఈవిమర్శనము 'కొలఁకులు' అను శబ్దస్వరూప మెట్లు లిగెనను విషయమునుమాత్రమేనిశ్చయింప యత్నించుచున్న యది. 'భా యొక్క ప్రస్తుతస్థితిని గ్రహించి వ్యాకరించి లక్షణమును లా డొకవేళఁ జెప్పినఁ జెప్పవచ్చు'నని వీ రంగీకరించియే యున్నారు. గిళి, నరి యనునవి ఎలుక, చిలుక, నక్క యనువాని ప్రాచీనరూప లనియు నవి యంతరించిన వనియు వీ రూహించుట ప్రమాణరహిత (పు. 13) ఆసందర్భమున నే వీరు 'కొండఱు' ప్రయోగించినను వి ప్రచారములోనికి వచ్చిన రెండవరూపమున కనుగుణముగా తమవ

కాలపు వైయాకరణులచే నవి దిద్దివేయబడుటచేతనో...' అని వ్రాయుట వీరికాంధ్రవైయాకరణులపైఁ గలయాగ్రహమును వ్యక్తీకరించుచున్నది. ప్రమాణములఁ జూపక, ఎలిక, చిలిక యను ప్రయోగములు గలవని వ్రాయఁ జెల్లదు. నేఁటివిమర్శకబృందముతోపాటు వీరికిని జిన్నయసూరిపై దురభిమానము హెచ్చు. 'మనలాక్షణికులకు నన్నయాదులయందును వారురచించిన భారతాదిగ్రంథములందును గలగౌరవాతిశయముచే వారాకాలమునఁ బ్రయోగించినభాషయే గాని వేఱుభాష సత్కావ్యంబులఁ జెప్పరా దని శాసించుటం జేసి తత్ప్రయోగప్రామాణ్య మను గుదిగట్టను దగిలించుకొని మనభాషకు మార్పు లేదని కొందరు తలంచుచున్నా' రని వీరువ్రాసిరి. వైయాకరణులగు అథర్వణుఁడు, కేతన, పెద్దన, రామన, అహోబలుఁడు, అప్పకవి మున్నగువారు కవులప్రయోగముల విమర్శించుచు, వానిసాధుత్వాసాధుత్వములవిషయమునఁ బడినపాటును వీరు తిలకించినచో నిటులు వ్రాసియుండరు. వైయాకరణులు ప్రయోగముల దిద్దినచో వారిగ్రంథముల నట్టిచర్చల కవకాశమే యుండదు. భాషయును నియమరహితము గాదు. తమిళమున తొల్కాప్పియమ్, కన్నడమున శబ్దమణిదర్పణము, శబ్దానుశాసనము మున్నగు ప్రాచీనవ్యాకణములు గలవు. అట్టియెడఁ గవులు స్వతంత్రులై కొన్నితావుల భిన్నమార్గమును గైకొనుచుందురు. ఆభిన్నమార్గమే కొంతకాల మయినపిదప నూతననియమము నేర్పఱుపవచ్చును. ప్రాచీనాధునికతమిళభాషలను, హొసగన్నడ హల్గన్నడములను జూచినచో నట్టిదురవస్థ యాంధ్రమున కింకను వాటిల్లలే దని సంతసింపవలసియున్నది. కొన్ని ప్రయోగముల విషయమై గ్రామ్యగ్రాంథికవాదులు భిన్నాభిప్రాయులై యున్నారు గాని నన్నయ తిక్కనలనాఁటి భాషకును నేఁటిభాషకును భేదములు విశేషముగ లే వని సహృదయులు గమనింపకమానరు. వ్యాకరణములను సత్కావ్యప్రయోగప్రామాణ్యమును గుదిగట్టుగ నెంచుచు విశృంఖలులమై చరింతు మను నాధునికులకుఁ జెప్పవలసిన దేదియు లేదు. (పు. 5) అట్టి యడ్డంకులు లేనిచోఁ 'తాత్కాలిక భాషావిశేషముల సూచించు రెండు మూఁడువ్యాకరణము లైనను బయలుదేరియుండు'నని వీరూహించుచు

న్నారు. పైనిఁ దెలిపిన యాంధ్రవ్యాకరణములు తాత్కాలికకవిప్రయో విమర్శనములతోఁ గూడియున్న వని తెలిపియున్నాము. ఇంకను వ్యా రణములు బయలుదేఱిన మనభాషయొక్క పరిస్థితు లెట్లుండునో తెలి టకై సమగ్రవ్యాకరణముల రచించుకొఱకు నాధునికయుగమునఁ నె ఱుపండితు లెన్నివిధములఁ బ్రయత్నించిరో వారి ప్రయత్నఫలిత లెట్టివో, ప్రామాణ్యము లెట్టివో వీరు గమనించినయెడ బాగుగ న యుండును.

సంధిస్వరూపము విమర్శించుచు వీరు 'పూర్వాపరాచ్చులనడు నాగమాదులు వచ్చి చేరు ననుట సహజస్థితి కా దనియు నీయాగమ దులు...ప్రాచీనాఖండవాక్యస్వరూపమును గ్రహించి దానినిబట్టి ప లించి తెలిసికొనవలయు ననియు' వ్రాసియున్నారు. తారిపోరివా గారు (పు. 27) చెప్పినటులు భాషాశాస్త్రమునఁ బదమునుగాక వా మునే ప్రధానముగఁ గైకొనవలెననియు, నాప్రధానవిషయమును స్ప చియే వ్యాకరణశాస్త్రముల రచియింపవలె ననియు మన మంగీకరిం చ్చును. కాని 'వెలయాలు, ధీరురాలు మున్నగుచోటుల యకార ములు సహజముగఁ బూర్వశబ్దగతములై యనుచితవిభాగమువలనఁ గ శబ్దస్వరూపము మాఱుటవలనఁ గాని యాగమములు గా గ్రహిం డిన వనుట సరికాదు. తలై, మలై, యను తమిళపదములవలెనే ప్రా నాంధ్రమున విలైమున్నగునవి గల వనుట ప్రమాణరహితము. తమిళ ములయందలి 'ఐ' కారమే యడాగమమున కాధార మనుట యస జసము. పూర్వపదస్వరూపములకు హానికలుగకుండుటయు, సర్వస్థ ము నుచ్చారణసౌకర్యమును సంధికిఁ బ్రయోజనము లని వీరు గ్ర చియున్నారు. సంస్కృతభాషయందు యణాదేశము కలదు. సుధ్యు స్యః, మధ్వరిః మున్నగునవి. తమిళ, కన్నడభాషల నీయడాగమ, గమములు గల వని వీరిచ్చినయుదాహరణములే కలవుగదా. వీనినన్ని నఖండవాక్యములఁ గలపదముల భేదించి, కాలక్రమమును శబ్దస్వరూ నెఱుఁగమి యాగమములుగఁ గైకొనిరనుట యుక్తియుక్తముగాదు. 'స్వ స్వరస్య లోపః; న నామభాగ ప్రధ్వంసే' యను కర్ణాటభాషాభూ

మునఁ దెలుపఁబడినటులు హరి + అతఁడు, రాముడా + ఎక్కడ మున్నగు స్థలముల నర్థస్ఫురణమునకై నామరూఢి చెడకుండునటులు యడాగ మము కలిగిన దని తోఁపకమానదు. అర్థము చెడని తావుల వికల్పముగ మేనత్త, మేనయత్త యని ప్రయోగించుటయుఁ గలదు. ఉచ్చారణమున అ, ఇ, ఉ, అనుస్వరములకు యకారవకారములు స్వాభావికముగఁ గల్గును. సంధిలేనియపుడు యకార ముచ్చారణసౌకర్యమునకు వచ్చిచేరు నని గ్రంథకర్తగారు తాటి, మఱ్ఱిశబ్దముల సందర్భమున వ్రాసిరి. (పు. 49.) ద్రవిడభాషల యడాగమ, వడాగమములే దీని నిరూపించుచున్నవి. కొన్ని స్థలములఁ బ్రాచీనశబ్దస్వరూపమువలనఁ గలుగుటయుఁ గలదు. (పొద రిల్లు, పేదరాలు...) ఆగమములు స్వరములమధ్య చేరుట సహజము కాదనియు, భాషలో నిలిచిన 'వెలయాలు' మున్నగుశబ్దముల విడగొట్టి నపుడు వాని నాగమములుగా గ్రహించి రనియు మన మంగీకరింపఁజా లము. వెలయాలు మున్నగువానిలో యడాగమసాదృశ్యముచే మా యావు, సీతయడిగెను మొద లగునవి వచ్చె నఁట ! (పు. 32). సంహిత యందు, యడాగమ, వడాగమములు సహజములు. అర్థస్ఫురణమునకై సుకరముగ నుచ్చరించుటకై యేర్పడినవి. తమిళ, కన్నడములలో య కార, వకారములు గ్రహింపబడినవి. ఆంధ్రమున యకారమమాత్రమే గైకొనఁబడినది. ఉచ్చారణసౌకర్యమున కట్టివి గలుగుటగలదు. వానినే పాశ్చాత్యులు Glides అందురు.

పొదరిల్లు మొదలగువానియందు రేఫాగమ మెట్లు కలిగె నను విషయమున, పొదరు ప్రాచీనపద మనియు, పొదరు + ఇల్లు=పొదరిల్లు అయిన దనియు, కాలక్రమమున పొదరుశబ్దమునందలి రు కారము నశిం పఁగా, సంధియందు రేఫాగమము గైకొనఁబడిన దనియు వీరు వ్రాసియు న్నారు (పు. 23). చిన్నయసూరిగూడఁ బొదరుశబ్దము గలదని గ్రహించి యేయున్నాఁడు. సంధిస్వరూపమున కేతన, పెద్దనాదులు సరిగ విర్వ చించి రనియుఁ, జిన్నయసూరి సంస్కృతవ్యాకరణభక్తిని నథర్వణుని నను సరించి భిన్నమార్గమును ద్రొక్కెనని వీరు వ్రాసిరి. తమిళ, కన్నడ సంధిస్వరూపమునకును, అథర్వణకారికకును భేదములేదు.

"ఆద్యంతవర్ణయో రైక్యం సన్ధి రి త్యుచ్యతే బుధైః" అని యథర్వణుఁడు. శబ్దమణిదర్పణ, తొల్కాప్పియముల నదియే గలదు. కాని యాంధ్రమునఁ బూర్వరూపసంధి లేకపోవుటచే నథర్వణుఁడు 'పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియతం భవేత్' అని చెప్పియున్నాఁడు. 'ద్రుతాంతములు తప్ప హలంతములు లే వనియే చెప్పవలయును' (పు. 19). 'ఇచ్చట విశేషముగా సంధికార్య మేమియు లేదు. కాననే ద్రుతాంతములకు సంధిలే దనుసూత్రమును బాలవ్యాకరణకర్తుఁడు కల్పించియున్నాఁడు.' (పు. 20). 'ప్రాయికముగా నాంధ్రభాషయజంతభాష' (పు. 18,19). పై విషయముల నంగీకరించిన గ్రంథకర్త చిన్నయసూరి 'పూర్వపరస్వరంబులకుఁ బరస్వరం బేకాదేశం బగు సంధినాఁబడు' అనిన బాలవ్యాకరణసూత్రము నాక్షేపించుట వింతగ నున్నది. 'లోపాదేశాగమాది కార్యములు సంధికార్యములు కాఁజాలవచ్చు నను' వీరియాక్షేపము కేవలము పై సంధిస్వరూపనిర్ణయమునకే గాక కన్నడ తమిళ సంధిలక్షణములకుఁ గూడ వర్తించుచున్నది. మఱియు లోపాగమాదేశములు సంహితయందు గలుగు ననినచోఁ జిన్నయసూరి సంధినిర్వచనమున దోషముండదు. సంధి కుపాంగము లనుట దగునేమో కాని యవియే సంధి యనుటయుఁ బొసఁగదు.

మఱియుఁ జిన్నయసూరి సంస్కృతపక్కి ననుసరింపలేదు: యజంతహలంతవిభాగములనుమార్చి, తద్ధిత, ఆచ్ఛిక, కారక, సమాస, క్రియా ప్రకీర్ణపరిచ్ఛేదము లని కైకొని యున్నాఁడు. కన్నడవైయాకరణులవలె తెలుఁగువారిదానివలె సంస్కృతపక్కి ననుసరింపక ద్రావిడభాషాసంప్రదాయమునే యవలంబించుచున్న దని చెప్పవలసియున్నది' అని 26 వ పుటయందును, ద్రావిడభాషలలోని సంధివిధానమునకును, సంస్కృతభాషలలోని సంధివిధానమునకును సంబంధ మేమాత్రమును లేన ట్లగపడుచుండుటేగాక యివి భిన్నపద్ధతుల ననుసరించి బయలు దేరినట్లును తోఁచెడిని' అని 39 వ పుటయందును గలదు. ఇట్టివాక్యములు పరస్పర విరుద్ధములు.

మూఁడవయధ్యాయమున స్వరసంధినిగూర్చి కొన్ని విషయములు చర్చింపఁబడినవి. ద్రుతతరోచ్చారణమువలన భాషయందు వర్ణలోపము గలుగు ననియు, నుచ్చారణసౌకర్యమే సంధిప్రయోజన మనియు, శబ్ద స్వరూపము నశించుట గాని యర్థస్ఫురణము కలుగకుండుట గాని యున్నచో సంధి యుండనేర దనియు వీరు గ్రహించియేయున్నారు. కవులు నిరంకుశులై గాని ఛందస్సౌకర్యమునకుఁ గానిలక్షణవిరుద్ధముగఁ బ్రయోగించుట గల దనియు నంగీకరించిరి. కాని తత్సమసంధి, క్త్వార్థకేకార సంధి మున్నగువానినిగూర్చి ముచ్చటించుచు, వ్యవహారమున సంధిగత రూపము వ్యాప్తిగాంచి యుండుటచే నొకానొకకవి తననిరంకుశత్వబలముచే పూర్వలక్షణములశాసనము నతిక్రమించి యీరూపమును శిష్ట కవితలోఁ బ్రయోగింపగలిగినాడు' అని లిఖించియున్నారు. (పు. 43) కవు లీలక్షణవిరుద్ధప్రయోగములను గ్వాచిత్కముగ నుపయోగించియున్నారు. తత్సమసంధిం జూడుఁడు. 'గంగనుకాసె' 'చేష్టుడిగె,' 'శ్రీరంగ భర్తంచు' నివి మూఁడు నాముక్తమాల్యదయందే గలవు. కృష్ణరాయల కాలమునాఁటి మఱే గ్రంథమున నిట్టిప్రయోగములఁ గానము. భారతాదుల విషయముఁ జెప్పనేల? మఱియు సూక్ష్మదృష్టి నరసినచో నవి లాక్షణికములే యగునేమో? అథర్వణకారికలఁ గల 'క్వచి త్సంస్కృతీయోపి ప్రాణో ప్యత్ర చ్యుతో భవేత్' (సంధి-3) అనుకారిక ప్రకారము పైప్రయోగములు లాక్షణికములే. "సంధి ర్నా చో చ్యనుతః, వాఽఽతః" అను చింతామణిసూత్రములును బైప్రయోగముల నిరసించుటలేదు. భారతమునం దట్టిప్రయోగములు గానరాకపోవుటచేఁ దత్సమాదిసంధుల నిరసించి రని మన మనినను, అథర్వణమతము ననుసరించుటచే లక్షణవిరుద్ధము లన సాహసింపఁజాలము.

సంధి యుచ్చారణసౌకర్యమే ప్రయోజనము గాఁ గలదగుటచే, నర్థము చెడని పట్టుల భిన్నమతము లుద్భవించినవి. శ్రుతికటువుగ నుండని స్థలముల క్త్వార్థకేకారసంధిని ప్రథమమునుండియుఁ గవు లంగీకరించి నటులఁ గన్పడుచున్నది. అందుచననే వైకల్పికబహుళనియమాదులు వచ్చి నవి కాని యొకకాలమున నొకప్రయోగమును మఱియొకకాలమున

మఱి యొకప్రయోగము నుండుటచే నిటీవలికవులు వ్యవహారమును యాయాప్రయోగములఁ గైకొని రనుట సహేతుకము గాదు: అ 'ఆక, అంత, అయ్య, అక్క మొదలగు శబ్దములు, పరమగుచో ని సంధిని కొందఱు విధించి రనిన నట్టిస్థలముల యడాగమము శ్రుతిక వుగ నుండుటయే కారణ మని గ్రహింపవలసియున్నది. అందులకుఁ గు నధర్వణుని 'భవంతి కేచి చ్ఛబ్దాస్తు సాంగత్యే నైవ సాధవః' అను క్తియే ప్రమాణ మగుచున్నది. కవు లేయేకాలమున నిట్టిప్రయోగము గ్రహించిరో, యెన్నియోపర్యాయములు లక్షణము ననుసరించి రచిం కవులు కొలఁదిస్థలముల నేల లక్షణవిరుద్ధములగు శబ్దముల వాడిరో వి రించిన వీరివ్యవహారవాద మపాస్తమగును.

ఏమ్యాదులసంధిని గూర్చి వ్రాయుచు నాశబ్దము లన్నియుఁ ప్ర థమమున హలంతము లనియు, ఏమ్ మున్నగునవి వానిప్రాచీనరూప లనియు, మఱి, తెలివి యనుపదముల ఇకార మసహజ మనియు, మఱ తెలివు అనునవే వాని ప్రాచీనరూపము లనియు, మఱియేమి అను డాగమరూపము మఱి యవ్యయముగా వాడుకకు వచ్చిన తరువాత గిన దనియు 58-64 పుటల వివరింపఁబడినది. తమిళ కన్నడ భాషల హలంతములు పెక్కులు గలవు. ఆయారూపములఁ గైకొని యాంధ్రభా యందును ప్రాచీనరూపము లన్నియు హలంతములుగ భావించుట కాదేమో ? భాష నైసర్గికముగ నజంత మగుటచే. దత్సమముల 'ధే వు, మరుత్తు' అను పదముల నుకారము చేర్పఁబడినది. ఒకవేళ ప్రథ మున నే యన్యభాషాపదముల హలంతములుగ నుండువానిని దమ షాసంప్రదాయానుసార మజంతములుగ మార్చుకొని రనినను వీరివా ము నిలువదు. ప్రథమమున నాంధ్రమున నన్నియు హలంతములనుటకు దగినప్రమాణమును మృగ్యము.

'కూర్చుండిరి యొండొరుం గదిసి' యను శ్రీనాథప్రయోగము నప్పకవి 'పరపురుషక్రియల ప్రకృతిభావము కలదే' యని యాక్షే చుట సరి యనియు, నప్పకవి సందుల కధిక్షేపించుట సమంజసం బని వీరు వ్రాసిరి. "ప్రయోగశరణాః వైయాకరణాః" అనుభావము వ

శాస్త్రము బలవత్తర మని గ్రహించువారల యాక్షేపములకు హద్దులే దనిరి. ఈసందర్భమున గ్రంథకర్తలు,

'ప్రథమే చోత్తమే చైవ క్రియేతో వా భవే చ్చ్యుతిః
నిత్య మన్యస్య వికృతౌ క్త్వార్థేతో న భవే త్సదా.'

అను నథర్వణకారికను స్మరించిన (సంధి-6) యప్పకవి శ్రీనాథుని నిరసించుట తగ దని యంగీకరించి యుందురు. ఒక వేళ నప్పకవి చింతామణి ప్రామాణ్యమునే యంగీకరించె నన్నను, అధర్వణమతము సరి కాదని వ్రాయవలెను గాని 'ఏరచించెను, శ్రీనాథుఁడు......గానక' యని వ్రాయుట, సమంజసము కాదు గదా. ఈసందర్భమున 'దనుగానక శ్రీనాథుని గానఁడనియన్నందుకు మిగులనచ్చెరువగుచున్నది' యను ద్వితింత్రిణీ సీతారామకవిగారి యథర్వణకారికా వ్యాఖ్యను, 'కాకునూ ర్యప్పకవిస్తు ఏత ద్గ్రంథసంపాదనవైధుర్యేణ శ్రీనాథస్య భ్రాంతత్వ మాహ' యను నహోబలపండితుని వ్యాఖ్యానమును స్మరింపవలసియున్నది. మఱియు'నిత్య మను త్తమపురుషక్రియాస్వితః' అను నన్నయసూత్రమున పురుషశబ్దము వలనఁ బ్రథమపురుషము వివక్షితమైన దని కొందఱును,పూర్వసూత్రము నుండి 'అనాదిషు' అను మాటల ననువర్తింపఁ జేయవలయు నని కొందఱును వ్రాయుచున్నారు. అపుడు రెండుమతము లుండకపోవుటయే గాక యప్పకవి యాక్షేపణమున కెట్టిప్రసంగమును నుండదు. ఉకారసంధిని (పు 64-86) గూర్చి వ్రాయుచు గ్రంథకర్తలు ప్రథమమున నాంధ్రభాషలో హలంతములే యుండె ననియు, నుకార ముచ్చారణసౌకర్యమునకై వచ్చిచేరిన దనియు, నిర్ధారణ మొనర్చి ఉకారసంధిని హలంతములగు పదములపై వచ్చినసంధి యని గ్రహించియున్నారు. ఆంధ్రమహాభారతము మున్నగు ప్రాచీనగ్రంథములఁ గాని యంతకుఁబూర్వమున గలశాసనాదులయందుగాని హలంతరూపములు గాన వచ్చుటలేదు. ఒండురెం డున్ననవి భాష హలంతమని నిర్ధారణమొనర్పదు. (పట్టణంబుల్, వారల్) మనకు శాసనములు 7, 8 శతాబ్దములనుండి దొరకినవి. అంతకుఁ బూర్వమున హలంతములు గల వని గాని కొందఱుభాషావేత్తల మతమున న్నొక్కచే ద్రావిడభాష గల దన్ని గాని మన మూహించిన నట్టివాదము భాషాసా

మ్యవాదముపై మాత్రమే యాధారపడియుండును. మఱియు వీరు ప్రాఁతాదులను గూర్చి వ్రాయుచుఁ బ్రాఁత మున్నగు శబ్దములపై సంధి లే దనియు, హలంతప్రాచీనరూపములగు, పరమ్, ఎళ్, మిాం, కొర్ కీఱ్, వణ్, నిఱ్ నుండి ప్రాఁగెంపు మొదలగుపదములు కల్గిన వని నందలి యనునాసికములు తరువాత వచ్చిన వనియు, బ్రాఁతాదుల సంధి యనుట వైయాకరణుల మౌఢ్య మనియు వ్రాసిరి. అటులనే య మ్రేడితములగు అందదుకులు, ఇట్టింకులు, ఇల్లిగ్గులు, చెల్లాచెదరు మున్నగుపదముల విడదీసి మొదటిపదమగు ప్రాచీన హలంతరూపమునకు రెండవపద మగు యజంతరూపమునకును సంధి యొనర్చిరి. వీరివాదము ను జూడఁ బ్రాచీనకాలమున హలంతాజంతరూపములు రెండు నొక్కకాలముననే యున్నవనుట స్పష్టము. ప్రాఁగెంపు అని సంధికలిగినకాలమునఁ బ్రాఁతశబ్దముకలదా లేదా? అట్లు భాషయందున్నచో 'పరమ్' శబ్దముకూడ నాంధ్రమునఁ గలదా? అటు లౌకవేళ నున్న దనుకొనినను ప్రాఁత, క్రొత్త, చెన్ను మున్నగునవి వదలి ప్రాచీన హలంతరూపముతో సంధి నొనర్పఁ గారణ మేమి? సంస్కృతపదంబులకుఁ గూడ ము, వు, లఁ జేర్చి కైకొనిన ప్రాచీనాంధ్రులు ప్రాఁతాదుల యొక్క హలంతరూపములకు సంధినొనర్చి రనిన నమ్ముటకు వీలులేకున్నది. ఈ వాదమును భాషాశాస్త్రవేత్తలు విమర్శింతురుగాక. అయిదాఅధ్యాయముల గసడదవ సరళాదేశములను, గళాద్రుతప్రకృతికవిభాగము గూర్చియు ముచ్చటింపఁబడినది. మిగిలిన ద్రావిడభాషలలోని నియమములు సూచింపఁ బడినవి.

ద్రుతములనుగూర్చి వ్రాయుచు 'లిడ్లాట్టుల ఘుజ్జునకెచు నువర్ణ బులగు'(బాల-క్రియా-16) నను సూత్రమును విమర్శించుచు 'పోయెఁ తడవాయెఁ' మున్నగురూపములు శిష్టవ్యవహారమునకు వచ్చిన వనియు నవి యంగీకరింపవలయు ననియు గ్రంథకర్తలు వ్రాసియున్నారు. కాని వీ రుదాహరించిన ప్రయోగములు మూఁడును వేంకటనాథకవి పంచతంత్రములోనివి. కేవల మొండురెండు ప్రయోగములపై నాధారపడి భాషా శాస్త్రనియమములను ముచ్చటించుటయుఁ బ్రాచీనశబ్దస్వరూపము నేర్పఱచు

టయు లోకవిరుద్ధము. మ రేకవియును నిట్టి ప్రయోగములను జేసినటులు గానరాదు. ఈగ్రంథమును భాషాశాస్త్రపరిశోధనల ననుసరించి నూతన దృక్పథముతోఁ బెక్కు విషయములు చర్చింపఁబడినవి. వివాదాంశములు చాలఁగలవు. పాఠకులు స విమర్శకులై క్షీరోదకన్యాయమున నందలి గుణమునే గ్రహింతురు గాక.

తాతాచరిత్రము.

ఇది కాకినాడనివాసులు కొమాండూరి శఠకోపాచార్యులు ఎం.ఏ; బి.యల్. గారిచే రచింపఁబడినది. భారతదేశమున సుప్రసిద్ధపురుషులలోఁ బరిగణింపఁబడిన జంషడ్జీ నస్సర్వాంజీతాతాగారి జీవితచరిత్రమును సులభ శైలినాంధ్రమున రచియించియీగ్రంథకర్తలాంధ్రయువకులకు మహో పకార మొనర్చియున్నారు. జీవితచరిత్రములు (Biographies) మన భాషయందు విరళముగఁ గలవు. మహాపురుషుల జీవితచరిత్రము లితిహాస మున కాధార మగుటయే గాక యట్టివాని కలయికయే యితిహాస మగు చున్న దని పాశ్చాత్యవిమర్శకు లిటీవల గ్రహించియున్నారు. అటులగు చో నిట్టి జీవితచరిత్రము లితిహాసభాగములే యనం దగి, యువకులహృ దయముల నుదారభావము లుద్భవింపఁజేయుచు, వారిభావిజీవితమునకు ను, దేశోద్ధరణమునకును మార్గదర్శకము లగుచున్నవి. తాతాగారి నిరా డంబరజీవితము, దేశసేవయు, వ్యాపారదక్షతయు, దాతృత్వము, కార్యదీక్ష మున్నగు సద్గుణములు మనకనులకుఁ గట్టునటులుగ వారిజీవితచరిత్రము వ్రాయఁబడినది. గ్రంథకర్తలాంగ్లభాషయందు, హారిసు, వాచా, మొదల గువారు రచించిన గ్రంథముల యొక్కయు వ్యాసములయొక్కయు సార మును గ్రహించి మొదట 1921 సంవత్సరమునఁ బ్రకటించిన తమగ్రంథ మును బహువిషయముల మార్చి నూతనముగఁ బ్రకటించిరి. పాశ్చా త్యులలో ఫ్రేజరు, జాకిన్సు మొదలగువారు తాతాను గూర్చి వ్రాసిన ప్రశంసావాక్యములే యాతనిఘనతను ఘోషించుచున్నవి. ఇట్టిగ్రంథము లాంధ్రాభ్యుదయమునకు వికాసమును గూర్చునసుటలో నెట్టిసందియము నుండదు. వెల పదియణాలు. గ్రంథకర్తలయొద్ద దొరకును.

కావ్యాత్మ.

రచయిత శ్రీమాన్ శేట్లూరి వేంకటరాఘవఅయ్యంగారు-బెజవా
ప్రకాశకులు:-ఆంధ్రగ్రంథమాల చెన్నపురి, ఇరువదియాఱవ
చరణము, వెల. 2 రూపాయిలు. పుటలు 4-327.

భరతముని మొదలు పండితరాయజగన్నాథునివఱకు సంస్కృతాలంకారశాస్త్ర మెట్టిపరిణామమునుఁ జెందినదియునుఁ దెలుపుటయే దలి ప్రధానాంశము. విశ్వజనీన మగు గీర్వాణభాషావాఙ్మయము నికషోపల మనఁదగిన యలంకారశాస్త్రతత్త్వమును జరిత్రాత్మకము దెలుపుగ్రంథము లాంధ్రభాషలో లేవు. శ్రీవేంకటరాఘవయ్యంగా కొఱఁతఁ దీర్చినందునఁ బ్రశంస్యులు-

ఈగ్రంథమునకు మాతృక యాంగమునఁగల సుశీలకుమార గారి 'సంస్కృతాలంకారశాస్త్రచరిత్ర' ద్వితీయభాగము- గ్రంథక పీఠికయందు పాండురంగవామనకాణే, శంకరను మొదలగు విద్వాం లాంగ్లమున రచియించిన గ్రంథములు పరిశీలించినట్లు వ్రాసినను పై లకుమారసుధీగారి గ్రంథమునకే యిది యనువాద మని చెప్పనొప్పు అయినను శ్రీవేంకటరాఘవ అయ్యంగారు మూలగ్రంథాభిప్రాయాను రముగ, నాంగ్లమురాని సంస్కృతాంధ్రపండితుల కుపయోగించునట్లు ని రచియించియుండుట శ్లాఘాపాత్రము.

శాస్త్రతత్త్వరచనమును గావింపఁబూనునట్టి గ్రంథకర్తలు, కేవల వాదములపై నాధారపడక, యనువాదములకు మూలము లగుగ్రం రంపరను లెస్సగఁ బరిశోధించి రచియించుట శాస్త్రీయవాఙ్మయా ద్ధికి నుత్సాహదాయకము. కావ్యాత్మగ్రంథకర్త కేవలము 'డే' గారి సి తము లనువదించుటచే నచ్చటచ్చట ప్రమాదములు దొరలినవి. గ్ర రచనాపథకము మనకు నూతనమైనను గ్రంథమున కాధారములగు కారగ్రంథములలోని విషయములు, విమర్శనములు సిద్ధాంతములు కుఁ గ్రొత్తవిగావు. 'డే' గారి గ్రంథము ప్రకటింపఁబడిననాఁటినుండి, సిద్ధాంతములే పెక్కు తారుమారైనవి. పరిశోధకుల కవి తెలిసినయవి కావున గ్రంథకర్తగారు, మూలగ్రంథములను గూడఁ బరిశీలించి నూ పద్ధతులపై, నిట్టి గ్రంథము లింకను సులభశైలిలో రచియించి భా సేవ సేయుదురుగాత!

భాసుఁడు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఎ., బి. ఎల్. కాకినాడ.

---

7. భామహుఁడు (7 వ శతాబ్దము) తనకావ్యాలంకారమున న్యాయవిరోధమున కుదాహరణ మొసంగుచు, ప్రతిజ్ఞాయౌగంధరాయణము నందలి కథను విమర్శించియున్నాఁడు. (పరిచ్ఛేద. 4- శ్లో. 40-47)

విజిగీషు ముపన్యస్య వత్సేశం వృద్ధదర్శనమ్
తస్యైవ కృతినం పశ్చా దభ్యధా చ్చారశూన్యతామ్. 40
అంతర్యోధశతాకీర్ణం సాలంకాయననేతృకమ్-
తథావిధం గజచ్ఛద్మ నాజ్ఞాసీ త్సస్వభూగతమ్. 41
యదివో పేక్షితం తస్య సచివైః స్వార్థసిద్ధయే
అహో నుమందిమా తేషాం భక్తిర్వా నాస్తి భర్తరి. 42
శరా దృఢధనుర్ముక్తా మన్యునుద్భి రరాతిభిః
మర్మాణి పరిహృత్యాస్య పతిష్యంతీతి కానుమా. 43
హతోఽనేన మమభ్రాతా మమపుత్రః పితా మమ
మాతులో భాగినేయశ్చ రుషా సంరబ్ధచేతసః. 44
....
సచేతసో వనేభస్య చర్మణా నిర్మితస్య చ
విశేషం వేద బాలోపి కష్టం కిను కథంను తత్. 47

ఇంకుఁ బ్రతిజ్ఞాయౌగంధరాయణమని స్పష్టముగఁ దెలుపకున్నను, భామహుఁడు దానినే ముందిడుకొనెనని 'హతోఽనేన మమభ్రాతా' అనుశ్లోకము సూచించుచున్నది. ప్రథమాంకమున హంసుని ప్రాకృత వాక్యముల 'అణేణ మమ బాదా హదో, అణేణ మమపిదా, అణేణ మమ సుదో, మమవయస్సత్తి...' భామహుఁడు సంస్కృతీకరించెనని తోఁచుచున్నది. కొందఱు విమర్శకులు భామహుఁడు బృహత్కథను విమర్శించెను గాని ప్రతిజ్ఞాయౌగంధరాయణమును గాదని వ్రాసిరి. అది యుక్తియుక్తము కాదు. బృహత్కథాస్వరూపమే మన కుపలబ్ధము కానపుడు దానియందు 'హతోఽనేన...' అనునది కల దని యెటు విశ్వసింపఁగల

ము ? అది కథాసరిత్సాగరమున లేదు. ఉపలబ్ధ మగు ప్రతిజ్ఞాయౌగ
రాయణమును ద్రోసిపుచ్చి బృహత్కథయందుఁ గల దనుట వింతగను
ది. మఱియు నలంకారగ్రంథములఁ దత్కర్తలు విమర్శనముకొఱకు
బ్రకటింపఁబడిన నాటకాదుల నుదాహరణముగఁగొనుట స్వాభావిక
భామహుని ప్రతిజ్ఞాయౌగంధరాయణకర్తయే యనుసరించి 'హతో
నేన మమభ్రాతా...' యనుదానిని దననాటకమునం జేర్చికొనె. నను
కుఁ దగిన యాధారములు మృగ్యము.

8. వామనుని కావ్యాలంకార సూత్రములందు (క్రీ. శ. 8
శతాబ్దములు).

'శరచ్చంద్రాంశుగౌరేణ వాతావిద్ధేన భామిని
కాశపుష్పలవే నేదం సాశ్రుపాతం ముఖం మమ'

అను స్వప్నవాసవదత్తమునందలి శ్లోకము (అంకము IV శ్లో.
వ్యాజోక్తి కుదాహరణముగ నొసంగఁబడినది.

'యాసాం బలి ర్భవతి మద్గృహదేహళీనాం' అను చారుదత్త శ్లో
ము (అంక. I శ్లో. 2) 'యో భర్తృపిండస్యకృతే న యుధ్యేత్' అ
ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని శ్లోకపాదమును (అంక. IV శ్లో.
గూడ నుదాహరింపఁబడినవి.[1] తిరువనంతపురనాటకములలో నివి య
యుఁ గలవు. ఇదియే చారుదత్త, వాసవదత్త, ప్రతిజ్ఞాయౌగంధరాయ
ముల ప్రాచీనతను నిరూపించుచున్నది.[2] హీరానందశాస్త్రిగా రూహిం
నటు లివియన్నియు లోకోక్తులవంటివి గావు.[3]

9. బాణుని హర్షచరితములోని 'సూత్రధారకృతారమ్భైః' అను
శ్లోకము పైని సూచింపఁబడినది. భాసునినాటకములు సూత్రధారప్ర
శానంతర మంగళశ్లోకముతోఁ బ్రారంభింపఁబడుటచే బాణుఁడు భా
నాటకముల కది ముఖ్యవిషయముగ నిరూపించియున్నాఁడు. భాసు

1. నిర్ణయసాగరప్రతి పు. 57.
2. " పు. 60, 69.
3. 'Bhasa and the authorship of the thirteen Trivendrum plays — Memoirs of *Archaeological Survey No. 28.*

డనుకవి నాట్యశాస్త్ర మొకదానిని రచించినటుల రాఘవభట్టు వ్యాఖ్యానమునఁ గలదుగదా! భరతుని నాట్యశాస్త్రమునకు విరుద్ధముగ మఱియొకశాస్త్రమును రచించి యందులకు నిదర్శనముగ నీనాటకముల వ్రాసియుండెనా? నాట్యశాస్త్రము భాసునకుఁ దెలియ దనుట యొప్పదు. అవిమారకమున (అంక. II) 'అత్థి రామాఅణం ణామ ణట్టసత్థం-(అస్తి రామాయణంనామ నాట్యశాస్త్రం)-అని నాట్యశాస్త్రము ప్రశంసింపఁబడినది. అది పాణిని కాలమునాఁటి నటసూత్రములనుగూర్చివ్రాయఁబడియుండ లేదు. మఱియు మిగిలిన నాటకములయందు- ప్రకరణ, విష్కంభక, మిశ్రవిష్కంభక, ప్రవేశ, ప్రస్తావనాదులు వాడఁబడినవి. పంచరాత్రమున[1] బృహన్నల ప్రాకృతమున విరాటరాజుతో సంభాషింపఁబోవ, నతఁడు 'ఊర్జితంకర్మ; సంస్కృత మభిధీయతామ్' అని పలుకును. కావున భాసునికి నాట్యశాస్త్రజ్ఞానము గల దనుట స్పష్టము.

భరతశాస్త్రవిరుద్ధముగ నూరుభంగమున దుర్యోధనుఁడును, ప్రతిమానాటకమున దశరథుఁడును, నభిషేకనాటకమున వాలియు, బాలచరితమునఁ జాణూరముష్టికకంసులును నాట్యరంగమున మృతిఁజెందుదురు. దీనివలనఁ గవి భరతునికంటెఁ బ్రాచీనుఁ డనరాదు. భరతనాట్యశాస్త్రనురోధముగ, కళ్యాణసౌగంధిక, ఆశ్చర్యచూడామణులయందు రంగమున యుద్ధము ప్రదర్శింపఁబడినది. విద్ధసాలభంజికయందు 'తతః ప్రవిశతి విబుద్ధో విదూషకః సుప్తాచ బ్రాహ్మణీ; బ్రాహ్మణీ ఉత్స్వప్నాయతే' అనియుఁ గలదు. పార్వతీపరిణయవిద్ధసాలభంజికాదుల వివాహమంగళము రంగస్థలమున జరుపఁబడినది. గవినామము ప్రస్తావనయందుఁ దెలుపఁబడవలయు నని నాట్యశాస్త్రము ఘోషించుచుండఁ (V-154) బెక్కునాటకములయందును భాణములయందును కవినామము గానరాదు. ఇట్టివిషయములు కవియొక్క స్వతంత్రతను సూచించును, లేనిచో నతఁడు మఱియొకనాట్యశాస్త్రపద్ధతి నవలంబించె ననవలయును.

బాణుఁడు 'సూత్రధారకృతారమ్భైః' అని వ్యర్థముగఁ బలికె ననరాదు. భాసుఁ డవలంబించిన పద్ధతినే కాలక్రమమున దాక్షిణాత్య

1. పుట. 34.

లగుశక్తిభద్రాదు లనుసరించి రనఁదగును. ఇఁకఁ బతాకభూమికాయుక్త లని బాణుఁడు వ్రాసినది మననాటకచక్రమునఁ గననగునా?

"...నాటకై ర్బహుభూమికైః । సపతాకై ర్యశో లేభే భాసో దేవకులైరివ"॥ అనికదా బాణుఁడు వ్రాసెను. భాసుఁడు తననాటకచయంబునఁ బాత్రములను విశేషముగఁ జేర్చియున్నాఁడు. స్వప్నవాసవదత్త ప్రతిజ్ఞాయౌగంధరాయణముల 16 పాత్రములును, అవిమారకమున అభిషేకమున 17, బాలచరితమున 37, పంచరాత్రమున 19, ప్రతిమానాటకమున 21 పాత్రములును గలవు. 'నాటకై ర్బహుభూమికైః' అను బాణవచన మీనాటకములకు వర్తించుచున్నది.

సపతాకైః :—బీజబిందుపతాకప్రకరీకార్యలక్షణము లర్థప్రకృతు లని నాట్యశాస్త్రములు చెప్పుచున్నవి. అందు పతాక యనునది-

'య ద్వృత్తం హి పరార్థ్యం స్యా త్ప్రధాన స్యోపకారకమ్ ప్రధానవచ్చ కల్ప్యేత సా పతాకేతి కీర్తితా'॥ అని భరతునిచే (19-నిర్వచింపఁబడినది. 'సానుబంధం పతాకాఖ్యం ప్రకరీచ ప్రదేశభాక్' అనిదశరూపకమునఁ గలదు. 'దూరం య దనువర్తతే ప్రాసంగికం పతాకా । సుగ్రీవాదివృత్తాంతవత్ । పతాకే వాసాధారణనాయకస్యేవ త్తముపకారికత్వాత్' అని ధనికునివ్యాఖ్య. సాహిత్యదర్పణకారుఁడును 'వ్యాపి ప్రాసంగికం, వృత్తం పతాకే త్యభిధీయతే' అని వ్రాయున్నాఁడు. ప్రధానేతివృత్తమునకు సహకారియై గ్రంథాంతమువఱకుండునది పతాక యని వీరియభిప్రాయము. (An episode which has no purpose in itself but is put in by the author for serving as a foil to the principal theme-Professor P. V. Kane in his edition of the Harsha Charita notes P. 12). అట్టివి తిరువనంతపురనాటకములఁ గల వని పలువు రూహించుచున్నారు. స్వప్నవాసవదత్తమునఁ బద్మావతియొక్కయు, అభిషేకనాటకమున సుగ్రీవుని యొక్కయు, ప్రతిమానాటకమున భరతుని

యొక్కయును, బాలచరితమున సంకర్షణునియొక్కయు వృత్తాంతములును బతాక కుదాహరణములుగ వీరు గైకొనుచున్నారు. అందువలన బాణ వచనము సంపూర్ణముగ నీనాటకములకు వర్తించుచున్న దని మనము దెలిసికొనవలసియున్నది.

తిరువనంతపురనాటకముల నాట్యశాస్త్రవిశేషములు మఱికొన్ని గలవు. ఆకాశభాషితము పెక్కుతావుల వాడఁబడినది. నాటకేతివృత్తము త్వరగ నడచుటకై వార్తాహరణమునకుఁ బోయినభటులు తత్క్షణమే తిరుగఁ బ్రవేశించి రని వర్ణింపఁబడినది. 'నిష్క్రమ్య ప్రవిశ్య' అని పెక్కునాటకములఁ గలదు. తగినయవకాశ మీయక పాత్రముల నిట్లు ప్రవేశనమొనర్చుట కాళిదాసాదులనాటకములయందు గానరాదు. అభిషేకనాటకమున రామరావణయుద్ధమును విద్యాధరత్రయము వర్ణించుటయుఁ, బంచరాత్రమున దుర్యోధనుని యజ్ఞమును బ్రాహ్మణత్రయము ప్రశంసించుటయు, నూరుభంగమున గదాయుద్ధమును చారత్రయము వర్ణించుటయు నేకకర్తృత్వమునే సూచించుచున్న దనియును వింటర్నిట్జి (Winternitz) గా రభిప్రాయపడుచున్నారు.

10 దండికావ్యాదర్శమున (2-226).

'లింప తీవ తమోఽంగాని వర్ష తీవాంజనంనభః' అను శ్లోకపాదమునందలి యలంకారములు విమర్శింపఁబడినవి. ఇది కొందఱుపండితు లూహించినటులు సుభాషితముకాదు. ఆలంకారికులు కావ్యనాటకకర్తలను విమర్శించుటయే సహజము కాని యాలంకారికగ్రంథములనుండి కావ్యనాటకకర్తలు శ్లోకములఁ గైకొందు రనుట యుక్తియుక్తముకాదు. పైశ్లోకపాదము బాలచరిత చారుదత్తములందుఁ గన్పట్టుచున్నది. అందువలన బాలచరితచారుదత్తముల రచించిన కవియు దండిమహాకవికిఁ బూర్వుఁడనుట నిస్సంశయము. వల్లభదేవ శార్ఙ్గధరు లీశ్లోకమును విక్రమాదిత్య మేంఠుల కంటఁగట్టిరి. అది ప్రమాణరహితము. మృచ్ఛకటికమునందును గల దనిన మృచ్ఛకటికాచారుదత్తములకుఁ గలసంబంధము ముందు విమ

ర్శించి చారుదత్తమే మృచ్ఛకటికమున కాధార మని నిరూపింపఁబడు:

మఱియుఁ గావ్యాదర్శము (II- 237) నందలి యీశ్లోకము స్వప్నవాసవదత్తమునఁ గల శరచ్చంద్రాంశుగౌరేణ (IV- 7) యను నితోఁ బోల్చి చూడుఁడు.

ఆనందాశ్రు ప్రవృత్తం మే కథం దృష్ట్వైవ కన్యకామ్ ।
అక్షి మే పుష్పరజసా వాతోద్ధూతేన దూషితమ్.

కావ్యా—II-2

ఇందలి భావసాదృశ్యమును గమనించినచో స్వప్నవాస కర్త యగు భాసుఁడు దండికిఁ బూర్వుఁ డనుట నిర్వివాదాంశముక దండిమహాకవి క్రీ. శ. ఏడవశతాబ్దమునఁ గలఁ డని విమర్శకులు నైకొ చున్నారు. బాలచరితచారుదత్తస్వప్నవాసవదత్తముల రచియించినభా డాతనికిఁ బూర్వుఁ డగుటవలన నేడవశతాబ్దమునకు ముందుండె ననుట యుక్తము.

11. దిఙ్నాగాచార్యవిరచిత మగు 'కుందమాల' యను నా మున 'శుశ్రూషితవ్యః ప్రతిమాగతో మహారాజః' అని కలదు. (అ 1-పుట10).[1] కవి దిఙ్నాగుఁడా ధీరనాగుఁడా,వీరనాగుఁడా యనువి మింకను సంశయగ్రస్తమై యున్నది. దిఙ్నాగకవి క్రీ. శ. 5, 6 శత ములవాఁ డనియును, 'దిఙ్నాగానాం పథిపరిహరన్' అను మేఘసం శ్లోకభాగము కాళిదాసుని కతఁడు సమకాలికుఁ డని సూచించు దనియునుఁ గొందఱు వ్రాయుచున్నారు. ఆశ్లోకము ప్రక్షిప్త మనియ నొకవేళ నది మేఘసందేశములోని దయినను దానియం దట్టిగాథ యును ధ్వనించుట లేదనియును మఱికొందఱ మతము. కుందమా ప్రకాశకులు దమ యుపోద్ఘాతమున నీగ్రంథ మయిదవశతాబ్దాదియం రచింపఁబడియుండు నని యూహించుచున్నారు.

'ప్రతిమాగతో మహారాజః' అను కుందమాలావాక్యము దిఙ్నాగుఁడు భాసుని ప్రతిమానాటకమును స్మరించియే యటులు

1 ఈ గ్రంథము దక్షిణభారతగ్రంథమాలయందుఁ బ్రకటింపఁబడినది.

యుండున్నని తోఁచుచున్నది. ప్రతిమానాటకకర్తయు దిఙ్నాగునికిఁ బూర్వుఁడై యుండును. భాసమహాకవినాటకమునఁ దక్క మఱి యెచ్చటను బ్రతిమాగృహనిర్మాణము గానరాదు. తమ పూర్వులకుఁ బ్రతిమాగృహనిర్మాణ మొనర్చి వారిని బూజించుట ప్రాచీన హైందవసంప్రదాయమై యుండవగును.

ఈవిషయమువలన శ్రీహర్షునికాలమునఁ గలధావకుఁడే భాసుఁడనువాద మప్రస్తమయిన దనియుఁ బ్రతిమానాటకకర్త యగు భాసుఁడయిదవశతాబ్దమునకుఁ బూర్వుఁడై యుండు ననియు భాసవాదు లగు మంకడ్ గారు వ్రాయుచున్నారు.[1] వీరివాదమును విమర్శించుచు కాణే, చింతామణిగార్లు భండార్కరుప్రాచ్య పరిశోధకసంఘపత్రికయందే వ్యాసములను వ్రాసియున్నారు. ప్రతిమాశబ్దమునుబట్టి ప్రతిమానాటకము దిఙ్నాగునికిఁ దెలియు ననుట సరి కా దని వీరియాశయము.[2] వీరివాదమసమంజసము. ప్రాచీనహైందవులు తమపూర్వులను బ్రతిమారూపముగ నర్చించుచుండి రని మనకుఁ బ్రతిమానాటకమునుండియే తెలియుచున్నది. అట్టి సంప్రదాయమును దిఙ్నాగుఁడు ప్రతిమానాటకమునుండి గైకొని తనగ్రంథమునఁ జేర్చుకొని యుండు నని మన మూహింపవగును. మహాకవి కాళిదాసుఁడును దనరఘువంశమున (సర్గ 14-శ్లో 15.) 'బాష్పాయమాణో బలిమన్నికేత మాలేఖ్యశేషస్య పితు ర్వివేశ' అని వర్ణించి యున్నాఁడు. ప్రతిమారూపమునకు మాఱుగ నిట నాలేఖ్యమునే కవి వర్ణించినదు, నిదియునుఁ బై సంప్రదాయమునే స్మరియింపఁజేయుచున్నది.

12. ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని (అంక. 4- శ్లో. 3).

నవం శరావం సలిలస్యపూర్ణం
సుసంస్కృతం దర్భకృతోత్తరీయమ్
తత్తస్య మాభూ న్నరకంచ గచ్ఛేత్
యో భర్తృపిండస్య కృతే న యుధ్యేత్.

---

1. Annals of the Bhandarkar Oriental Research Institute Vol. IX-P. 333-334.

2. Do. Vol X-P. 155 & P. 157.

అనుశ్లోకము కౌటిల్యునియర్థశాస్త్రమునఁ గననగుచున్నది. (క
10. అధ్యాయ. 3) అర్థశాస్త్రము క్రీ. పూ. 3 శతాబ్దమున రచియిం
బడెననియు, భాసునిశ్లోకమును గౌటిల్యుఁ డుదాహరించె ననియు గ
తిశాస్త్రిగారు వ్రాసియున్నారు. పాశ్చాత్యవిమర్శకు లగువింటర్ని
(Winternitz), జాలీ (Jolly), కీత్ (Keith) మొదలగువా
క్రీ. శ. 3, 4 శతాబ్దములలో నాగ్రంథము రచియింపఁబడి యుండవచ్చ
నని తలంచుచున్నారు. అది మన మంగీకరించినచో భాసుఁడు క్రీ
3, 4 శతాబ్దములకుఁ బూర్వమున నుండియుండును. వామనుఁ డీశ్లోక
నందలి నాల్గవపాదమును తనగ్రంథమున నుదాహరించెనని యిదివఱ
గ్రహించియున్నాము. పైశ్లోకసందర్భమును బరిశీలించినచో భాసు
కౌటిల్యునిగ్రంథమునుండి యాశ్లోకమునుఁ గైకొనియె ననుట సము
ముగఁ గన్పట్టదు. ప్రతిజ్ఞానాటకకర్తయు, కౌటిల్యుఁడును మఱియొక గ్ర
థమునుండి గైకొని రనుటయును యుక్తము కాదు. అర్థశాస్త్రకర్త
భాసునిశ్లోకమును గైకొనియె నని 'అపీహశ్లోకౌ భవతః' అను సూ
త్రవాక్యము సూచించుచున్నది. ఈశ్లోకము మనునీతియను గ్రంథమ
గూడఁ గల దని మానవల్లి రామకృష్ణకవిగారు వ్రాయుచున్నారు.[1]
మనకు లభించియుండ లేదు.

13. సోమప్రభాచార్యుఁడు (12 వ శతాబ్దము) తనకుమారపా
ప్రతిబోధ[2]మను ప్రాకృతకావ్యమునఁ బ్రతిజ్ఞాయౌగంధరాయణమునం
యుదయనకథను వర్ణించుచు నందలిశ్లోకము (III-9) నొకదానిఁ
కొని సంస్కృతముననే తనగ్రంథమునఁ జేర్చియున్నాఁడు.

యది తాం చైవ తాం చైవ తాం చై వాయతలోచనామ్
న హరామి నృపస్యార్థే నా హం యౌగంధరాయణః॥

1. Third Oriental Conference Madras - Summary of Paper Page 4.

2. బరోడాప్రతి పుట - 81.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౫. { ధాతృనామ సంవత్సరము. జ్యేష్ఠాషాఢమాసములు. } సంచిక ౨.

ఆధునికవంగవాఙ్మయము.

ఆధునికవంగవాఙ్మయమును గూర్చి డాక్టరు కాళీదాస నాగమహాశయు లిట్లు వ్రాయుచున్నారు.

"రవీంద్రనాథుఁడు తన నిర్మాత్మకళా వైదుష్యముచేత వాఙ్మయమున కున్నతస్థానమును గల్పించి 1913 వ సంవత్సరమున నోబెలు బహుమతిని బొందెను. నాఁటి నుండియు వంగవాణిని బలవత్తరముగ నుండిన ప్రాచీనాంగ్లేయ సారస్వతానుబంధము సడలినయది. స్వభావవర్ణనములకు బ్రాధాన్యము, కల్పనాదుల కప్రాధాన్యముచు ఘటిల్లినవి. వానితోపాటు యుద్ధానంతరశైథిల్యము, శృంగారభావముఖ్యతయు, యూరోపుఖండాంతర్గత సారస్వతవిప్లవమును వచ్చినవి. నూతనపథాన్వేషణ పరిశోధనములతో స్వతంత్రత కొఱకు విశేషపరిశ్రమ మొనర్చుటయును, నీతిశాస్త్రనియమోల్లంఘనము, రమణీమూర్ధప్రతిపాదకౌచిత్యధిక్కారమును గన్పడుచున్నవి. నీతిరహితము లగు నీవితండపద్ధతులు తాత్కాలికములై సజీవనవ్యకవితాసృష్టికి మార్గదర్శకములు గావచ్చును. మేధాసంపన్ను లగు వంగనరనారీమణుల స్వయంకృషి పరిశోధనములచే సాంఘిక, తాత్త్వక, చారిత్రిక, వైజ్ఞానిక సంబంధ మగు స్థిరవాఙ్మయ మభివృద్ధిని గాంచి, భావివాఙ్మయవికసనమునకుఁ దోడ్పడు నని విశ్వసింపుచున్నాము."

పై విషాదసూచకము లగు కాళిదాసనాగమహాశయునివాక్యము లిటీవల మహారాష్ట్రవాఙ్మయమును గూర్చి ప్రొఫెసరు భాగవత్ గారు బొం

బాయిపట్టణమున నిచ్చిన యుపన్యాసమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్న
(P. E. N. పత్త్రిక 7-3-1935).

కర్ణాటకేరళవాఙ్మయముల యాధునికదశను గూర్చి పరిషత్ప
(సంపు. 24 పు. 118-119) యందు ప్రకటించితిమి. నేటిహైందవ
యముల స్థితియంతయు నొకరీతిగనే యున్నదనుటకుఁ బైవాక్యములే
ర్శనములు. ఆంధ్రయువకు లీపఁడితాభిప్రాయములను దిలకించి యా
భావ నుద్ధరింపవలయును. అన్నివిషయముల వంగదేశమునే యా
ముగఁ గైకొను నేఁటి యాంధ్రకవిబృంద మందలిగుణమును మాత్ర
గ్రహించి దోషములఁ ద్యజించునుగాక.

పొగడదండ.

శ్రీనాథుని దనిచెప్పఁ గొనఁబడు నొకపద్యములో "కవిరా
ఠంబు కౌఁగిలించెనుగదా పురవీథి నెనురెండపొగడదండ" యని కల
శ్రీ బండారు తమ్మయ్యగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక 24 సంపు
ర వ సంచికలో (౧౩౬ పుట) "శ్రీనాథకవిప్రయోగము" లను
ములో, నధోజ్ఞాపికలో-"ఈసందర్భములో మఱియొకసంగతి ప్రశం
చుట యప్రస్తుతము కాదు. పయిపద్యములో మొదటిపాదము
రార్థములో "ఎనురెండ పొగడదండ" అని కాని "ఎనురెండఁ బొ
దండ" యని కాని పాఠ మెట్లున్నను నందలి భావ మేమో బాగుగ గో
రించుటలేదు. పద్యమందలివిషయము, ఒడ్డెరాజులు పన్నియఁజా
శ్రీనాథు నవమానించి బాధపెట్టినవిధము. రెండు, మూఁడు, నాలు
పాదములలోని "నల్లగుండు, వెదురుగొడియ, నిగళయుగము" అనుశబ్దా
లీయవమతి విధానమును బ్రకటించు చుండఁగా గౌరవస్ఫోరక మ
"పొగడదండ" మొదటిపాదమునఁ బ్రసక్తి సంగతముగాలేదు. శ్రీనాథు
పాఠము "ఎనురెండఁ బొరకదండ" అని యైయుండు ననియు, పొ
యనఁగా గడ్డిపరక యనియుఁ దత్పరిషత్సభ్యులు శ్రీవసురాయక
శేఖరులు నాతో ముచ్చటించిరి. అది యుచిత మనియే నాతలంపు.
లాలోచింతురుగాక" అని లిఖించిరి.

ఆలోచింపవలసినవిషయమే. అందులకు బొగడదండ యనియే చదివెదరు. పొరకదండయని యెవ్వరును వాడుట లేదు. (నాయెఱుకలో) ఆలయములకుఁ గొనిపోవునపుడు మేఁకలకు మెడలో వేఁపాకుతోరణము లు కట్టెదరు. పూలుచుట్టెదరు. గుండములంబడువారు(వీరతేఁజూపుటకై) రక్తమాల్యాంబరములం దాల్చు వారని పెద్దలవలన వినికి.

తిమ్మకవి శేషధర్మములు పద్యకావ్యములో—

గీ. బురదగుంటలోఁ ద్రొబ్బియుఁ బొగడదండ
చుట్టి రాయెత్తి యిల్లడవెట్టి మఱియు
నెంత బాధించినను ధన మీయఁ డయ్యె-

అని వాడినాఁడు. మూలములో:-

శ్లో. శృంఖలా శతసంయుక్తః కాష్ఠపాషాణపీడితః
బహుధా భజ్యమానోపి తదా నోదత్తవాన్ ధనమ్.

అనికలదు. మూలములో లేని పొగడదండను శ్రీనాథునిదను పద్యమునుబట్టి చేర్చియుండును. పొగడదండ గౌరవస్ఫోరక మనుసందేహమున్నచోఁ 'బూలదండ' యనుకొనుట మంచిది. ఏవో నిర్గంధకుసుమము లని సంతసింపవచ్చును. పూలదండలు వధ్యచిహ్నములలోనివి. పొరక గడ్డిపరక యనుకొనుటకంటెఁ జీఁపురుపొరకయనుకొనిన మఱింత యగౌరవస్ఫోరకముగా నుండును, గాని, యెవ్వరును బొరకను, బొరకదండను వధ్యచిహ్నముగఁ గాని యవమతివిధానముగాఁ గాని వాడుచున్నారా యని వెదకవలయును. పూలదండ వధ్యచిహ్న మని- అభిజ్ఞానశాకుంతలములో షష్ఠాంకమున-

"జాణుఅ పుల్లన్తి మేహత్థా ఇమస్స వహస్స సుమణాపిణద్ధుం- తెనుఁగు-జానుకా! తల నరకకముందు పూలదండలు వేయవలెను గదా యీపచ్చెకానికి, నాచేతు లాపనికోసము గులగులలాడుచున్నవిరా." అని వసురాయకవిగారి తేటతెనిఁగింపు.

'Januka, my hands are itching to fasten the garland of flowers for the execution of the man'

రామచంద్రకాళేగారి యాంగ్లము. పువ్వులదండయే, పొవడదండ, పొగడదండలక్రింద నానోట నానోట మాఱినదేమో.

ఎదురెండయనెడు పొగడదండ కంఠమును కౌఁగిలించిన దృ
ష్టాంతమున్నను నవమతివిషయములోఁ గంఠమునఁ బూలదండలు వేయ
వాడుకయైనట్లు స్ఫురించుచున్నది. పూర్వము వధించుటకే పూల
లు వేయునాచార ముండఁగా నవమానించుట కుండుట వింత కాఁ
దు. వధించుట యనఁ జంపుటయే. "వధ్యాః శీర్షచ్ఛేద్యాః"- ము
విమ్యః, మొదలగునవి వధించుట యనఁ జంపుట యనియే య
జెప్పుచున్నవి. ఉంగరము దొంగిలించినాఁ డనుకొనుఁడు. దొంగ
శిక్ష,కొఱత యెక్కడనయిన న్యాయమా: ఈపూర్వన్యాయమును
యాలోచింపఁదగినదియే.

శ్రీనాథునికి ధనమీయనికారణముననే యవమతికై పొగడ
చుట్టిరి. తిమ్మకవియును ఋణవిమోచనవిషయముననే శేషధర్మములో
నికిఁ బొగడదండ చుట్టినాఁడు. కాళిదాసాదులు చంపుటకే చుట్టించిన
ఏయొడ్డెరాజులైనను శ్రీనాథునంతటికవి నేఁడునూఱుటంకము
చెల్లింపలేదని చెల్లింపలేకపోయినాఁడని యంతటియవమానము చే
న నెడ్డెతనముగనే తోఁచుచున్నది. రూపాయకు మూఁడుటంకము
అనఁగా టంకము రు. 0-5-4. ఈస్వల్పధనమున కంతటిశిక్ష యుచిత
ఉంగరపుదొంగకు తలసఱకింపు! న్యాయమాలోచింపుఁడు.

విజ్ఞులండఱును బొగడదండకో పొరకదండకో విమర్శింపుఁడు,
మొదట నీశ్రీనాథుని కృషీవలత్వమునకై విచారించెదను. ఇది భో
కాళిదాసుల కథలవలెనే కల్పితము- కృష్ణాతీరపు బొడ్డుపల్లె కథ
లగు నొడ్డెరాజు లెవ్వరో శ్రీనాథునికాలమునాఁటి రా జెవ్వఁడో
ము చెప్పుటంతకుఁ జారిత్రకులఁ దొందరపెట్టుచున్నాఁడను. ఆచరి
తెలిసినచో గొడ్డేలి, గొడ్డేటిపదములయర్థము విచారింతము. ఉం
సినచో గొడ్డేఱనియే యుండవలయును. "చెలియలికి నామ గొ
కలకపుట్టె"- క్రీడా. ఈకట్టుకథ లోకములో లేకున్నను- నేను గాదని
దించినను భాషకుఁగాని లోకమునకుఁగాని నష్ట ముండదు. కవికి బా
దోషము నారోపించిన లోకము కృషీవలుం జేసిన దనిన వింతలేదు.

విజ్ఞులు పైవిషయములన్నియు విమర్శించునపుడు బిలబిలా
ను పదమున కర్థమేమో కూడ నాలోచింతురుగాక. క్రొ. స

గ్రంథస్వీకారము.

1. స్పృశ్యాస్పృశ్యవివేకము:—ఏలూరు పవరుపేట నివాసులు బ్రహ్మశ్రీ కలపర్తి వేంకటకృష్ణశర్మ పాకయాజిగారు రచించినది. సుమారు 110 పుటల వచనగ్రంథము. ఉపన్యాసరూపము. ఇం దస్పృశ్యత, స్పృశ్యతలును వానిభేదములును మంచిచెడ్డలును జూపఁబడినవి. పంచభూతములయందును మంచిచెడ్డలు గల వని- మన మూహింపము గాని నిక్కముగా మంచిచెడ్డ లందుగల వని వెంచి విడఁదీయవచ్చును. నీరు-మంచిది, చెడ్డది, పవిత్రమైనది; నిప్పు-మంచిది, చెడ్డది, పవిత్రమైనది; భూమి-మంచిది, చెడ్డది, పవిత్రమైనది; గాలి-మంచిది, చెడ్డది, పవిత్రమైనది- ఇట్లు భేదములను గ్రహింపవచ్చును. అట్లే పదార్థములలో-తినుబండములలో, వాడుకొను వస్తువులలో మంచిచెడ్డ లున్నవి. స్పృశింపఁదగినవి యున్నవి. తగనివియున్నవి. స్పృశించిన లాభించునవి గలవు. నష్టమువచ్చునవియుఁ గలవు. ఈరీతిగా మంచిచెడ్డలు లాభాలాభములు విచారించి యుపన్యాసముం గావించిరి. వ్యతిరేకవాదులైనను వాదబలమునకైనఁ దోషనియుక్తులు నేర్చుటకైనను దీనిని బూర్ణముగ విమర్శకదృష్టితోఁ జదువఁదగినది. సాధారణులు తెలిసికొనఁదగు విషయములిందనేకములుగలవు. వెల రు. 0-8-0 గ్రంథకర్తగారియొద్ద దొరకును.

2. మాఘమాహాత్మ్యము:—గ్రంథకర్త కీ. శే. అబ్బరాజు శేషాచలశర్మగారు. ఆఱాశ్వాసములు. రెండువేలకు మించినపద్యములు. బహువిధోపాఖ్యానములతో, మాహాత్మ్యములతో నీగ్రంథము రచియింపఁబడినది. పద్మపురాణములోనుండి యీమాఘమాసమాహాత్మ్యము కథ గ్రహింపఁబడినది.

కవిత్వము మృదువైనది. పురాణోచితమగు భాషలో నున్న దనవచ్చును. సులభసంస్కృతాంధ్ర పదములతోఁ గూడినది, గాని, యపప్రయోగములు, వ్యాకరణదోషములు,ఛందోభంగములు నందందుఁగలవు.

మొదటఁ గొంత కవిగారిజీవితము వ్రాయఁబడినది. కృతజ్ఞతాపూర్వకవిజ్ఞప్తి, పండితాభిప్రాయము మున్నగునవి చేర్పఁబడినవి. చేతి

పొరపొ ట్లచ్చటచ్చటఁ గలవు. కొన్నిపద్యములు కవిత్వరీతికై, గ్ర
విషయమునకై చూపఁబడును.

సీ. కంచుపాత్రమున భుజించువానికి నాయు
వును గీర్తి బలమును బుద్ధి చాల
నధికమై కనుపట్టు, నాలుమగఁడు నొక
పాత్రయందు భుజింపవలయు నన్న
నది నూటయేఁబది యగుఫలములమొత్తు
కంచుగిన్నియయు జేయించవలయు
నటులుగాకుండిన నాదంపతులు భుజిం
చుట వేరువేరుగాఁ జూడవలయు
నుపనయనము కాకయుండిన మగవాని
పెండ్లికాని యాఁడుపిల్లదాని
ప్రౌఢలైన యాఁడువారలపొత్తున
భోజనమును జేయఁ బోసఁగ దెపుడు.

సీ. హరిభక్తిలేనిబ్రాహ్మణుఁడు దక్షిణలేని
శ్రాద్ధ మాచారము జరుగనట్టి
వంశము, ద్విజకర్మ వదలిన రాచటి
కము వంచన గల ధర్మమును గోష
మునఁ దపంబును గ్రంథముల పరిశీలన
లేని తెలివి భక్తిహీనమైన
భార్య సీతము లేని బ్రహ్మచర్యవ్రత
మగ్నిమండక వ్రేల్చినట్టి హోమ
మొుటరిగఁ జేయు భోజన మొుకరి నదుస
రించి జీవించువానికి నిచ్చునట్టి
కన్యవిధమును నెవఁడు మాఘమున శీత
జలములను దోఁగకున్న నాశనము నొందు.

వెల సాదాప్రతి- రు. 2. క్యాలికో రు. 3. రేపల్లె హైస్కూలు
నాంధ్రోపాధ్యాయులును గవిగారితనయులునునగు బ్రా॥ అబ్బరాజు
మంతరామశర్మగారియొద్ద దొరకును.

3. శ్రీ చౌడేశ్వరీ మాహాత్మ్యము:—మైసూరురాజ్యమునందలి కోలారుజిల్లాకుఁ జేరిన గౌనిపల్లె గ్రామవాస్తవ్యులు శ్రీయుత గుమ్మరాజు రామకవిగారిచే రచియింపఁబడిన మైదాశ్వాసముల పద్యకావ్యము. ఆంధ్రభాష నియమవంతమై నిలుకడగలది గావున నేదేశమున నున్నను నిక్కమైనభాషాభిమానముగలవా రేని సర్వజనులకును దెలియు హృద యంగమమగుశైలిని నిర్దుష్టముగఁ గవిత్వము చెప్పఁగలరు. బహుభాషా వేత్తలయ్యును బరభాషలను గౌరవించి పల్లెత్తును దూలనాడక స్వభా షను గాసరబీసర చేయు నాంధ్రులుగల యిక్కాలమున శ్రీవావిలి కొల ను సుబ్బరావుపంతులుగారు వ్రాసినట్లు సలక్షణభాషాగ్రంథములకు దుర్భిక్షము పట్టినది. శ్రీనాగపూఁడి కుప్పుస్వామయ్యగారు చెప్పినట్లుగాఁ గన్నడభాష ప్రబలముగా నున్న మైసూరురాష్ట్రమున నివసించుచున్న ను గవిగారు మాతృభాషయం దింతటి యనుపమానాదరమును నెఱపి యిట్టి మృదుపదసందర్భవిరాజమానం బగుకావ్యంబును రచించుట... వినుతిపాత్రము. కన్నడులకుఁ దెనుఁగుపై నింతవఱకు సరవలవలె దురభి ప్రాయ ముదయించుటలేదు. ఉదయించుటకు వలను లేనంతటిసాజాత్యము రెండుభాషలకును గలదు. నియమసహితమై వ్యాపించుచున్నయీయాం ధ్రభాషపై సదభిమానము గల మన రామకవిగా రిట్టి గ్రంథమును రచిం చి రనిన వినుతిసేయఁదగునుగాని వింతపడనక్కఱలేదు.

ఈగ్రంథమునకుఁ బ్రస్తావన శ్రీమాన్ రాళ్లపల్లె అనంతకృష్ణశర్మగారు లిఖించిరి. వడ్డాది సుబ్బారాయకవిగారు, వావిలికొలను సుబ్బారావుపం తులుగారు, నాగపూఁడి కుప్పుస్వామయ్యగారు, జనమంచి శేషాద్రిశర్మ గారు మున్నగు పండితులు తమసదభిప్రాయముల నొసఁగి యున్నారు. మచ్చునకుఁ గొన్నిపద్యములు—

మ. మనవు లెన్నఁగ వచ్చు దేవతలపై మౌనీంద్రబృందంబుపైఁ
దన కిర్వంకలఁ గొల్చు నయ్యుపనిషత్కాంతాళిపై భారతీ
స్తనగుచ్ఛంబులపైఁ జతుర్విధకటాక్షశ్రీల సారించి కొ
ల్వునఁ బొందామరగద్దెపై నెసఁగు వేల్పుంబెద్దఁ బ్రార్థించెదన్. పు. 2.

చ. ఇతరు లెఱుంగరానిపనియేని పరు ల్విసరానుగా కిలా
బతికి నిజార్ధదేహయగు భార్య యెఱింగిన హానిగల్గునే
సతి కెఱిఁగింపకుండినఁ గుశంకల కాస్పదమయ్యెఁ గదా
హితమతితో వచింపు మదియెట్టిదొ దాఁపఁగ నేల యియ్యెడన్.

ఉ. ఆయమరారినాయకుఁడు నాదిమశక్తిని గాంచి యిట్లనున్
మాయలకెల్లఁ బుట్టినిలు మాయసురాన్వయ మం చెఱుంగవే
మాయెఱుటం గనంబఱచు మాయలు మా కొకలెక్కలోనివే
మాయలమాఱివైన నిను మాయముసేయక మాన మానినీ. పు

ఇందలివిషయము సందర్శకబ్రాహ్మణుల కులదేవతయగు శ్రీచా
డేశ్వరి మాహాత్మ్యము. చాముండేశ్వరియును జౌడేశ్వరియును నొక్క
కథ లోకమున కపరిచితము గావున, ముందు, కొంతసంగ్రహముగఁ
జెప్పవలసినది. ఆశ్వాసములు, పుటల పైభాగమునఁ దెల్పిన జమ
లకుఁ గొంతసాయపడి యుండును. పద్యసంఖ్యయు నుండుట యవసర

ఈపుస్తకములోని 1-2 ఆశ్వాసములు 1938 సం॥రము
మీడియేటుపరీక్షకు మద్రాసువిశ్వవిద్యాలయమువారు నిపుణులచే
నిర్ణయించిరి. వెల రు 1. కవిగారియొద్దనే దొరకును.

4. శ్రీభర్గశతకము:—ఇదికూచిమంచి తిమ్మకవిసార్వభౌమ
తము. వృత్తశతకము. ప్రకాశకులు తూర్పుగోదావరిజిల్లా పెద్దాపుర
తాలూకాలోని గెద్దనాపల్లి (B. O.) లో సముద్రితాంధ్రగీర్వాణగ్రంథ
మాలకు సంపాదకులగు కూచిమంచి శ్రీరామమూర్తిగారు. వెల 0-
శైలికి-

మ. మిము నొక్కప్పుడుఁ గొల్వ నేరక వృథామిథ్యాప్రచారంబుల
గములై వాఁగులయందు నెల్ల మునుఁగంగాఁ బుణ్యము లేమిరా
తమి నశ్రాంతము నీటఁ గ్రుంకు లిడి యేధర్మంబు లార్జించె నా
కమఠగ్రాహఝలీకుళీరములు భర్గా పార్వతీవల్లభా.

భాసుఁడు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఎ., బి. ఎల్. కాకినాడ.

---

14. రాజశేఖరుని కవివిమర్శ మను గ్రంథమున—

'కారణం తు కవిత్వస్య న సంపన్నకులీనతా
ధావకోపి హి యద్భాసః కవీనా మగ్రిమో భవత్।
ఆదౌ భాసేన రచితా నాటికా ప్రియదర్శికా।
....
తస్య రత్నావళీ నూనం రత్నమాలేవ రాజతే
దశరూపకకామిన్యా వక్షస్యత్యంత శోభనా॥
నాగానందం సమాలోక్య యస్య శ్రీహర్ష విక్రమః
అమందానందభరితః స్వసభ్య మకరోత్కవిం
ఉదాత్తరాఘవం నూనం ఉదాత్తరసగుంఫితమ్
యద్వీక్ష్య భవభూత్యాద్యాః ప్రణిన్యు ర్నాటకాని వై
శోకపర్యవసన్నస్య నవాంక కిరణావళీ
మాకందస్యేవ కస్యాత్ర ప్రదదాతి ననిర్వృతిం
భాసనాటకచక్రేపి ఛేకైః క్షిప్తే పరీక్షితుమ్
స్వప్నవాసవదత్తస్య దాహకోభూ న్నపావకః'...

అనుశ్లోకములు గల వనియు నందువలన భాసుఁడు ప్రథమమున ధావకుఁ డనియు హర్షునియాస్థానకవియై రత్నావళీనాగానందప్రియదర్శికోదాత్తరాఘవముల రచించె ననియు, నాతనికిరణావళీనాటకము శోకపర్యవసాయి యనియు, భాసనాటకచక్రమున స్వప్ననాటక మొక్కటియే యగ్నిచే దహింపఁబడలే దనియు, హర్షునియాస్థానకవి యగు భాసుఁడు కాళిదాసునకు బూర్వుఁ డెట్లగు ననియు గొందఱు విమర్శించి యున్నారు. రాజశేఖరుఁడు కావ్యమీమాంసను రచించె ననియే కాని కవివిమర్శమును రచించె నని మన కేగ్రంథమువలననుఁ దెలియుట లేదు. అట్టిగ్రంథ మున్నటులు గల్పింపఁబడిన దని పలువురు పండితుల

యభిప్రాయమై యున్నది.[1] బరోడాలో ముద్రింపఁబడిన కావ్యమీమాం
సాపీఠికయు, వాణీవిలాసముద్రాలయమున ముద్రింపఁబడిన ప్రియదర్శి
నాటకపీఠికయుఁ జూడుఁడు. రత్నావళ్యాదినాటకత్రయము హర్ష
కృతము లని ప్రాచ్యపాశ్చాత్యుల యభిప్రాయము. రత్నావళీప్రియ
కలు కాళిదాసునిమాళవికాగ్నిమిత్రముపై నాధారపడియున్నవి. ధా
డు హర్షవర్ధనుని యాస్థానకవి యనుట కెట్టియాధారమును లేదు. హ
నిస్తుతించిన బాణుఁడు నట్లు దెలిపియుండ లేదు. భాసధావకవాదము
గావ్యప్రకాశికయే మూలకారణము. మమ్మటుని వ్యాఖ్యాతలు నా
భట్టు, విద్యానాథ, మహేశ్వరజయరామ ప్రభృతులు 'శ్రీహర్షా
ర్ధావకాదీనామివ ధనమ్మ'నియే గ్రహించిరి. కాని పెక్కు కావ్యప్రకా
ప్రతుల 'బాణాదీనా మివ,' 'భాసకాదీనా మివ' 'మయూరాదీ
మివ' అనుపాఠాంతరములు గలవు.

ఇట్టియాధారములవలన భాసధావకుల కైక్యతనిర్ణయించుట
స్యాస్పదము. మఱియు 'శ్రీహర్షాదే ర్ధావకాదీనా మివ ధనమ్మ'ని కా
ప్రయోజనమును మమ్మటుఁడు నిర్వచించి యున్నాఁడు. వ్యాఖ్యా
నటుంచినచో దీనివలన ధావకాదులు గ్రంథముల రచించి హర్షునకు
గట్టి రనుట యెట్లు పొసఁగును. ఉద్గ్రంథముల రచించి కవిపోషకుఁ
హర్షవర్ధనునివలనఁ బారితోషికములఁ బడసి రనరాదా ? 'అర్థ
అనుచోఁ గావ్యాదులనమ్మి యర్థమునుఁ బడసిరను విపరీతార్థ మేల
వలయును. పెక్కుకవులఁ దనయాస్థానమున నాదరించి మెప్పు
హర్షవర్ధనుఁడు కాళిదాసాదుల ననుకరించి రత్నావళ్యాదుల రచి
ననరాదా ? (ఈసందర్భమున నాంధ్రవాఙ్మయమున నాముక్తమా
దను బెద్దనార్యుఁడే రచించెనను వాదమును స్మరింపఁదగును.) రత
వళ్యాదులు భాసునిచే రచింపఁ బడలే దనియు, భాసుఁడు హర్షవర్ధ
కాలమునాఁటివాఁడు గాఁడనియు, మాళవికాగ్నిమిత్రపీఠికలోఁ దెల
బడినటుల కాళిదాసునకుఁ బూర్వుఁ డనియుఁ గవివిమర్శ మను గ్ర

1. Indian Historical Quarterly. Vol. I. Part 2. The Bhasa Prob
by K. G. Sesha Iyer.

ము కావ్యప్రకాశికావ్యాఖ్యాతల ననుసరించి సృష్టింపఁబడిన దనియు మనము నిశ్చయింపనగును. కవివిమర్శములోని వనఁబడిన శ్లోకములు సృష్టింపఁబడినవని పలువురు ప్రాచ్యపాశ్చాత్యపండితు లంగీకరించి యున్నారు.

15. అవిమారకములోని 'ధర్మః ప్రాగేవ చిన్త్యః' (అంక-1 శ్లో 12) అనుశ్లోకము శార్ఙ్గధరపద్ధతియం దుదహరింపఁబడినది. (శ్లో. 1805) కవి నామ మనుదాహృతము. శార్ఙ్గధరునికి (క్రీ. శ. 14 వ శతాబ్దము) యవిమారకము దెలియుననుట కిది నిదర్శనము.

16. వాక్పతిరాజు భాసునిజ్వలనమిత్త్రుఁ డనుటవలనను సూక్తిముక్తావళియందు భాసనాటకము లగ్నింబరీక్షింపఁబడిన వనుటచేతను, జోనరాజువ్యాఖ్యానమువలనను, లావాణకదహనవర్ణనమే గాక భాసుఁడు తననాటకముల నగ్నిని బెక్కుసారులు వర్ణన మొనర్చె ననియు నందువలన నాతని కగ్నిమిత్త్రుఁ డనుసార్థకనామము గలిగె ననియు జ్యోతిషచంద్రఘటక్‌గారు తమవ్యాసమున నిరూపించియున్నారు. ఆవ్యాసము నందే స్వప్నవాసవదత్తాది తిరువనంతపురనాటకముల నేయేపట్టుల నగ్ని వర్ణింపఁబడియున్నదో యవియన్నియుఁ జూపఁబడినవి.[1] పంచరాత్రమునఁ బ్రథమాంకమునందలి 6 మొదలు 19 శ్లోకముల యజ్ఞశాలాగ్ని సందీపనము వర్ణింపఁబడినది.

17. మదరాసుప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున(RNo 2778) 'శాకుంతలచర్చా' అనువ్యాఖ్యానమునఁ జారుదత్త, పంచరాత్ర, బాలచరిత, దూతఘటోత్కచ, యవిమారక, స్వప్నవాసవదత్తము లుదాహరణములుగఁ గైకొనఁబడినవి.[2] తద్వ్యాఖ్యానకర్త పేరు గాని, కాలము గాని తెలియుట లేదు. ఈవిషయము విపులముగ, పండిత వేంకటరామశర్మగారివ్యాసమున జర్చింపఁబడినది. త్రైవిక్రమ, భగవదజ్జుక, వీణా

1. Journal of the Department of Letters — Vol. XII Dramas of Bhasa by J. C. Ghatak.
2. Indian Historical Quarterly Vol. V — Part IV.

వాసవదత్తాది నాటకప్రశంసయుఁ గలదు. కవులనామము లుదాహరింపఁబడలేదు.

తిరువనంతరపుర నాటకములకు సంబంధించినంతవఱకు వ్యాఖ్యానభాగము లిటఁ జూపుదును.

చారుదత్తే పునః సూత్రధారస్యాపి ప్రాకృతమ్- తచ్చిన్త్యమ్. కర్పూరమంజర్యాంతు యుక్తమ్ సట్టకస్య ప్రాకృతాత్మకత్వాత్ - (పు 12).

యథాచారుదత్తే- తత్రహి ఉపవాసపారణానిరత నటీప్రార్థనయా సూత్రధారఆమంత్రణనియన్త్రిణార్థం కంచిద్బ్రాహ్మణం విచిన్వన్ సాక్షాచ్చారుదత్తస్యవయస్యం మైత్రేయం దృష్ట్వా ఉపసృత్యనియన్త్రితవాన్—

(పు 23).

తత్ర విక్రమోర్వశీయాదౌ మార్షం ప్రతి అస్య సూత్రధారస్య స్వకార్యవచనమ్। భగవదజ్జుకాదౌ విదూషకం ప్రతి। అత్ర శాకున్తలే నటీం ప్రతి। నను దూతఘటోత్కచాదౌ నటాదిరహితేన సూత్రధారేణ స్థాపనా క్రియతే। ఏకాంకరూపకే ష్వేవ మితిచేత్ కథం కల్యాణసౌగంధికాదౌ అనేకాంకే ష్వేవం దృశ్యతే కథం కంచరాత్రే ? అనాటక ఏవమితిచేత్ కథం బాలచరితే.........(పు. 14).

దూతఘటోత్కచే స్థాపనాయాం సూత్రధార ఆహ—

యాం త్వర్జున ప్రత్యభియానభీతా

య తోర్జునస్తాం దిశమీక్షమాణః

నరాధిపాః స్వాని నివేశనాని

సౌభద్రబాణాంకితనష్టసంజ్ఞాః-

తదేవ (దూతఘటోత్కచే) సూత్రధారస్య నివేద్యతాం నివేద్యతాం ఇతి నైపథ్య భాషితం శ్రుత్వా.........(పు. 28).

నాగానందచూడామణిప్రభృతౌ నట్యాసహ సూత్రధారేణ కృతా సూచనాస్థాపనే త్యుచ్యతే—నతు ఆముఖమితి—క్వచిదేవ మప్యుచ్యతే యథా అవిమారక (తపతీ) సంవరణాదౌ— మాలతీమాధవేన పారిపార్శ్వకేన సహాకృతా ప్రస్తావనేతి కథ్యతే- పునః స్థాపనేతి కథ్యతే- అన్యత్ర తథాపిచ కథ్యతే- యథావిక్రమోర్వశీయాదిషు క్వచి

త్పునః సూత్రధారేణ కృతా సూచనా స్థాపనే త్యుచ్యతే- యథా బాలచరితస్వప్నవాసవదత్తాదిషు- (పు. 30).

తథాస్వప్నవాసవదత్తాయాం- 'ఏవ మార్యమిశ్రాన్ విజ్ఞాపయామి- అయే కింను ఖలు మయి విజ్ఞాపనవ్యగ్రే శబ్ద ఇవ శ్రూయతే- అంగ పశ్యామి- (నేపథ్యే)- ఉత్సరహ అం ఆ..........ఇత్యాది- ఉచ్యతే అత్రఖలు విస్మరణస్య కారణం విజ్ఞాపనవ్యగ్ర ఇతిసాక్షాదుక్తమ్- కీదృగిదమ్ విజ్ఞాపనం చేత్ ఉచ్యతే- భోః సభాసదః సాంప్రత మహం స్వప్నవాసవదత్తాం నామనాటకం ప్రయోక్ష్యే- తదవధానేన అను గృహ్యతా మితి——

ఈవ్యాఖ్యాసభాగములవలనఁ దిరువనంతపురనాటకములు స్పష్టముగ నీవ్యాఖ్యానమున సూచింపఁబడిన వని నిర్ణీత మగుచున్నది.

18. జయదేవుఁడు తనప్రసన్నరాఘవనాటకమున భాసునికావ్యములం గల ముఖ్యగుణము హాస మని 'భాసో హాసః' అనుటవలన సూచించియున్నాఁడు. తిరువనంతపురనాటకముల నీహాసము చక్కఁగఁ బోషింపఁబడిన దని పలువుర యభిప్రాయము- ప్రతిజ్ఞాయౌగంధరాయణమునఁ జతుర్థాంకమున భటగాత్రసేవకుల ప్రసంగము హాస్యరసపూర్ణమై యున్నది. గాత్రసేవకుఁడు పానమత్తుఁడై

ధన్యా సురాభి ర్మత్తా ధన్యా సురాభి రనులిప్తాః
ధన్యా సురాభి స్స్నాతా ధన్యా సురాభి స్సంజ్ఞాపితాః
అథవా ఆత్మనః పుత్రదారాణాం కష్టం శృణ్వంతో యేనూథా
నరాః సుసమృద్ధాః సురాతటాకమ్ న స్మరంతి——

అనుటఁ గేవలహాస్యరసపోషకము. మఱియు మధ్యమవ్యాయోగమున ఘటోత్కచుఁడు, తల్లియగుహిడింబ కాహారముగాఁ భీమునిఁ, గొనివచ్చుటయు, మధ్యముఁడగు బ్రాహ్మణబాలకునిఁ బిలువఁ బాండవమధ్యముఁ డగుభీముఁడు వచ్చుటయు హాస్యరసోత్కర్షము. అభిషేకనాటకమున (అంక- 1.) రాముఁడు సీతతో 'సుష్టు తర్కితమ్- అల్పమ్ తుల్యశీలాని ద్వంద్వాని సృజ్యంతే' అని వ్యంగ్యోక్తి నాడుటయు నట్టిదే. 'స్వప్ననాటకమునం .... (అంక. 4 శ్లో- 9).

గుణానాం వా విశాలానాం సత్కారాణాంచ నిత్యశః
కర్తారః సులభా లోకే విజ్ఞాతారస్తు దుర్లభాః—

యనుశ్లోకము హాసమునకుఁ జక్కని యుదాహరణ మని ఘట కుగారు వ్రాసియున్నారు[1] (పు. 19).

మఱియు భాసుని వనబడు చాటుశ్లోకములలో

కపోలే మార్జారః పయ ఇతి కరా న్లేఢి శశిన
స్తరుచ్ఛిద్రప్రోతాన్ బిసమితి కరీ సంకలయతి
రతాంతే తల్పస్తాన్ హరతి వనితా ప్యంశుక మితి
ప్రభా మత్తశ్చంద్రో జగదిద మహో విప్లవయతి—

ఈశ్లోకము భాసునిహాసముయొక్క నైజస్వరూపమును మనకు దృగ్గోచర మొనర్చుచున్నది. తిరువనంతపురనాటకముల నిట్టిహాసము పలుతావులఁ బ్రదర్శింపఁబడుట, జయదేవశ్లోకానుసార మివియే భాస కృతము లని నిర్ణయింపనగును.

పైవిషయముల నిష్పక్షపాతబుద్ధితో విమర్శించిన యెడలఁ బ్రాచీ నాలంకారికులకుఁ గవులకు స్వప్నవాసవదత్తాదినాటకములు దెలియు ననియు, నందు మనకిపు డుపలబ్ధ మగు స్వప్నవాసవదత్తమునే భాసుని దని వారు విశ్వసించి రనియు, భామహదండివామనులకాలమునాటికే యానాటకములు ప్రచారములోనున్నవనియు, దిఙ్నాగునకుఁ బ్రతిమా నాటకము దెలియు ననియు, బాణుఁ డుదహరించిన భాసనాటకచక్ర మిదియే యనియు దేలుచున్నది. ఆలంకారికులయొక్కయు, సుభాషిత వళ్యాది గ్రంథకర్తలయొక్కయు గ్రంథముల సవిమర్శముగఁ గైకొననిచో నెన్నియో సమస్యలు బయలుదేఱును. గ్రంథకర్తృత్వనిర్ణయ మసాధ్య మగును.

తిరువనంతపురస్వప్నవాసవదత్తము భాసకృత మనియు, బాణో దాహృతభాసనాటకలక్షణము లీనాటకములకు వర్తించు ననియు నిర్ణయ మగుచో, మిగిలిననాటకము లేకకర్తృకవాదముచే భాసునివే యగును. అయిననిటఁ బ్రతిపక్షులు కేరళనాటకచక్రవాదమునుద్ఘోషించుచున్నారు.

1. Journal of the Department of letters Vol. XII.

5. కేరళనాటకచక్రము.

'నాంద్యంతే తతః ప్రవిశతి సూత్రధారః' అనియు, 'స్థాపనా' అనియుఁ గనఁబడు నాటకములు దాక్షిణాత్య(కేరళ)నాటకచక్రమునఁ జెప్పఁబడు గల వనియు నందు విశేషించి, యాశ్చర్యచూడామణి, దామక ప్రహసనము, కల్యాణసౌగంధికము మొదలగునవి శైలియందు భాసనాటకములనుఁ బోలియున్న వనియు, 'అయే కిం ను ఖలు మయి విజ్ఞాపన వ్యగ్రే శబ్ద ఇవ శ్రూయతే అంగ! పశ్యామి' అని కొన్ని నాటకములఁ గన్పట్టుచున్న దనియు, నందువలన భాసుఁడే వాని నన్నిటిని రచించె ననవలసి యున్న దనియు కేరళనాటకచక్రవాదులు వాదించుచున్నారు. కేరళదేశమున నేఁటికిని శాక్యారు లనఁబడు కుశీలవజాతివారిచేఁ బ్రదర్శింపఁబడు నాటకము లిరువదియూఁ డనియు, వానికే కేరళనాటకచక్ర మని పేరనియు, తిరువనంతపురనాటకములు భాసునివి కావనియు, భాసనాటకచక్ర మనుటకంటె కేరళనాటకచక్ర మనిన మేలనియు పిష రొటీపండితులు నిర్ధారణ మొనర్పఁ బ్రయత్నించిరి. వీరి వాదానుసారము కేరళనాటకచక్రమునకుఁ జెందిననాటకము లిట జూపఁబడినవి.

1-13 తిరువనంతపురనాటకములు.

14- సుభద్రాధనంజయము - కులశేఖరవర్మకృతము.

15- తపతీసంవరణము - ,,

16- ఆశ్చర్యచూడామణి - శక్తిభద్రవిరచితము.

17- నాగానందము - హర్షకృతము.

18- భగవదజ్జుకము - బోధాయనకవి.

19- మత్తవిలాసప్రహసనము - మహేంద్రవిక్రమవర్మ.

20- కల్యాణసౌగంధికము - నీలకంఠకవి.

21- శ్రీకృష్ణచరితము - (కవిపేరు తెలియదు).

22- విచ్ఛిన్నాభిషేకము - (ఇది ప్రతిమానాటకమునందలి ప్రథమాంకము. క్రీ. శ. 11 వ శతాబ్దమువాఁడగు భాస్కరరవివర్మవిరచిత మని ప్రతీతి).

23- మహానాటకము.

ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని తృతీయాంకమును వీరు మంత్రాంకనాటక మని పేరిడి ప్రదర్శించుచున్నా రని గణపతిశాస్త్రిగారు వ్రాసియున్నారు. దామకప్రహసనమున గ్రంథకర్తపేరు గన్పడదు. దాన్ని విమర్శింపఁ గొంతభాగము కర్ణభారమునుండియుఁ గొంత స్వప్నవాసవదత్తమునుండియుఁ గైకొనఁబడినట్లు స్పష్టము. మఱియు నొకశ్లోకము కుమారసంభవములోనిది. వచనభాగము కొంత శాకుంతలములోఁ గలదు. ఇది స్వతంత్రకృతి యని చెప్పుటకు వీలులేదు. ఇది భాసునిది కాదని జాలీగారు (Jolly) నిర్ణయించియున్నారు.

కల్యాణసౌగంధిక, తపతీసంవరణ, సుభద్రాధనంజయములఁ గవిపేరు స్పష్టముగఁ బ్రస్తావనయందుఁ గాననగును. మొదటిది నీలకంఠవిరచితము. మిగిలినవి కులశేఖరవర్మచేఁ బదునొకండవశతాబ్దమున రచితములు. ఆశ్చర్యచూడామణి శక్తిభద్రకృతము. శక్తిభద్రుఁ డున్మాదవాసవదత్తమునుఁ గూడ రచించె నని ప్రస్తావనయందుఁ గలదు. శూద్రకుని పద్మప్రాభృతికము, ఈశ్వరదత్తుని ధూర్తవిటసంవాదము, శ్యామిలకుని పాదతాడితకము లనును గ్రంథకర్తలనామములు గద్యములయం దీయఁబడినవి. శ్యామిలకుని గ్రంథమునఁ గవి యుత్తరదేశీయుఁ డనియు విశ్వేశ్వరునిపుత్త్రుఁ డనియుఁ దెల్పఁబడియున్నది. పైనాటకము లన్నియుఁ గేరళనాటకచక్రములోని వని యొప్పికొనినను, భాసనాటకములకును వీనికిని శైలిలో భేదము గలదు. మంగళశ్లోకముల ముఖ్యపాత్రసూచనయు లేదు. వీనిలో నాశ్చర్యచూడామణి యొక్కటియే భాసనాటకములఁ గొంతవఱకుఁ బోలియున్నది. పండిత హీరానందశాస్త్రిగా రీవిషయమును దమగ్రంథమున జర్చించియున్నారు (పు 14, 15, 16).[1] ప్రతిమాభిషేకముల రచించినకవి యాశ్చర్యచూడామణిని రచియింప నవసరము లేదు. కథయు రామాయణము ననుసరింపక పెక్కుమార్పులను జెందియున్నది. కథాసంవిధానము, పాత్రపోషణాదికములఁ గాంచినచో నది తరువాతి గ్రంథ మనక తప్పదు. శక్తిభద్రుఁడు కొంతవఱ కభిషేకనాటకము ననుస

1. Bhasa and the authorship of the thirteen Trivendrum plays—No. 28. Memoirs of Archaelogical Survey of India.

రించెను. రంగమున జటాయుమరణము, కొన్నితావుల భాసునిపదజాలమును గైకొనుటయు దీనిని స్పష్టపఱచుచున్నది. శక్తిభద్రుఁడే తిరువనంతపురనాటకముల రచించియుండు ననుకుప్పుస్వామిశాస్త్రి, పిషరొటీగారి వాదములను బూర్తిగ ఖండించి శైలిని బట్టియుఁ, గథావిధానమును బట్టియుఁ, బ్రస్తావనాభరతవాక్యములను బట్టియు శక్తిభద్రుఁడెన్నఁటికిని తిరువనంతపురనాటకకర్త గానేరఁడని పరంజపీగారు తమవ్యాసమున నిరూపించియున్నారు.[1] ప్రతిమానాటకమునందును నాశ్చర్యచూడామణియందును గలసీతాపహరణవృత్తాంతమును బోల్చిచూచో నిది విస్పష్టమగును. ఆశ్చర్యచూడామణియందలి యంగుళీయకచూడామణుల ప్రభావవృత్తాంతమును దిరువనంతపురనాటకకర్త రచించియుండఁడు. ఇరువుర నాటకరచనాపద్ధతులే వేఱు.

ప్రస్తావనయందుఁ గలసూచనలచే నాశ్చర్యచూడామణి దాక్షిణాత్యకవులచే రచియింపఁబడిన ప్రథమనాటక మేమో యని తోఁచుచున్నది. 'సికతాః తైలము త్పాదయంతి; యది దక్షిణస్యాం దిశో నాటకనిబంధన' మ్మను నటీవాక్యమును, 'గుణాః ప్రమాణాన దిశాం విభాగః' అనుసూత్రధారుని వాక్యమును దీనిని దృఢపఱచుచున్నవి. నీలకంఠకుల శేఖరవర్మగ్రంథము లాశ్చర్యచూడామణి యనంతరము రచింపఁబడినవి. శక్తిభద్రుఁడు శ్రీశంకరాచార్యులవారి శిష్యుఁడనియు, నాశ్చర్యచూడామణి యేకారణముననో యగ్నిలో నశింప, వారు తమధారణాశక్తివలన, దానిని దిరుగ రచింపఁజేసి రనియు మళయాళదేశమునఁ బ్రతీతి గలదఁట.

మఱియుఁ గులశేఖరవర్మకాలమున- క్రమదీపికా, ఆత్తప్రకారమను గ్రంథములు రచింపఁబడె ననియు, నందు రెండవదానిలోఁ బను నాలుగునాటకములు ప్రదర్శింపఁబడుచుండినటులు సూచింపఁబడె ననియు పిషరొటీగారు వ్రాసియున్నారు. తపతీసంవరణసుభద్రాధనంజయములు, ఆశ్చర్యచూడామణి, కల్యాణసౌగంధికము, నాగానందము, కృష్ణచరిత

1. Bhasa Versus Saktibhadra by S. M. Paranjpe—Annals of the Bhandarkar Institute Vol. IX. P. 9.

ము, భాసుని వనఁబడు నాటకములలో నెనిమిదియును జేర్పఁబడినవఁట. శక్తిభద్రుఁ డున్మాదవాసవదత్తమును, ఆశ్చర్యచూడామణిని రచియించిన టులఁ జేర్పని మిగిలినకృతులనుఁ జేర్పన మఱచునా? అందును మిన్న యగు స్వప్నవాసవదత్తమునే వదలి యుండునా? నీలకంఠశక్తిభద్రకుల శేఖరవర్మ లీనాటకముల రచించినటులు చెల్పు నాధారము లేమియును గానరావు. అది యసంభవము. భాసనాటకచక్ర మనుటకంటె, కేరళ నాటకచక్ర మని కాని శాక్యారునాటకచక్ర మని కాని యనవలయు నని పిషరొటీ కుప్పుస్వామిశాస్త్రిగార్ల యాశయము. మన మీనాటక ముల నేచక్ర మని పిలిచినను, గ్రంథకర్తృత్వనిర్ణయ మాసువలన సిద్ధింపదు. ఉన్మాదవాసవదత్తాస్వరూప ముపలబ్ధముగామి యది పే ప్రతిజ్ఞా యౌగంధరాయణ మై యుండు నని యొకమాఱును, వీణావాసవదత్త[1]మై యుండు నని యొకమాఱును, శ్రీశాస్త్రిగా రూహించుచున్నారు. ఉన్మాదవాసవదత్తాకర్త యగుశక్తిభద్రుఁడు ప్రతిజ్ఞాస్వప్ననాటకముల రచించె ననుట యుక్తియుక్తము గాదు. ఉన్మాదవాసవదత్తమే స్వప్ననాటక మను హీరానందశాస్త్రిగారి యూహయు సహేతుకముగఁ గన్పట్టదు. స్వప్నోన్మాదపదములు సమానార్థకములును గావు.

మనకుఁ దిరువనంతపురనాటకప్రతులు కేరళదేశముననే దొరకిన వగుటఁ గేరళనాటకచక్రమునకుఁ జెందిన వనియు, నాధునికము లనియు ననుట యసమంజసము. కేరళదేశమునకుఁ జెందిన వని నిరూపించుటకు శ్రీకుప్పుస్వామిశాస్త్రిగారు తమ యాశ్చర్యచూడామణిపీఠికయందుఁ గొన్ని వింతవిషయములను వ్రాసిరి. ప్రతిజ్ఞాయౌగంధరాయణమున ద్వితీయాంకమున 'కిం సంబంధో నిశ్చితః' అను దేవీవాక్యమును 'ఏవం సంబంధం మన్యతే మహాసేనః' అను యౌగంధరాయణవాక్యమును గేరళ సంబంధవివాహముల సూచించు నని వ్రాయుట యొకటి. ఆశ్చర్యచూడామణికర్తయే తిరువనంతపురనాటకముల రచియించె ననుట కున్మాదవాసవ

1. ఇది మదరాసు ప్రాచ్యపరిశోధకసంఘమువారిచేఁ బ్రకటింపఁబడినది. గ్రంథకర్తపేరు తెలియదు.

ద్ధ్రతమే ప్రతిజ్ఞాయౌగంధరాయణ మనుట రెండవయది. క్రీ. శ. 10 వ శతాబ్దమునాఁటి నాటకముల భాసుని కంటఁగట్టుచున్నా రని ప్రతిపక్షులయాశయము. అట్టి యుద్దేశముతోడనే వీలయినంత యాధునికత నాపాదించుటకు వీరు యత్నించుచున్నారు. ప్రతిమానాటకమునందు (అంక-5) 'భోః కాశ్యపగోత్రోస్మి! సాంగోపాంగం వేద మధీయే, మానవీయం ధర్మశాస్త్రం, మాహేశ్వరమ్ యోగశాస్త్రమ్, బార్హస్పత్య మర్థశాస్త్రమ్, మేధాతిథే ర్న్యాయశాస్త్రమ్, ప్రాచేతసం చ శ్రాద్ధకల్పం చ' అను వాక్యమునందలి మేధాతిథిరచిత మగు న్యాయశాస్త్ర మెద్ది యని విమర్శించుచు, 10, 11, శతాబ్దముల మనుధర్మశాస్త్రమునకు వ్యాఖ్యానమొనర్చిన మేధాతిథియే యిం దుదహరింపఁబడె నని స్థిరపఱిచిరి. అతఁడు మనుస్మృతికి వ్యాఖ్యాన మొనర్చెను గాని న్యాయశాస్త్రమును రచించియుండలేఁడు. అదియునుగాక కవి శాస్త్రములను వేర్వేఱుగ నిరూపించి వానినిఁ బ్రథమమున రచియించినవారినిఁ బేర్కొనియున్నాఁడు. అందువలన న్యాయశాస్త్రకర్త యగు మేధాతిథి 10 వ శతాబ్దమువాఁడు కానేరఁడు. ధర్మశాస్త్రరచయిత యగు మనువును స్మరించి యాతనివ్యాఖ్యాత నేల పేర్కొనవలయును? ఎటులయిన నీనాటకముల కర్వాచీనత నాపాదింప యత్నించుటచే నిట్టివిపరీతములు వ్రాయవలసి వచ్చినది.

భాసపక్షమువారును దమశక్త్యనుసారము భాసుని పాణినికిఁ బూర్వుఁ డని స్థిరపఱుప యత్నించుచున్నారు. కాళిదాసునకుఁ బూర్వుఁడని మాళవికాగ్నిమిత్రమునఁ గలదే! భరతునికినిఁ బాణినికినిఁ బూర్వుఁడని యేల స్థిరపఱుప యత్నింపవలయును. ఇదియు నిరాధార మని వాఙ్మయపరిశోధకు లెఱుంగకమానరు.

6. భాసపాణినిపతంజలులు.

భాసనాటకములయం దపాణినీయము లగు ప్రయోగములు పెక్కులు గలవు. భరతశాస్త్రవిరుద్ధము లగువిషయము లున్నను, భరతునియనంతర మట్లు కవి స్వతంత్రుఁడై రచించి యుండవచ్చు నని యిదివఱకు నిరూపింపఁబడినది. అర్షప్రయోగములు, అపాణినీయములు గల్ల

వనిన ప్రాచీనకవి యనియుఁ బాణినికిఁ బూర్వుఁ డనియు ననరాదు. ఇది యును గవి స్వతంత్రతనే సూచించును. రామాయణమహాభారతములం దును గాళిదాసాదుల గ్రంథములందును నట్టిప్రయోగము లెన్నియేని కలవు. వానిని మహాకవిప్రయోగము లని శిరసావహించుచున్నాము. మర్ఘటస్మృతిమున్నగు గ్రంథముల నిట్టివానిని వైయాకరణులు సమర్థింప యత్నించుటయు విశదము.

కాళిదాసుని గ్రంథముల త్రియంబకమ్[1] (కుమారసంభ- 3-44) త్రినయనవృషోత్ఖాత పంకోపమేయామ్ (మేఘ- 1-56 వావిళ్లప్రతి), పాతయాం ప్రథమమాస (రఘు. 9-61), ప్రభ్రంశయాం యో నహుషంచకార (రఘు. 13-36), సంయోజయాం విధివదాస(రఘు. 16-86), కతిపయదినస్థాయిహంసాః (మేఘసం- 1-24-) మొదలగు ప్రయోగములు గలవు.

మల్లినాథుఁ డిట్టిప్రయోగముల నెట్లు సమర్థింప యత్నించెనో యాతనివ్యాఖ్యానమునఁ జూడనగును. కాళిదాసాదులవలెనే మహాకవి భాసుఁడును, పాణినీయవిరుద్ధము లగు ప్రయోగముల వాడియున్నాఁడు. వానిలోఁ గొన్నిటి నిటఁ జూపుదును. పలుతావుల నాత్మనేపదమునకుఁ బరస్మైపదమును, బరస్మైపదమున కాత్మనేపదమునుఁ బ్రయోగింపఁబడి నవి. ఆక్రియలు భాసునికాలమున నుభయపదములుగ వాడఁబడుచుండె నని మన మూహింపవలసి యున్నది.

(1) అపరిచయాత్తు న శ్లిష్యతే మేమనసి- స్వప్నవా- అంక. 1
(2) ఆపృచ్ఛామి భవంతౌ- ,,
(3) సాధుజనహస్తంగతైషా నోత్కంఠిష్యతి ,,
(4) దైవప్రామాణ్యాద్భ్రశ్యతే వర్ధతేవా- ప్రతిజ్ఞా- అంక. 1
(5) కథ మగణితపూర్వం ద్రక్ష్యతే...శ్రోష్యతే- ,,

1. మేఘసందేశమున (1-62) త్ర్యంబకస్యాట్టహాసః అనియు, రఘువంశమున (13-51) త్ర్యంబకమౌళిమాలామ్ అనియుఁ గూడఁ బ్రయోగింపఁబడినది.

(6) జితఇతిపునరేనం రుష్యతేవా సుభద్రః- పంచరా- అంక. 2
(7) స్త్రీగతాం పృచ్ఛసే కథాం- ,,
(8) వీజాతో మలయానిలా అపి- అభిషేక- అంక. 3
(వీజయంతః అని యుండవలయును)
(9) సీతాం సమాశ్వాసితుం (సమాశ్వాసయితుం)- అభిషేక-
(10) యావదహముచ్ఛ్వసామి (శుచ్ఛ్వసిమి) ప్రతిజ్ఞా-
(11) హస్త్యశ్వరథపదాతీని విజయాంగాని- ,,
(12) గృహ్య చాపం కరేణ (గృహీత్వా)- (దూతఘటో)
(13) ఋజ్వాయతాంచముఖతోరణలోలమాలాం (స్వప్న-అంక. 5)
(14) ప్రథమమభికాంక్షేహిమనసా- (ప్రతిజ్ఞా- అంక. 2)

మఱియు, కాళిదాసాది కవులందఱును 'విశ్రామశబ్దము నుపయోగించి యున్నారు. పాణినీయమతానుసార మిది విశ్రమ మనియే ప్రయోగింపవలెను. మల్లినాథుఁడును మేఘసందేశమునందలి (1-26 వావిళ్ల ప్రతి) 'విశ్రామహేతోః' అనుదానికి వ్యాఖ్యాన మొనర్చుచుఁ బాణినీయమున వృద్ధి నిషేధింపఁబడినను జాన్ద్రవ్యాకరణమున వృద్ధి వికల్పముగఁ గలుగు నని సమర్థించి యున్నాఁడు. భాసమహాకవి ప్రాచీనరూపమగు విశ్రమమునే యుపయోగించెను (స్వప్నవా- 1- అథ కస్మిన్ ప్రదేశే విశ్రమయిష్యే...) ఇది భాసుని ప్రాచీనత్వమును, జాటుచున్నదని కొందఱ మతము.

గణపతిశాస్త్రిగారు తమస్వప్నవాసవదత్తోపోద్ఘాతమున, భాసుఁడు పాణినికి సమకాలికుఁ డగు ననియు, 'నవం శరావమ్మ'ను శ్లోకము కౌటిల్యునియర్థశాస్త్రమునఁ గైకొనఁబడుట దానిని విశదీకరించు ననియు వ్రాసిరి. మఱియుఁ బ్రతిజ్ఞాయౌగంధ రాయణమున (అంక- 3).

'ఈహామాత్రకేణ శ్రమణకేనాభయం దీయతే' 'భోః శ్రమణక! భగవన్'...అను ప్రయోగములును, అవిమారకమునందలి (అంక_5) 'యజ్ఞోపవీతేన బ్రాహ్మణః ; చీవరేణ రక్తపటః ; యది వస్త్ర మపనయామి శ్రమణకో భవామి' అనునదియు బౌద్ధశ్రమణులఁ గూర్చిన వగు

టచే, క్రీ. పూ. 6 వ శతాబ్దప్రాంతమున నీనాటకములు రచింపఁబడి యుండ నగుననియు వీరు వాదించుచున్నారు. ఈవాదములు సరి కావు. అర్థశాస్త్రమునందలి 'నవం శరావమ్'ను శ్లోక మిదివఱలో విమర్శింపఁ బడినది. బౌద్ధమతము క్రీ. శ. 5, 6 శతాబ్దములవఱకు విశేషప్రచారము నంది యున్నది. శ్రమణకపదము క్రీ. పూ. 6 వ శతాబ్దమునాఁటి బౌద్ధమతమునే సూచింపదు. దానిని బట్టి భాసుని కాలనిర్ణయ మేర్ప వీలులేదు. భాసుఁడు పాణినికి సమకాలికుఁ డని కాని, క్రీ. పూ. 6 వ శతాబ్దమునఁ గలఁ డని కాని నిర్ణయించుటకుఁ దగినయాధారములు గానరావు. క్రీ. పూ. 2 వ శతాబ్దమువాఁ డగు పతంజలి (150 B. C.) తన మహాభాష్యమునఁ గంసవధ, బలిబంధ మను నాటకములను, వాసవదత్త మను నాఖ్యాయికను దెలిపి, భాసుని గాని భాసనాటకములను గాని పేర్కొని యుండలేదు. అందువలన భాసుఁడు పతంజలి కర్వాచీనుఁ డని మనము నిర్ధారణ మొనర్చుటయే సమంజసము. భాసునినాటకముల దర్శక, ప్రద్యోత, వత్సరాజులచరితములు గలవు. ఉదయనుఁడు క్రీ. పూ 5, 6 శతాబ్దములవాఁ డని చారిత్రవేత్తలు మనకుఁ దెలుపుచున్నారు. ఇదియు భాసకాలమును నిర్ణయ మొనర్పదు.

7. భాసుఁడు - అశ్వఘోష కాళిదాస హర్షవర్ధనులు.

బుద్ధచరితాదిగ్రంథముల రచియించిన అశ్వఘోషుఁడు బహుప్రాచీనుఁ డనియుఁ గాళిదాసునకుఁ గొన్నిశతాబ్దము లయినను బూర్వుఁడయి యుండు ననియుఁ బలువు రభిప్రాయపడుచున్నారు. క్రీ. శ మొదటి శతాబ్ద మని కొందఱును, క్రీ. పూ. మొదటిశతాబ్ద మని కొందఱును దలంచుచున్నారు. కాళిదాసున కర్వాచీనుఁ డని యు వాదము లేకపోలేదు. కాని ప్రాచ్యపాశ్చాత్త్యులలోఁ గాళిదాసునకుఁ బూర్వుఁ డనువాదమే ప్రబలి యున్నది. ఈతఁడు కనిష్కుని (78 A. D) కాలములోనివాఁ డనియు, నాతనికి మతగురుఁడై యుండె ననియు వీరు తలంచుచున్నారు. ఈతనిచేఁ రచింపఁబడిన బౌద్ధనాటకభాగము లిటీవల దొరకినవి. ప్రతిజ్ఞాయౌగంధరాయణమున (అంక. 1-18)

కాష్ఠా దగ్నిర్జాయతే మథ్యమానాత్
భూమి స్తోయం ఖన్యమానా దదాతి
సోత్సాహానాం నా స్త్యసాధ్యం నరాణాం
మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలంతి.

అనుశ్లోకము బుద్ధచరితమున (13 సర్గమున)

కాష్ఠం హి మథ్నన్ లభతే హుతాశం
భూమిం ఖనన్ విందతి చాపి తోయమ్
నిర్బంధినః కించన నా స్త్యసాధ్యం
న్యాయేన యుక్తంచ కృతంచ సర్వమ్.

అనుశ్లోకమునుఁ బోలియున్నది. వీని పౌర్వాపర్యముల నిర్ణయించుచు గణపతిశాస్త్రిగారు భాసునిదే ప్రాచీన మనిరి. మఱికొందఱు అశ్వఘోషుని దనిరి. రెండుశ్లోకములను బరిశీలించినచో నశ్వఘోషుని శ్లోకమునకు భాసుఁడు మెఱుఁగుపెట్టినట్లుగాన్పించును అశ్వఘోషునికర్వాచీనుఁ డగుట భాసుఁడు క్రీ. శ. 1, 2 శతాబ్దములవాఁ డై యుండు నని తోఁచును. వీరినాటకములందు గలప్రాకృతభాషను బరిశీలించి భాసుఁడే యర్వాచీనుఁ డని డాక్టరు వూల్నరు (Woolner) గారు వ్రాసిరి.

ప్రాచీనకవులలో గాళిదాసుఁడు భాససౌమిల్లకకవిపుత్రులను బేర్కొని యున్నాఁడు. కవిపుత్త్రుఁ డెవరో నిర్ణయింపఁబడలేదు. సౌమిల్లకుఁడే పాదతాడితకకర్త యగుశ్యామిలకుఁ డని కొందఱమతము. కాని బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు తమచతుర్భాణియుపోద్ఘాతమున శూద్రకకథను విరచించిన సౌమిల్లుఁడు వే ఱనియుఁ బాదతాడితకకర్త యగుశ్యామిలకుఁడు తొమ్మిదవశతాబ్దమువాఁ డనియు నుదీచ్యదేశమువాఁ డనియు విశ్వేశ్వరదత్తునిపుత్త్రుఁ డనియు వ్రాసియున్నారు. పాదతాడితకశైలియు నాయూహనే బలపఱచుచున్నది. భాసుఁడు పెక్కునాటకముల రచియించి ప్రథితయశస్కుఁ డగుటచే గాళిదాసుఁ డతని ననుకరించెను. భాసనాటకముల శాకుంతలాదులయందువలెఁ బాత్రపోషణకథాసంవిధానము లంతగఁ గానరావు, మృదుమధురమగుశైలితోఁ గథ త్వరి

తముగ నడచుచుండును. దృష్టాంతోపమార్థాంతరన్యాసములు కొలఁదిగ నుండును. ఈ క్రిందియనుకరణముల గాంచినచోఁ గాళిదాసుఁడు భాసుని భావముల కెట్టినూతనశోభను ఘటింపఁ జేసెనో విశద మగును.

1. 'ఆకృతిరేవ భర్తృదారికాయా అలంకారఇతి భణామి' అవి- అంక.4.
సర్వశోభనీయం సురూపం నామ. ప్రతిమా- అంక-1
సర్వ మలంకారం భవతి సురూపాణాం- అవి- అంక-2
కి మివ హి మధురాణాం మండనం నాకృతీనాం- శాకుం-1-17

ఈభావమునే 'సరసిజ మనువిద్ధం శైవలేనాపి రమ్యం' ఇత్యాద్యుపమానములతో విశదీకరించినాఁడు.

2. మోస్యాః కరః శ్రామ్యతి దర్పణేపి
స నైతి ఖేదం కలశం వహంత్యాః
కష్టం వనం స్త్రీజనసౌకుమార్యం
సమం లతాభిః కఠినీకరోతి - ప్రతిమా. 5.3

ఈభావమునే మార్చి వృక్షసేచన మొనర్చు శకుంతలను గాళిదాసుఁడు చక్కఁగ వర్ణించియున్నాఁడు.

ఇదం కిలా వ్యాజమనోహరం వపు
స్తపఃక్షమం సాధయితుం య ఇచ్ఛతి
ధ్రువం స నీలోత్పలపత్రధారయా
సమిల్లతాం ఛేత్తు మృషి ర్వ్యవస్యతి- శాకుం-1-16

3. అభిషేకనాటకమునందలి (అంక-4)
యస్యాం నప్రియమండనాపి మహిషీదేవస్య మండోదరీ
స్నేహా ల్లుంపతి పల్లవాన్ నచపున ర్వీజంతి యస్యాం భయాత్

అను శ్లోకభావమునే గైకొని

నాథత్తే ప్రియమండనాపి భవతాం స్నేహేన యాపల్లవం-
అనికాళిదాసుఁడు రచించినటుల స్పష్టము-

4. విస్రబ్ధం హరిణ శ్చరం త్యచకితా దేశాగత ప్రత్యయాః- స్వప్నవా-1-12
విశ్వాసోపగమా దభిన్నగతయః శబ్దంసహంతే మృగాః- శాకుం-1-13.

శ్రీ రా ధా మా ధ వ ము.

(ఆంధ్రసాహిత్య పరిషత్కార్యాలయమునకు విమర్శనార్థము పంపఁబడినది)

నిడుదవోలు వేంకటరావుగారు, బి. ఎ., కాకినాడ.

—: గ్రంథవివరణము :—

ప్రాచీనాంధ్ర ప్రబంధరత్న మగునీరాధామాధవము, రాధామాధవబిరుదాంకిత చింతలపూఁడి యెల్లనార్యప్రణీతమై, శ్రీకపిలేశ్వరపురాధినాయకులచేఁ బ్రకటితమైనది. ఈప్రబంధము బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులవారిచేతను, శ్రీపీఠికాపురసంస్థానాస్థానవిద్వత్కవులు ఓలేటి వేంకటరామశాస్త్రులవారిచేతను సంస్కృతమై, విమర్శాదర్శక వీరరాజకృత మగునలువదియెనిమిదిపుటల మునిపలుకుతో వెలయుచున్నది.

ఇం దైదాశ్వాసములును 1172 గద్యపద్యములును గలవు. ముద్రితగ్రంథమున మూఁడువందలనలువదియాఱుపుటలు గలవు. గ్రంథము రమణీయముగఁ గాకినాడముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది. మూల్య మొక్కరూపాయయు నెనిమిదణాలుమాత్రమే.

—: గ్రంథప్రకటన ప్రశంస :—

సాహితీసమరాంగణసార్వభౌముఁ డని ప్రఖ్యాతిఁ గాంచిన శ్రీకృష్ణదేవరాయలకాలమున వెలువడిన ప్రౌఢాంధ్రప్రబంధములలో నొకటియై మొన్నమొన్నటిదనుకఁ గాలగర్భమున నడఁగియున్న యీరసవత్ప్రబంధమును నింతరమణీయముగ నచ్చుఁగూర్పించి యాంధ్రవిద్వల్లోకమునకు సమర్పించిన స్వస్థానవేషభాషాభిమానమాననీయులు గావ్యగీతిప్రియులు, విద్వత్ప్రభువులు కపిలేశ్వరపురాధినేతలు నగు శ్రీ బలుసుబుచ్చిసర్వారాయఁడు బహద్దరు జమీందారువారి భాషాపోషకత్వమును రసగ్రహణపారీణతయును మహోదారత్వమును నెంతయేని గొనియాడఁదగి యున్నవి. ఆంధ్రవాఙ్మయచరిత్రమునకును నందు ముఖ్యముగఁ బ్రబంధపరిణామచరిత్రమునకును నిట్టి గ్రంథప్రకటన మెంతయేని యు

నావశ్యకము. ఈగ్రంథప్రకటనమువలన శ్రీజమీందారువారు సాహిత్యోపాసకులకే గాక వాఙ్మయచరిత్రకారులకుఁగూడ నుపకారము గావించి ధన్యులైరి.

—: కవివిషయము :—

రాధామాధవకవి పాఠకలోకమునకుఁ గ్రొత్తవాఁడైనను, పరిశోధకులకుఁ బరిచితుఁడే- ప్రాఁతవాఁడే-

కవిజీవితమునందును, కవులచరిత్రమునందును రాధామాధవకవి శ్రీకృష్ణదేవరాయలను దొలుత దర్శించుసందర్భమున, నల్లసాని పెద్దనార్యుఁడు, రాధామాధవకవిని, 'నగరు, తగరు, తొగరు, వగరు' అను పదములు ప్రాసస్థానములయందుంచి రామాయణపరముగఁ బద్యముఁ జెప్పుమన్నట్లును, నీతఁడు తత్క్షణమే యాశువునఁ బద్యముఁ బూరించినట్లును, నట్లే పిమ్మట భారతభాగవతపరములుగాఁ గూడఁ జెప్పుమన్నట్లే పూరించినట్లును దెలుపఁబడియున్నది. పనునైదేండ్లకు మున్నిం తకంటె రాధామాధవకవిం గూర్చి తెలియలేదు. ఈతరువాత నీతనిగ్రంథములు రాధామాధవము గాక, తారకబ్రహ్మరాజీయము, విష్ణుమాయానాటకము నను మఱి రెండు ప్రబంధములు లభ్యములైనవి. వీనివలన నీకవి. "రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియం జెప్పి తన్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెప్పించి నానాధాత్రీప్రతిమానసత్త్వులలో భూషణశ్రేణితో రాధామాధవనామమందిన జగత్ప్రఖ్యాతచారిత్రుఁ" డనియు, శ్రీవత్సగోత్రుఁ డనియుఁ గామయప్రభుపుత్త్రుఁ డనియు మదనగోపాలమహామంత్రానుష్ఠానపరుఁ డనియుఁ దెలియుచున్నది.

రాధామాధవకవిగ్రంథములలో నీరాధామాధవము గాక విష్ణుమాయానాటకము గూడ ముద్రితమైనది. ఇయ్యది క్రీ. శ. 1934 సంవత్సరమున మదరాసు విశ్వవిద్యాలయప్రాచ్యపరిశోధనాలయశాఖాప్రచురణములలో మూఁడవదిగఁ దత్పరిశోధనాలయాంధ్రభాషోపన్యాసకులు శ్రీకోరాడ రామకృష్ణయ్య ఎమ్. ఏ. గారి సంపాదకత్వమున వెలువడి

నది. ఇఁక మిగిలినది తారకబ్రహ్మరాజీయము. దీని ప్రతి యాంధ్రసాహిత్య పరిషత్పుస్తకభాండాగారమునఁ గలదు. ఇయ్యది యచ్యుతదేవరాయల యొద్ద కందాచా(వా)ర లేఖకుఁ డగునంజయతిమ్మయఘనకుఁ గృతిమై, యచ్యుతదేవరాయల భాషాపోషకత్వమును జారిత్రకవిషయములు గలిగిన యవతారికతో నొప్పుచున్నది. ఇదిగూడ ముద్రితమయ్యెనేని రాధామాధవకవిప్రతిభయు నాంధ్రవాఙ్మయమున నాతనికిఁగల స్థానమును సువ్యక్తము గాఁ గలవు.

రాధామాధవకవి కాలము కులగోత్రములు మున్నగువానిఁ గూర్చి స్పష్టముగఁ దెలిసికొన వీ లగుచున్నను నాతని నివాసముం గూర్చి స్పష్టముగఁ దెలిసికొన వీలు లేకున్నది.

రాధామాధవకవి యింటిపేరు చింతలపూఁడివా రని తెలియు చుండుటచేతను సాధారణముగ నింటిపేరులు గ్రామనామములుగ నుండుటచేతను చింతలపూఁడి గ్రామము లాంధ్రమండలములలో విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరుమండలములలో నుండుటచేతను నిందేదియు నిర్ధారింప ననువుపడుట లేదు. విష్ణుమాయానాటకపీఠికయం దీతఁడు గోదావరికృష్ణామధ్యదేశమువాఁ డనియు వేఁగీదేశీయుఁ డనియు సంపాదకు లూహించినారు. ప్రకృతగ్రంథపీఠికయందు విమర్శాదర్శకు లీతఁడు గుంటూరుమండలమున రేపల్లె తాలూకాలోని చింతలపూఁడి నుండి లేక నెల్లూరిమండలమున దర్శితాలూకాలోని చింతలపూఁడిగ్రామమునుండి రాయల దర్శింప వెడలి కృష్ణామండలమున నెల్లూరితాలూకాయందలి చింతలపూఁడిలో నివసించియుండు నని వ్రాసియున్నారు.

ఈయభిప్రాయము లిట్లుండ నీకవి కళింగదేశవాస్తవ్యుఁ డనియు నందు ముఖ్యముగ విశాఖపట్టణమండలములోని వీరవిల్లితాలూకాయందలి చింతలపూఁడి గ్రామమున నుండువాఁ డనియెడువిషయముఁ గూడ సంప్రదాయసిద్ధమై యున్నది. ఇందుల కుపబలముగా నిప్పటికిని చింతలపూఁడివారు శ్రీవత్సగోత్రజు లాప్రాంతమునఁ గలరు. వారియు నీ

రాధామాధవకవి తొలుత విశాఖపట్టణమండలాంతర్గత మగు పొట్నూరునఁ బరిపాలించిన మేదినీరావువారి* యాస్థానమున నుండెడివాఁడని యు, శ్రీకృష్ణదేవరాయలవారు కళింగమును గజపతులను జయించి పొట్నూరున జయస్తంభము నిలిపి నగరమున కేగినపిదప గజపతులయాస్థానమున నున్న లొల్ల లక్ష్మీధరుఁడు దివాకరుఁడు మున్నగుసంస్కృతకవులు మహావిద్వాంసులు తమ యాస్థానములను విడచి విజయనగరమున నివాసమేర్పఱుచుకొని రాయలయాస్థానమున నున్నట్లే యీయాంధ్రకవియగురాధామాధవకవి కృష్ణదేవరాయలు పొట్నూరుజయించినవెనుక శ్రీకృష్ణదేవరాయని యాస్థానమున కేగి, యాతనిని గవితాశక్తిచే మెప్పించి పేర్వడసె ననియుఁ'గవికావ్యప్రశంసాచంద్రిక'యందు వ్రాయఁబడియెను. కావుననే కళింగకవి యగుతిరుమలరాజు సూరపరాజకవి-తనద్రౌపదీపరిణయకావ్యమునఁ బ్రాచీనకవుల స్తుతించు సందర్భమున రాధా మాధవునిఁ గూడఁ జేర్చొనినాఁడు.

శ్రీనాథాఖ్యునిఁ బోతరాజకవిఁ జేర్చెన్ సోమునిన్ భీమునిన్
ధీనిస్తంద్రు ననంతు భాస్కరు వచోర్థిన్ బెద్దనామాత్యుని
త్యానందంబున ముక్కుతిమ్మనను రాధామాధవున్ మున్నుగా
నీనానావనిఁ గల్గు నాంధ్రకవితాహేలాఢ్యులం గొల్చెదన్.

రాధామాధవకవి రాధామాధవము, పింగళి సూరన ప్రభావతీప్రద్యుమ్నమునకు మార్గదర్శక మైనట్లును, విష్ణుమాయానాటకము రోసనూరి వేంకటపతి విష్ణుమాయానాటకము, ఎఱగుడిపాటి వేంకటకవి విష్ణుమాయానాటకము, కంకంటి పాపరాజకృత విష్ణుమాయావిలాసము మొదలగు కృతులకు నాధారమైనట్లును నీతని తారకబ్రహ్మరాజీయము, పలువురుకళింగాంధ్రకవుల కుపజీవ్య మైనది. తారకబ్రహ్మరాజీయము

*మనుచరిత్రమున, 'అభిరతిఁగృష్ణరాయలు' అనుపద్యములోఁ గళింగ మేదినీ ఖండనఁగా. "కళింగరాజని" కాదు. మేదినీరావువారను నింటిపేరుగల రాజని యర్థము. ముద్రితమనుచరిత్రముల నీయర్థము వ్రాయఁబడియుండలేదు. 'మేదినీరాయ పృ[illegible]కారుడు' అనునది పూసపాటివారి బిరుదములలో నొకటి.

రాధామాధవకవి వ్రాసినవెనుక కళింగకవులగుకొటికలపూడి వేంకటకృష్ణసోమయాజి, ఆతనిపుత్త్రుఁడు కోదండరామయజ్వ, అనుమంచి జగన్నాథకవి మొదలగువారీగ్రంథవిషయమును దిరిగి పద్యకావ్యములు వ్రాసి యున్నారు. రాధామాధవకవిని కవిస్తుతులయందు స్తుతించినకవి పై కళింగకవి యొక్కఁడే కానఁబడుచున్నాఁడు. ఎట్లున్న నీతఁడు హంపీవిజయనగరప్రాంతవాస్తవ్యుఁడు మాత్రము కాఁడనియు, నీతఁడు పైనుండివచ్చినవాఁడగుటచేతను గ్రొత్తవాఁడగుటచేతను రాజాస్థానప్రవేశమున నీతనిపరీక్షింప వలసివచ్చుటసమంజసముగనే యున్నది. దీనికి పెద్దనార్యుఁడే పరీక్షకుఁడుగనుండెనని తెలియుటచేఁ బైయూహ మఱియు బలపడుచున్నది. అందుచే నీతఁడు కళింగదేశకవియను నభిప్రాయముఁ గూడ వాఙ్మయచరిత్రకారులు గమనింపఁదగినవిషయము.

—: రాధామాధవకావ్యము :—

ఆంధ్రవాఙ్మయమున రాధామాధవుల పరస్పరప్రేమను వర్ణించు గ్రంథములలో నెల్ల నిదియే మొదటిది. దీనివెనుక కృష్ణదాసు రాధామాధవవిలాసము, ఎడవల్లి వేంకటపతి రాధామాధవసమాగమము, వెలిదండ్ల వేంకటపతిరాధామాధవసంవాదము, సముఖము వేంకటకృష్ణప్పనాయని రాధికాసాంత్వనము, ముద్దుపళని రాధికాసాంత్వనము, శ్రీగోపీనాథము వేంకటకవి రాధికాపరిణయము మున్నగునవి పెక్కులు గలవు. కాని వానికిని నీరాధామాధవమునకును గథావస్తుతత్త్వమునందే భేదముగలదు. రాధామాధవకవి రాధను, కేవల మాదిలక్ష్మియవతారముగను శ్రీమహావిష్ణువును మాధవునిగాను బ్రతిపాదించి యున్నాఁడు. ఇతరగ్రంథములయందు రాధ శ్రీకృష్ణునిమేనయత్త యైనట్లు శ్రీకృష్ణునియందు మరులుగొని యామె తనకన్నచిన్నవాఁడగుకృష్ణుని బ్రేమించెననియుఁ బ్రతిపాదింపఁబడి యున్నది. ఇట్టివానిచేఁ గాఁబోలు నధునాతనకవులకు 'మేనత్తమే నత్తఁ'గానని శ్లేషించుటకు సందు దొరకినది. దేవీభాగవతమునను, బ్రహ్మవైవర్తపురాణమునను రాధపరాశక్తిస్వరూప మని రాధ

మహామహిమోత్కృష్టత విశేషముగా వర్ణింపఁబడినది. రాధామాధవకవి కిదియే యాధారమైనను నాతఁడు కొన్ని మార్పులు కావించి, యుక్తమోత్తమముగ రాధామాధవపాత్రపోషణము గావించి, భక్తిశృంగారరసబంధుర మగు ప్రబంధముగ రచియించి ధన్యుఁ డైనాఁడు.

—: కవితావైశద్యము :—

నీరరాజప్రణీత మగు మునిపలుకను విమర్శాదర్శమున రాధామాధవకవి ప్రతిభయుఁ గవితావైదుష్యమునుఁ బూర్ణముగఁ బ్రతిబింబించుచున్నవి. రాధామాధవకవికిఁ బ్రకృతగ్రంథము ననుసరించిచూడ శ్రీనాథునికవితయందు మక్కువ పెక్కువగాఁ గానఁబడుచున్నది.

'డెందమునరును వాక్కున కందరాని యానందము, 'త్రిజగతీవిజయసిద్ధి' 'నిండారవిరిసిన పుండరీకశ్రేణి' 'తీఁగెనవ్వు' మొద లగుపదముల కుదిరిక యీతఁడు నైషధమును బలుమాఱు పఠించినట్లు తెలుపుచున్నవి. మఱియు నైషధమున దమయంతి దూతయైన హంసతో—

అనలసంబాధవాంఛ నా కగునయేని
అనలసంబంధవాంఛ నాకగునుజువ్వె

యని ప్రతినపలికినట్లే- రాధామాధవమున రాధ మధురవాణితో

కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కించి రేని
కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కింపఁగలరె.

అని చెప్పినది. మఱియుఁ జతుర్థాశ్వాసము స్వయంవరరాజవర్ణనము నైషధమునందలి రాజవర్ణనముఁ దలపించుచున్నది. అవతారికయందుఁ గవిస్తుతి సందర్భమున శ్రీనాథుని వేఱుగా స్తుతించుటచే నీకవికి శ్రీనాథుని యందుఁ గలగౌరవభావము వ్యక్త మగుచున్నది.

నన్నెచోడఁడు, బమ్మెరపోతన మొద లగుమహాకవుల పద్యములకుఁ బోలిక లిందుఁ గలవు—

'వీఁడజే చిటికినవ్రేలిపై నాలకుఁ గొండమెత్తినసముద్దండభుజుఁడు-'
4. ఆ. 61 అను సీసపద్యము, పూరించెన్ హరిపాంచజన్యము!-4.ఆ.31

అనుమత్తేభమును, పోతనామాత్యుని యామాయిపదములతో మొదలిడిన పద్యములనుఁ దలఁపునకుఁ దెచ్చుచున్నవి.—'తీఁగెనవ్వు'- ఈపదము శ్రీనాథునిది. రాధామాధవకవి యనుకరించె నని క్రీడాభిరామపీఠిక తెలుపుచున్నది.

ఇందలి, చంద్రికావర్ణనము, చకోరవర్ణనము నతివిపులముగ రసవత్తరముగఁ గావింపఁబడినది. అయిన నింద సమకాలికుల భావములు లేకపోలేదు.—(చ. ఆ. 196-200 పుటలు).

సీ. మొలకవెన్నెలచాలు గలసి నెచ్చెలులకు నూడిదగానిచ్చి యాడు నొకటి
గుజ్జువెన్నెల గ్రొచ్చుకొని తెచ్చి చుట్టాలఁ బిలిచి విందులు పెట్టి మలయు నొకటి
తీఁగవెన్నెలతీఁగె దిగిచి వేతుచుకలు చేసి వల్లభుకిచ్చి చెలఁగు నొకటి
చిగురువెన్నెలఁ ద్రుంచి మగనికుత్తుక ద్రేపుఁ గూర్కొని గూర్కొని గునియు నొకటి
తే. లప్పవెన్నెలకుప్ప బాలలకుఁ జూపి, మేఁతవెట్టించి కెలఁకుల మెలఁగు నొకటి
కేళి చంద్రోదయోత్సవ శ్రీలఁబొదలెఁ, గోరికలు మిన్నుముట్టఁజకోరకములు-రాధా.
సీ. కొమరువెన్నెలమోసు నమలి ప్రాణేశ్వరు కొసఁగి యుఁబొనరించు నొకచకోరి
పసపువెన్నెలగుజ్జు బంతెనగూర్లాడు నోలి నెచ్చెలులతో నొకచకోరి
పాలైన వెన్నెలతేట కేళాకూళి నోలలాడుచునుండు నొకచకోరి
గట్టివెన్నెల చల్దిగాఁగట్టి వల్లభు నడురాజుకడకంపు నొకచకోరి
చేగవెన్నెల క్రొవ్వు భుజించి విందు, లొనరఁజేయును జుట్టాల కొకచకోరి
పండువెన్నెల పేసమేగ్రఁబిచి పతికి, నుబ్బుగా నిచ్చు వేకువ నొకచకోరి.

పెదపాటి ఎఱ్ఱాప్రెగడ కుమారనైషధము.

రాధామాధవము తృతీయాశ్వాసము-62 పద్యము.
బలువగునారిపై శరము బాణముపై నరదంబు తేరిపై
విలు విశిఖాసనంబుపయి వీరభటాళియు నొప్పుచిత్రభం
గుల నిజజూటదేశమున గ్రుమ్మరు కూటపురాసురేంద్రులన్
గెలిచిన యోధవర్య నినుఁ గీర్తనసేయుదు నంబికాధవా!
రంగనాథుని—
అదలని తేరు తేరునకు నాదరవై తగువిల్లు వింటికిం
గుదురగు నారి నారిపయిఁ గూర్కు శరంబు శరంబు బొడ్డునం
బొదలిన యంత యంతముఖముల్ నిజవాసములైన గుట్టముల్
చెదరక నీకు నెట్టిపని సేయునయా! గిరిజాధినాయకా!

అనుపద్యముతోఁ బోలికఁ గలిగియున్నది.

రాధామాధవకవి మహావిష్ణుభక్తుఁడైనను శివపారమ్యముఁ బాటించిన యద్వైతి-నిష్ఠాపరుఁడు-భక్తితత్పరుఁడై, సరసహృదయంగమముగ నీరాధామాధవకావ్యమును రచియించినాఁడు. ఈతనిభక్తి ప్రకటించుఘట్టములీగ్రంథమునఁ బెక్కులుగలవు. ఒక్కయుదాహరము-పరిహాసమునకైనఁ దనయిష్టదైవముఁ గూర్చి పలుకునప్పుడాదైవోత్కృష్టతయే మనకు గోచరించునట్లు వ్రాసియున్నాఁడు. రాధతండ్రి యగుసహస్రగోపుఁడు తనకూఁతు శ్రీకృష్ణునకు నిచ్చెద నని నిండుసభలోఁ గృష్ణునిఁ బ్రశంసించునపుడని రాధయన్న భద్రకుఁడనువాఁడు (భాగవతమున రుక్మిణీకల్యాణము రుక్మివంటివాఁడు) శ్రీకృష్ణునిఁగూర్చి పరిహాసము లాడుచున్నట్లు చెప్పియున్నాఁడు.

సీ. "వెల్లిఁబోయిన మాటలెల్లను బచరించి తేనెలుపుట్టించు తెలుఁగు గఱచి
మోరత్రోఁపుదనాన మురియుచుఁ దనయిచ్చ మెఱవడిమై గోళ్లమీటుకొనుచు
నేర్పరియై యుబ్బి నింగిముట్టుచుఁ బెంపు దీపింప మెఱసి ప్రతిజ్ఞలాడి
రాచర్కమునఁ గొంత రవ్వైన మార్లేక బలిమియు పెడమాయఁ గలికితనముఁ
జూపి బ్రమయించు కృష్ణునిఁజూచి—

ఇందు శ్రీమహావిష్ణువు దశావతారములను రాధామాధవకవి సూచించినాఁడు.

శృంగారభక్తిముక్తకావ్యములలోఁ జేరిన యీరాధామాధవము చైతన్యమతప్రచారమునకుఁ దరువాత రచింపఁబడినట్లు తోఁచుచున్నది. ఇట్టికావ్యమునకుఁ బ్రచురణభాగ్యముఁ గలిగించిన శ్రీకపిలేశ్వరపురాధినేతలను మఱిమొకతూరి ప్రశంసించుచు నింకను నిట్టిరసవత్ప్రబంధములు ప్రకటించి యాంధ్రభారతీసమారాధకులయ్యెదరుగావుత మని విమర్శకవిజ్ఞప్తి.

శ్రీకృష్ణదేవరాయలకాలమున దండనాథుఁడై ప్రఖ్యాతిఁ జెందిన పెమ్మసాని తిమ్మానాయని యాస్థానమునందున్న ముడియము వేంకటరమణకవి రాధామాధవము సంస్కృతమున రచియించినట్లు తనకళాధరోపాఖ్యానమునఁ గలదు. రాధామాధవకవియును నీతఁడును సమకాలికులు.

ఒకవేళ నీతఁడు రాధామాధవకవిరసవత్కావ్యమును జూచి యానందించి స్వస్వీకరించె నేమో? రాధామాధవమునకు మాతృక యగు జయదేవకవి గ్రంథమును గూర్చి పరిశోధన యింకను మిగిలియున్నది.

గ్రంథప్రణాళిక - రాధామాధవకవిం గూర్చి-

1. బ్రహ్మశ్రీ మదరాసు విశ్వవిద్యాలయాంధ్రభాషోపన్యాసము
   శ్రీ. మా. రామకృష్ణకవి ఎమ్. ఏ. గారు, 1921.
2. ,, ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారనివేదిక- 1926.
3. ,, భారతి- చింతలపూఁడి రాధామాధవకవి వ్యాసము.
4. ,, విష్ణుమాయావిలాసపీఠిక- 1934.
5. ,, మునిపలుకు- రాధామాధవపీఠిక- 1936.

కీ. శే. వావిలికొలను సుబ్బరావుపంతులుగారు.

జననము ది 23 జనవరి 1863, మరణము ది 1 ఆగష్టు 1936.

వావిలికొలను సుబ్బరావుపంతులుగారు సుప్రసిద్ధులు. ఆబాలవృద్ధము నాంధ్రలోకము వీరి నెఱుఁగును. ఆర్యకథావళులు సులభవ్యాకరణములుమూలమున బాలురకును వాల్మీకిరామాయణము భగవద్గీతలు మున్నగువానిమూలమున వృద్ధలోకమునకును బరిచయులు. నిక్కమైన భాషాభిమాని. మతవాదములలోఁ జారిత్రికవాదములలో నెగుడుదిగుడులు వీరివాదములోఁ గనఁబడుచున్నను భాషావాదమున నిరర్గళపాండిత్యమును దిరుగులేని మాటలును గ్రంథస్థములైపోయినవి. గ్రామ్యగ్రాంథికవివాదములలో వీరు గ్రాంథికపక్షమునఁ జేసిన యుపన్యాసములు భాషకాధారములు. ఊఁదినఁ బడిపోవునట్టి దుర్బలులయ్యు నెంతెంతటి పండితులనైనను పాండిత్యబలమున యుక్తుల నుక్తుల బడఁగొట్టుచుండిరి. లోకములోఁ బండితులుఁ గవులును లేకపోలేదు గాని యేపండితుఁడు నే

*రాధామాధవనామకకవిరచియించిన రాధామాధవము వేఱుగ నింకొకటియున్నది. ఘనయెల్లయ్యకు రాధామాధవబిరుదమువాత్రమే. రాధామాధవుఁ డనుకవిది రాధామాధవము వేఱుగఁ గలదు. దానిని సంగ్రహించుచున్నారము. ప. అ.

కవియుఁ దాను బ్రదికియుండఁగాఁ దన గ్రంథమును ద్వితీయము ద్రణము నకుఁ దెచ్చినవాఁడు లేఁడు. ఈయన తనచేతితో బ్రహ్మాండమైన శ్రీమద్వా ల్మీకిరామాయణమును మనకన్నులయెదుట నాంధ్రీకరించి దాన్ని 5-6 సారులు పునర్ముద్రణముచేసినా రనిన వారి గ్రంథమునకును వారి శక్తికిని గలగౌరవము లోక మూహింపకపోదు. 1900 సంవత్సరప్రాంత మున నెల్లూరనే వీరు మృతినొందవలసినవారు. కాని యాంధ్రభాష యదృష్టమున, వారిచిరమిత్త్రములయిన క్రొత్తపల్లి వేంకటపద్మనాభశాస్త్రి గారును లంకలపల్లె వేంకటసుబ్బయ్యగారును వీరిని చెన్నపురికి రప్పించి యౌషధసేవచేయించిరి. తర్వాత వీరు తిరువలిక్కేణి హైస్కూలు తెనుఁ గుపండితులైరి. కం. వీరేశలింగము పంతులుగారియుద్యోగానంతరము ప్రెసిడెన్సీకాలేజిలోఁ బండితులైరి. శ్రీరామజయమందిరమున ననేకోద్గ్రం థములు ప్రకటించిరి. భక్తిసంజీవనిపత్రికను నడిపిరి. ఒంటిమిట్టకోదండ రామస్వామిదేవాలయముంబునరుద్ధరించిరి. వీరు మాపరిషత్తునకు మొద టినుండియు గౌరవార్థపండితులు. పరిషత్తుపైఁ జాలసభిమానము గలవా రు. వీరు కడపట విశిష్టాద్వైతమతబోధకులై పలువురుశిష్యులకు బోధించి తరణోపాయముచూపి తాముతరించిరి. వీరిశాంతమే వీరియాత్మకు శాంతి గలిగించినది. వీరుకాలధర్మము నొందునప్పటికి వీరికి 73 సం॥ లు.

— జనవాణి —

ఇది చెన్నపురమునుండి వెలువడు నాంధ్రదినపత్రిక. పేరుచేతనే యిది జనవాణి: దీనింగూర్చి ప్రసిద్ధాంధ్రపత్రికాధిపతులు జయవెట్టుచు న్నారు. తెనుఁగుబీదల కన్నివిధముల ననుకూలించు పత్రిక. వ్యాపారు లకుఁ జేయూఁత. లోకక్షేమమునకుఁ గంకణముకట్టుకొని స్వార్థమును గణింపని గొప్పగొప్ప సర్వాధికారులచే స్థాపింపఁబడిన చవుకపత్రిక. దీనిం జదివిన వెఱ్ఱిలోకమును మాటలచే లొంగదీసికొను దాంభికుల నిరర్థకప్రయత్నములు తెలియవచ్చును. ఎవ్వరిపక్షమును వారు సమర్థించు కొనుటకై వారువారు చేయు నుపన్యాసములను యత్నములను జక్కగ

ఖండించుచు వాస్తవమును లోకమునకుఁ దెల్పుపత్రిక. ఇతరపత్రికలలో వలెనే యిందును విదేశరాజ్యవ్యాపారవిషయములు, యుద్ధవార్తలు లోకవృత్తములు నుండును. ముఖ్యముగా మాపరిషత్తు కొనియాడు గ్రాంథికభాష నాదరించుచున్నది. ఇదియే ముఖ్యముగా జనులకుఁ గావల సినవాణి. ఈపత్రికాపోషకులు శ్రీపీఠికాపురముమహారాజావారు, పత్రికాప్రకాశకులు ప్రసిద్ధభాషావేత్తలు తాపీ ధర్మారావునాయఁడు బి. ఏ. గారు.

విడిసంచిక రు 0-0-3 !! పొరుగూరువారికి నెలకు రు 1 చందా. ఆఱునెలలకు రు 5-8-0. లోకోపకారమునకై వెలువడు పత్రికను లోకమే యభివృద్ధిచేసికొనుఁగాక. దానికై పరమేశ్వరుఁడు సాయపడి లోకము నభివృద్ధికిఁ దెచ్చుంగాక.

జనవాణికార్యాలయము చెన్నపురి మౌంటురోడ్డు 2/16 గృహ మున స్థాపింపఁబడినది. ప్రతిపట్టణమునను జిల్లరగాఁ బత్రికలు విక్ర యింతురు.

సుపథము.

— సోంపల్లె కృష్ణమూర్తిగారు, అష్టావధాని, కొక్కంటి. —

క. మాకందము లేకవులకు
మాకందము లవియె వాగ్రమాకందములై
మీకందములగు, రమ్మును
మీ! కందము, మిత్ర! వాని మృదుమధురగతిన్. ౧

క. తనబలము నెదిరి బలమును
మనమునఁ దలపోసి, వలయు మాటలఁ గార్యం
బును సార్థకపఱచెడు స
జ్జనుఁడే జన్ముఁడౌచుఁ; గాంచు జయముం డ్రే. ౨

క. విద్దెను నేరిచి మేలగు
బుద్ధికలిగి పెద్దవారి పోకడఁ గనుచున్
హద్దుగఁ బ్రదికెడువాఁడే,
తద్దయుఁ గీర్తినిఁ గాంచుఁ; దదితరుఁ డఘుఁడౌ. ౩

క. కోటికి మించిన కవు లిలఁ
బాటింపఁగ వెలసినం గృపామతి సువచో
ధాటి శమమ్మును గలిగిన
మేటియె కవివర్యుఁ డతఁడె మే లొందు నెటన్. ౪

క. వార్తాపత్త్రిక లెన్నియొ?
వర్తించుట మేలెకాని, బహుభంగుల దు
ర్వర్తనము పక్షపాతము
గుర్తెఱిఁగిన నపుడె, మూలఁ గూలుట నిజమా. ౫

క. స్త్రీలు, స్వతంత్రతఁగని మిడి
మేలపుగతిఁ బతులఁ దెగడి, మిడుకుట మేలా?
బాలావనలీలాసుఖ
హేలామతి భర్తృభక్తి నెసఁగుట పొసఁగున్. ౬

క. ధనమే ముఖ్యంబగు సా
ధన మిహపరములకటంచుఁ దద్జ్ఞుల సద్బో
ధనములఁ దెగటార్చిన, నిం
ధనములె గతియౌను; జీవధనమున కెల్లన్. ౭

క. ఒప్పుని తప్పుని తెలియక
చెప్పెడు మాటలను నమ్మి చేటగుపనులం
దప్పక సల్పిన నాఁడే,
చిప్పెఁడుగంజియును లేక చెడు నెవ్వాఁడున్. ౮

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండుఁ నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౪. { ధాతృనామసంవత్సరము. శ్రావణనిజభాద్రపదమాసములు. } సంచిక 3.

పొగడదండ

— వేమపరాల సూర్యనారాయణశాస్త్రిగారు పిఠాపురము. —

ఈపదము శ్రీనాథుని చాటువగు 'కవిరాజుకంఠంబు కౌఁగిలించెను గదా పురవీథి నెదురెండఁ బొగడదండ' యనుపద్యమునఁ గలదు. ఇయ్యది పొగడదండ కాదు. పొరకదండ యై యుండును. అని బండారు తమ్మయ్య గారు 'శ్రీనాథకవిప్రయోగవిశేషములు' అనువ్యాసమున వ్రాసియున్నారు.

పొగడదండ యనఁ బైని జూపినది గాదని నాయభిప్రాయము. 'పొగడదండ' ఇచట సవరించి పొరకదండ యనినను రామాభ్యుదయ ప్రథమాశ్వాసమునందలి—

"క. అలరువిలుకానితోఁ డిపుఁ
డెలమి న్నాపొగడదండ యి; మ్మీవైతే
వలరాజునాన మీఱిన
వెలఁదీ నినుఁ బొగడదండ వేయింతుఁ జుమీ." 190

అనుపద్యమునఁ బొరకదండ (= గడ్డివెంటి) యనుట సరిపడదు. ఈపద్యమునఁ గూడఁ బొరకదండయే కాఁ గూడదా యనినచో యమకప్రచురమైన రామాభ్యుదయము స్వరూప మెఱుఁగన ట్లగును.

శ్రీనాథునిపద్యమునఁ బొరకదండ యెట్లేని యర్థమునఁ గుదిర్చినను నీకందపద్యమున 'నిను బొరకదండ వేయింతు' ననుట యెట్లు? గడ్డివెంటిచే నిన్ను వేయింతు నని యర్థము చెప్పుట యనుచితము గదా! శ్రీనాథుని పద్యమునఁ 'గౌఁగిలింపు,' అను క్రియతో నన్వయము కావున నచటఁ బొసఁగినను 'నినుఁ బొగడదండ వేయింతు' ననుతావునఁ బొసఁగనట్లున్నది. 'నీకుఁ బొగడదండఁ గట్టెదను' అని యుండవలయును. అట్లు లేక 'నినుఁ బొగడదండ వేయింతు' నని యుంచుటవలనను, శ్రీనాథపద్యమునఁ దక్కిన మూఁడు పాదములందును నపరాధ మొనర్చువానికి వేయు శిక్ష లే యుండుటవలనను, పొగడదండయు 'శిక్షించుట కుపయుక్తమగు సాధనము' అయియుండును. ఈపొగడదండయొక్క స్వరూపమును గొలఁదిగా గ్రహింప ననువగునట్లుగా రామాభ్యుదయమునందే 8 వ యాశ్వాసమున, నింద్రజిత్తు గగనమునుండి యుద్ధము చేయుట వర్ణించుసందర్భమున "సీ. మెడకు మీఁగాలికిఁ బుడమికిఁ గొన నేయుఁ బొగడదండల తోడఁ బొలియువారు"-16 పద్యమున నున్నది. ఆకాశమునుండి యింద్రజిత్తు భూమిపై నున్న వానరులను బాణములచేఁ గొట్టుచున్నాఁడు. ఒక బాణమే మెడకును మీఁగాలికిని గ్రుచ్చుకొని భూమిలో నాటుకొనిపోవుచున్న దఁట. అట్లు మెడకును మీఁగాలికిని గలిపి కట్టినట్లుండుట 'పొగడదండ' యనుశిక్ష వేసినట్లున్నది. అని భావము. దీనివలనఁ బొగడదండ యన నిగళయుగము వెదురుగొడియ, మున్నగు శిక్షాసాధనములలో నొకటి కాని యన్యము కా దనియు, మెడకును మీఁగాలికిని గదలకుండ నంటఁగట్టెడు త్రాడో, యినుపగొలుసో, మఱొకటియో యైయుండు ననియుఁ దెలియవచ్చుచున్నది.

సాహిత్యసంస్కారము.

—కాశీభట్ల కృష్ణరాయశాస్త్రిగారు, సాలూరు.—

సాహిత్యపరిషత్కార్యకలాపములలోఁ బండితజనులకుఁ దృష్టిపుట్టించుటయు నొకఁ డగుట నప్పని కెప్పగిది నెందఱేని సప్రయత్నులగుట యుచితమే. ఇందు సాహిత్యచర్చయును సంస్కారరూపమును నిరూపింపనిశ్చయించితిని.

సాహిత్యము, సహితభావము సాహిత్యమని తెలియఁబడుచున్నను బరికింప ననేకాకాంక్షాసాపేక్షమయి మహాగంభీరాశయగర్భమయినట్లు తోఁచును.

భాషామయ మైన దెల్లదియును సాహిత్య మనవలయును. వేదవేదాంగ తదితరసర్వవాఙ్మయప్రపంచము ను సాహిత్య మనవలయును. భాషాపాండిత్యము పరిమితమై పదపదార్థములను మాత్రము గ్రహింపఁజాలును. సాహిత్యము పదపదార్థసమగ్రసారమును గ్రహింపఁజేయును.

సాహిత్యపదము వర్తమానకాలమునం దేయర్థ మిచ్చుచున్నదో యాయర్థము ప్రాచీనకాలము నుండియు నిచ్చుచున్నట్లు వాఙ్మయంబునఁ గానము. అయినను దద్భావవాచకమును వే ఱొకదాని నరయుదము. వేదము లతిప్రాచీనము లగుట నందు "సాహిత్య"శబ్ద మున్నది యేమో యన్న నందు లేదు. లేకున్నను గవిశబ్దముం గాంతుము కావునఁ గవిసామగ్రియగు సాహిత్యమును నుండి యుండవలయుటఁ దత్తదర్థబోధకపదజాల ముండితీరును.

కవిః, వేదవిత్, ధీరః, ఆర్యః, మేధావీ, హోతా, ఉద్గాతా, ఇత్యాదిశబ్దములు విద్వత్పర్యాయములుగఁ గానవచ్చుటచే విద్వత్తాసాధ్యమగువిద్వత్త్వమును గల దని యనుకొనవలయును.

పురాణములయందుఁ గూడ శ్రుతిసంపన్నుఁడు, వచనసంపన్నుఁడు, వ్యుత్పన్నుఁడు, పండితుఁడు, మున్నగు శబ్దములఁ గందుము. ధర్మశాస్త్రంబులను ధర్మవిదాది శబ్దములను గాంతుము. కాని, ప్రాచీనవాఙ్మయంబున

"సాహిత్యసంపన్నుఁడు, అనుపట్టి పదమును గానము. అయినను ధర్మివాచకములను జూచి ధర్మవాచకము లున్న వని గ్రహించి సాహిత్యవద్ధర్మవచ్ఛబ్దము లున్న వని యనుకొనవలసినదే.

ఏది యెట్లున్నను గావ్యవాఙ్మయమును దద్వివేచనావాఙ్మయమును బ్రాదుర్భవించిననాఁటినుండియు ను సాహిత్యశబ్దము సామాన్యపాండిత్యశబ్దార్థవిలక్షణార్థవైశిష్ట్యము గలది యగుచున్నది. నాఁడును నేఁడును గవికి ముఖ్యజ్ఞేయము సాహిత్య మనియును గావ్యపరిశీలనాసామర్థ్యమున కుత్తమసాధనమును సామగ్రియును సాహిత్యమనియును బెద్దలందురు. అట్టిభావము గలవా రగుటఁ బెద్దలు నాయాలక్షణగ్రంథములకు సాహిత్యమీమాంసాది నామములఁ బెట్టి కావ్యమాత్రోపయోగిచర్చ గావించిరి. జ్ఞానప్రకాశనావైదగ్ధి సాహిత్యమునం దుండుటచేఁ గొందఱు సంప్రయోగ మనియు వాడి రనుకొందును.

కొందఱు సాహిత్యశబ్దమును భోజనసామగ్రికి వ్యవహారములో వాడుదురు. అయినను సహితభావము సాహిత్య మనునర్థయోగమునకు భంగమురాకుండఁగనే వాడుచున్నారు. కనుక సంపదయే సాహిత్య మని యనుకొందము.

వాఙ్మయప్రపంచమున వాఙ్మయసంపదయే సాహిత్య మందము. ఈసాహిత్యస్వరూపిణియే సరస్వతి యని భావింత మన్న సరస్వతీవర్ణనా సందర్భమున "సంగీతమపిసాహిత్య"మ్మని చెప్పుసంగీతమును సాహిత్యాంగముగఁ దీసికొన్నట్లు భావింపవలసివచ్చును.

సాహిత్యము, సంగీతము.

సరస్వతీదేవి స్తనద్వయము సంగీతసాహిత్యాత్మకము. ఉత్తమసారస్వత మంతయు సంగీతసాహిత్యవిశిష్టము గాకున్న సరస్వత్యధిదేవతాకము గా దనవలయును. ఎల్లవాఙ్మయంబున నీరెండును నుండవలయు నన్నచో శాస్త్రాదులు సారస్వతవాచ్యములు గా వనవలసివచ్చును. రామాయణాది ఛందోబద్ధగ్రంథములయందు సంగీతము గల దనియును సాహిత్య మున్న దనియును సారస్వత మగు ననియును నిర్ణయించుకొంద

మన్న దశకుమారచరిత్రాది వచనగ్రంథములు నిశ్ఛందసము లగుటను సంగీతము లేమిని సారస్వతము లన వలను గాదు. శాస్త్రాదులమాట చెప్పనేల ? సూత్ర గ్రంథములును సరస్వత్యధిదేవతాకములు కావనవల యును. గీతగోవిందము త్యాగరాజకృతులు మున్నగునవియే సరస్వతీ పూర్ణరూపారోపము లనవలసివచ్చును. కావున నా "సంగీత" శబ్దమునకు శ్రూయమాణార్థ మపార్థ మనియు ను రమణీయశబ్దతత్స్వరవైశిష్ట్యమే సంగీత మనియుఁ దదర్థసారమే సాహిత్య మనియు నర్థము చెప్పవలయు ను. నేఁ డనుకొనుసంగీతము కేవలకృతకమును వినోదమాత్రనిర్వాహ కమును, స్వరకలాపమాత్రైంద్రజాలికక్రియావిశేషమును నగు ననవల యును. తంత్రీలయసమన్వితముగఁ బరిమితస్వరమేళనావిశేషమునఁ బలు కు శబ్దజాలము సంగీతము. రామాయణమును కుశలవులు గానము చేసి రనుటయు నట్టిసంగీతమనియే యర్థము. వేయేల ? పొందిక యగునపలుకే సంగీతము. తదర్థానుభవమే సాహిత్యము. భావావేగమును బూర్ణాభినివేశ ముతోఁ దెలుపుపలుకే సంగీతము. ఇట్లర్థము చేసిననే యెల్లవాఙ్మయ మును సంపూర్ణసరస్వతీసుందరారోపము నొందఁగలదు. మఱియును బాహ్యల కాయభిప్రాయ ముండుటచేతనే వేదాదులయందు స్వరవిశేష మును బ్రధానము చేసిరి. అదియే గాన మనియు నందుసామవేదము కేవల గానార్థ మనియు సామములు గానముచేయుట యనియు సంప్రదాయ ముగ ననుకొనుచున్నారు. కావున సంగీతసాహిత్యము లవినాభావ ములు. శబ్దార్థముల నిత్యసంబంధము నట్లు సంగీతసాహిత్యములు నిత్య సంబంధములు. ఆచనువులతల్లి పాలిండ్లపాలును నేకముఖపేయములు. కా కున్న నస్వభావము. ఆసంగీతమే శాబ్ది యనియు నాసాహిత్యమే యార్థి యనియు నయ్యెను.

వ్యాకరణశాస్త్రము సంగీతోద్భవము. మాహేశ్వరసూత్రము లట్టివే. చదువునప్పు డొకస్వరమును నొకస్థాయియుఁ బలుకునప్పు డొక స్వరమును స్థాయియు భారతీయు లుపయోగించుట సహృదయు లెఱుం గుదురు. శాబ్దప్రమాణము సంగీతముపై నాధారపడియున్నది. అనఁగా

స్వరవైకల్యముఁ నర్థవైకల్యమును ననర్థప్రాప్తియుఁ గల దగుట సంగీత ప్రాధాన్యము దెలుఁగవచ్చును. వక్తృవివక్షాధీనముగ శాబ్దమున్న దనుటయు సంగీతమే. ఆసంగీతసామంజస్యమే వైదికులకు స్వరసహితశబ్దముగను సూత్రకర్తలకు సూత్రములు ఛాందసములుగను పౌరాణికులకుశ్లోకముగను వైయాకరణులకు ననపశబ్దత్వముగను నాలంకారికులకు శబ్దాలంకారముగను మాఱినవి. సంగీతము సాహిత్యసహచరము.

సాహిత్యచర్చలు వేదములయందును గలవా ? కావ్యాద్యవేక్షణమాత్రము సాహిత్యము గాదా ? సాహిత్య మెఱింగిన సంగీత మెఱిగిన ట్లగునా ?

సంగీతము సాహిత్యాంతఃపాతి యగుటను జర్చింపనక్కఱలేదు. సంగీతసాహిత్యము లేకున్నఁ బశువే యని భర్తృహరి యనెను. సాహిత్యము సమగ్ర మగునెడ సంగీతాదు లన్నియును విజ్ఞాతము లగును. మల్లినాథాదు లట్టిసాహిత్యవేత్తలే. వాఙ్మయంబున " సాహిత్యము "కావ్యాంగముగ నున్నను గవిమాత్రవేద్యముగ నున్నను వేదవేదాంగాద్యనంతరభావిత్వము సూచితమైనను దావన్మాత్రనిర్వాహకము సాహిత్యము గాదు.

కవిమాత్రవేద్యము సాహిత్య మనున ట్లాయాసాహిత్యగ్రంథము లున్నవి. కావ్యనిర్వాహకము ను దత్సంశీలనాపరము ను నై సాహిత్య మున్నది. ఇఁక సాహిత్యవిషయప్రాధాన్యము మనమున నిడుకొని "అధికృతానధికృతయోః అధికృతప్రతిపత్తి ర్బలీయసీ" యను న్యాయమున నేదేదో యాగ్రహాభినివేశములతోఁ జెప్పవలసినదే కాని స్పష్టప్రతిపత్తిగఁ జెప్పుట కింతకు మించి లేదు. అయినను "సాహిత్య"శబ్ద తదర్థ తత్త్వార్య పర్యాలోచనాపర్యవసితముగ నితోఽధికము చెప్పకున్న విషయసమగ్రత్వభంగము వాటిల్లును. కావునఁ బునఃపున ర్విచారణీయ మగును.

విచారిత రమణీయమును వాఙ్మయప్రచుర నవనవోజ్జీవిత వికాస విలాసమును నగుసాహిత్యవివేకము పురుషార్థము ననవచ్చును. ప్రాకరణికవిషయమును వేదానుబంధము గావించుటయు దర్శనాంతఃపాతిగావిం

చుటయుఁ బ్రాచీనకాలమునుండియు నాచార మగును. కావ్యమీమాం సాకర్త "సాహిత్యవిద్య"ను వేదాంగముగఁ బరిగణించెను. వేదాంగత్వమున్నఁ బవిత్ర మని విశ్వాసము- అగుంగాక. వేదాంగత్వసిసాధయిష విమర్శకచ్ఛాదన మని యధునాతనాంగ్లసాహిత్యవాసనావాసితమాత్రచ్ఛాదసు లందురు. కాని వాదవిచక్షణు లెవ్వరేని వేదైకశరణ్యులు గావలయును. ఆదిమధ్యాంతముల విభాగించుకొని వివేకించుట జిజ్ఞాసా విధానము గాని పరమార్థజ్ఞానము గాదు. అట్లగుట నేవిషయమును దత్త్వమున ననిర్వాచ్యనిర్వాణమునకు దారిచూపునదియే యగును. కావున సాహిత్యము వేదాంగముగ నెఱుంగవచ్చును. సాహిత్యేతిశబ్దము శ్రూయమాణము గాకున్నను దదర్థవచ్ఛబ్ద మాయా వాఙ్మయంబున లేక పోలేదు. సాహిత్యశబ్ద శాబ్దీభావనామూలముగనే సాహిత్యశబ్దము నిష్పన్నమైనది. కావునసాహిత్య ము వైదిక మనరాదు. మఱియును "సంవదధ్వం సంవో మనాంసి, సమానీ సమితిః సమానీఆకూతిః" ఇత్యాదులగుఋగ్వేదసూక్తములవలనను (యజుర్వేదమునను గలవు) నానామనస్సమీకరణము నానాభిప్రాయసమీకరణమును గలదగుట సాహిత్యమున్న దనవలయును. ఇంతకును వేదబ్రాహ్మణములు మంత్రభాగసమాలోచనాత్మకములనియు నందు సాహిత్యశాస్త్రసంప్రయోగము గలదనియు విజ్ఞులెఱుంగుదురు. "అశ్వోవా బృహద్వయాః, శ్రీ ర్వై పిలిప్పిలా, రాత్రి ర్వై పిశంగిలాః" ఇత్యాదులును ఇదంద్రో౽ఇంద్రః, చత్వారివాక్పరిమితా, యత్ప్రాతరబ్రవీత్ తత్ప్రాతరనువాకస్య ప్రాతరనువాకత్వమ్." 'సమస్య త్వేవోత్తరేపదే' ఇత్యాదులవలన నానావిధశాస్త్రసాహిత్యసాహాయ్యవ్యాఖ్యానవైదగ్ధి సువిదిత మగుట లేదా; వ్యాకరణచ్ఛందోవైద్యాది శాస్త్రసమన్వయమును వైదికవాఙ్మయంబునఁ గాంతుము. వేదములనుండి వచ్చినదనుటలో లోపము లేదు, కాని, శబ్దశక్తిప్రామాణ్యమును బట్టి కావ్యోపయోగి యని యనవలయును. అట్లన్నను బంచమవేద మనఁబడుభారతము కావ్యమనియుంటఁ గావ్యత్వము వేదాదులకుఁ గలదనవలయును. "శబ్దాలంకారశాబ్దానాం సంహతి స్సాహితీ" అనుటను శాస్త్రసముచ్చయ మని యెఱుఁగవలయును. సాహిత్యము పాండిత్యలక్షణ మని యొకకవి

వర్ణించెను. "సాహిత్యపాండిత్యయోః" వ్యాఖ్యాతయును సాహిత్యము నకుఁ గావ్యాలంకారాది యనియును బాండిత్యమునకుఁ దర్కాదు లనియు ననెను. సాహితీశబ్దమున కొకఁడు పదార్థవ్యుత్పత్తి యనెను. "సాహిత్య నిర్వర్తితదృక్తరంగా" అని శ్రీహర్షప్రయోగము. వ్యాఖ్యాత "మహాకా వ్యనాటకచంపూప్రభృతినా" అనియనెను. మఱి యొకఁడు "కవిత్వేన" అనిసాహిత్యమున కర్థము వ్రాసెను. ఇట్లు నానావిధములఁ బెద్ద లర్థము చేసినను వానియం దేకత్వ మున్నది. అది వివిధశాస్త్రసాహిత్యమే.

వాక్ప్రపంచమున నిత్యవసంతోత్సవము సేయుచు వాగర్థకల్యా ణవేదికపై నానాశాస్త్రముల నాస్తరించి శుభాశీర్వాదములఁ గావించు నానాశాస్త్రపండితుల వక్తృజ్ఞానవైశిష్ట్యవ్యవహృతి శబ్దశక్తిప్రభాశోభా కందమే సాహిత్యము.

వివిధవిషయముల కుత్తేజమును వ్యక్తిత్వమును సాధికృతముగ సంపాదించి సార్థక్యమును గూర్చునది సాహిత్యదివ్యశక్తి. వాఙ్మయవైశ్వ ము నునికి గలతత్త్వాతిస్వికరూపవిశేషము సాహిత్యసంసర్గమువలనఁ బ్రతిష్ఠిత మగుటచే నయ్యైశాస్త్రములయుఁ గావ్యములయు విద్యలయు నన్యోన్యసామరస్యము సమంజసరీతి సంపాదించు నలౌకికశక్తి సాహి త్యము. పదములకు వాక్యములకు నర్థవంతులకు నుదాత్తికులకును గోచరమగు స్ఫోటమున సకలవాఙ్మయస్వరూపమునం దనిర్వాచ్య నిర వయవ నిత్యసుందర లావణ్యవంత స్ఫోటము సాహిత్యమునకు నైకాంతిక లక్షణము. ధర్మిధర్ములకుఁ గార్యకారణములకు, ఘటఘటత్వములకు శాస్త్రాదివేదులకుఁ దద్వేద్యమునకు వేదమునకుఁ దద్వేద్యునకు వాగర్థ ములకు నవినాభావసంబంధసాతత్య ముఖ్యస్వభావము సాహిత్యము.

అనుభూయమానవిషయపరంపరాజన్మభూమి యావత్స్వరూపా వగమకమంగళసాధనాసాధ్యసాధారణ్యావిన్యాసము సాహిత్య మగుట నీసాహిత్యప్రభాసాన్నిధ్యమున సదసద్వాదేశ్వరసిద్ధాంతములును వైష్ణవ బౌద్ధాదివ్యక్తివాదములును నణ్వాదిపదార్థవాదములు నాస్తికాస్తిక హృదయములును బ్రకృతిపురుషప్రధానప్రస్థానములును శాబ్ద రసను

శాలంకారాది పారమ్యాంగీకారములును జాతివ్యక్తిశక్తిభక్తి ప్రకారకోక్తులును, సవిశోధప్రతిపత్తిసంపత్తిలో నేకముఖము గావించి తత్తద్దైక్యవిధానాఖండానుభవప్రబోధము సుగమము సేయుచు.

షడ్దర్శనదర్శనీ తేజోరూపమును మహామంత్రవిద్యయును నై నిశ్చైతన్యము లగువానికిఁ జైతన్య మిచ్చి విద్యలకు శాస్త్రములకుఁ గలాప్రతిభనుగూర్చి తనసర్వవ్యాపకతాశక్తిఁ బ్రదర్శింప స్వయంశక్త మీసాహిత్యము. వేదవేద్యప్రబోధకము వేదాంత మగునెడల వేదవేదాంగాదిసకలవిద్యాచాతుర్వైక్యకస్థాన సుఖాసీన దివ్యరూపధ్యాన ముద్రాభద్ర వేదాంతతత్త్వము సాహిత్యము. సమన్వయము సాహిత్యము. తదితరము తదితరము. "సహిత" భావము సాహిత్య మైనచో "సర్వ (వేదశాస్త్రకావ్యాది) హిత (అన్యోన్యావిరుద్ధసమన్వయేన) తత్త్వము (సామరస్యనిర్ణయః)సహిత మనియుఁ దద్భావము సాహిత్యమనియు సంగ్రహముగ ననవచ్చును.

గ్రంథస్వీకారము.

1. సీతాకళ్యాణము.

ఇది కొల్లాపురము స్నేహలతాకవితాసంఘాధ్యక్షులు వాజపేయయాజుల రామసుబ్బరాయఁడు బి. ఏ. గారును వారిసోదరులు వేంకటనారాయణగారును రచియించిన మూఁడాశ్వాసముల పద్యకావ్యము. కవిత నిర్దుష్టముగా నున్నది. గ్రాంథికశైలి చక్కగా ననుసరింపఁబడినది. రచన మృదుమధురము. దీనిపై ననేకపండితులు తమతమ యభిప్రాయముల నిచ్చియున్నారు. అందఱును మెచ్చుకొనిరి. తొల్లిటిప్రబంధములలో వలెఁ గొందఱుసూచించినట్లు శృంగారాతిశయవర్ణనములు గాని వెఱ్ఱికల్పనలతోడి యతిమాత్రములగు నిరర్థకవర్ణనలు గాని లేకున్నను భరతఖండవర్ణనము హృద్యకల్పనతో నొప్పినను నధిక మేమో. చాతుర్వర్ణ్యవర్ణనము చర్వితచర్వణమేమో యనుకొందుము. చమత్కారముకొఱకుపై రతిశయించి వ్రాసిరంత [illegible] ములను వారికిఁ

జమత్కారముగ దోఁచియే వ్రాసి రని కొందఱయినఁ దలంతురు. చిన్ని పొత్తములోనిచట వర్ణనాతిశయమే తోఁపవచ్చును. అష్టాదశవర్ణనములు నుండవలయునను నియమ మున్న దని ప్రారంభమున వరుసపెట్టి పదునెని మిదిపద్యములుం జెప్పటకంటె నాయాసందర్భములలో నాయావర్ణనలు చేయుట మంచిది. అది యిప్పటికి నెవ్వరుం బాటించుటలేదు. అందఱను మెప్పించువా రుండుట కష్టము.

రెండుమచ్చుపద్యములు -

మ. రణమేస్వర్గము మోక్షమంచు నితరారంభంబుల న్మాని ధా
రుణిఁ గంపింపఁగఁ జేయుసైన్యముల నిస్తాలంబుఁ గావించి వీ
రనరవ్యాఘ్రములన్ వధించెడి మహోగ్రస్ఫూర్తిధా మాస్త్రలన్
క్షణమాత్రంబున రంభఁ జేర్చిన ఘనుల్ జన్మించి రిందేకదా. 1-8

చ. చిరసఖుఁ డాజికిన్ విమలశీలుఁడు కాలుఁడు వైరిసేవకుల్
బరమదయావిభూషణుఁడు పావనమూర్తి విశుద్ధకీర్తి సు
స్థిరమతి యంగదేశపతి జిష్ణుసమానుఁడు రోమపాదుఁ డా
వరనృపుఁ బిల్వ నన్యులను బంపక నీవ స్వయంబ యేగుమా. 2-16

కొల్లాపురమున స్నేహలతాకవితాసంఘములో దొరకును. వెల రు ౧.

2. సువర్ణకోశము.

గ్రంథకర్త శ్రీమాన్ శేట్లలూరి వేంకటరాఘవ అయ్యంగారు, బి. ఏ, బి. ఇడి. బెజవాడ. శ్రీమదయ్యంగారు విద్యార్థిదశలోఁ జదివిన షెల్లీ, కౌపరు, బ్రౌనింగు, వర్డ్సువర్తు, ఆర్నాల్డు మున్నగు నాంగ్లేయ కవులు రచించిన పద్యమంజరులం బట్టి యాంధ్రమున 1 వలపు 2 కవిత 3 సంకీర్ణము 4 జీవము ననుభాగములుగా ౯2 చిన్న చిన్న పద్యమంజరులుగ రచించిన సువర్ణకోశము. అన్నియుఁ దేటగీతమాలికలు. కవిత్వము చక్కఁగా, ధారాళముగ నలరుచున్నది గాని యక్షరగౌరవమును బాటింపలేదు. కార్యాంతరనిమగ్నుఁడనగుటంజేసి, అర్ధానుస్వారరేఫశకటరేఫలను వ్యాకరణసంధిదోషములను అచ్చుపొరపాట్లను సవరింపఁజాలనైతిని. ... ముందుముద్రణమున శుద్ధికి యత్నించెదనని తెల్పిరి. మచ్చుపద్యములు-

కవిత-పుట 36.

బావిలో జల ప్రవహించు భాతిగాఁగ
వృక్షశాఖలు చిగిరించు విధముగాఁగ
మల్లెజాతులు వికసించుమ్యాడ్కి గాఁగ
కయితనల్లెడి శ్రమలోన గలుగుసౌఖ్య
మెరుగువారలు కవులుగా కెవరు గలరు ?

కవిత్రయము పుట 42.

ప్రతిభలేని కవీశ్వరు వాక్యసమితి
ప్రకృతివైచిత్రి ప్రతిభా ప్రభావములను
గాని తక్కొంట కృతినేర్పు గానఁబడదు
అతివసర్వాంగసౌష్టవ మందెగాని
ముక్కు మొగమున గనలేము చక్కదనము.

వెల తెలుపఁబడియుండ లేదు.-

3. చెన్నబసవపురాణము.

ఇది యొక్క వచనకావ్యము. రాజమహేంద్రవరము శ్రీశైవగ్రంథమండలి ప్రథమగ్రంథము. గ్రంథకర్త అన్నదేవర నాగభూషణముగారు ప్రకాశకులు శ్రీ. వీ. మ. స్వా. కాళహస్తి తమ్మారావుదేవరగారు. ఇది పలుకుఁ జెన్నబసవపురాణము పూర్వకవిరచిత పద్యకావ్యము గలదు, దాని కిది వచనము. శివభక్తుల కథలు మాహాత్మ్యములు పెక్కులుగలవు. మొదట విభూతిమహిమ, రుద్రాక్షమహిమ, పంచాక్షరీమహిమ, గురుప్రసాదప్రశంస మొదలైనవికలవు. తరువాత శివభక్తాగ్రేసరుల ప్రభావములు కలవు. వచనరచన మంచిది. గ్రాంథపౌరపాట్లందంను గలవు. కొక్కిలి నలఁగిపోయిన యక్షరములతోఁ గూర్పఁబడినయచ్చు. కొందఱకు సుఖముగాఁ జదువుకొనుటకు సాయపడదు. ఇందైదు ప్రకరణములు 44 విషయములు శైవారాధకులయుఁ దన్మహిమలయు వర్ణనములు గలవు. నిజాంరాష్ట్రములోని యాంధ్రసోదరుల సౌకర్యమునకు-సికిందాబాదులో మహంకాళి [illegible] శంకరయ్య [illegible] డిపోలోఁగూడ గ్రంథములు విక్రయింపఁబడును. వెల రు 1.

4. శ్రీసత్యనారాయణవ్రతచరిత్రము.

శ్రీమద్గద్వాలాస్థానకవియును, కవిసింహబిరుదాంకితులును నగు మ. రా. రా. పోకూరి కాశీపతిగారు రచించినది. రాయచూరినివాసులు విశ్వకర్మకులోద్భవులు ఆత్మకూరి ముత్యాలయాచారిగారికిఁ గృతి. ఇందు శ్రీ సత్యనారాయణవ్రతవిధాన మున్నది. వ్రతకథకుఁ బూర్ణముగ, 5 అశ్వాసములు పద్యములు రచింపఁబడినవి.

మచ్చుపద్యము:—

చ. విమలుని చంద్రకేతునృపవీరుని వీడ్కొని నావనెక్కి ధా
మమునకు వైశ్యు లేగునెడ మాధవుఁ డింపలరన్ ద్రిదండివే
షమును ధరించి వీరలకు జ్ఞానము వచ్చెనొ లేదొ నేఁడు వే
గమ కనుగొందునం చెదురుగాఁ జని బేరులతోడ నిట్లనెన్.

దీనివెల రు 0-4-0 వలయువారికి రాయచూరులో శ్రీరాధాకృష్ణక్షేమువర్తున్నలో దొరకును.

5. అలంకారమంజరి.

గ్రంథకర్త శే. వేం. రాఘవఅయ్యంగారు, ఎమ్. ఏ., బెజవాడ.

సంస్కృతాలంకారప్రపంచమున మునిత్రయ మని ప్రఖ్యాతిఁ జెందిన మమ్మటాచార్యుని కావ్యప్రకాశమునందలి కారికలను సూత్రప్రాయములుగ ననువదించి వృత్తిని వివరించి లక్ష్యపద్యముల రచియించి లక్ష్యలక్షణములకు సమన్వయ మొనరించి శ్రీరాఘవ అయ్యంగా రలంకారమంజరిఁ గూర్చి యాంధ్రవిమర్శకవాఙ్మయమునకు నొకనూతనాలంకారము సమకూర్చినారు.

సంస్కృతాలంకారశాస్త్రగ్రంథములకుఁ గేవలానువాదములు గాక నిట్టివివరణగ్రంథము లున్న నే యవి విద్యార్థిలోకమునకును, విమర్శకలోకమునకు నుపకరించును. ప్రకృతగ్రంథమున రాఘవఅయ్యంగారు మమ్మటాచార్యమతమే గాక నితరాలంకారికమతములను గూడ సూచించుట మిగులఁ బ్రశంసనీయము. అలంకారమంజరియందు,తొమ్మిదిసుమము లున్నవి. (1) కావ్యభేదములు (2) శబ్దభేదములు, వృత్తులు వ్యాపారములు, (3) వ్యంగ్యము (4) ధ్వనిభేదము (5) రసస్వరూపము రసధ్వని

(6) గుణీభూతవ్యంగ్యములు (7) శబ్దాలంకారములు (8) గుణరీతులు, (9) అర్థాలంకారములు. ఇవిగాక యనుబంధమున శబ్దరసవిషయమై ల్లట శ్రీశంకుక భట్టనాయక అభినవగుప్తపాదాచార్యరసమతవిచార వివరణము గలదు. పైవిషయసూచికచే నీగ్రంథ మలంకారశాస్త్రవ్యుత్ప త్తి నభిలషించువారల కెంత యుపయోగమో తెలియకపోదు.

రసనిష్పత్తి, రసనిరూపణమును గూర్చి శ్రీరాఘవ అయ్యంగారు ప్రాచీనాలంకారికమతసిద్ధాంతము లింపుగ జర్చించియున్నారు. అయ్యది సహృదయైకవేద్యము- శృంగారాదినవరసములం గూర్చి స్థాయిభావము లం గూర్చి యింకను వివరణము గలిగినచో నది యీగ్రంథప్రాశస్త్యము నమితియుం బొంపొందించును. అలంకారశాస్త్రము రాఘవయ్యంగారు తొలిపలుకునం దొలిని నుడివినట్లు 'అపారము అగాధము' అయినను వారు కావ్యప్రకాశము నాధారముగాం గొని గ్రంథము రచియించుట చేతను నితరమతములవారినిం గూడ దిఙ్మాత్రముగం జర్చించుటచేతను నీ విషయ మావశ్యకమైనది. ఇట్టిపట్టు లీగ్రంథమునందలి రెంటినిం జూపు చున్నాడను.

పంచమసుమము 71 పుట. స్థాయిభావములవివరణము- 'ఆలు మగల కొండొరులపై నంటియుండువలపు నాటబడు మనమునందలి మక్కు వనే 'రతి' యందురు- గ్రంథకర్తగారి తెలుంగుపలుకుబడి మెచ్చందగి నదియేగాని శాస్త్రీయసాంకేతికపదవివరణమునందుం దెలుంగుపలుకుబడి (మనకాయాశాస్త్రసాంకేతికములకుం దెలుంగుపదములు తెలియుటకు) యంత ప్రయోజనకారి కానేరదు. రతి యనునది ప్రేమ మని ప్రీతియని చెప్పంబడు నొకచిత్తవృత్తియే "తత్ర స్త్రీపుంసయో రన్యోన్యాలంబనః ప్రేమాఖ్యశ్చిత్తవృత్తి విశేషో రతిః స్థాయిభావః" ఇయ్యది కేవలస్త్రీపు రుషుల కన్యోన్యవిషయికమైనపుడు శృంగారస్థాయిభావ మగును.

గురుదేవతాపుత్రాద్యాలంబనస్తు వ్యభిచారీ- గురుదేవతాపుత్రా ద్యాలంబనమైన ప్రేమ (రతి) వ్యభిచారిభావ మగును. ఇచ్చట నితరేత రాలంబనము ప్రధానముగా నెన్నందగియున్నది. ఇట్టిరతిభావమును రెం

డువిధములుగఁ జెప్పుటకన్న రతియంతయుఁ బ్రేమయని చెప్పుట నవీనాలంకారికసిద్ధాంత మని సుప్రసిద్ధాంధ్రదేశీయాలంకారికుఁడు వక్కాణించి నాఁడు. ఈస్థాయిభావమునుగూర్చి సూత్రించుపట్ల "స్త్రీపుంసయోః" 'యూనోః' రిత్యాదిశబ్దములనే యలంకారికు లుపయోగించియున్నారు. అట్టియెడ 'ఆలుమగ'లను పదము స్త్రీపురుషవాచకపరమైనను పైశబ్దార్థములను ధ్వనింపఁజేయుట లేదు. కావ్యప్రకాశమున రతికి 'అన్యోన్యాస్థాబంధాత్మికా రతిః' అని మాణిక్యచంద్రుని సంకేతటీక. కావ్యప్రకాశమున రసలక్ష్యములు చెప్పఁబడినవి గాని స్థాయిలక్ష్యములు వేఱుగఁ జెప్పఁబడి యుండలేదు. తరువాతి యలంకారగ్రంథములయం దావివరణము గలదు.

నవమసుమము- పుట 238. వ్యతిరేకాలంకారము.

మలినతఁ గోశనిషణ్ణత
ములుచన దృఢతలనిబద్ధముష్టిగుణములన్
దలపన్ గృపాణకృపణుల
కిలలో నాకారభేదమే గలదుసుమీ.

ఇత్యాది-శ్లో. దృఢతరనిబద్ధముష్టేః కోశనిషణ్ణస్య సహజమలినస్య
కృపణస్య కృపాణస్య చ- కేవల మాకారతో భేదః.

ఇచట కృపణకృపాణములకు నాకారమున మాత్రమే- అనఁగా- ఆకృతివలన-కాదేని, ఆయనువర్ణమున నే భేద మని యభిప్రాయము-ఇందుపమేయ మగుకృపణుని యందుపమానమగు కృపాణము కంటె న్యూనాధిక్యములు లేవు. ఉపమానము కంటె నుపమేయ మాధిక్యమును వహించిన వ్యతిరేకాలంకార మని కావ్యప్రకాశకారుఁడు. ఈలక్ష్యమున నిట్టియాధిక్యము లే దనుదోషము నప్పయదీక్షితులవారు కువలయానందమునఁ జూపిరి. ఇట్టిరీతి చర్చల నాయాపట్టులఁ జూపిన గ్రంథకర్తగారిపరిశ్రమ మిరకనుఁ దెల్లముఁగాగలదు.

ఇందలి లక్ష్యశ్లోకములకుఁ బద్యములు హృద్యములై యున్నవి. గ్రంథకర్త [illegible] సులభవివరణమున నాలంకారికవిషయికగ్రంథముల

ర్చయించెదరుగాక. పాఠశాలోపయోగ మగు నీగ్రంథమును విద్యా
కళాసంస్థాపకు లాదరించెదరుగాక. (ని. వేం.)

గ్రంథము వెల రు 3. ఫెదర్ వైట్ గ్లేజు రు 2. రఫ్ రు 1.

6. శ్రీశుకనాసోపదేశము, శ్రీగురుదక్షిణ.

మదనపల్లెకాలేజీలో నాంధ్రభాషోపన్యాసకులును దేశభాషాప
ర్యవేక్షకులునగు బ్ర॥ విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి ఎం.ఏ.గారిచే
రచియింపఁబడి మాకార్యాలయమునకు భాషాభిమానముతోఁ గవిగారి
చేతనే పంపఁబడినది.

ఇందు శుకనాసోపదేశము 134 వివిధపద్యములతోడి యేకాశ్వా
సము. బాణకృతకాదంబరి దీనికి మూలము. అందు శుకనాసుఁ డను
వాసురుఁడు, తారాపీడునకు బహిఃప్రాణమును మంత్రియు. తారాపీడుని
కుమారుఁడు చంద్రాపీడుఁడు. ఆచంద్రాపీడునకు యౌవరాజ్యపట్టాభి
షేకసమయమున శుకనాసుఁ డుపదేశించిన నీతి. మూలమునందలి యభి
ప్రాయము తెలుఁగులో నిపుణముగ సుచితరీతినిఁ దెనిఁగించిన కవిగారిం
గొనియాడఁదగును. ఈచిన్నిపాత్రమునకై మూలము నిటఁజూపుట గ్రం
థవిస్తరము. వేత్తలు గ్రహింతురుగాక.

సీ. మాలిన్య మెల్లఁ బ్రక్షాళింపఁజాలి యంభస్సునం జేయని మజ్జనంబు
జరయును నాదల నరయుట లోనైన వైరూప్యములు లేని వార్ధకంబు
బంగారునం గాని రంగారుశ్రుతిభూష మెదటిదోషములేని మేటిగురుత
జ్యోతి కతీతమౌ జ్యోతియు నుద్వేగ కరము గానట్టి జాగరము కరము
గురుని యుపదేశ మేమనుకొంటి వొక్కొ-, నరుల కందును గరము భూవరుల కెందుఁ
హృద్యహితోపదేశంబు తప్పదెపుడు, వినయనయధుర్య భూజానితనయవర్య. 45

సీ. అభిషేకమప్పుడే యణఁగు దాక్షిణ్యంబు కలశోదకములఁ బ్రక్షాళిత మన
స్స్వాంతంబు మలినతాక్రాంతమౌ హోమాగ్ని కార్యధూమంబు దాఁ గప్పె ననఁగఁ
దాలిమిసర్వంబుఁ దూలుఁ బురోహితదర్భాగ్రసమ్మార్జితం బనంగ
మున్ముందుఁ బ్రాప్తించు ముదిమియర్జ స్మరణంబు తలఁగు నుష్ణీషబంధమున ననఁగఁ
పరలోకదర్శనప్రాప్తి దూరంబగు ఛత్రమండలసమాచ్ఛాదిత మన

సత్యసంధత్వంబు సంపూర్ణముగ మాయుఁ జామరపవమానసంహృత మన
హితవాక్యకలవితిరస్కృతములౌ జయజయ కలకలధ్వనులకుఁ గలఁగె నస్గ
నేత్రదండములకు భీతిచేతనో నాఁగ, సద్గుణములు దవుల సాగిపోవు
ధ్వజపటాంచలముల గజిబిజి నన మలీ, మసత నెసయు నృపులయశము లంద్రి. 86

ఆంధ్రదేశ భాషాపర్యవేక్షకులు నాచార్య పట్టాభిశోభితులు పెక్కు రిక్కాలమునఁ గలరు గాని వీరికున్న యాంధ్రభాషాభిమానము వారికింత యు లేదనుట నిక్కము. ప్రమాదము లెవ్వరికైన నుండును. ఓపినకాలఁది నిక్కమైన మాతృభాషాసేవకులు వన్నెకెక్కుదురు.

ఇందలి రెండవది గురుదక్షిణ- ఇది చిన్న పూర్వకథ. ఉత్తమ కులుఁడై గ్రహచారవశమున నన్నిటం జెడి యసత్యస్తేయాదులం దిరిగి చెడియు సద్గురూపదేశమున యసత్యమును గురుదక్షిణగా నిచ్చి బాగు పడిన యొక్క పురుషుని చరితము. 52 కందపద్యములు. పైయుపదేశము నందువలెనే యీగురుదక్షిణయందును గవిత్వము నాతికఠినమై నిర్దుష్టము గ నలరారుచున్నది. ఉభయభాషాపదప్రయోగము చక్కగా నున్నది. ఈకథయే, వివిధపద్యములలో 'భారతి' తొమ్మిదవసంపుటమున రెండవ భాగములో "దస్యుఁడు- సదస్యుఁడు" ననునామమునం గలదు. మచ్చు పద్యములు.

క. అంతట నాభూవిభుఁ డో
మంత్రీ నీవేఁగి యిపుడ మనభవనమునం
దంతటఁ గనిరమ్ము పరీ
క్షింతు మిదే వీనిమాట యెంతనిజఁబో. 29

క. అమ్మకచెల్ల నిన్గని నెఱ
నమ్మితి నిందనుక నెమ్మనమ్మున నీదౌ
ష్ట్య మ్మెల్లఁ దెలిసె గృహస
ర్పమ్మువిధ మ్మైతి గదర ! పరమద్రోహీ ! 34

ఈగ్రంథమునకు వెల రు 0-8-0 కవిగారియొద్దనే దొరకును.

భాసుఁడు.

(౯) భాసకాళిదాసులు.

5. హృదయే నేహ తత్రాజ్ఞః ద్విధాభూతేవ గచ్ఛతి-బాలచరిత-1-13
ద్విధావిభక్తం ఖలు మేశరీరమ్- అవిమా-4-పు 70
గచ్ఛతి పురశ్శరీరం ధావతి పశ్చాదసంస్తుతంచేతః-శాకుం-1-30
6 పుష్పితానాం నగానాం షడ్భాగగ్రహణ మస్మాకం ధర్మః-తస్మా దన్యా
నాన్ వృక్షాన్ కరిష్యామః-అవిమా- 4 అం-పు 62
నీవారషష్ఠభాగ మస్మాక ముపహరం త్వితి- శాకుం. అంక. 2
ఆర్యస్య వచనే నాన్యణే దాసీ మేషా- 1 అంక.
7. ఆపృచ్ఛ పుత్రకృతకాన్ హరిణాన్ ద్రుమాంశ్చ
విన్ధ్యం వనం తవ సఖీ ర్దయితా లతాశ్చ- ప్రతిమా-5-11
యస్యోపాంతే కృతకతనయః కాంతయా వర్ధితో మే-మేఘ -2-14
శాకుంతలమున శకుంతల యాశ్రమోపాంతవృక్షముల సెలవుగై
కొనినటుల వర్ణింపఁబడినది.
భోభోః సన్నిహితదేవతా స్తపోవనతరవః-
'పాతుం న ప్రథమం వ్యవస్యతి జలం...' అంక 4-8
ముంచం త్యశ్రూణీవ వనలతాః 4-11
జహాతి సోయం న పుత్రకృతకః పదవీం మృగస్తే 4-13
8. అప్యుపలభ్యతే స్య సప్తపర్ణస్యాథస్తాత్ శుక్లవాససం భరతం దృష్ట్వా
పరిత్రస్తం మృగయూథ మాసీత్- ప్రతిమా. అంక-7
శాకుంతలనాటకమునఁ బంచమాంకమున శకుంతలావచనమును
గనుఁడు. పరిచయరహిత మగు జనము నెడల మృగము లెట్లు చరించునో
కాళిదాసుఁడు చక్కగ వర్ణించి భాసునిభావమునకు వన్నె పెట్టి యున్నాఁడు.
(శాకు) తత్క్షణేన మే పుత్రకృతకో దీర్ఘాపాఙ్గో నామ మృగపోతక
ఉపస్థితః త్వయాయం తావత్ ప్రథమం పిబ త్విత్యనుకంపి నోపచ్ఛం
దిత ఉదకేన నపునస్తే పరిచయాత్ హస్తాభ్యాస ముపగతః పశ్చాత్తస్మి
న్నేవ మయా గృహీతే సలిలేఽనేన కృతః ప్రణయః.

9. కాలక్రమేణ జగతః పరివర్తమానా
చక్రారపంక్తి రివ గచ్ఛతి భాగ్యపంక్తిః- స్వప్న-అంక-1
నీచైర్గచ్ఛ త్యుపరి చ దశా చక్రనేమిక్రమేణ- మేఘ- 2 -49
10. రేణు స్సముత్పతతి లోధ్రసమానగౌరః
సంప్రావృణోతి చ దిశః పవనావధూతః ప్రతిమా-7-4
విరక్తసంధ్యాకపిశం పురస్తాత్
యతో రజః పార్థివ ముజ్జిహీతే- రఘు-13-64
11. త మాపతంతం సహసా సమీక్ష్య- బాలచరి-5-2
తమాపతంతం నృపతే రవధ్యో- రఘు-5-50
12. ఇషుమాత్రోదితే సూర్యే- ప్రతిజ్ఞా-అంక-1
యుగమాత్రోదితే సూర్యే- శాకుం-
13. కన్యాయాః వరసంపత్తిః పితుః ప్రయత్నః భాగ్యేషు శేష మాయత్తం దృష్టపూర్వం న చాన్యథా ప్రతిజ్ఞా-అంక-2-5
భాగ్యాయత్త మతఃపరం నఖలు త ద్వాచ్యం- శాకుం-4-16
14. ఏత దళీకమ్-అహ మాత్మనః ప్రభవామి_అవిమా-అంక-3 పు.33
య ద్యాత్మనః ప్రభవిష్యామి- శాకుం. అంక-1
15. స్వప్నవాసవదత్తమున (అంక-1) తాపసీపద్మావతుల ప్రసంగము-
తాపసీ—చిరంజీవ-ప్రవిశ-జాతే ప్రవిశ-తపోవనానినా మాతిథిజనస్య స్వగేహమ్.

పద్మా—భవతు-భవతు-ఆర్యే విశ్వస్తా స్మి- అనేన బహుమానవచనే నానుగృహీతా స్మి.

శాకుంతలమునందలి (అంక-1)రాజా—భవతు భవతీనాం సూనృతయైవ గిరా కృత మాతిథ్యమ్. అను దుష్యంతునివాక్యము నుబోలి యున్నది.

16. మఱియు స్వప్ననాటకమున నాశ్రమవాసుల నుత్సారణ మొనర్పరాదను కాంచుకీయునివాక్యమును, దుష్యంతుఁడు సేనాపతిని వెనుకకు మరల నాజ్ఞాపించుచుఁ బల్కినమాటలును సమానార్థకములు.

కాంచుకీ—నఖలు నఖ లూత్సారణా కార్యా । పశ్య
పరిహరతు భవాన్ నృపాపవాదం
నపరుష మాశ్రమవాసిషు ప్రయోజ్యమ్
నగరపరిభవాన్ విమోక్తు మేతే
వన మభిగమ్య మనస్వినో వసంతి- స్వప్న-1-5

దుష్యం—యథా న మే సైనికా స్తపోవన ముపరుంధంతి తథా నిషేద్ధవ్యాః-
శమప్రధానేషు తపోవనేషు గూఢం హి దాహాత్మక మస్తి తేజః
స్పర్శానుకూలా ఇవ సూర్యకాంతా స్తదన్యతేజోభిభవా ద్వమంతి.

శాకుంతలీయశ్లోకమున నాశ్రమవాసులయందు గూఢ మగు తేజస్సు గల దనియు నది దాహాత్మక మనియు, నన్యతేజోభిభవమున వెడలఁగ్రక్కఁబడు ననియుఁ జేర్పఁబడినది.

17. సురద్విపాస్ఫాలనకర్కశాంగులిః
మయాకృతార్థః ఖలు పాకశాసనః- కర్ణభార-శ్లో-23
సురద్విపాస్ఫాలనకర్కశాంగులౌ- రఘు-3-55

18. స్వప్నవాసవదత్తమున నవిధవాకరణ, సపత్నీమర్దనము లను మూలిక లున్నట్టుల శాకుంతలమున నపరాజిత యను మూలికయు వర్ణింపఁబడినది. (అంక. 7)

19. స్వప్నవాసవదత్తము- (అంక-2)
పద్మావతీ—ఆర్యే-కి మిదానీం మా మపహసితు మివ నిధ్యాయసి.
వాస—నహి నహి-హలా అధిక మద్య శోభతే అభిత ఇవ తేన్య వరముఖం పశ్యామి.
పద్మా—అపేహి-మేదానీం మా మపహస.

ఈసంభాషణము శాకుంతలమునందలి ప్రియంవదావాక్యమును 'యథావనజ్యోత్స్న.......' అను దానినిఁ దలపించుచున్నది.

20. వత్సరాజునకు వాసవదత్తయందలి ప్రేమ నష్టమయిన ఘోషవతీ వీణ లభింప నెట్లు వృద్ధి నొందెనో యట్లే దుష్యంతుని ప్రేమయు నంగుళీయకపునర్దర్శనమున నభివృద్ధిని గాంచినది. ఈసందర్భమున

స్వప్ననాటకమున (6-1) 'శ్రుతిసుఖనినదే' అనుశ్లోకమును శాకుంతలమున (6-11) 'తవసుచరిత మంగుళీయ' మను శ్లోకమును జూడుఁడు. వీనియందే వీణాంగుళీయకముల యుపాలంభనము గలదు.

పై విషయములవలన భాసునిభావములఁ గొని కాళిదాసుఁడు చమత్కారముగ నెట్లు చక్కనిశ్లోకముల రచించియున్నాఁడో స్పష్టముగదా. భాసునిశ్లోకము లనావిద్ధరత్నములవంటివి, కాళిదాసునివో సానలదీరిన జాతిరత్నములు.

రత్నావళీనాగానందప్రియదర్శికలను రచించిన హర్షవర్ధనుఁడును భాసకాళిదాసుల నాధారముగఁ గొని తననాటకముల రచియించెను. రత్నావళీప్రియదర్శికలయందు వత్సరాజచరితమే యితివృత్తము. వాసవదత్త యగ్నిలో దహింపఁబడె ననుకల్పితగాధ ననుసరించి రత్నావళియందు నైంద్రజాలికమాయచే రాజప్రాసాదము దగ్ధమయ్యె నని కవి కల్పించియున్నాఁడు. రత్నావళిలోని 'పరిమ్లానం పీనస్తన'...'బాహూపచ' అను శ్లోకములు 'శయ్యానావనతా (5-4)' 'కామేనోజ్జయినీం (4-1)' అను స్వప్నవాసవదత్తశ్లోకములను బోలియున్నవి. పూర్వోదాహృత విషయములవలన భాసుఁ డశ్వఘోషుని కర్వాచీనుఁ డనియుఁ గాళిదాస హర్షవర్ధనులకుఁ బూర్వుఁ డనియుఁ, గాళిదాసాదు లాతని ననుకరించిరనియు స్పష్టము.

— (8). చారుదత్తమృచ్ఛకటికములు —

ఇంతవఱకును మనము తిరువనంతపురనాటకములలోఁ జారుదత్తము నొకటిగ నెంచియున్నాము. నాటకము లన్నియు నేకకర్తృకము లని నిరూపించునపుడు చారుదత్తములోని శ్లోకములకుఁ బోలిక లితరనాటకములఁ జూపఁబడినవి. కాని చారుదత్తనాటకము మనకు సంపూర్ణముగ లభించి యుండలేదు. మొదటి నాలు గంకములు మాత్రమే కలవు. ఒక వ్రాతప్రతియందు నాలుగవయంకము చివరను 'చారుదత్త మవసితమ్'నియుఁ గలదు. ఇందు మనము ప్రథమమున విమర్శింపఁదగిన విషయములు రెండు గాననగును. చారుదత్త మసంపూర్ణ మగునాటకమా? లేక చతుర్థాంకముతో సంపూర్ణ మైనదా? అనునది యొకటి- రెండ

వి శూద్రకవిరచిత మగు మృచ్ఛకటికమునకును దీనికిని గలసంబంధ మేమి? చారుదత్తము స్వతంత్రనాటకమా? లేక మృచ్ఛకటికము నట కులచే మార్పబడి యిట్టిస్వరూపమును జెందెనా?

(౩) చారుదత్త మసంపూర్ణ మగునాటకమే యనఁదగును. అందు కు వలయు నుపపత్తు లిటఁ గొన్నింటిని మాత్రమే చూపితిని. సుక్తం కరగారు విపులముగ నీవిషయమును జర్చించి యిట్లే సిద్ధాంతీకరించిరి.[1]

(1) చారుదత్తనాటకమున మంగళశ్లోకభరతవాక్యములు లేవు.

(2) వసంతసేనాచారుదత్తుల ప్రణయ మెట్లులు వృద్ధినొందెనో చారుదత్తమునఁ దెలియుట లేదు. దాని కెట్టి ప్రతిబంధకములు వాటిల్లె ని? పర్యవసాన మేమి? కథాభాగమున ముఖ్య మగు వసంతసేనా చారుదత్తుల సమాగమమును గవి వర్ణింపకుండునా? అది లేనిచో నాట కప్రయోజనము గానరాకపోవుటయే గాక వస్త్వైక్యము గూడ సిద్ధిం చుట లేదు.

(3) ప్రథమాంకమునఁ జారుదత్తుఁడు దారిద్ర్యమును వర్ణింపుచు 'పాపం కర్మ చ యత్ పరై రపి కృతం తత్తస్య సంభావ్యతే'-చారు-1-6 అనును- ఏపాపకర్మ మాతని కంటఁగట్టఁబడిన దను విషయము చారుదత్తమున విశదీకరింపఁబడ లేదు. ఇందులకు గణపతిశాస్త్రిగారు వ్యా ఖ్యాన మొనర్చుచు 'ఏతేన చారుదత్తేఽర్పితస్యాలంకారన్యాసస్య శ్య మన్యకృతం చారుదత్తకృత మితి శంకయా ప్రవృత్తో నర్థహేతు యోగ ఇతి వృత్తగతః సూచ్యతే'-అని వ్రాసియున్నారు. తచ్చ చారుదత్తమున లేదు.

(4) చారుదత్తము- 4-7 సజ్జలకః—

నరః ప్రత్యుపకారార్థీ విపత్తౌ లభతే ఫలమ్
ద్విషతామేవ కాలోఽస్తు యో స్యాభవతు తస్య వా-

'అనయా చ ప్రార్థనయా వసంతసేనా చారుదత్తద్వేషిణః తద్విప ప్రవృత్తస్య శకారస్య స్వప్రవృత్తివైఫల్యపూర్వకవిపత్సి)

1. Journal of the Mythic Society, Bangalore Vol. 9— P. 181- (1919),

ప్తిలక్షణః కథావస్తుశేష ఉపరితనే ష్వంకేషు ఘటనీయః సూచితః” అని గణపతిశాస్త్రిగారి వ్యాఖ్యానము. సజ్జలకుని ప్రార్థన మెటులు సఫలీకృతము నొందినదో చారుదత్తమునఁ దెలుపఁబడియుండలేదు.

(5) చతుర్థాంకమున వసంతసేన సజ్జలకునితో ‘ఇమం తస్మై చారుదత్తాయ దదా త్వార్యః’ అనియును, దనచెలితో ‘ఏహి. ఇమ మలంకారం గృహీత్వా ఆర్య చారుదత్త మభిసరిష్యావః’ అనియుఁ బల్కుటచే నలంకారమును, జారుదత్తుని కొసఁగుట నాటకమందు వర్ణిత మగుచున్నది. అట్టికథాంశము చారుదత్తమునఁ గానరాదు. మఱియు ‘ఏదం పుణ అభిసారిఆ సహాఅభూదం దుద్దిణం ఉణ్ణమిదం’ (ఏత త్పున రభిసారికా సహాయభూతం దుర్దిన మున్నమితమ్’) అనుచతుర్థాంకాంత చేటీవాక్యము మృచ్ఛకటికమునఁ జతుర్థాంకమునఁ గల కథాభాగమును సూచింపుచున్నది. వసంతసేన ‘హదాసే! మాఖు బడ్ఢావేహి’ (హతాశే! మాఖలు వర్ధయ) అనుటయు నామెభావికష్టములను సూచించునని సుక్తంకరుగారు వ్రాసియున్నారు.

(6) శకారుఁ డెటులు వసంతసేనపై ద్వేషము వహించి యామెను బాధింప యత్నించెనో చారుదత్తమున లేదు. మృచ్ఛకటికమునందువలె వసంతసేనం జంప శకారుఁడు యత్నింపనిచో నాతనిపాత్రప్రవేశము నిరర్థకము. ప్రథమాంకమునఁ జారుదత్తుని కాతఁ డంపిన సందేశమును దానినే స్పష్టపఱచుచున్నది. సంవాహకసజ్జలకుల కృతజ్ఞతయుఁ గార్యరూపము నొంది యుండలేదు.

కదా ఖ ల్వస్యాః ప్రతికర్తవ్యం భవిష్యతి-చారు-అంక-4. సజ్జలకుఁ డెట్లు వసంతసేనకుఁ బ్రతికృతి యొనర్పయత్నించెనో వివరింపఁబడలేదు. పైకారణములవలనఁ జారుదత్తనాటక మసంపూర్ణముగ నున్నటుల స్పష్టము. భాసుఁడు దాని నసంపూర్ణముగ నేల రచియించెనో తెలియరాదు. భాసుఁ డీనాటకమును సంపూర్ణముగ రచియించె ననియు, శూద్రకుఁడు దానిని సంస్కరించె ననియుఁ గొందఱు విమర్శకుల యభిప్రాయము.[1]

1. Sudraka and Mrichakatika by Mehendale- Bhandarkar Commemoration Volume - P. 367 - 374.

(b) చారుదత్తము మృచ్ఛకటికనాటకమునందలి మొదటినాలు ...కముల సంక్షేపరచన మేలకాదు? అనువిషయ మిపుడు విమర్శింప ...వలసియున్నది. మృచ్ఛకటికాచారుదత్తముల కథాసంవిధానాదుల విమ ...ర్శచే మార్గెరుసైరనుపండితుఁడు మృచ్ఛకటికము చారుదత్తము ననుస ...రించి రచింపఁబడినది కాని చారుదత్తము మృచ్ఛకటికమునకు సంక్షేప ...రూపరచనము కాదని స్థిరపఱిచెను. విమర్శకు లీవిషయమున భిన్నా ...భిప్రాయులై యున్నారు. శ్రీయుత హీరానంద శాస్త్రిగారు తమగ్రంథ ...మున నీవిషయమునఁ జర్చయొనరించి (పు. 21-24) చారుదత్తము స్వతంత్ర ...గ్రంథము కాదని యొక నిర్ణయ మొనరించిరి. శూద్రకుఁడు భాసు ...నిగ్రంథమును గైకొని తనపేర నేల ప్రచురింపవలయును? 5 మొద ...లు 10 వఱకు నాటంకములు రచింపఁగల మేధావి మొదటి నాలుగంక ...ములను రచింపలేఁడా? శూద్రకుని యొక్క రచనానైపుణ్యము తరు ...వాతియంకములలోనే కానవచ్చుచున్నది. అట్టికవి పరవిరచిత మగు ...గ్రంథమును, జంకునుగొంకును లేక స్వవిరచితముగఁ గైకొనునా? ...యని వీరును వీరిమతానుయాయులును బ్రశ్నింపుచున్నారు. ప్రథమ ...మున శూద్రకుని గుఱించి కొన్నివిషయములను దెలుపవలసియున్నది. ...శూద్రకుఁ డేకాలమువాఁడో, యేదేశము నేలెనో యింతవఱకును ...నిర్ణయ మొనర్పఁబడి యుండలేదు. కాళిదాసునకుఁ బ్రాచీనుఁ డని కొం ...దఱును నర్వాచీనుఁ డని కొందఱు ననుచున్నారు. చారుదత్తమృచ్ఛకటి ...కములకుఁ గలపోలికను బట్టియు, పైవిషయములు స్థిరపఱుపఁబడక ...పోవుటవలనను, భాసశూద్రకు లొక్కరే యని యు క్రీ. శ. 4, 5 శతా ...బ్దముల నుండి రనియు నొకనూతనవాదముకూడ వచ్చినది.[1] ఈవిషయ ...ముల విమర్శించినచోఁ జారుదత్తము భాసునిచేఁ బ్రథమమున రచింపఁ ...బడె ననియు, నది యసంపూర్ణ మగుటచే శూద్రకుఁడు దానిని బూర్తి ...యొనర్చె ననియు సహృదయులకుఁ దోఁపకమానదు. గ్రంథము శూద్ర ...కునిపేర నుండుటేల యనిన-కాదంబరీ దశకుమారచరితము లే తాత్కాల

1. K. G. Sankar — Bhasa Problem — Ashutosh Mukherji Commemoration Volume.

ము. కాదంబరీదశకుమారచరితముల నిద్దఱుకవులు రచించి రని విమర్శకు లంగీకరించియున్నారు. మనోహర మగుచారుదత్తనాటక మసంపూర్తిగఁ గాననగుటచే శూద్రకుఁ డేల దానిని పూర్తియొనర్పరాదు ? ఇందు న్యాయవిరుద్ధ మేమియును లేదు. చారుదత్తమును గొంత మార్చి తనకథ కనుగుణముగా శూద్రకుఁడు మిగిలినభాగమును రచియించెను. చారుదత్తమునఁ గలకథాభాగము కొంచె మెచ్చుతక్కువగ మృచ్ఛకటికమునఁ గననగుటచే నాలంకారికులు మృచ్ఛకటికమునుండియే యుదాహరణాదులఁ గైకొనిరి. అయినను చారుదత్తనాటకము వారికిఁ దెలియనిది కాదు. వామనుఁడు కావ్యాలంకారసూత్రములలో, చారుదత్తములోని

"యాసాం బలి ర్భవతి మద్గృహదేహలీనాం
హంసైశ్చ సారసగణైశ్చ విలుప్తపూర్వః
తాస్వేవ పూర్వబలిరూఢయవాంకురాసు
బీజాంజలిః పతతి కీటముఖావలీఢః" అను శ్లోకము నుదాహరించి

యున్నాఁడు. ఇది చారుదత్తశ్లోకమునకుఁ జేరికగా నున్నయది. ఇందువలన వామనునకుఁ జారుదత్తనాటకము తెలియు నని నిశ్చయము కదా. మఱియు రామచంద్రగుణచంద్రులు తమనాట్యదర్పణమున శూద్రకమృచ్ఛకటికప్రశంస యొనర్చియును, దరిద్రచారుదత్తమును గూడ నుదాహరించిరి. అభినవగుప్తుని నాట్యవేదవివృతియందును "శాకుంతలచర్చా" అను వ్యాఖ్యానమునందును, జారుదత్తప్రశంస గలదు. చారుదత్తమృచ్ఛకటికములఁ బోల్చిచూచినచో చారుదత్తము స్వతంత్రనాటక మనియు సంగ్రహము కాదనియు స్పష్టపడఁగలదు.

(1) చారుదత్తమున వసంతసేన విటశకారులచే ననుగమ్యమానమైనది. మృచ్ఛకటికమున విటచేటశకారులు మువ్వురు గలరు.

(2) చారుదత్తమున ద్వితీయాంకమున మృచ్ఛకటికమునందువలె మాథుర, దర్దురక, ద్యూతకరులు గానవచ్చుట లేదు. మృచ్ఛకటికములో జూదరులజీవితము చక్కగ వర్ణింపఁబడినది. నీచపాత్రములు స్వాభావికముగఁ జిత్రింపఁబడినవి. చారుదత్తమున నివి విడువఁబడ నేల ?

(3) సంవాహకుఁడు చారుదత్తమునఁ బరివ్రాట్టగును- మృచ్ఛకటికమున శాక్యశ్రమణకుఁ డగును.

(4) ఆర్యక,పాలకులవృత్తాంతము చారుదత్తమునఁ గానరాదు. మృచ్ఛకటికము మూలగ్రంథ మగుచోఁ జారుదత్తమున నీయితివృత్తము విడువఁబడుటకుఁ దగినకారణము గానరాదు.

(5) మృచ్ఛకటికమున, చారుదత్తశ్లోకములు కొన్ని విడువంబడినవి. (అంక 1- శ్లో 1, 4, 7, 13, 16 ఇత్యాదులు.)

(6) చారుదత్తమున లేని నూతనశ్లోకములు చేర్పఁబడినవి (అంక 1-శ్లో 14, 15, 20, 21, 23, 24, 25, 26, 32, 37, 38 మొదలగునవి).

(7) దారిద్ర్యవర్ణనము చారుదత్తమున 'దారిద్ర్యాత్ పురుషస్య బాంధవజనో' అను నొక్కశ్లోకమునఁ గావింపఁబడినయది. దీనికి మృచ్ఛకటికమున-

'నివాస శ్చింతాయాః' 'దారిద్ర్యాత్ హ్రియమేతి' 'సంగం నైవహి కశ్చి దస్య కురుతే', 'దారిద్ర్య శోచామి' అనుశ్లోకములు చేర్పఁబడినవి.

(8) చారుదత్తము మృచ్ఛకటికమునకు సంగ్రహ మగుచో మృచ్ఛకటికమున లేనిశ్లోకములు, వచనభాగములు చారుదత్తమున నేల గన్పడవలయును? మృచ్ఛకటికనాటకమును సంగ్రహ మొనర్చి నూతనవిషయములఁ జేర్ప నవసర మేమి కలిగినది.

చారుదత్తమునఁగల 'దారిద్ర్యం ఖలునామ మనస్వినః పురుషస్య సోచ్ఛ్వాసం మరణమ్' యనువచనము మృచ్ఛకటికమున లేదు.

(9) చంద్రవర్ణనమును (అంక-1) జూడుఁడు. మృచ్ఛకటికమున-

ఉదయతి హి శశాంకః కామినీగండపాండుః
గ్రహగణపరివారో రాజమార్గప్రదీపః

అనియుండ, చారుదత్తమున-

ఉదయతి హి శశాంకః క్లిన్నఖర్జూరపాండుః
యువతిజనసహాయో రాజమార్గప్రదీపః

అని కలదు. 'కామినీగండపాండుః' అను దానిని "క్లిన్నఖర్జూర పాండుః" అని మార్పఁ గతమేమి. ఉపమానము బాగుగలే దని మృచ్ఛకటికమున మార్పంబడుట స్పష్టము. 'మార్జారః ప్లవనే' యను భాసుని శ్లోకము 'మార్జారః క్రమణే' యని మృచ్ఛకటికమున మార్పుగాంచినది.

(10) చారుదత్తమృచ్ఛకటికములకు భేదములు గలస్థలముల మృచ్ఛకటికమునందలి శైలి కొంచెము ప్రౌఢముగ నున్నదనియే చెప్పవలయును.

ఏతత్తు మాం దహతి యద్గృహ మస్మదీయం
క్షీణార్థ మి త్యతిథయః పరివర్జయంతి
సంశుష్కసాంద్ర మద లేఖమివ భ్రమంతః
కాలాత్యయే మధుకరాః కరిణః కపోలమ్- 1-12.

(11) మృచ్ఛకటిక సంగ్రహమే యగుచోఁ జారుదత్తమున వసంతసేనాదుల యభిధానము లేల మార్పునొందవలయును? గణికానాయకు లనుటయేల ?

(12) మృచ్ఛకటికమున హాస్య మతివ్యాప్తినిగాంచియున్నది. చారుదత్తమునను భాసుని యితరనాటకములయందును గొలఁదిగనున్నది. అది యున గ్రామ్యము 'భాసోహాసః' అను జయదేవకవివర్ణనముసార్థకతనొందినది.

(13) తృతీయాంకమునఁ జంద్రవర్ణనమున-

అసౌ హి దత్త్వా తిమిరావకాశ
మస్తం వ్రజ త్యున్నతకోటి రింధుః
జలావగాఢస్య వనద్విపస్య
తీక్ష్ణం విషాణాగ్రమి వావశిష్టమ్—

అని మృచ్ఛకటికముననుండఁ జారుదత్తమున నిట్లున్నది.

అసౌ హి దత్త్వా తిమిరావకాశ
మస్తం గతో హ్యష్టమపక్షచంద్రః
తోయావగాఢస్య వనద్విపస్య
విషాణకోటీవ నిమజ్జమానా- చారుద-3-3

అష్టమపక్ష చంద్రుఁ డగుచో వనద్విపవిషాణకోటితో నుపమించుట బాగుగ లే దని మృచ్ఛకటికమున ఉన్నతకోటి రిందుః అని మార్చు

కొనినాఁడు. కోటిశబ్దము ద్వితీయపాదమున నుండుటచే, జతుర్థపాదము నది వదలి 'తీక్ష్ణం విషాణాగ్ర మి వావశిష్టమ్' అని మార్చుకొనియె ను. దీనివలన 'నిమజ్జమానా విషాణకోటీవ' యనుచో మన కనుల కగ కు దృశ్యము మాయమైనది. మూలశ్లోకముయొక్క సరసతయుఁ జెడిన ది.- చారుదత్తమునుండి మృచ్ఛకటిక ముత్పత్తినొందినదియు స్పష్టము.

(14) 'లింపతీవ తమోం గాని' యనుశ్లోకము మృచ్ఛకటిక కథా భాగమునకంటెఁ జారుదత్తమునఁ బాగుగా నతుకుచున్నది. ఆలంకారికుఁ డు దండి యాశ్లోకపాదమును దనకావ్యాదర్శమునం గైకొనెను. బాల చరితమునఁగూడ నీశ్లోకమే యుండుటచే, మృచ్ఛకటికము చారుదత్తము ననుసరించి వ్రాయఁబడిన దను యూహను బలపఱుచుచున్నది.

చారుదత్తము ప్రాచీన మనియు, మృచ్ఛకటికాకారుఁడు కొన్ని శ్లోకముల వదలి వైచియుఁ, గొన్నిటినిఁ జేర్చియు, గొన్నిటిని మార్చియుఁ కథాభాగమునువిస్తరించియుఁ దనగ్రంథమును రచియించెననుటస్పష్టము. శూద్రకునకు గ్రంథచౌర్య మాపాదింపనేల యనిభాసశూద్రకుల కైక్య ము గల్పించియుఁ జారుదత్తమును మృచ్ఛకటికాసంగ్రహ మని వాదించి యుఁ బండితులు వివిధమార్గముల ద్రొక్కిరి. అసంపూర్ణ మగు చారుదత్త మును, దనకుఁ దోఁచినరీతిని సవరించి సంపూర్ణ మొనర్చినచో శూద్రకు నకు గ్రంథచౌర్యమెట్లువాటిల్లును? ఇంతకును దశమాంకమునందుఁ గొంత భాగము శూద్రక విరచితము గాదనియును, నీలకంఠవిరచిత మనియును విమర్శకు లంగీకరించియున్నారు. శూద్రకుఁ డనుకవి నిజముగ లేఁ డని యు నెవరో వ్రాసి యది శూద్రకుని కంటఁగట్టి రనియుఁ గొందఱు వా దించుచున్నారు. ఎవ రయిననేమి, మృచ్ఛకటికారచన మాకవియశశ్చం ద్రికల వెదచల్లుచున్నది. అసంపూర్ణ చారుదత్తపూరణ మతనికి న్యూనత నాపాదింపదు.

ఇఁక భాసశూద్రకు లొక్కరే యనుశంకరపండితునివాదము విమ ర్శింపవలసియున్నది. ఈవాదమున భాసుఁడు మృచ్ఛకటిక పద్మప్రాభృతిక ల కర్త యనియు, శూద్రకుఁడు మాళవదేశమును క్రీ. శ. 475 ప్రాంతమున

భాలించె ననియు నిర్ధారణ మొనర్పఁబడినది[1]. వీరివాదమునందుఁ గల ముఖ్యాంశములు:—

(1) ఆలంకారికులు భాసశూద్రకుల నిద్దఱను దమగ్రంథములఁ జెప్పకపోవుట- నాట్యదర్పణమున దరిద్రచారుదత్తమృచ్ఛకటికముల ప్రశంస యుండుటయే దీనిని ఖండించుచున్నది.

(2) 'లింపతీవ తమోఽఙ్గాని' యనుశ్లోకమును శూద్రకవిక్రమాదిత్యాదులదని యాలంకారికు లనిరి, కాని, భాసుని దని యెవరును జెప్పియుండలేదు.

(3) మృచ్ఛకటిక పద్మప్రాభృతికములు, శైలియందు, స్వప్నవాసవదత్తాదులఁ బోలియుండుట- మృచ్ఛకటికమునందలి ప్రస్తావన శూద్రకునిది గాదు. శూద్రకుని యనంతర మెవరో రచించినటులు స్పష్టము.

(4) శూద్రకుఁడు వత్సరాజచరితమును రచియించె నని ప్రతీతి గలదు. భాసుని ప్రతిజ్ఞాయౌగంధరాయణము కొన్ని ప్రతులలో వత్సరాజచరిత మనునామాంతరముతోడఁ గానవచ్చుటచే, భాసుఁడును శూద్రకుఁడు నొక్కరే యనవలయును.

(5) 'శూద్రకుని కగ్నిమిత్త్రుఁ డని నామాంతరము గల దని క్షీరస్వామి యమరవ్యాఖ్యలో నుదాహరింపఁబడిన (నామమాలా) శ్లోకము వలనఁ దెలియుచున్నది. అగ్నిమిత్ర, జ్వలనమిత్ర శబ్దములు పర్యాయపదములు. వాక్పతిరాజు గౌడవహామునందు 'భాసమ్మి జలణమిత్తే' అని స్తుతించియుంటచే భాసశూద్రకు లొకరే. ఇది సరికాదు; వాక్పతిరాజ శ్లోకమునఁ జ్వలనమిత్త్రుఁ డనుటచే నగ్నిమిత్త్రుఁడను శూద్రకుని నామాంతరము సూచింపఁబడుటలేదు. స్వప్నవాసవదత్తమున లావాణకదహనమును, గవి వర్ణించి యుండుటచేఁ గాని భాసనాటకము లగ్నిం బరిక్షిప్తము లగుటచేఁ గాని పంచరాత్రాదినాటకములలో నగ్ని వర్ణితమగుటచేఁ గాని భాసునకు జ్వలనమిత్త్రుఁ డను బిరుదనామము ఘటిల్లి యుండవచ్చును.

1. K. G. Sankar—The Problem of Bhasa in Sir Ashutosh Commemoration Volume.

పైవిషయముల వలన, భాసశూద్రకుల యైక్యత యెట్టినిరాధారమగువిషయములతో నుపపాదింపఁబడినదో యూహింపనగును. మృచ్ఛకటికమునఁ గలపాత్రపోషణము, కథావిధానము దల్లికయు, రసవిజృంభణము, మున్నగునవి భాసగ్రంథముల కన్న విశేషాంశము లని తోఁపకమానదు. అయినను మొదటి నాలుగంకములకన్న మిగిలిన మృచ్ఛకటికాభాగములే రసవంతము లని విమర్శకుల యభిప్రాయము. మృచ్ఛకటికాచారుదత్తములఁ గలప్రాకృతభాష వలన వానియం దేది మఱి యొకదాని ననుకరించుచున్నదో నిర్ణయించుట కష్టసాధ్యము. ప్రస్తుతపరిశోధనమునఁ జారుదత్త మసంపూర్ణ మనియు శూద్రకుఁడే యసంపూర్ణగ్రంథమునకు మిగిలినయంకములఁ జేర్చియుఁ, గథాభాగములను విస్తరించియు మృచ్ఛకటికమును రచించె ననియుఁ దేలుచున్నది. హిందూనాటకములపైని దాము వ్రాసిన విమర్శనమునందు కార్పెంటరుగా రట్టియభిప్రాయమునే సూచించియున్నారు.[1] ఈయభిప్రాయమునే బెరడీలుకీతుగారు తమసంస్కృతనాటక మనుగ్రంథమున బలపఱిచియున్నారు.[2] కాని మృచ్ఛకటికారచనము గ్రంథచౌర్యము కాదు. నష్టభాగపూరణమో, సంస్కరణమో యనఁనొప్పును. మూలమునకుఁ జక్కనికథాభాగమును జేర్చి గ్రంథమును సంస్కరించిన శూద్రకుఁడు మహాకవి యని యాదర మంగీకరింపవలసిన విషయమే. అది శూద్రకుని కీర్తిన్యూనతయుఁ గలిగింపదు. ప్రస్తావన శూద్రకవిరచితము కాదు.

— (9) భాసనాటకములలోని ప్రాకృతభాష. —

ఈనాటకచక్రమున నుపయోగింపఁబడిన ప్రాకృతభాషను, బరిశీలించి గణపతిశాస్త్రి, సుక్తంకరు మున్నగువారు కాళిదాసునికిఁ బూర్వమునఁ బ్రచారమునందిన ప్రాకృతభాషయే యిందు వాడఁబడిన దనియు, దానివలననే కవి ప్రాచీనుఁ డని నిర్ధారణ మొనర్పవచ్చు ననియు సిద్ధాంతీకరించిరి. క్రీ. శ. మొదటి రెండుమూఁడుశతాబ్దములనాఁటికే సంస్కృ

1. A note on the Hindu Drama by Dr. Charpentier J. R. A. S. (1923) P. 606.
2. Sanskrit Drama by A. Berriedale Keith P. 128 et seq.

తప్రాకృతభాషలు వాడుకలో జీవభాషలుగా నుండుట లేదనియుఁ దజ్జన్యము లగుదేశభాషలయందే వ్యవహారాదికములు నడుపఁబడుచువచ్చె ననియు భాషాశాస్త్రవేత్తలు దెలుపుచున్నారు. పాణిన్యాదులచే సంస్కరింపఁబడిన సంస్కృతభాష గాని దానికిఁ జేరువగ నుండునది గానియగ్రవర్ణములవారికినిఁ బండితులకును వాడుకభాష యయ్యెను. స్త్రీలకును పామరజనులకును బ్రాకృతభాషలు వాడుకభాష లయినవి. దేశవిభాగము ననుసరించియు, విదేశీయుల సంసర్గాధులచేతను వివిధప్రాకృతము లుద్భవించినవి. అందువలన నాటకములం దుత్తమపాత్రములకు సంస్కృతభాషయు, స్త్రీలకును నీచపాత్రములకును బ్రాకృతభాషయును గవులు దమగ్రంథముల నుపయోగించిరి. స్త్రీలు, విదూషకుఁడు మొదలగుపాత్రములకు శౌరసేనియు, జాలరులు, విదేశీయులు మొదలగు వారికి మాగధియు, శ్లోకములకు మహారాష్ట్రప్రాకృతము నుపయోగింపఁబడుచు వచ్చెను.

సంస్కృతనాటకములందుఁ గల సంస్కృతప్రాకృతమిశ్రమమునకుఁ గారణ మేమి యని పాశ్చాత్యులు తర్కించి హిందూదేశమున క్రీస్తుశకమునకుఁ బూర్వమే యవి ప్రచారముననుండి పామరజనులచే నుపయోగింపఁబడుటయే యందులకుఁ గారణ మని నిశ్చయించిరి. మహాకావ్యములగు రామాయణమహాభారతములు సంస్కృతభాష యందు రచింపఁబడుటచే నాభాష జనసామాన్యమునకుఁ గూడ సులభగ్రాహ్యముగ నుండెడిది యని వీరి యాశయము. రామాయణ మహాభారతములు ప్రాకృతభాషాజన్యము లే యనియు నిటీవల సంస్కరింపఁబడి నేటిస్వరూపమును గాంచిన వనియుఁ గొందఱు తలంచుచున్నారు. కొంతకాలమున కీప్రాకృతభాషలును స్థిరత్వమును గాంచినవి. వైయాకరణులును వీనికివ్యాకరణముల రచియించిరి.

కాళిదాసుని యనంతర మీ ప్రాకృతభాషలు విశేషప్రచారము నందకపోవుటచే గవులు తమగ్రంథములఁ బ్రాచీననిబంధనముల ననుసరించియుఁ బ్రాచీనగ్రంథములఁ గల ప్రాకృతభాషను గైకొనియుఁ దమతమగ్రంథముల[illegible]న్నారు. [illegible] గ్రంథములఁ గలప్రాకృ

భాషనే యాధారముగాఁ గొని గ్రంథముల ప్రాచీనతను నిర్ణయింపరాదు. ట్లు నిర్ణయింప యత్నించుటయు సుగమము కాదు.

అశ్వఘోషుని ప్రాకృతము భాసకాళిదాసుల ప్రాకృతముకంటెఁ బ్రా చీనమని కొందఱు పండితుల యభిప్రాయము. ఇరువులకు భిన్నముగవా దించువారును గలరు. భాసనాటకములఁ గల ప్రాచీన ప్రాకృత ప్రయోగ ము లఁ గొన్నింటి నిటఁ జూపుదును.

సంస్కృతము.	ప్రాచీనప్రాకృతము.	కాళిదాసాదుల ప్రాకృతము.
(1) ఖలు	ఖు	క్ఖు
(2) త్వం	తువమ్	తుమమ్

భాసనాటకములనొండు రెండు స్థలముల తుమమ్ అనియుఁ గలదు.

(3) తవ	తవ	తుహ, తుజ్ఝ
(4) ఆర్య	అయ్య	అజ్జ
(5) కృత్వా	కరి అ	కదు అ
(6) గత్వా	గచ్ఛి అ	గదు అ

శాకుంతలమున 'కరి అ' విక్రమోర్వశీయమున 'కదు అ' 'గదుఅ' అని కలదు.

(7) ద్వితీయాబహువచనమున నపుంసకలింగపదములకు శాకుంతలా దుల 'ఆఇం' అను ప్రత్యయము గన్పడును. (సుఉమార కేసరసిహా ఇం, సిరీసకుసుమాఇం 11-4)

భాసనాటకములయందును, అశ్వఘోషుని గ్రంథములందును, అశో కుని శాసనములందును 'ఆసి' ప్రత్యయముతోఁ గూడియుండును.(అహిఅ రమణీఆణి ఉదఅణ్హాణాణి-అధికరమణీయాని ఉదకస్నానాని)స్వప్నవాస.

(8) అహం-అహకె-తరువాత హకె, హగె అయినది. భాసకాళిదా సులగ్రంథముల అహం అనియే కలదు.

ఆధావతి, ప్రధర్షిత, యిత్యాది పదములఁ గలధకారము భాసుని ప్రాకృతమున హకారమారామె ననియు, నట్టిమార్పు యశోక శాసనములఁ గలదనియు ఘటకుగారు తమవ్యాసమున నిరూపించి యున్నారు. భాసుఁ డశ్వఘోషునకన్న బూర్వుఁడని వీరివాదము.

ఇట్టి ప్రాచీనప్రాకృతప్రయోగములు ఆశ్చర్యచూడామణి, ప్రతిమ్మా? అభ్యుదయము, తపతీసంవరణము, సుభద్రాధనంజయము, మత్తవిలాసము మొదలగుదక్షిణదేశనాటకములందుఁ గలవనియు, నివి యన్నియు క్రీ. శ. ౧౫వశతాబ్దానంతరమున రచియింపఁబడుటచే భాసునిప్రాచీనత్వమును బ్రతిఘటించుచున్నవనియును హీరానందశాస్త్రిగారు వ్రాసియున్నారు. [1]ఇటీవలి కవులు తమగ్రంథములఁ బ్రాచీనకవులప్రాకృతమును గైకొనుట మనకు విదితమే. క్రీ. శ. 10 వ శతాబ్దమునఁగూడ రాజశేఖరుఁడు ప్రాకృతమున గర్పూరమంజరీసట్టకమును రచియించియున్నాఁడు. మిగిలిన యాధారములవలనఁ గవి ప్రాచీనుఁడని మనము నిర్ణయించినచో, నతనిప్రాకృత మాధునికగ్రంథముల గానవచ్చుట యతని ప్రాచీనత్వమునకు భంగకరము కాదు. దక్షిణదేశమునం బ్రచారమునందుఁ గల ప్రాకృతము ఔత్తరాహులప్రాకృతమునకుఁ బ్రాచీన మనియు, దానివలె విశేషముగ మార్పులఁ జెందలేదనియు వూల్నరుగారు వ్రాసియున్నారు. గ్రంథములం గల ప్రాకృతభాషవలననే కవుల దేశకాలాదులనిర్ణయ మొనర్పరాదను విషయము మన మంగీకరింపవలసినదే. భాసుని ప్రాకృతమును విమర్శక దృష్టితో లెస్నీ (Lesny) ప్రింట్జు (Printz) మొదలగు పాశ్చాత్త్యులు చదివి యందలి విషయములను విమర్శించి యున్నారు. సుక్తంకరుగారును భాసనాటకములం గల ప్రాకృతభాషవలన నిదమిత్థ మని వక్కాణింప వీలులే దనిరి. భాసుఁడు క్రీ. శ. 2, 3 శతాబ్దములవాఁడై తిరువనంతపుర నాటకము లాతనివేయయినచో నతనిప్రాకృతము, అశ్వఘోష కాళిదాసుల మధ్యకాలమును సూచించుచున్నదనియు, బ్రాకృతభాషయొక్క మార్పులను స్పష్టీకరించుచున్న దనియు డాక్టరు వూల్నరుగారు (Dr. Woolner-Introduction to Prakrit-P. 74-75) తమగ్రంథమునవ్రాసిరి. అదియే యుక్తమని తోఁచుచున్నది.

---

1. Bhasa and the authorship of the thirteen Trivendrum plays by Hirananda Sastri.

ఉదాహరణగ్రంథములు.

నిడుదవోలు వేంకటరావుగారు బి. ఏ., కాకినాడ.

(1) బసవోదాహరణము.

ఆంధ్రవాఙ్మయమున మన కుపలబ్ధము లగునుదాహరణములలో బసవోదాహరణము మొదటిది. పూర్వలాక్షణిక శైవకవిసార్వభౌముఁ డు పాల్కురికి సోమనాథుఁడు దీనిని రచియించినాఁడు. సోమనాథుఁడు తె లుఁగుననే గాక సంస్కృతమునఁ గూడ నుదాహరణమును రచియించెను. తెలుఁగుబసవోదాహరణమును ప్రభవసంవత్సరము మాఘభారతియందు బ్రహ్మశ్రీ ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించినారు. సంస్కృతమునఁ గలయు దాహరణ మముద్రితము. ఈయుదాహరణము క్రీ. శ. 1220 ప్రాంతము ది కావచ్చును.

(2) త్రిపురాంతకోదాహరణము.

కాలక్రమమున ద్వితీయ మయ్యును, గవితాప్రకర్షయం దద్వి తీయ మగునీయుదాహరణము రావిపాటి త్రిపురాంతకమహాకవి ప్రణీ తము. దీనిమాతృక తంజావూరు శరభోజీ సరస్వతీభవనగ్రంథభాండాగా రమునఁ గలదు. క్రీ. శ. 1912 వ సంవత్సరమున మానవల్లి రామకృష్ణకవి గారు దీనిని ముద్రించినారు. కవిగారే తిరిగి దీని 1933 వ సంవత్సర ము ఏప్రియలునెలలో తిరుమల శ్రీ వేంకటేశ్వరపత్రిక ప్రథమసంపుటము నవమసంచికయందుఁ బ్రకటించియున్నారు. నే నీయుదాహరణమును మూఁడవతూరి ప్రకటించుచున్నాఁడను. ఈయుదాహరణకాలము- క్రీ. శ. 1370 సంవత్సరప్రాంతము.

(3) వేంకటేశ్వరోదాహరణము.

శ్రీతిరుపతి క్షేత్రమున సంకీర్తనాచార్యులై మహాప్రఖ్యాతినివహిం చిన తాళ్లపాకవారిలోని పెదతిరుమలయ్యగారీయుదాహరణమును రచి యించినారు. ఇయ్యది పైనుదాహరించిన తిరుమల శ్రీవేంకటేశ్వరపత్రిక యందు సప్తమసంచికయందు మా. రామకృష్ణకవిగారిచేఁ బ్రకటితమైనది. ఈయుదాహరణము క్రీ. శ. 1530 ప్రాంతమున రచియింపఁబడి యుండును.

(4) హనుమోదాహరణము.

లక్షణసారసంగ్రహమును రచియించిన చిత్రకవి పెద్దన తనలక్షణ

గ్రంథమునం దుదాహరణలక్షణముచు జెప్పి దానికిలక్ష్యముగా హనుమంతునిపరముగా నొకయుదాహరణమును రచియించియున్నాఁడు. ప్రస్తుతమీపరిషత్పత్త్రిక యందు ప్రకటితమగుచున్న లక్షణసారసంగ్రహమునందు ద్వితీయాశ్వాసమున నుండుటచే నీయుదాహరణ మల్పకాలములోనే ముద్రణభాగ్యమునందును. ఈయుదాహరణకాలము క్రీ.శ.1560 ప్రాంతము.

(5) శ్రీకృష్ణోదాహరణము.

గొప్పకవి యగునప్పకవి తనయప్పకవీయము చతుర్థాశ్వాసమున నుదాహరణలక్షణమునుం జెప్పుచు లక్ష్యముగా శ్రీకృష్ణునిపరముగానీయుదాహరణము రచియించియున్నాఁడు. అప్పకవి కాలము సునిశ్చితమైనదే- ఈయుదాహరణము క్రీ. శ. 1656 సంవత్సరమున రచియింపఁబడినది.

(6) శేషార్యోదాహరణము.

శ్రీనల్లందిగలు వంశజుఁడైన శేషార్యుని ప్రశస్తిని వర్ణించుచు, బాలకవి యనంతయ్య రచియించినది. ఇది యముద్రితము. ఈ శేషార్యుఁడు మధురనాయకుఁడగు విజయరంగచొక్కనాథుని యమాత్యుఁడగుటచే గవియు నాకాలపువాఁడే. విజయరంగచొక్కనాథుఁడు క్రీ. శ. 1704 మొదలు క్రీ. శ. 1730 వఱకుఁ బరిపాలించినవాఁడు. శేషోదాహరణము క్రీ. శ. 1720 సంవత్సరప్రాంతముల రచియింపఁబడి యుండవచ్చును.

(7) విశ్వేశ్వరోదాహరణము.

ఏనుఁగు లక్ష్మణకవి విశ్వేశ్వరోదాహరణము రచియించినట్లు భర్తృహరి యాంధ్రీకరణమువలనఁ దెలియుచున్నది. కాని యీయుదాహరణము లభ్యముకాలేదు. దీనిరచనాకాలము క్రీ. శ. 1760 ప్రాంతము.

(8) ముఖలింగేశ్వరోదాహరణము.

నలువదేండ్లక్రిందట కళింగదేశాంతర్గత జలుమూరు వాస్తవ్యుఁడు మచ్చ వేంకటకవి ముఖలింగేశ్వరుని పేర నుదాహరణము రచియించినాఁడు. ఇయ్యది యాకాలమున ముద్రింపఁబడినది. శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనమున శుకచరిత్రమును రచియించుటవలనను నాగ్రంథ మముద్రితగ్రంథచింతామణియందుఁ బ్రకటింపఁబడుటచేతను నీతఁడు ప్రసిద్ధిఁ జెందెను. రచనాకాలము 1896.

(అయ్యలరాజు రామభద్రకవి)

సకలకథాసారసంగ్రహము.

—: కృత్యాది :—

శా. శ్రీలీలావతి యైన రుక్మిణియు రాజీవాస్య యైనట్టి స
త్యాలోలాక్షియు నిర్వు రెప్పు డతివేలాసక్తి నిర్వంకలన్
హేళిన్ నిల్వఁ దటిద్వయీయుతలలిత నీలాభ్రాకృతిం బొల్చు గో
పాలస్వామి దయాసుధారసము నాపైఁ జిల్కు నెల్లప్పుడున్. ౧

సీ. శ్రీవరనామధేయావాప్తిఁ జెన్నొంది
యబ్జపాణియనఁ బ్రఖ్యాతినొంది
భృగువంశము పవిత్రముగఁ బ్రేమ జనియించి
నాళీకవరవదనమున మించి
కమలరాశి నివాసగరిమచేఁ గడునిక్కి
వరవర్ణిని యనంగఁ బ్రౌఢికెక్కి
ఘనకాంతిఁ దనరి భూజననుతదేవతా
రామాభిధానత రమణనొనరి
పుణ్యజనుల సుదర్శనంబునను పెంచి
తగువిధూత్తమవిశదవిస్తారకీర్తి
నిజకటాక్షాంచలంబులు నిగుడఁజేసి
నిశ్చలైశ్వర్యములు కరుణించుఁ గాత. ౨

మ. హరివక్షఃస్థలశక్రనీలమణి సౌధాగ్రంబునన్ వైజయం
తిరహిన్ దోలికనూఁగుచున్ సదనురక్తిం గౌస్తుభచ్ఛాయఁ జూ
చి రతి న్వేడ్కల నొందుచుం గవుఁగిటం జిత్తేశుఁ జొక్కించు నిం
దిర మాకీవుత సత్త్రపారససమృద్ధిన్ నిత్యకళ్యాణముల్. ౩

ఉ. అవనిధరాధినాథతనయాకుచకుంభవిలుప్తకుంకుమ
ద్రవ పరిలిప్త విస్ఫురదురఃస్థలిభాస్వదనూన సవ్యమా
ర్గవసుజపాప్రసూనకలితస్ఫటికాకృతిదోఁప నిత్యమై
భవమున నొప్పు [illegible] సను భవ్యసుఖ [illegible] చేయుఁ గావుతన్. ౪

సీ. మహితనవీనాబ్జ మండలీకృతవతం
సాభ్ర కేశకలాప మతిశయిల్ల
ననుపమానూనసంతతమండనీరాజ
కమలభాసురపాళికరము వెలుఁగ
నగ్నిశిఖాకలాపారుణాలోకన
వదనాంబుజము వింతవగలు దెల్ప
నజహారివర్ణనీయవరాతిరోహిత
సచ్ఛుచి పాదముల్ సరణినొనరఁ
బరఁగి ప్రణవసువర్ణరూపమున నొప్పు
క్రతుమథనజాయమానరావనిధి మమ్ము
సాదరకటాక్షవీక్షణాసారలీల
నిశ్చలశ్రేయ మొసఁగి మన్నించుఁగాత. ౫

ఉ. మాళితటీజపాకుసుమ మాల్యరుచుల్ ప్రియమైన నిండినం
బోలఁగఁ జూచి యాతఁడిదెమో కడుచిత్రము మేనఁ గుంకుమం
బేలయలందెఁ జందనమదేలయలందకయంచుఁ బెక్కుచం
దాలఁ దలంచు శాంభవి ముదంబున మాకు నభీష్ట మీవుతన్. ౬

చ. తరగనిమోహభావమునఁ దన్నెడఁబాయుట కోర్వలేక వా
క్సరసిజనేత్రి నాత్మముఖకంజమున న్నివసింపఁజేసి సు
స్థిరమతి లోకపుంజము సృజింపుచు శాశ్వతకీర్తి నొప్పు నా
సరసిజగర్భుఁడిచ్చు విలసత్కృప మాకుఁ జిరాయు రున్నతుల్. ౭

గీ. శ్రీకళాకాంతనామకస్థితి గ్రహించి
నెగడు చతురాననప్రియ నిగమరాశి
యతులకలహంసగమన మహావిభూతి
సత్కరుణ మాకు శుభము లొసంగుఁగాత. ౮

చ. దళముగ మాళిఁ గల్పసుమదామముఁజుట్టి సితాంబరంబు పెం
పలరఁ గటిం ధరించి ఘనహారతతుల్ గళసీమదాల్చి మై
మలయజకర్దమం బలఁది మానితలీల నిజేశుకీర్తినా
నలవడు వాణి నాదు రసనాగ్రమునన్ నటియించుఁ గావుతన్. ౯

మ. పృథుహస్తంబు శిరోజమాల్యముల కర్థిం జాచఁబోఁ దన్నతో
రథముం గారి మెఱింగి వాహము కుమారా నాకు సింహంబనఁ
వ్యథచే దానికిఁ బ్రీతిదోఁపఁ బ్రణతుం డైనట్టి గాంభీర్యవా
రిధి వేదండముఖుం డను మత్కృతికి నిర్విఘ్నం బొసంగుంగృపన్. ౧౦

సీ. ధారుణీతనయా వ్యథాతృణదాదిత్యుఁ
డాదిత్యగురు మనీషాంచితుండు
కాలనేమిసురారి శైలేంద్ర శతకోటి
పావనవంశవిభాకరుండు
నిజభక్తజనమనో నీరజప్రమదాళి
ప్రమదాళి నిత్యపరాఙ్ముఖుఁడు
అక్షరక్షోగణాధ్యక్షేభ కేసరి
కేసరికీర్తి పంకేజమిత్రుఁ
డైనహనుమంతుఁ డతిదాంతుఁ డతులమృదుర
సాతిశయసుకవిత్వమహత్త్వ మొసఁగి
ఖ్యాతిగాన గటాక్షించి కరుణతోడ
గ్రంథమును సాంగ మొనరించుఁ గవులు నెన్న. ౧౧

క. మోదమెలర్పఁగ రామక
థాదయితుని విశదయశము ప్రకటించి యజ
స్రోదితఘనతపమునఁ దగు
నాదికవి న్నాకుజాతు నభినందింతున్. ౧౨

క. వితత ప్రసిద్ధనిర్గల
చతురమతి సమస్తచరిత శైల ... శతకో
టిశరణి తేజున్ నేసం
తతమును వ్యాసులను గొలుతుఁ దద్దయుభక్తిన్. ౧౩

గీ. దండిసత్కవి దండిఁదలఁచి మ్రొక్కి డి కాళి
దాసుఁ గాళిదాసుఁ దలఁచి కొలిచి
స్థిరత భవభూతి భవభూతి నీరుఁ దలఁచి
బాణు రుచిజితాబ్జబాణు నెంచి. ౧౪

గీ. సోమనిభుఁడగు తిక్కనసోమయాజి
నిత్యసత్కీర్తిఁ బోతనామాత్యు సుకవి
భట్టభద్రుఁ బెద్దనయభట్టుఁ గాంతి
భాస్కరుని భాస్కరునివేడ్కఁ బ్రస్తుతించి. ౧౫

చ. సరళపదార్థ విస్ఫురణ సంగతిఁ జాలనెఱింగి లక్షణం
బరమర లేక చూచి యమరాంధ్రములందుఁ గడుం బ్రవీణులై
సరసకళల్ గ్రహించి మృదుసారవచోరచనాచమత్క్రియా
పరులగు సత్ప్రపన్నులను భావికవీంద్రుల నాశ్రయించెదన్. ౧౬

గీ. సరసగతుల రచించెడి శక్తిగలుగు
సుకవులకుఁ గాని సుకవులసూక్తిపటిమ
తెలియఁగారాదు మూఢబుద్ధులకు మోయు
వానికిఁ దెలియుఁ గావడిబరు వనంగ. ౧౭

చ. సుకవులొనర్చు సత్కృతులు చూచి రసజ్ఞులుమెత్తు రెయ్యెడన్
బకములు హంససంఘములఁ బల్కఱు మెచ్చనిభంగి దుష్కవు
ల్వికవిక నవ్వుచుం గొదవలే పచరింపుదు రైన నేమి సా
రెకు నిజబుద్ధి కుక్కలు మొఱిగిన జాగము వాసి పోవునే. ౧౮

చ. చదివినవారు గాఢసరసక్రియఁ జెప్ప మహాప్రబంధము
ల్చదువనివారు నేర్చిన కొలంది రచింపకయుంట లేదు శా
రద దయచేసినంతయుఁ దిరంబుగఁ గబ్బముఁ జెప్పి శ్రీకరా
స్పదముగ శ్రీరమేశునకొసంగుటకంటె విశేషమున్నదే. ౧౯

ఉ. నన్నయ తిక్కనాది కవినాథులు చెప్పినయట్లు చెప్పలే
కున్నఁ దదుత్తరాంధ్రకవు లూరకయుండిరె తోఁచినట్లు ని
త్యోన్నతబుద్ధిఁ గబ్బముల నోజరచింపక యాను జ్ఞానసం
పన్నులకావ్యముల్ హరిసమర్పణమై చెలువొందు నెంచుమన్. ౨౦

గీ. హరిసమర్పితమైన యాసాధ్విఁబోలె
భువిని బొలుపొందు సుజనసంపూజ్య మగుచు
నిట్టు లగుటకు నదిదియె యెంచిచూడ
హరిపదస్పర్శఁ బాషాణ మతివ గాదె. ౨౧

చ. హరికి సమర్పణంబుగ మహాకవు లున్నతిఁ జేయుకావ్యముల్
అరయఁగఁ బావనంబు లని యార్యులు తప్పులనెన్న రెంతయు
న్నరయ ఖలుండు జాహ్నవిమునింగి పవిత్రముఁ బొందుకైవడిఁ
బసనముసోఁకఁగా నినుము భర్మము నైనతెఱంగునన్భువిన్. ౨౨

వ. అని యివ్విధంబున నిష్టదేవతాభివందనంబును శిష్టకవిజనాభినందనం
బును దుష్టకవినిందనంబును గావించి పరమశ్రావ్యంబును నత్యంత ది
వ్యంబును సకలబుధసేవ్యంబును నైనపురాతనచక్రవర్తిప్రముఖపుణ్య
పురుషకథాసంబంధబంధురం బగు నొక్కప్రబంధంబు రచియింపంబూ
ని యున్న సమయంబున. ౨౩

సీ. చినుకుఁబూసలనొసఁగ్చెనబిత్తరపుదండ
దండాలు గలవేల్పుతబిసి కొండ
కొండాటములను జిక్కులు పన్ను జడదారి
దారిగట్టులరాయుఁ జీసు టలుగు
అలుగుడితికి వెన్నుఁ డిలకుఁ దెచ్చినచెట్టు
చెట్టు గట్టుగఁ జేయు చెలువ తోడు
తోడుచేడెలనేలు దొరకుఁ దోఁబుట్టువు
పుట్టులిబ్బులతేని పొందుకాఁడు
గాచుపూరినిగాచిన కన్నతల్లి
తల్లిబిడ్డలబొడ్డాడు గొల్లమనికి
మనికితము దీర్పు విలుకానిజనకువింపు
విందునీకీర్తి నరసింహవిభునికృష్ణ. ౨౪

వ. ఇట్లు కీర్తివిస్తారధురంధరుం డగుకృష్ణరాయనరపాలాఖండలుండు నన్నుఁ
బిలిచి శ్రీమత్సీతారామచరణకమల పరిచరణీయమాన మానసుండవు
బహువిధకవితాచమత్కారధుర్యుండవు సకలపురాణేతిహాస ప్రబంధరచ
నాదక్షుండవు మన్మనోరథకార్యనిర్వాహకుండవు నగుటం జేసి పురా
తనమహాకవి విరచిత ప్రబంధంబు లన్వేషించి భగవద్భక్తినిష్ఠాగరిష్ఠు
లగురాజశ్రేష్ఠుల వృత్తాంతంబులు ప్రసిద్ధంబు లగునట్లుగాఁ బ్రశస్తకథలు
విస్తీర్ణంబుగా నెల్లనాటి సాహిత్యులకు నచిత్రకవిత్వప్రభావంబు లో
కైకచాటం గనుపడ రచియింపవలయునని ప్రార్థించి మఱియు నిట్లనియె.

చ. అరవిరి గుబ్బచన్నులె బయల్పడనీకను గూర్జరాంగనా
గురుకుచయుగ్మముం బలె నిగూఢముగాకను నాంధ్రదేశపుం
గరిత చనుంగవ న్వలె నొకానొకయించుక గానిపించిన
న్నరసులు మెత్తు రక్కవిత జాణలకుం గడురంజకం బగుణ. ౨౬

వ. కావున నతిమధురరసాయనద్రాక్షాపాకంబుగా శృంగారరసయుక్తంబ
గునట్లు సకలకథాసారసంగ్రహంబు గ్రంథవిస్తారంబు గాకుండ నట్లుగా
రచియింపు మని యుపన్యసించిన సంతోషితస్వాంత తరంగితాంతరం ౨౭
గుండ నగుచు నున్నసమయంబున.

సీ. అఖిల జగత్స్థితోద్యత్ప్రభావమువాఁడు
ఘనఘననీలవిగ్రహమువాఁడు
దనుజభిచ్చక్రభృత్త్రిరపంకజమువాఁడు
సరసబాహాచతుష్టయమువాఁడు
స్ఫురదిందుబింబసుందరముఖాబ్జమువాఁడు
సవితృకోటిప్రకాశంబువాఁడు
శ్రీవత్సలాంఛనశ్రీవిలాసమువాఁడు
వర్ణితమురళీరవంబువాఁడు
సాదరకటాక్షవీక్షణాపాదితాబ్జ
భవపురందరనిత్యవైభవమువాఁడు
కాళియోరగవరఫణాకలితరత్న ౨౮
కాంతిదీపితపాదయుగంబువాఁడు.

సీ. శిఖిపింఛములదండ సిగ వెలింగెడివాఁడు
కస్తురి తిలకాళికంబువాఁడు
శ్వేతాబ్జముల నీరసించు కన్గవవాఁడు
నవసుధారుచి నవ్వు నవ్వువాఁడు
చక్రాదిసాధనాంచద్భుజంబులవాఁడు
రమణీయకంఠహారములవాఁడు
శ్రీవత్సకౌస్తుభాంచితమైన యెదవాఁడు
కలిత[illegible]కటిస్థలమువాఁడు

కనక వస్త్రంబుగల మృదు తనువువాఁడు
ఝర్ఝనూపురయుత పదాబ్జములవాఁడు
మించి వేదాంతముల సంచరించువాఁడు
ప్రౌఢి శ్రీకృష్ణుఁ డను పేరఁ బరఁగువాఁడు. ౨౯

వ. మఱియు భాగ్యవశంబున స్వప్నకాలంబునఁ బ్రసన్నుం డై పరమ మంత్రోపదేశ పూర్వకంబుగా సకలకథాసారసంగ్రహంబునకుఁ గృతి నాయకుని దన్నుం గావింపు మని హితోపదేశంబు చేసి యంతర్హితుం డైన నే నంతట మేలుకాంచి నాపురాతనకృతజన్మసుకృతంబు నకుం బరమాహ్లాదంబు నొందుచు నద్దేవతా శిఖామణికిఁ బునఃపునః ప్రణామంబు లాచరించుచుఁ గర్నాడమహీమండలాఖండలుండు ను బ్రచండ పరాక్రమ పరరాజ శుండాల కంఠీరవుండును నగునరకంఠీర వరాయసూతి ప్రేరిత సకలకథాసారసంగ్రహనామక ప్రబంధంబు రచియింపం జాలుటకు నిప్పుడు గదా సముత్సుకుండ నైతి నని మహాధైర్యం బవలంబించి యిదియ కడ జన్మంబుగా నెంచుచుఁ గొంచక ప్రబంధం బుదంచితమతి రచియింపంబూని మదీయస్వప్నవృత్తాంతం బంతయు మహీకాంతునకు నెఱింగించినఁ గుతూహలుం డగుచు నా రాజముఖ్యుం డిట్లనియె. ౩౦

క. నీవును బాలకృష్ణపదనీరజభక్తుఁడ వార్యచిత్తమో
దావహసద్గుణుఁడవు రమాధిపునింగలలోనఁగాంచి య
ద్దేవుహితోపదేశమునఁ దేజమునొందినవాఁడ విన్నిటం
గావున నీప్రబంధము ప్రకాశముగా హరికిమ్ము నావుడున్.

వ. అనిన తద్వాక్యంబు మనోభీష్టసామ్రాజ్యానుగ్రాహ్యత్వంబునకు సుల భసోపానమార్గంబుగా నెంచుచు నానందకందళిత హృదయారవిందుం డనగుచుఁ బ్రబంధంబు రచియింపం బూనినవాఁడ నగుచు మదీయేష్ట దైవం బగు నద్దేవతాసార్వభౌముని హృదయకమలకర్ణికామధ్యంబునఁ గనకాసనాసీనుం జేసి మానసపూజావిధానంబు సాకల్యంబుగాఁ గావించి నమస్కరించి యతనింగుఱించి షష్ఠ్యంతములు విన్నవించెద.

క. శ్రీకరగుణధన్యున కరి,భీకరశౌర్యునకు మేరుపృథుధైర్యునకుం
బ్రాకటవీర్యునకును ర, త్నాకరగాంభీర్యునకును యదువర్యునకున్.

క. మురగజహర్యక్షునకున్, నిరుపమదృక్స్మృతవిషాగ్ర నిటలాక్షునకున్
బరశిక్షాదక్షునకును, నరపందాక్షునకు గోపికాధ్యక్షునకున్.

క. సురరిపుకులకాలునకును, సరసకపోలునకు సత్యశయశీలునకున్
మురళీరవలోలునకును, గురువాంఛాపాలునకును గోపాలునకున్.

క. సురహృదయచరిష్ణునకును, నరశార్ఙ్గసహిష్ణునకును నతజిష్ణునకున్
హరిమణిరోచిష్ణునకును, జిరశుభవర్ధిష్ణునకును శ్రీకృష్ణునకున్.

క. ఏవంవిధగుణతతికిని, దేవాచలనిభధృతికి యతిదయామతికిన్
సేవితవాగధిపతికిని, భూవినుతోన్నతికి భోజపుత్రీపతికిన్.

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన సకలకథాసారసంగ్రహంబను 3౮
మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన.[1]

సూయాణశబ్దార్థవిమర్శనము.

1936 సెప్టెంబరు నెల గ్రంథాలయసర్వస్వపత్త్రికయొక్క 136 వ పొరటలో బ్రహ్మశ్రీ మానేపల్లి రామచంద్రశాస్త్రిగారు "సూయాణ" పదమును గూర్చి కావించిన విమర్శనము చదివినాను. శ్రీ శాస్త్రిగారు వేసిన ప్రశ్నములు చూచినపిమ్మట వారివంటి పరిశోధకులకును మున్ముందు సకారాదిపదవిమర్శనము చేయునప్పుడు మాకును ఉపయోగింపఁ గలదను నూహతో మాకందికలో నున్న గ్రంథములతోడ్పాటునఁ దాత్కాలికపరిశోధనము కొంత కావించితిని తత్పరిశోధనపర్యవసానము నీక్రింద వ్రాయుచున్నాను— పాఠాంతరములు.

సీ. నడదివియలుసేసె నగరికి మాణిక్యమకుటముల్ పూనినమనుజపతులఁ
దగునాజ్ఞ సూయాణముగ నొనరించె మంచిగ నేల నాలుగుచెఱంగులకును

---

1. (ఈపద్యములవలన నీగ్రంథవిషయమును శైలియుఁ దెలియు నని యింతమాత్రమే ప్రకటించితిమి. దీనిమూలము చెన్నపురి దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారములో నున్నది.)

క్షత్రియజనుల సచేతనత్యాగధ్వజములుగా నన్ని దేశములఁ బఱపె
దిక్కులన్నింటను దెలుపాయపూఁత గావించె నుజ్జ్వలయశోవిభ్రమంబు
రాజసూయాధ్వరప్రవర్తకుఁడు నిత్య, సత్యభాషామహావ్రతశాలి పాండు
రాజదుగ్ధపయోనిధిరాజు ధర్మ, రాజు సుమ్ము మత్సార్వవనీరమణయితఁడు. భార. విరా.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయములోని తాళపత్త్రప్రతులు
గొన్ని చూడఁగా నీపట్టున భిన్నభిన్నపాఠాంతరము లగపడినవి. కాని
యన్నిటికంటెను 'సూయాణ'పాఠమే సందర్భోచితముగా నున్నట్లు
తోఁచినది. 'తగునాజ్ఞ సయ్యాణముగ నొనరించె' అని భారతము లక్ష్మీ
శ్రీ సోమయాజులుగారిపాఠము. 'సయ్యాణము' 'సంవ్యాన' శబ్దభవ
మనియు, ఉత్తరీయము అని అర్థమనియు సోమయాజులుగారు తమవ్యా
ఖ్యలో వ్రాసినారు. కాని, లభించిన యన్నిపాఠములలోను శబ్దరత్నాకర
పాఠమే ప్రశస్తతమముగ నున్నది. అందిచ్చిన యర్థము కూడ సరిపడి
యున్నట్లే కాన్పించుచున్నది. ఈవిషయమున శ్రీశాస్త్రిగారును నేనును
నేకాభిప్రాయులము. విమర్శనముకై మేము సేకరించిన పదములలో, ఈ
పదమునకు భారతప్రయోగ మొకటియే తప్ప నితరప్రయోగము లేవియు
దొరలేవు. తెలుఁగునాఁట నిది వాడుకలో నున్నట్లుకూడ మాకుఁగనఁబడదు.

వ్యుత్పత్త్యర్థము:—శబ్దరత్నాకరములో "సూయాణ" పదము వైకృ
తముగా గ్రహింపఁబడినది. దాని కుపోద్బలకముగా, పురుషోత్తమకవీయ
ములో 'సూయన' 'సూయాన' పదములు ప్రకృతులుగా నీయఁబడినవి.
కాని, మాకార్యాలయములో నున్న యే సంస్కృతనిఘంటువులోను ఆ
పదములు లేవు. వ్యాకరణదృష్టితోఁ జూచునెడల నారూపముల సాధు
త్వముకూడఁ జింత్యము. ఇఁక శ్రీశాస్త్రిగారు అదనముగా సూచించిన
'సూయమాన' పదము, ప్రత్యేకముగా నిఘంటువులందు లేదు కాని కల్పించు
కొనవచ్చును. అర్థసంబంధము కూడ నెట్లో కుదుర్చుకొనవచ్చును

సూచియానము:—సజాతీయభాషాపద మేదైన దొరకవచ్చునే
మోయని కిట్టెల్ దొరగారి కర్ణాటాంగ్లనిఘంటువు చూడఁగా, అందుసరి
గా 'సూయాణ' పదమే యీయఁబడినది. మఱియు నది 'సూచియాన'
శబ్దభవ మనియు వివరణముకై శబ్దమణిదర్పణము చూడవలసిన దనియు

నందున్నది. కర్ణాటక శబ్దమణిదర్పణములోని తద్భవప్రకరణము 294 సూత్రము చదివి చూడఁగాఁ సమాసపదములు వికృతు లగునప్పుడు కొన్నిపట్టులఁ బూర్వపదాంత్యవర్ణలోప మగును. ఉదా:—దేవకుల-దేగుల; దేశశాఖా-దేసాకె,-సూచియాన-సూయాణ" అని యందున్నది. పిమ్మట విల్యమ్సు సంస్కృతాంగ్లనిఘంటువు చూచితిమి. 'సూచి' శబ్దమునకు సూచివ్యూహ మనునర్థము మనుస్మృతి భారతప్రమాణములతో నందీయఁబడినది. మనుస్మృతి 7-187 చూచితిమి. దానిక్రింది కుల్లూకభట్టవ్యాఖ్యానములో నిట్లున్నది.

"పిపీలికాపంక్తి రివ అగ్ర పశ్చాద్భావేన సంహతరూపతయా యత్ర సైనికావస్థానం స తీక్ష్ణప్రవీరపురుషముఖః సూచీవ్యూహః—తేన అగ్రతోభయే సతి యాయాత్."

ఈయాధారము ప్రబలమైన యాధారముగానే నాకుఁ దోఁచినది. దానిఁబట్టి "సూయాణము=సూచియానము, సేనను సూచివ్యూహముగా పన్ని శత్రువులపై వెడలు దండయాత్ర. అనఁగా శబ్దరత్నాకరములోఁ జెప్పినట్లు "శత్రుభీకర మగుదండయాత్ర" యను భావమే తేలినది.

ప్రకృతసీసపాదసమన్వయము.

తగునాజ్ఞన్=సముచిత మగు ఆజ్ఞను. నేల నాలుగుచెఱఁగులకును=భూమి నాలుగుదెసలకును. మాపకన్=సౌమ్యముగ, సామోపాయముచే. సూయాణముగన్=శత్రుభీకర మగు దండయాత్రవలెనే. బనరించెన్=చేసెను.

"శరపీడక మగుదండయాత్రవలం నేప్రయోజనము నెఱవేఱునో యాప్రయోజనమును యాపద్భూమి ముంగను సౌమ్యముగఁ దనయాజ్ఞచేతనే ధర్మరాజు నెఱవేర్చుకొనెను" అని తాత్పర్యము.

విజ్ఞాపనము.

దీనికంటె మంచివ్యుత్పత్తి గాని మంచి యర్థము గాని గోచరించినచో విద్వాంసులు దయతో మాకుఁ దెలిపిన యెడల మేము వానిని వందనపూర్వకముగా గ్రహింతు మని విన్నవించుకొనుచున్నాము.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు కార్యస్థానము, పిఠాపురము. } చర్ల నారాయణశాస్త్రి, మేనేజరు.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౧. { ధాతృనామసంవత్సరము. ఆశ్వయుజకార్తికమాసములు. } సంచిక ౪.

సాహిత్యము—పాశ్చాత్యవిజ్ఞానసమన్వయము.

— కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు, సాలూరు. —

నేఁడు పాశ్చాత్యవిజ్ఞానసమన్వయమును సాహిత్యవేదులకుఁ బరమచరమకార్యముగఁ గన్పట్టుటచే నిప్పట్టునఁ గొంచె మాయభిప్రాయములను బరికింతము. ఆంగ్లమాత్రమే మనకుఁ బాశ్చాత్యవాదప్రమాణపసప్రదర్శనాశక్తి యగుట నిక్కమగును. "Literature" అనుపదము వాడుదురు. ఈపదము మన సాహిత్యపదమువంటిది కాదు. సాహిత్యశబ్దార్థసమగ్రత్వనిరూపక శక్యతావచ్ఛేదకశబ్దము సంప్రదాయబద్ధముగ నాంగ్లభాషలో లేదు. 'లిటరేచర్' పద మాంధ్రీకరింప "ఆక్షరిక మ"గును. ఆక్షరికరూపాపన్న వాక్యసముదాయము "లిటరేచర్" అనవచ్చును.

Literature consists of all the books where moral truth and human passion are touched with a certain largeness, sanity and attractiveness of form.

— Morley. —

"మార్లే" యనుపండితుని వాక్యముల తాత్పర్యము నరయుఁడు. మానవుని నైతికానుభూతియును రసానుభూతియును సమగ్రముగ బోధింప నాకర్షకరూపమున నున్న గ్రంథముల సాముదాయికస్వరూపము, లిటరేచర్, అని యనెను. ఆర్నాల్డుపండితుఁడు Literature gives

nourishment to the sense of beauty and the sense of conduct, అనియు అజారియస్, అనువేత్త 'Literature is the expression of humanity'' అని యనెను. ఇట్లనేకు లనేకవిధముల నేకతాత్పర్యపర్యాయములుగఁ బల్కిరి. కాని ప్రాచ్యుల సంగ్రహసద్భావము లేదు. మఱియును నానాశాస్త్రసమీకరణతాప్రాగల్భ్యము వారినిర్వచనములయం దుండదు. పాశ్చాత్యుల నిట్టియాధ్యాత్మికవిషయములలోఁ దడఖిన లాభము లేదు. వారిరచనలయం దెప్పుడును దికమక లగు నిర్వచనము లుండును. Art is art, Art is the explanation of life, Literature is the expression of humanity, Drama is the representation of life. ఈ మొదలగు నిర్వచనము లానందముగ ననవగతముగ వినవచ్చును. దురహంకారబీజ మున్నచో దానిఁ బెంచి పెద్దచేయవచ్చును. మనుష్యానుభవప్రకాశకము గాని భాష యేది; తద్భాషాగ్రంథములును స్వానుభవమునే ప్రకటించును. అది నిర్వచనపద్ధతియా? వారిసంప్రదాయములోఁ "గవికి" సాహిత్య మక్కఱ లేదు. కవి విమర్శకుఁడు కాఁడు. కవి కవి. మనయాచార మట్టిది కాదు. "మల్లినాథకవి స్సోఽయ" మ్మని యుద్దండవిమర్శకుఁడు తాను గవి నని చెప్పుకొనెను. విమర్శకుఁడు గాకున్న వివేకి కాఁడు. వివేకి కాకున్నఁ గవియును గాఁడు. ఇఁకఁ గవికి సాహిత్యము విమర్శనాపాటవము ముఖ్యమే. కవి యెల్లవాఁడును గావలయును. నానావాఙ్మయస్వరూపమున కైక్యస్థానము సాహిత్య మెట్లో నానాజాతికులాదిభిన్నసంఘాంతఃకరణసూత్రాత్మస్వరూపుఁడు కవి యునట్లే. నామరూపసృష్టిలో రూపకర్త బ్రహ్మ నామకర్త కవి యని మనయాచారము. కవిత్వ మీశ్వరాంశముమనకు. వారికింప ల్సని'యో 'యిన్స్పిరేషని'యో నిరీశ్వరాంశముగ నుండును. కావున వారినిర్వచనములను యథాక్షరముగ గ్రహింపక తాత్పర్యమును మాత్రము గ్రహింపవలయును.

కావున సాహిత్యమునం దాసంఘజీవితవిధానరహస్య మున్న దనుటలో నేరికిని విప్రతిపత్తి గానరాదు. ఇఁక సాహిత్యము గ్రంథమాత్రమా వ్యక్తిగతము నగునా యనుసంశయములో ననేకవాదము లుద్భ

తము లగును. కేవలశబ్దాశ్రయమై యున్నను దదర్థావగతికి వక్త్రపేక్ష ముఖ్యము. ఒక్క వైదికమునకుఁ దక్క నితరమున కెల్ల వక్తృబుద్ధి వైశిష్ట్యము లేకున్న శాబ్దబోధమే లేదు. కావుననే ధర్మశాస్త్రకర్తలు వాఙ్మయము సర్వవ్యవహార మని నిర్వచించిరి.

శ్లో. తృణాని భూమి రుదకం వా క్చతుర్థీచ సూనృతా
ఏతా న్యపి సతాం గేహే నోచ్ఛిద్యంతే కదాచన- మనుః.
వాచ్యర్థా నిహితా స్సర్వే వాఙ్మూలా వాగ్వినిస్సృతాః
తస్తా ద్యః స్తేన యే ద్వాచం స సర్వ స్తేయకృ న్నరః
శ్లో. ఆచారహీనం న పునంతి వేదాః
యద్య ప్యధీతా స్సహషడ్భి రంగైః- "వసిష్ఠః.

ఇత్యాదులు శతాధికములు గలవు. సదాచారవంతు లయి సనాతనధర్మపరులయి యాస్తిక్యబుద్ధితోనున్నచో సాహిత్యతత్త్వమును గ్రహించియుపకరింపఁగలరు.ఆచారము,ధర్మము, నీతి, దయ, మున్నగుసుగుణములులేకున్న నేదియు లేనివాఁడే యగును. అక్కతన వక్తను బట్టి సాహిత్యమును సాహిత్యమును బట్టి వక్తయు ననోన్యపునీతభావఁబునఁ బ్రకాశితస్తగలిగి యొప్పును. కావుననే ప్రారంభమునుండి యు నన్నివిషయములలో సంస్కారము సంస్కార మనుచుఁ బెద్దలు వాక్రుత్తురు.

సాహిత్యము సంస్కారవంతమై యున్న నే సాహిత్యము. సాహిత్యము సంస్కరించిననే సంస్కారము. సాహిత్యనిరపేక్షితసంస్కారము చితిసంస్కారమే. అట్టియిక్కట్టే నేఁడు సంభవించె నని తోఁచుచున్నది. సాహిత్య లోపముననే నేఁటిసంస్కారములన్నియు శిథిలములగుచున్నవి. ఆయాలోపమును శైథిల్యములును సూచింప నతివిస్తర మగుట వాఙ్మయమాత్రముగ నిందుఁ జూపింతును.

సంస్కృతము:—విద్యాపిధానము లోపభూయిష్ఠ మని పెద్దలందఱు నందురు. సర్వంకషప్రజ్ఞ యీవిధానమున లభింప దని యెఱుఁగుదురు. ఏల ? ఇంకను బోధకులు నిశితప్రజ్ఞు లుంట నందం దీనైశిత్యము ప్రతిఫలించుచున్నది. ఏ మైనను "గురుప్రసాదము" తక్క వేఱొండు గ్రంథ ముపజ్ఞాలక్షితముగ బయలువెడలెనా? ఏశాస్త్రమునం దైనను

స్వోపజ్ఞాశ్రయగ్రంథములు పుట్టెనా ? పరిశోధనము లున్నవా ? సందిగ్ధ సందిగ్ధచరిత్రములందుఁ ద్రక్ష నితరమునఁ గలదా ! స్వవ్యక్తిత్వస్థాపకసాహిత్య మేదీ ? పోనిండు.

ఆంధ్రము:— దీనిలోఁ గొన్నిసంస్కారములు సాహిత్యబద్ధములు నూత్నములు గలవు. కాని యనేకదుష్టసంస్కారము లింకు సంక్రమించినవి. అఖిలభారతీయులు "హైందవు" లని పిలువఁబడుట తమలోఁ బిలుచుకొనుట గ్రహచారము కాదా ! ఆంధ్రము వేఱు- తెలుఁగు వేఱు. ఆంధ్రులు ద్రావిడులు, అను నీమొదలగు వాదము లన్నియు నాంగ్లవాసనావాసితము లే. వేఱుప్రమాణము లేదు. ఆర్యులు ద్రావిడులు, నను నీ విభాగమునకు భారతీయవాఙ్మయంబున నాధారము గలదా ! కాల్డువెల్లుదొరగారికిఁ బూర్వ మీవాద మున్నదా ! ఆంధ్రు లనుకొని యెఱుఁగుదురా ! భారతీయభాషాతత్త్వవేత్త లనిరా ? ఆంగ్లేయవాసన కాదా యిది ?

అక్షరములు:—న, స, ష, వ, ప్రభృత్యక్షరములకు సంస్కారము కలిగెను. కాని నిలువ లేదు. కొ=కొ- చెన్నపట్టనమున సంస్కారము. క్+ఎ+ఉ- కొ యె ట్లగునో యాంధ్రు లెవ్వరు నెఱుంగరు. ద్రావిడులెఱుంగుదురుగాక. అరవవాసన. "ంక" దాపలసున్న ప్రాకృతవాసన. "క్ర" ( )- శేషాధోవర్ణీరూపము. "బ్రానురకార"మని క్రొత్తగఁ బుట్టెను. ఇప్పు డకారాది క్షకారాంతము సీసకవేషమున బెంగుళూరువారు సిద్ధపఱిచిరి. ఏమిసంస్కారములు ? పాదరక్షార్థము కాలిబ్రేళ్లు కోయించుకొనలేదా "కొండఱు."

పదములు:—కృతకపదములు వేలు పుట్టుచున్నవి. ఈక్రొత్తపదములు శక్తములుగావు. అశక్తంపద మ్మని శాస్త్రమునుసంస్కరింపవలయును.

ప్రప్రథమము:—ఆంధ్రగైర్వాణికము. అఖిలపూర్వగ్రంథములనశ్రయుక్తము. అయినను భాష్యపంక్తి 'సప్తద్వీపావసుంధరా' ప్రమాణీకరింపవచ్చును. వారియిష్టము, "నేరారోపణము, బానిసత్వము, సర్వాలు, ప్రభృతిశబ్దములు "స్వాతంత్ర్య"భావనాధారములు. కాంగ్రెస్సువాసన. రాచకీయము, చటనిర్మాణము, మున్నగునవియు నట్టివే.

వాక్యరచనః—గ్రాంథికగ్రామ్యవివాదములు ప్రారంభింపఁ బడి
నవి. యేట్సుదొరగారు, పి. టి. శ్రీనివాసయ్యంగారు, మున్నగు నాంగ్ల
వాసనావాసితు లుద్యమించిన విషయము. "పలికేటట్లే వ్రాయాలి"
అనునది దీనికి మూలసూత్రము. ఈశాఖవారు ప్రబలప్రచారము సాగిం
చుచుఁ బండితు లంధులును బ్రమాదము గావించి రనియు ను నిర్దోష
మగుగ్రంథ మొక్కఁడే లే దనియుచు ధీరవాదమును గావింతురు. అగునని
గొంద ఱాంగ్ల మెఱుంగని యచ్చపుఁబండితులు వెనుకఁ దాళము వేయు
చున్నారు. తాళములో నేదో, చిత్రగతి, యున్నది. ఈస్వాతంత్ర్య
మాంగ్లవిషయమునఁ జూపిన లెస్స యయ్యెడిది. కావింపరు "Indian
nationhood was specially weak in one point"
అను నాంగ్లవాక్యము Endəyan nashonhud vaz speshaly
week en von poyant" అని వ్రాయింతురా. ఆంగ్లము సనాథము
కానిని సంస్కరించుచో నేదో "బ్యూటీ" యేదో, "ఇంట్రిన్సిక్ వాల్యూ"
పోవు నఁట. ఆంధ్రమునం దందఱును జండశాసకులు. గ్రామ్యముగ
నో వ్యావహారికముగనో వ్రాయువారైన నిర్దోషముగఁ బలికినయట్లు వ్రా
యఁ గలుగుచున్నారా! కొంత నియతము కొంత తప్పులబొంత. "స్పష్టం
గా తెలవాలి, మొదలుకుని, ప్రపంచారు కూడనూ, చేయడ మ్మిక్క
లి అవసరం" ఇత్యాదిపదములు కోటులకొలఁది వ్రాయుచున్నారు. పలి
కినట్లు వ్రాఁత యా వివేకింపుఁడు. వ్యావహారికవాదులలో నొక్కఁడేనిఁ
బలికినట్లు వ్రాయఁగలఁగువాఁడు లేఁడు. కుప్పలుగఁ దప్పు లున్నయవి.
ఇవియేల నిర్దోషముగ నాదర్శమున వ్రాయుటయే కాని యెవ్వరికిని
దద్వరమాదర్శమును జేరుటకు శక్తి లేదు. అహింస తమమత మందురు.
నప్పులలోఁ గాలువేసి హింసింతురు. సత్యముకంటె మతము లే దందురు.
సత్య మెఱుఁగ నేరరు. మతము సున్న. నియమావళి, వ్యాఖ్యానవైదగ్ధ
కే కాని పూర్ణముగఁ గార్యరూపముచు బొందింపనేరరు. ఏవిషయము
ను దేవ్వరు నియతులో వారే యకలుషచిత్తముతో నిరహంకారముగ
పాలోచించునెడల నీకీలు తేటపడును. "అజ్ఞానే నావృతం జ్ఞాన" మ్మని
యు "మను మాయా దురత్యయా" యను యన్నట్లు తాత్పర్యము

మాయారచనము దురధిగమ మనియే కదా! ఈవ్యవహార మెల్లదియు నట్టిదే యగుట నెందో యొకత ప్పెంచి చిరకాలాభ్యస్త ప్రశస్తపాండిత్యము గల విఖ్యాతపండితుల నెదిరించుట యుచితమా? "యాన్యస్మాకగ్ం సుచరితాని తా న్యుపాసితవ్యాని" అనియే ప్రత్యుత్తరము. గురుకులవాస మెఱుంగక భాషాపాండిత్యము లేక యభ్యాసక్రమపరిపాక స్థైర్యము లేక, సదసద్వివేచనాపాటవము లేక యన్యథర్మాద్యాలంబనామాత్రసంస్కారపురస్కారముగ స్వధర్మదివ్యస్వరూప మరయ నేరని యలసులా సంస్కర్తలు? అహా! ఏమి దుర్గతి? శమించుఁ గాక. సంప్రదాయదూర మగురచనము లవలోకింపుఁడు.

రచయితలు వర్తమానకాలమున విఖ్యాతు లగువారే. వారిపదఘటనారీతి నరసి తాదృశరచనామూలసంస్కారము నెఱుఁగఁదగు.

(1) నాగరికులు స్వదేశభాష మాట్లాడలే రంటే యూరపులో నవ్వుతారు పిచ్చిమాటని. మన తెలుఁగువారిలో తగుమనుష్యులే సిగ్గుపడకుండా ఉంటారు "మేము తెలుగు మాటాడలేము. మాలో పండితుఁడైనా మాటాడ లేడు." అని.

(2) దేశభాషాభిమానులు రసికు లయినవారు తమ వేషదేశభాషలం దభిమానముగలవారై వైకృతభాషలలో వ్రాసిన గ్రంథములను మెచ్చుకొంటా రని తెనుగునకు గౌరవము సంపాదించినారు.

(3) సూదులవంటికనులు తెలియును.

(4) ఆక్రొత్తధన మామెకు స్పర్శదూర మతిగమించినది.

(5) వర్షమును రమ్మన్నట్లు చిన్నగాలి కాకులు కదులుచున్నవి.

(6) ఆకసమున బురదవలె వ్యాపించిన నల్లని పెద్దమేఘము నద్దృతి జూచి బండివాఁడు వర్షాశంకి శకటముచు దూరాన నున్నశకటములు నిల్చు, చావడికి గొంచుబోయి... బిగించికట్టి సేతుపతుల శకటసారథులు పసిపిల్లతో నెనిమిదేండ్ల బాలికతో ప్రసంగములోనికి దిగెను.

(7) దాని కనులలో చల్లని గాలి చొరబడి చిన్ని కన్నీటిబొట్లు గ్గ దెచ్చెను.

(8) మీనాక్షి యాకదలిక యేకపీరకు తెలియకపోలేదు. ఆక దలిక కేకపీర చెప్పుకున్నయర్థము వేరు.

(9) కప్పుకొని లోనితనదేహము ముడుచుకున్నది.

(10) ఆమె మనసు లోతులలో సంగతమయ్యెను.

(11) ఆమె పెద్దయూపిరి తీసుకొన్నది.

(12) వానచేత రాజబాట యంతయు తడిసినది.

(13) చప్పని వడగల్లు నోటవైచుకొని......

గద్యరచనమునందలి యీవాక్యములు చాలును. ఇట్టే కోటానుకోట్లు తికమకరచనలు గలవు. ఏల తికమకలో యుటంకింతును. చిత్తగించి క్షమించిన క్షమింపుఁడు.

(1) ఈవాక్యరచనలో "నవ్వుతారు పిచ్చిమాటని" "సిగ్గుపడకుండా టారు" "మాలో పండితుడైనా మాటాడ లేడు." అని, వికటముగఁ బుచ్ఛాభిముఖముగఁ బోవునాశ్వికునికౌశలమును స్మరింపఁజేయుచు. ఏమిశయ్య; ఆంధ్రీసుభగసుందరవపుస్సౌకుమార్యమున కెంతకష్టప్రాప్తగతియో విజ్ఞులూహింపుఁడు. ఆంగ్లభాషాసంస్కారఫలము." They laugh that it is mad" అను నింగిలీషులోని "క్లాసు" సొంపు చూపించిరో. ఇట్టి"క్లాసుస్టైలు" నేఁ డందఱును "ఆంగ్లభాషాసంస్కారసమ్పన్నులు" ధారాళముగ వాడుదురు. "విన్నాది చెప్పినమాట లన్నీ బలే కట్టుతో వెంకమ్మ. దాని కున్నాది తమ్మున్మించిన సుందరులు లేరనే ఆత్మతృప్తి." ఇట్లస్తవ్యస్తము నపవ్యస్తము నప్రశస్తము నగురీతి భీతి గొల్పెడి. ఈ"క్లాసు"సెజ్జపైఁ దెచుఁగుపిల్లను బాడఁబెట్టి

"బజ్జోవే మాయమ్మి 'బజ్జోవె' నీవు,
బజ్జోవె యరవల పాపవు నీవు,
బజ్జోవె హాయిగా బడలికతీరా
బోజనిండా కాఫి పోసుకొన్నావె
గజ్జెలు మువ్వల్లు కడఁబెట్టినావె,
కజ్జగ పాలును మంటబెట్టవె॥ జోజో॥

అని లిరిక్కులస్పిరిట్టులో "వకసాంగు" విసిరేస్తా మ" ని యందురు. ఆంగ్ల భాషలోఁ బూర్వోక్తవాక్యరచన సొంపుగా వచ్చునేమో కాని యాంధ్రుల కట్టిరచన యనిష్టము నస్వాభావికము నగును. గద్యరచన వేఱు. పద్యరచన వేఱు. ఆంగ్లమునందును గద్యపద్యరచనములు భిన్నము లయ్యు నభిన్నత్వ మాకాంక్షించుచున్నారు. స్వాతంత్ర్యప్రియుల యతిచారము లట్టివి సంభవించుట భావదౌర్బల్యము. ఆచాపల్యము రాక్షసము. మనపురాణములలోఁ "దానే దేవుఁడ" నని మఱసిన ముష్కరరక్షోగణమున్నట్లును మఱియు 'గ్రీకురోము' చరిత్రలలో నట్టివా రున్నట్లును నెఱుంగుదుము. కంటిరే యతిస్వాతంత్ర్యేచ్ఛాపరిణామతుచ్ఛాకారము; అట్టిదుష్పరిణతియే నేఁడు మనదేశమునకును సంభవించె నని సకలశాస్త్రసమన్వితసమాలోచనాపరుల నిశితబుద్ధికి సుస్పష్టముగ స్ఫురింపకపోదని విమలధైర్యమున నందును.

(2) "ఈవాక్యములలో దేశభాషాభిమానులు వైకృతభాషలలో వ్రాసినగ్రంథములను మెచ్చుకొంటా రని తెనుఁగునకు గౌరవము సంపాదించేరు." అని తాత్పర్యము. కాని యీవాక్యములో దేశభాష వైకృతము, తెనుఁగు, భిన్నము లనియు వైకృతభాషలో వ్రాయుటవలనఁ దెనుఁగునకు గౌరవము వచ్చె ననియు నేదో భాషలో వ్రాయుటవలనఁ దెనుఁగునకు గౌరవము సంపాదించుట యెట్లో యనుసందేహమును దీర్చక మాటలకూర్పును దోఁచును. "రాముఁడడవులఁ దిఱిగి దాశరథినామము కీర్తిమంతము గావలయు నని లక్ష్మణాగ్రజుఁడు ప్రయత్నించెను." అన్న ట్లున్నది. పర్యాయపదముల "గాభరా" య ట్లుల్లేఖింపఁ జేసెనో; "దేశభాషాభిమానులు స్వభాషలో గ్రంథములను వ్రాసి గౌరవమును గూర్తురు." అని వ్రాయుటసొంపు. విషయము సంగ్రహముగ సుగ్రహమగును. "మెచ్చుకొంటా రని తెనుఁగునకు గౌరవము సంపాదించేరు." "కాని మెచ్చుకొనలే ద"ను వ్యతిరేకార్థస్ఫూర్తి గలదు.

(3) సూదులఁ బోలుకన్ను లంద మనియో వెగ టనియో వర్ణితములయ్యెను. అవకతవకలవవకల యని యిట్టివిషయముల నెఱుంగఁ బరభాష వాడుకొందము.

(4) "స్పర్శదూర మతిగమించెను" ముట్టుటకు నేని వలను గా లే దను తాత్పర్యార్థమునకుఁ గలిగిన రూప మది. స్పర్శదూర మైపో యెను. అనుటకు మాఱు గీర్వాణీధోరణీప్రదర్శనాభిలాషాతివేలకౌశల శ్లోకగా దూర మతిగమించె నని కూర్చిరి. అర్థప్రసన్నత సన్నగిల్లదా! ...లు వివేకింపుఁడు.

(5) వర్షమును 'రమ్ము. రమ్ము' అని పిలుచుచున్న ట్లాకులు కదు లుచున్నవి అనుతాత్పర్యమున కట్టిరచనమా సొంపు?

(6) బురదవలె మేఘము వ్యాపించుటలో రమణీయదర్శన మనియా కాక శాస్త్రరహస్యమా మఱి యస్వ్యప్రసక్తియా యిమిడి యున్నది? మేఘావరణకాల మెట్టిదో? పగలా, రాత్రియా? గమ్య మానమా? శేషాంశము నరయుఁడు. వర్షాశంకి, శకటమేమి? శంకించి బండిని గొంచుఁబోవుట యేమి? నిల్వుచావడియా నిల్చుచావడియా (Carts stand) అయి యుండునా? సేతుపతుల శకటసారథులపిల్ల-పాలకుల కీపిల్ల దిక్కుమాలినపిల్లయే యగును. సేతుపతుల... పదము చేఁదుఁబొట్లమో యేదో యనిపించుకొనుటయే నేఁటిరచనాచిత్రము. 'పసిపిల్ల యెనిమిదేఁడ్లబాలిక, ఒక్కతె యా యిద్దఱా! వయోగణన మేల? పసిపిల్లను జేయుటేల; 'శారదాబిల్లు తొందఱలోని యావేశరచ నమా! ఆపసిపిల్లతోఁ బ్రసంగములోనికిఁ దిగెనఁట. ఎంతవింత, ఇఁక నెందులోనికి దింపునో? ఏమో.

7. చిన్నికన్నీటి బొట్లు చల్లనిగాలి తెచ్చెనఁట. కాని చచ్చె నన లేదు. ఆతెచ్చుట యనువ్యాపారమును జేసినవా రెవరు? గాలియే కదా? కన్నులనుండి గాలి లేచి పోవుచున్నదా? చచ్చె నని వర్ణించు టయే ప్రకృతమా? "నేచురలు" (Natural) మచ్చా? పరిశోధనా ప్రాగల్భ్యమా! ఇది యేఁడవది సార్థవ్యంజక మగుచున్నది.

8. మీనాక్షియొక్క కదలిక. అచ్ఛాంధ్రపదీకరణసరణి, ఆకదలి క దైహికమా మానసికమా! ఏపదము లుపయోగించిన నర్థవ్యక్తి యగునో యూహింపుఁడు. "చెప్పకున్న యర్థము" చెప్పకు నేయర్థ మైన యెడల లెస్సగనుండెడిడి. వ్యావహారికభాషాభూషణపదమును మాను

దురా ? అపార్థప్రతీతి గలరచనములు శతసహస్రములుగఁ గలవు. సంప్రదాయజ్ఞుల కవగతము లయ్యుఁ దెలుపకయున్నారు. భాషాభివృద్ధిఁ గోరువారు తెల్పవలసినదే.

9. కప్పుకొని "లోని తనదేహము" ముడుచుకొన్న దనిరి. పాఠకుల కేమితోఁచునో యూహింపుఁడు. "లోని-తన" శబ్దములసంబంధము "దేహ"శబ్దముతోఁ గూర్చియే యర్థమును బ్రసన్నము గావించిరో!

10. "మఁసులోతులు"- క్రొత్తదారి, రసప్రవాహినీరమణీయము ల్ప. ఆఁగ్లాంధ్రావిభాషావైదుష్యసంపాదనాబృహత్ఫలము.

11. పెద్దయూపిరి (నిట్టూర్పు) తీసుకొన్నది. సాధారణము నిట్టూర్పులు విడుచుట సంభవ మగును. కాని "తీసుకొనుట" నపరచన మయి యుండును. ఏకాగ్ర్యంబున నాలోచనానిమగ్నస్థితిలో నెవ్వరైనఁ గుంభించి యప్పుల విడుచుట యనుభవగోచరమే. దీని నెట్లు సమర్థింతురో?

12. "రాజబాట"- వ్యావహారికశుద్ధికొఱకా ?

13. "చప్పని వడగల్లు" రుచివర్ణన మెట్టిలాభమో. బాలుర యాసక్తిని విస్ఫురింపఁజేయుటకా ? స్వభావోక్తిని వర్ణించుటకా: తియ్యని వడగల్లుగాదు సుఁడీ యని హెచ్చరించుటకా యీరుచివర్ణనము ?

ఇట్టి వాక్యరచన యేమిహాయి యిచ్చునో నాకెఱుకలేదు. "పాశ్చాత్యభాషాసంపర్కం వల్ల భావౌదార్యం వారికి వుండవచ్చు." అని యనుకొను వారియహంకారమునకు మితిగలదా ? భావౌదార్యమునకును బాశ్చాత్యభాషాసంపర్కమునకును నేమిసంబంధము? వీరిదృష్టికిఁ గేవలప్రాచ్యపండితులు భావదరిద్రులుగఁ గాఁబోలు గోచరింపఁబడుదురు. ఆగోచరత్వ మాగోచారఫల మగును.

భావ మనునది యుండినఁ దదౌన్నత్యముఁ దదౌదార్యముఁ దదౌత్కృష్ట్యమును నింకను గల్యాణగుణగణపరంపర లెల్లఁ బ్రాచ్యవాఙ్మయసంస్కారఫలములై యుండును, గాని, పాశ్చాత్యవాఙ్ముఖంబున నేర్పఁదగినదిలేదు. వెండియు లేదని 'మాక్డొనల్డు' పండితుఁడే యంగీకరించెను. ఇఁక నీయావేశావిష్టుల యత్యుక్తులతో మనకుఁ బనియేమి ? విస్పష్ట విని వేదక ప్రసంగములను శాస్త్ర్యమాపాతు లగుపారికుండను. ఆంగ్లవాస

సాఫలము. ఆంగ్లభాషోచ్చారణకు రమణీయత యథాశైథిల్యముగ నుం
డును. "Easterners are born philosophers" అను వాక్య
ముత యస్పష్టముగఁ బలికిన నంతరమణీయత సుప్రకాశితమగును. అది
వారికి సొంపు. మనకుఁ గాదు. అస్పష్టతారమణీయోచ్చారణాపూర్వక
భాషాభ్యాసఫలంబుగ మనసాహిత్యమునందును దత్తత్సంస్కారలవము లం
కురించుచున్నవి. ఆయంకురములపొంకమే నేఁటి భాషాపటిమ. కట్టా!

రచనావైషమ్యమును బ్రయోగనైపుణియును వీరి కలవడనికా
రణ మాదేశభాషలోఁ దగినంతసంప్రదాయసిద్ధపరిచయంబు కొఱవడు
టయే యనఁదగును. తిక్కన్నగారి రచనారీతి ననుకరింపవలయు నని కోరి
'షెల్లీ షేక్స్పియరుల' యొడ నాశ్రయింతురు. ఈసాంకర్యమే నేఁటి
భాషాస్వరూపము.

నిష్ప్రయోజనముగ విశేషణముల నతికించుటయుఁ దేటతెనుఁ
గున వ్రాయుచు నొకచో గీర్వాణాడంబరమును జూపుటయుఁ దనుభ
యరీతి సమ్మేళనాలాలిత్య మెఱుంగకపోవుటయు నేఁటిరచనములయందలి
విశిష్టలక్షణము. "వర్షాకాలగాఢ నీలావిలశర్వరీమధ్య వేళాగగనభా
గపరివ్యాప్తకాలమేఘగర్భభేదియైన సౌదామిని మెరసి" అనువాక్యభా
గమును విలోకింపుఁడు. పూర్వమున సాధారణపదసంఘటన ముండియుం
డి మెఱయునప్పటికి సాంస్కృతికప్రభము మెఱసెను. చల్లనిమాటలా
డుచుఁ గోపప్రలాపము గావించిన ట్లారీతి విచ్ఛేద మేలయ్యెనో? చిమ్మ
చీకటిలో మెఱసిన దని తెల్పుటకే యగుచోఁ గాలమేఘము మహాప్ర
ళయము ను స్మరింప నేల? ఇంతకును జిరకాలవ్యవధాపిత స్మృతిసూచనా
వర్ణన మటఁ బ్రకృతము గదా దానిని బూర్వరీతి వర్ణింప నేల? గగనప్రదే
శము ను "పరి"త్యుపసర్గము ను నిష్ప్రయోజనములు. కాలమేఘము
భ్రమాస్పదము. రచనాతులితభంగి వికటము. ప్రారంభమునుండి యు
నట్లుభయభాషాకైవల్యరచనము గావించినచో రచనాసామాన్యస్వరూ
పావగమనానంతరము భావనారథము క్షుణ్ణమార్గమునఁబడి పోవునట్లుండి
నిమ్నోన్నతప్రదేశగమనావయవిక్రమము లేక గమ్యస్థానమును జేరు
ను. అట్లుగాక యులఁతియులఁతిమాటలఁ దేటతెనుఁగు సొంపు జానుతెలుఁ

గుపలుకుల పొందికలఁ గూర్తు మనుకొని నిరర్థకోపక్షీణశక్తికగీర్వాణ శబ్దయోజనాసామర్థ్యమును జూపనేల? పోనిండు. వర్షాకాలము వర్ణింప మొదలిడి నాయికల నందఱ నాహ్వానించెను. కాని యుచితాలంబనము లేదు. స్వాధీనపతికలను బోలి మయూరములు పురి విప్పుకొన్న వఁట. ఏజాతివో? గగనలక్ష్మి యభిసారిక యయ్యెనఁట. లక్ష్మీశబ్ద మొదులకో? తికమకల కూర్పు లీనాఁటివచనరచనలో విశేషముగ నున్నవి. ఇఁకఁ బద్యములు గేయములు నరయుద మన్న మఱియు వింతగనున్నవి.

చంద్రాష్టోత్తరైకశతకస్తవము.

సంస్కృతములో సూర్యశతకమువలె నిదిచంద్రశతకము- చంద్రశతకములు తెలుఁగులోఁ గనఁబడవు. సూర్యశతకము లున్నవి. శతకములు తెలుఁగులోవలె సంస్కృతమున మకుటము నియమముగా నుండుటలేదు. శతకములు సాధారణముగా భక్త్యతిశయమునఁ దత్తద్దేవతలను నుద్దేశించిన ప్రార్థనలును, స్తోత్రములును, గాక నీతిమతవైరాగ్యబోధకములుగాఁ గూడఁ గలవు. తెలుఁగులో శతకములు, సంస్కృతములోఁ గావ్యములలోనిసర్గములవలె నేకవృత్తముననే నడచును. కావ్యములలోనేకాని శతకాదిస్తోత్రములలో సంస్కృతమున నేకవృత్తనియమము తఱచు లేదు. కృష్ణహరిత్రిశతిఁ జూడుఁడు. ఈచంద్రశతకమును నట్టిదిగానే యున్నది. ఇది స్తోత్రరూపముగా లేదు. చంద్రవర్ణనముతో నిండియున్నది. ఇది పరిషత్పుస్తకభాండాగారములోఁ గనఁబడినది. శతకము ౧౦౮ శ్లోకములు లేవు. ౬౦ ౧౦౦ నకుమఁ గొన్నిశ్లోకములు లోపించినవి.

కవి యతిప్రాచీనుఁడు కాఁడేమో కాని వర్ణనములు ప్రాచీనకవిమార్గముననే యున్నవి. కవినామము శ్రీశైలము వేంకటార్యుఁడఁట:—

శ్రీశైలవంశకలశోదధిశీతభానో
రణ్ణార్యదీక్షితమణే స్తనయ స్తృతీయః
శ్రీవేఙ్కటార్యకవిరాడ్విబవాధ్య మిన్దో
రష్టోత్తరైకశతకస్తవ మాదియానోః.

అని శతకముచివర నున్నది. వ్రాఁతతప్పులు గలవనుట కీశ్లోకములలోఁ గొంత యాధారము కనఁబడును. శతకస్తవ మని శ్లోకములోనున్నది. తెలుఁగుశతకములోని స్తవమువంటిది కాదు. వర్ణనలే స్తవములు. సంబోధనములు శతకములలోవలె అంబ, దేవి, దేవ, యిత్యాదులును లేవు. శతకమన నూటుశ్లోకము లుండుటయే యిచట చూడవలసినది.

పరిషత్పుస్తకభాండాగారములో నిదియొక్క ప్రతియే కలదు. సంపూర్ణప్రతి యెవ్వరియొద్దనైన నున్నచోఁ బంపఁగోరుచున్నాఁడను. కవిచరిత్రాదులు దెలిసినఁ దెలుపవేఁడుచున్నాఁడను. ఇది మఱియెచ్చటనైన నచ్చుపడినదేమో నేను దెలిసికొనలేదు. అవియు నెఱిఁగినవారు తెలుపఁ బ్రార్థన. కొన్నికొన్నిశ్లోకములు దీనిలోఁ జేర్చుచున్నాఁడను. చిత్తగింపవలయును. తప్పులు సవరించి వ్రాసినవారికిఁ గృతజ్ఞుఁడను.

శ్రీమద్రమారమణపాదనఖాంశుకాశి
రిన్దుచ్ఛలాన్మ్యసరిదమ్బుసి పర్యణాసీత్
తస్మిన్ ధృతే శిరసి శూలభృతాళికాగ్ని
ధూమాంకురోక్త ఇవ భాతి తదన్తరఙ్కః.

ఇనసఙ్గమనాదుదీర్ణగర్భా
దధతీ శైశిరపత్త్రపాణ్డిమానమ్
అమృతాంశుసుతం ప్రసూయ దృష్ట్యై
జగతా మంజన మాదధాదివైన్ద్రీ.

ఐన్ద్రీ వియజ్జలనిధే రుడుమౌక్తికాని
వ్యాకృష్య నావ మభిపూర్య చ ముద్రయన్తీ
ఉద్ధృత్య రశ్మిభి రిమాం ప్రకటీకరోతి
భూయః పురః సుమనసాం శశికైతవేన.

ఇనే పరాశావ్యసనేన యాతే
వృథా ద్వియోగాతపధూననాయ
శితాతపత్రం తుహినాంశు దమ్భా
దైన్ద్రీ శనైరఞ్చవినీలశృఙ్గమ్.

అమ్బరసరిదమ్బుజమివ
చుమ్బిత మణుబమ్భరేణ వినివిశ్య
జనవశ్య కజ్జలోజ్జ్వల
శుక్తిరివ వ్యోమ్ని భాతి హరిణాఙ్కః.

అయుక్తైణప్రాణోన్మథన మిహ రాజ్ఞో ద్విజపతే
రయుక్తం మత్వా సత్వ్వనిశదమివస్థాప్య ముపురః

ఇమం దోషం గర్భీకృత మసహమానైరివ జనైః
కళఙ్కః ప్రఖ్యాతే ప్రతిదిన మసావుజ్ఝతి కళాః.
గవాం పత్యా కృష్ట్వా గతవతి నభో జాఙ్గలతటీం
తమోవర్షైస్సిక్తాం భృశ మవయతారాలబలినా
అమేవ్యాజాదుప్తే ష్వతిరుచిరబీజేషు ఫలితే
ష్వసౌ విన్దూ రాశి ర్విహిత ఇవ ముద్రాఙ్కిత ఇవ.
కరదళనమయేవ స్యన్దనే నేన్దునామ్నా
గగనవన ముదఞ్చత్తారకాకోరకాఢ్యమ్
ప్రవిశతి హి మనోభూ ర్లక్షితాత్మా తదన్తః
కరకుసుమశరౌఘాన్ పాన్థకాన్తాసుముఞ్చన్.
భిక్షాపాత్ర ముదఞ్చ దమ్బర సదా మాలోక్య భూయః క్షుధాం
శుష్యన్తీషు పుర శ్చకోరతరుణీ ష్వన్త స్సమాదిత్సుషు
ప్రాచ్యైవ్యైకైకకరేణ చోడుకబళశ్రేణీంతు విశ్రాణితాం
జగ్ధ్వా స్వాన్త గతాసు ముద్రిత మిదం చన్ద్రాత్మనాద్యోతతే.
కాలాత్మనా స్వభువి సూక్ష్మతయా ప్రకాశ్య
పశ్చా ద్వితత్య నిజరూప మధోనిధాయ
పాతు తమో బలి శిరస్యమువ్యాప్యతి ద్రా
క్త్రిశాళనామ్బు కలశః కి మజస్య చన్ద్రః.
కిం పద్మినీ కృతపరిత్యజనా ద్వియోగ
వహ్నే రుదేష్యత ఇవాంతరుదీతధూమ,
అజ్ఞాత్మనా లుఠతి చన్ద్రమసి స్వదేహే
స్ఫూర్తిశ్చ తత్ర విరహోద్ధిత పాణ్డిమేవ.
మనోజేన స్థితో ప్యుదయగిరి శిరస్యధ్వగవధూ
వధాయైవాకర్ణాంచలకృత గణేనోస్రవిశిఖాన్
ప్రయుఞ్జానేనాపర్తిత మివధనుః పౌష్పముదితం
విధోర్బిమ్బం తస్మిన్ స్వతను రపి దగ్ధ్వాప్యత ఇతి.

కర్షం కర్షం గతవతి నభస్త్వా మినే కర్షకే ద్రా
గస్తధ్వా న్తచ్ఛలకదళికాజాల మాసజ్య తస్మిౕ
తారావ్యాజా దుదితవిమలస్మేరకర్పూరఖణ్డా
న్నైన్ద్రీరాశం శశధరమిషాత్పుర్వతీ కిం సమిన్ధే.
విష్ణోః పదం జగతి తావక మిత్యవేక్ష్య
పుష్పాంజలిః కిముకృతః పురతో మఘోనా
తత్రాన్తరాళ తులసీదళ మేవసార
సౌరభ్య జృమ్భిత మితీన్దుత లేజ్కమాహుః.
కృత్వాద్రిమాచలకుచోపరికఞ్కతేన
కృష్ట్వాద్య సన్తమస కున్తలజాల మైన్ద్రీ
సంగ్రథ్య చాథ పరతః పురఇన్దునామ్నా
తత్కఞ్కతం ద్విరదదన్తమయం విధత్తే.

విజ్ఞుల కీశతక మిదివఱకుఁ దెలిసియేయుండును, గాని, నావంటి కొందఱకు దీనివిషయము తెలియకపోవచ్చును, వారికిఁ గొంత యానందము గల్గించు ననుతలంపుతోఁ బ్రకటించితిని.

క్రొ. సూర్యరావు.

భాసనాటకములు.

కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ. బి. ఎల్. కాకినాడ.

ప్రతిమాభిషేకములు—

ఈరెండునాటకములు రామాయణేతివృత్తము ననుసరించునవి. ప్రతిమానాటకమునఁ గరుణరసము బాగుగఁ బోషింపఁబడినది. రాముని యందు ధర్మవీరరసము చిత్రింపఁబడినది. భరతుఁడు సీతాపహరణ మె ఱుగుటయు, రామునికి ఋష్యాశ్రమముల రాజ్యాభిషేక మొనర్పఁబడు టయు, భరతుఁడు ప్రతిమాగృహమున దశరథునిప్రతిమను గాంచుటయు మూలకథయందు గన్పడవు. మఱియు శత్రుఘ్నలక్ష్మణు లభిషేకఘటం బులను దాల్ప దశరథుఁడు స్వయంబుగ ఛత్రంబును బట్ట మంథర యా తనిచెవిలో నేదియో పల్కెనని యనియు, నంతఁ బట్టాభిషేక మాఁగెననియు గలదు. ఇది రామాయణకథకు విరుద్ధము.

"శత్రుఘ్నలక్ష్మణగృహీతఘటేభిషేకే
ఛత్రే స్వయం నృపతినా రుదతా గృహీతే
సంభ్రాంతయా కిమపి మంథరయాచ కర్ణే
రాజ్ఞిః శ్శనై రభిహితం చ న చాస్మిరాజా." ౧

సీతాపహరణమునకుఁ బూర్వమురామరావణులసంభాషణము (పం చమాంకము) మూలకథావిరోధమై యున్నది.

రామాయణకథ నిట్టిమార్పులతోఁ బ్రతిమాభిషేకములఁ గవి వర్ణించియున్నాఁడు. రామునియొక్క బాల్యము నేనాటకమునను వర్ణించి యుండలేదు. బాలచరిత మను నాటకమున రాముని బాల్యమును వర్ణిం చియుండు నని కొంద అభిప్రాయపడుచున్నారు. సాహిత్యదర్పణమున (6-85) బాలచరితములోని దని పరశురాముఁడు శ్రీరామునితోఁ బలి కిన శ్లోక మీయఁబడినది. భాసుని దని చెప్పఁబడి యుండలేదు.

"ఉత్సాహాతిశయం వత్స తవ బాల్యంచ పశ్యతః
మమ హర్ష విషాదాభ్యా మాక్రాంతం యుగప న్మనః

భాసుఁడు రెండు బాలచరితములను రచియించి యుండెనా? ఇది విమర్శనీయము. కృష్ణచరితము మాత్రము మనకు లభించినది.

ప్రతిమానాటకమున రాముని రాజ్యాభిషేకసందర్భమున శ్రీరామ దశరథుల భావమును గవి చక్కగ వర్ణించియున్నాఁడు.

"సమం బాష్పేణ పతతా తస్యోపరి మమాప్యధః
పితుర్మే క్లేదితౌ పాదౌ మమాపి క్లేదితం శిరః. అంక-1-6

పట్టాభిషేకవిఘ్నము నెఱుంగక సీత పరిహాసమునకై తనచెలి కత్తె లుంచిన నారచీరల ధరింపఁగోరుటయు 'హళా! కింను ఖలు మమాపి తావ చ్ఛోభతే' అనుటయు భావికథను రమణీయముగ సూచించుచున్నది. కంచుకి రామునితో నతనికి వనవాసము కైకేయిచే విధింపఁబడిన దని చెప్ప, నతఁడు కైకేయి యందుఁ గనఁబఱచిన గౌరవ మాతనియౌదార్యమును వ్యక్తీకరించుచున్నది. సీతాలక్ష్మణభరతాదుల పాత్రములు రామాయణమునందువలెనే చక్కగఁ జిత్రింపఁబడినవి. సీతాలక్ష్మణులు భరతు నరణ్యమునఁ జూడఁగనే రాముఁ డని భ్రమించి విస్మయావిష్టులైరను కథ యేల కల్పింపఁబడియెనో తెలియకున్నది. ఒకవేళ భరతుఁడు పుట్టినది మొదలు మాతులుని గృహమున నుండె నని కవి యభిప్రాయమైయుండునా? శ్రీరాముఁడు సీత నరణ్యమునకు రావల దని వారింప లక్ష్మణుని నియోగించును. అతఁడు రామునితో 'నోత్సహే శ్లాఘనీయే కాలే వారయితు మత్రభవతీమ్.

అనుచరతి శశాంకం రాహుదోషేపి తారా
పతతి చ వనవృక్షే యాతి భూమిం లతాచ
త్యజతి నచ కరేణుః పంకలగ్నం గజేంద్రం
వ్రజతు చరతు ధర్మం భర్తృనాథా హి నార్యః. 1-15

అని పల్కుటయు, సీత దన్ను నివారింప నామెతో లక్ష్మణుఁడు పల్కినవాక్యములును సరసములై యొప్పారుచున్నవి.

"గురోర్మే పాదశుశ్రూషాం త్వమేకా కర్తుమిచ్ఛసి 1-17
తవైవ దక్షిణః పాదో మమ సవ్యో భవిష్యతి.

దశరథుని మరణానంతరము భరతుఁ డయోధ్యానగరమునఁ బ్ర వేశించును. ఇట రథవేగవర్ణనమును గనుఁడు-

ద్రుమా ధావంతీవ ద్రుతరథగతిక్షీణవిషయా
నదీవో ద్వృత్తాంబు ర్నిపతతి మహీ నేమివివరే
అరవ్యక్తి ర్నష్టా స్థితమివ జవా చ్చక్రవలయం
రజశ్చా శ్వోద్ధూతం పతతి పురతో నానుపతతి—ప్రతిమా. 3.2

కాళిదాసుఁడు శాకుంతలమున దీనినే విపులీకరించి
"అశ్వోద్ధతై రపి రజోభి రలంఘనీయా
"ధావం త్యమీ మృగజవాక్షమయేవ రథ్యాః" అనియు 1-8.
"య దాలోకే సూక్ష్మం వ్రజతి సహసా త ద్విపులతాం
యదర్ధే విచ్ఛిన్నం భవతి కృతసంధాన మివతత్
ప్రకృత్యా యద్వక్రం తదపి సమరేఖం నయనయోః
నమే దూరే కించిత్ క్షణ మపి నపార్శ్వే రథజవాత్'
అనియు రచించినాఁడు. 1-9

భరతుఁడు శ్రీరాముని రాజ్యమును మరలఁ గైకొనుమని ప్రార్థింప రాముఁడు రఘుకులసదృశముగఁ బలుకును.

"పితు ర్నియోగా దహ మాగతో వనం
న వత్స! దర్పా న్న భయా న్న విభ్రమాత్
కులంచ నః సత్యధనం బ్రవీమి తే
కథం భవాన్ నీచపథే ప్రవర్తతే. 4-10

సప్తమాంకమున సీతారాములు తమపూర్వవృత్తాంతమును స్మరించుట భవభూతి యుత్తరరామచరితమునఁ జిత్రనిరూపణాంకమునఁ గైకొనెనని మన మూహింపవలసి యున్నది.

రామః- మైథిలి! అపిజానాసి పూర్వాధిష్ఠిత మస్మాకం జనస్థానమాసీత్
అప్యత్ర జ్ఞాయంతే పుత్రకృతకావృక్షాః.

సీతా- (ధ్యాయ) జానామిజానామి! అవలోకిత పత్రకా ఉల్లోకయితవ్యా ఇదానీం సంవృత్తాః.

రామః- ఏవ మేతత్ । నిమ్నస్థలో త్పాదక హ కాలః, మైథిలి- అప్య

పలభ్యతే స్య సప్తపర్ణస్యధస్తా చ్ఛుక్లవాససం భరతం దృష్ట్వా పరిత్ర స్తం మృగయూథ మాసీత్.

సీతా- ఆర్యపుత్ర ధృఢం ఖలు స్మరామి.

రామః- అయంతు న స్తపస్తః సాక్షీభూతో మహాకచ్ఛః అ త్రాస్మాభి రాసీనై స్తాతస్య నివపనక్రియాం చింతయద్భిః కాంచనపార్శ్వనామ మృగో దృష్టః.

సీతా- హం ఆర్యపుత్ర మాఖలు మాఖ ల్వేవం భణితుమ్.

రామాభిషేకముతో సప్తమాంకము ముగియును. అభిషేకనాటకమునఁ గిష్కింధకాండానంతరవృత్తాంతమును రూపకముగ రచియించి, కవి సీతాపహరణాదికమును ప్రతిమానాటకమునఁ జిత్రించినాఁడు. సీతాపహరణము, జటాయువధయుఁ బ్రతిమానాటకమందే కలవు. అభిషేకమునఁ బ్రథమాంకమున వాలివధయు సుగ్రీవాభిషేకమును ద్వితీయమున హనుమంతుఁడు లంకం బ్రవేశించి సీతతోడ భాషించుటయుఁ దృతీయమున నక్షకుమారాదుల నిర్జించుటయు రావణునికి హిత ముపదేశించుటయుఁ జతుర్థమున విభీషణశరణాగతియుఁ బంచమాంకమున నింద్రజిత్తువధయును, షష్ఠాంకమునరావణవధయును రామాభిషేకము వర్ణితములు. ఈనాటకము నందును రామాయణము కొలఁదిమార్పులతో ననుసరింపఁబడినది.

'ఏకవేణీధరా దీనా' అను రామాయణమునందలి సీతావర్ణనము

"అసితభుజగకల్పాం ధారయం త్యేకవేణీం
కరపరిమితమధ్యా కాంతసంసక్తచిత్తా
అనశనకృశదేహా బాష్పసంసిక్తవక్త్రా
సరసిజవనమాలే వాతపే విప్రవిద్ధా. 2-8

అని మార్పఁబడినది. సీతావియోగపరిఖిన్నుఁ డగురామునివర్ణనము నట్టిద.

"అనశనపరితప్తం పాండుసక్షామవక్త్రం
తవవనగుణచింతాపీతలావణ్యలీలమ్

వహతి విగతధైర్యం హీయమానం శరీరం
మనసిజశరదగ్ధం బాష్పపర్యాకులాక్షమ్. 2-21

'మానుషం రూప మాస్థాయ', 'మానుషీం తను మాస్థితా' అను వి వాల్మీకమునుండియే గ్రహింపఁబడినవి. రామాయణ నాటకములయం దు గవి యెట్టి స్వతంత్రతను జూపియుండ లే దని కీత్ గారు తమసంస్కృత నాటకచరితమున వ్రాసిరి. కాని వింటర్నిట్జిగారి యభిప్రాయ మిందుల కు వ్యతిరేకము. రామాయణకథ ననుసరించి భాసమహాకవి పాత్రపోష ణ మొనరించియుండుటచే నట్టిస్వతంత్రత కవకాశము లేదని చెప్పనగును. ముఖ్యవిషయముల నితివృత్తము రామాయణము ననుసరించుచున్నది. తృతీయాంకమున సీతాహనుమంతుల సంభాషణమున హనుమంతుఁడు సీతను, దనభుజంబున నిడి రామునికడకుఁ గొనిపోవుదు ననుటయు, సీత పరస్త్రీజనోచితం బగుసమాధాన మొసంగుటయు నిట విడువఁబడినది. 'భద్ర! ఏతాం మేఽవస్థాం శ్రుత్వా ర్యపుత్రో యథాశోకపరవశో నభ వతి, తథా మే వృత్తాంతం భణ' అను సీతావచన మామెపాత్రమునకు వన్నెవెట్టుచున్నది.

చతుర్థాంకాంతమునఁ గలసూర్యాస్తమయవర్ణనమును, గ్రంథాం తమునఁ గలశ్రీరామస్తుతియు భాసమహాకవియొక్క కవితానైపుణ్యమును విశదీకరించుచున్నవి.

"అస్తాద్రిమస్తకగతః ప్రతిసంహృతాంశుః
సంధ్యానురంజితవపుః ప్రతిభాతిసూర్యః
రక్తోజ్జ్వలాంశుకవృతే ద్విరదస్య కుంభే
జాంబూనదేన రచితః పులకో యథైవ —(4. 23)

బ్రహ్మా తే హృదయం జగత్త్రయపతే! రుద్రశ్చ కోపస్తవ
నేత్రే చంద్రదివాకరౌ సురపతే! జిహ్వా చ తే భారతీ
సబ్రహ్మేంద్రమరుద్గణం త్రిభువనం సృష్టం త్వయైవ ప్రభో
సీతేయం జలసంభవాలయరతా విష్ణు ర్భవాన్ గృహ్యతామ్
(6—31).

మగ్నేయం హి జలే వరాహవపుషా భూమిస్త్వయైవోద్ధృతా
విక్రాంతం భువనత్రయం సురపతే! పాదత్రయేణైవ యా (6-31)

బాలచరితము:— ఈనాటకమున నయిదంకములు గలవు. కంసవధము వఱకుఁ గృష్ణుని బాల్యక్రీడలు వర్ణితములు. పురాణములయందుఁ గృష్ణుఁ డష్టమగర్భజనితుఁ డని యుండ నిం దేడవవాఁ డని మార్పఁబడినది. అందులకుఁ గారణ మూహ్యము. ప్రథమాంకమున నారదాగమనము, వసుదేవుఁడు కృష్ణుని నందగోపుని కిచ్చుటయు, ద్వితీయమునఁ గంసుఁడు యశోదబాలికం జంప యత్నింప నామె కార్త్యాయని యై సపరివారముగ నిష్క్రమించుటయుఁ గలదు. తృతీయాంకమునఁ గృష్ణుని బాల్యక్రీడావర్ణనమును, నరిష్టర్షభహననమును, గోపికలతో హల్లీసకనృత్యమును, చతుర్థాంకమునఁ గాళియభంజనమును వర్ణింపఁబడినవి. పంచమాంకమునఁ గంసవధయు, నారదస్తుతియుఁ గలవు. దూతవాక్యమునఁ గృష్ణునితోఁ జక్రాద్యాయుధములు సంభాషించు నెట్లు వర్ణింపఁబడినదో యట్లే బాలచరితమునందుఁ గార్త్యాయనియుఁ గుండోదర, శూలనీలమనోజవాదులును, శాపాధిదేవతయుఁ బాత్రత్వమును బడసినవి. ఇట్టిపాత్రములు భాసనాటకములఁ దక్క మఱియెందును గానము- యోగమాయయే కార్త్యాయని యనియుఁ గృష్ణబలదేవులు దామోదరసంకర్షణు లనియుఁ జెప్పఁబడినది- నందగోపుఁడు తనమృతశిశువు నర్ధరాత్రమున యమునానదీతటమునకుఁ దెచ్చుటయు, నట వసుదేవసూనుఁ డగు కృష్ణుని గైకొని తనగృహంబున కరుగుటయుఁ గృష్ణునిప్రభావమున నా మృతశిశువు జీవింప వసుదేవుఁ డామెను గైకొని దేవకి కిచ్చుటయు భాగవతాంతర్గతకథాభాగమునకు భిన్నముగ నున్నది. భాసమహాకవికి నంధకారవర్ణన మనినఁ గడుం గడు నిష్టము.

అవిమారక చారుదత్తముల నంధకారము హృద్యముగ వర్ణింపఁబడినది. (అవిమారక-అంక-3 ; చారుదత్తము-అంక-1) బాలచరితమునందుఁ గూడ నంధకారవర్ణనము గలదు.

"అహో బలవాంశ్చాయ మంధకారః- సంప్రతిహి-

లిమ్పతీవ తమోఙ్గాని వర్షతీ వాఞ్జనం నభః

అసత్పురుషసేవేవ దృష్టి ర్నిష్ఫలతాంగతా. (15)
అహో తమసః ప్రభుత్వమ్.
అప్రకాశా ఇవ దిశో ఘనీభూతా ఇవ ద్రుమాః
సునివిష్టస్య లోకస్య కృతో రూపవిపర్యయః. (16)
సంప్రతిహి మహిషశతసంపాతసదృశ మహో బలవదంధకారమ్.
దర్దిననివిష్టజ్యోత్స్నా రాత్రి ర్వర్తతే నిమీలితాకాశా
సంప్రావృత ప్రసుప్తా నీలనివసనా యథా గోపీ. (19)

భాగవతమునందు వలె శ్రీకృష్ణుని శృంగారచేష్ట లిందువర్ణితములు గావు. అసభ్యములని కవి వానిని వదలి యుండునా? కవి నాటకపాత్రములయందు రాధను గూడఁ జేర్చియుండలేదు. భాసునికాలమునకే కృష్ణుఁడు నారాయణుని యవతార మని యంగీకరింపఁ బడినటుల దూతవాక్య, దూతఘటోత్కచ, బాలచరితములవలనఁ దెలియు ననియు, రామాదు లవతారపురుషులుగఁ బరిగణింపఁబడిన తరువాతనే యీనాటకము లుద్భవించిన వనియుఁ బాశ్చాత్యులు వ్రాయుచున్నారు. బాలచరితమునందలి కథ హరివంశ, విష్ణుపురాణ, భాగవతపురాణములఁ గల కథకు భిన్నముగ నున్నది.

చారుదత్తము— ఈనాటకమున వసంతసేన విటశకారులచే ననుగమ్యమాన యగుటయుఁ జారుదత్తుని యింట నాభరణముల దాఁచుటయు, సజ్జలకుఁడు వాని హరించుటయు మున్నగు మృచ్ఛకటికాంతర్గతకథాభాగములే వర్ణింపఁబడినవి. చారుదత్తమృచ్ఛకటికములయం దేది పూర్వకమో యిదివఱలోఁ జర్చించి చారుదత్తమే మృచ్ఛకటికమునకు మూల మని నిర్ణయ మొనర్పఁబడినది. ఆలంకారికులకు మృచ్ఛకటికమే గాక చారుదత్తముగూడఁ దెలియు ననియు, నభినవగుప్తాదు లుదాహరించిన దరిద్రచారుదత్త మిదియే యనియుఁ బ్రథమాంకమునందలి దారిద్ర్యవర్ణన మట్టినామమునకుఁ గారణ మనియుఁ దెలుపఁబడినది. చారుదత్తమసంపూర్ణము- దొరకినంతవఱకుఁ గథాభాగము మృచ్ఛకటికమునందలి మిగిలినయంశములవలెఁ గల్పనావైచిత్రి లేక స్వభావసిద్ధముగ నున్నది. శ్లోకములు విరళముగ నున్నవి. చారుదత్త మసంపూర్ణముగ నుం

డుటవలననో, చతుర్థాంకమునకీవలి గ్రంథభాగముసళించుటవలననో, శూద్రకుఁడు మృచ్ఛకటికమును రచింపవలసివచ్చెననియు, నది యెట్లున్నను మృచ్ఛకటికముకంటెఁ జారుదత్తము ప్రాచీన మనియు వింటర్నిట్జిగారి యభిప్రాయము.[1] విమర్శకులలోఁ పెపరోటీ మున్నగువా రూహించినట్లు చారుదత్తము మృచ్ఛకటికమునకు సంగ్రహము కాదు. నటకులచే సంగ్రహ మొనర్పఁబడిన నాటకభాగమును గాదు.

అవిమారకము:—ఈనాటకమునందలి యితివృత్త మెచటినుండి గైకొనఁబడినదో తెలియుటలే దనియుఁ గథావాఙ్మయమునుండి గ్రహించి కవి దీనిని రచియించియుండు ననియుఁ బాశ్చాత్యవిమర్శకు లూహించుచున్నారు. కథాసరిత్సాగరమునఁ గల (లంబ. 16. తరం. 2) కురంగి కథయే దీనికి మూల మని తోఁచుచున్నది. సుప్రతిష్ఠిత నగరాధిపతి యగు ప్రసేనజిత్తునకుఁ గురంగి యనుకొమరిత గల దనియు నామె తన్ను రక్షించిన యంత్యజుని వలచె ననియు, నామెను వివాహమాడ నుపాయంబు గానరామి నాతఁడు మరణోద్యోగి యై యుండ వైశ్వానరుఁడు ప్రసేనజిత్తునకు స్వప్నంబునఁ గాన్పించి యాతఁడు తనకొమరుఁ డని తెలుప, ప్రసేనజిత్తు కురంగి నాతని కొసంగి వివాహ మొనర్చె ననియుఁ గథాసరిత్సాగరమునందలి కథయై యున్నది. అవిమారకనాటకమునఁ గురంగి యవిమారకుని మేనమామ యగు కుంతిభోజుని కొమరిత. దీర్ఘతపసుని శాపముచేఁ బ్రచ్ఛన్నరూపమును దాల్చి యంత్యజుఁడై కుంతిభోజుని పురమున నివసించుచు నవిమారకుఁడు కురంగిని క్రుద్ధద్విపము బారినుండి రక్షించును. కురంగీయవిమారకుల ప్రేమానుబంధమును గుర్తెఱింగి, యామెచెలులు రహస్యముగ నవిమారకుని నామెతోఁ గూర్తురు. కొంతకాలము గతించినపిదప నవిమారకుఁడు కన్యాంతఃపురమున నివసింపరామి, నాత్మహత్య నొనర్ప నొకపర్వత మధిరోహించి, విద్యాధరుల ప్రభావముచే నొకయంగుళీయకమును బడసి, ప్రాణాధిక యగుకురంగితోఁ గొబునస్సమాగమము నొందును. కుంతిభోజుఁడును కురంగిని జయవర్మకొసంగ నిచ్చగింప, నారదుఁ డరుదెంచి యవిమారకుని వృత్తాంతమును వారల కెఱింగించి, కురంగీయవిమారకుల వివాహమునకుఁ దోడ్పడును.

[1] Some Problems of Indian Literature P. 114.

మహాభారతమునందలి సుభద్రార్జునులవివాహమువలె నిందును మనుధర్మశాస్త్రవిరోధముగ మేనత్తకపుత్త్రివివాహము వర్ణింపఁబడుట, నట్టి శాస్త్ర మంగీకరింపఁబడని కాలమున నవిమారకనాటకము రచియింపఁబడి యుండవచ్చునని కొందఱు వ్రాయుచున్నారు. కాని యిది సరికాదు. కురంగీయవిమారకుల సమాగమము వివాహమునకుఁ బూర్వ మగుటయును, నాటకముయొక్క ప్రాచీనత్వమును సూచింపదు. తృతీయాంకమున నవిమారకుఁడు రజ్జుహస్తుఁడై చోరవేషమున నగరవీథులఁ గడచి కన్యాంతఃపురమును జేరుట రమణీయముగ వర్ణింపఁబడినది.

అవిమారకః.

నగరపరిచితోఽహం రక్షిణో జ్ఞాతసారా
స్తిమిరగహనభీమం వర్తతే చార్ధరాత్రమ్
అసి రపి సుసహాయో నిశ్చిత శ్చాంతరాత్మా
కిమిహ బహువిచారైః కో మయా దుష్కరోఽర్థః.

అద్యైవ ఖలు వర్తతే కాలరాత్రిః-
తిమిరమివ వహంతి మార్గనద్యః
పులిననిభాః ప్రతిభాంతి హర్మ్యమాలాః
తమసి దశదిశో నిమగ్నరూపాః
ప్లవతరణీయ ఇవాయ మంధకారః.

(పరిక్రమ్యావలోక్య) హాహాహా అయ మపరః కః కృద్ధాం కాంతాం ప్రసాదయతి। మహాన్ ఖ ల్వస్యా యమపరాధః యేనేయ మస్యాం వేలాయా మపి న ప్రసీదతి। అథవా ప్రసన్నా ఖ ల్వియం వ్యపదేశ మిచ్ఛతి, కుతః—

బాష్పోపరుద్ధజడగద్గదజిహ్వకంఠం
కాహం తవే త్యసకలం ప్రణయాత్ వదంతీ
సద్భావతః ప్రియవశం సముపాగతా పి
స్త్రీభావతః ప్రవదతి ప్రతికూల మేవ.

కోను ఖ ల్వయం పక్షీ భైరవస్వరః-ఆ-ఉలూకః ఖల్వియమ్ కథం హసిత మనేన। ఉలూకస్వరశ్రవణభీతయా కాంతయా పరిష్వక్తః ఖల్వయం తపస్వీ సదృశం వయసః కిం పరవ్యాపారవీక్షణమ్। సాధయామ స్తావత్......అయే అయం తు తస్కరః-ఏషహి-

దృఢపరికరబంధహృష్టచిత్తః పరగృహవాదనివిష్టదృష్టిచేష్టః
ద్రుతగతిరపి దీపికావలోకే భవతిచ పాదనిపాతనాదభీరుః.

ఈవర్ణనమంతయుఁ గడుంగడు స్వాభావికమై కవియొక్క లోకజ్ఞానమును విశదీకరించుచున్నది. పంచమాంకమున నళినికావిదూషకుల ప్రసంగము హాస్యరసపోషకము.

(1) కన్యాపితు ర్హి సతతం బహుచింతనీయమ్.
(2) క స్తావ దౌషధ ముపలభ్య మందీభవ త్యాతురః.
(3) కః శక్నో త్యుచ్ఛిష్ట మకుర్వన్ భోక్తుమ్.
(4) నహి ఘృతవచనేన పిత్తం శామ్యతి—ఇత్యాదిలోకోక్తు లితర నాటకములందు వలెనే పెక్కులు గలవు. గ్రంథాంతమున-

గోబ్రాహ్మణానాం హిత మస్తు నిత్యం
సర్వప్రజానాం సుఖ మస్తు లోకే-అనుశ్లోకము
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు- అను మనయాశీర్వచనవాక్యము
తో సమానార్థకముగా నున్నది.

ఇట్టి యపూర్వనాటకముల మన కొసఁగి కీర్తిశేషు లగుగణపతిశాస్త్రిగారు కృతకృత్యతనుగాంచిరి. ఈనాటకములు భాసుని వని పలువురు విశ్వసించుచున్నారు. అట్లు కా దని భావి విమర్శనములవలనఁ దేలినను, ఈనాటకముల రచించినకవి యసామాన్యప్రతిభాసంపన్నుఁ డనియు, సంస్కృతవాఙ్మయమున నవి యున్నతస్థానమును గాంచుననియు, నందుఃలకైనను మనము గణపతిశాస్త్రిగారి నభినందింపవలసియుండు ననియు, వింటర్నిట్జిగారు తమ కలకత్తాయుపన్యాసమునఁ దెలిపియున్నారు. సంస్కృతవాఙ్మయాభిమానులీనాటకములనుఁజదివి యానందింతురుగాక.

11. భాసుని చాటువులు.

సంస్కృతవాఙ్మయమునఁ బెక్కుచాటువులు సుభాషితావళి, శార్ఙ్గధరపద్ధతి, సదుక్తికర్ణామృతము మొదలగు గ్రంథముల సమకూర్పఁబడి యున్నవి. అందుఁ జేర్పఁబడిన శ్లోకకర్తల నందంను సూచించుటయుఁ గలదు. కాని వానిని సత్యములుగఁ గైకొని గ్రంథవిమర్శన మొనర్పరాదు. భాసుని వని తెల్పఁబడిన శ్లోకముల నిటఁ జూపుదును. కొన్ని శ్లోకములయందు భాసుని శైలి గల దనుట విస్పష్టము.

(a) వల్లభదేవుని సుభాషితావళిలోని శ్లోకములు.

"బాలా చ సా విదితపంచశరప్రపంచా
తన్వీ చ సా స్తనభరోపచితాంగయష్టిః
లజ్జాం సముద్వహతి సా సురతావసానే
హా కాపి సా కి మివ కిం కథయామి తస్యాః. ౧౨౯౬

"దుఃఖార్తే మయి దుఃఖితా భవతి యా హృష్టే ప్రహృష్టా తథా
దీనే దైన్యముపైతి రోషపరుషే పథ్యం వచో భాషతే
కాలం వేత్తి కథాః కరోతి నిపుణా మత్సంస్తవే రజ్యతి
భార్యా మంత్రివరః సఖా పరిజనః సైకా బహుత్వం గతా. ౧౩౫౩

"కఠినహృదయే ముంచ క్రోధం సుఖప్రతిఘాతకం
లిఖతి దివసం యాతం యాతం యమః కిల మానిని
వయసి తరుణే నైత ద్యుక్తం చలేచ సమాగమే
భవతి కలహో యావ త్తావ ద్వరం సుభగే రతమ్. ౧౬౧౭

"కృతకకృతకై ర్మాయాసఖ్యైః త్వయా స్మృతి వంచితా
నిభృతనిభృతైః కార్యాలాపై ర్మయా ప్యుపలక్షితమ్
భవతు విదితం నేష్టా హం తే వృథా పరిఖిద్యసే
అహ మసహనా త్వం నిస్స్నేహః సమేన సమం గతమ్. ౧౬౨౯

ఇది శార్ఙ్గధరపద్ధతియందు (3560) గలదు.

"తీక్ష్ణో రవి స్తపతి నీచ ఇవాచిరాఢ్యః
శృంగం రురు స్త్యజతి మిత్రమి వాకృతజ్ఞః

తోయం ప్రసీదతి మునే రివ చిత్త మంతః
కామీ దరిద్ర ఇవ శోష ముపైతి పఙ్కః." ౧౮ ౨౧

ఈశ్లోకము శార్ఙ్గధరపద్ధతియందును(3907)సదుక్తికర్ణామృతము (2-168-3) నందును గలదు.

"కపోలే మార్జారో పయ ఇతి కరాల్లేఢి శశిన
స్తరుచ్ఛిద్రప్రోతా న్బిసమితి కరీ సంకలయతి
రతాంతే తల్పస్థాన్ హరతి వనితా ప్యంశుక మితి
ప్రభామత్త శ్చంద్రో జగ దిద మహో విప్లవయతి. ౧౯-౯౪

ఇందు చక్రనిహాసము గల దనియు నీశ్లోకము భాసుని దైయుండు ననియు నిదివఱలో సూచించితిమి. ఇది శార్ఙ్గధరపద్ధతియందును(3640) గలదు. రాజశేఖరుని దని సదుక్తికర్ణామృతము దెలుపుచున్నది(1-77-2)

(b) శార్ఙ్గధరపద్ధతియందు 'కపోలే మార్జారః 'తీక్ష్ణం రవిస్తపతి' యన శ్లోకములే గాక మఱికొన్ని భాసుని వని యుదాహరింపఁబడినవి.

1. అస్యా లలాటే లిఖితా సఖీభిః విభావ్యతే చందనపత్త్రలేఖా
ఆపాండురక్షామకపోలభిత్తే రనఙ్గబాణవ్రణపట్టికేవ. (3292)
సుభాషితావళియం దీశ్లోక మెవరిదో తెలుపఁబడ లేదు. (1487)

2. దయితాబాహుపాశస్య కృతోయ మపరో విధిః
జీవయ త్యర్పితః కంఠే మారయ త్యపవర్జితః. (3330)

ఈశ్లోకము సుభాషితావళియందు గలశకుని దనియు సదుక్తికర్ణామృతమునఁ గాశ్మీరశ్యామలుని దనియుఁ దెలుపఁబడినది.

(c) సదుక్తికర్ణామృతమున 'తీక్ష్ణం రవే స్తపతి' యనుశ్లోకముగాక మూఁడుశ్లోకములు భాసుని వని కలవు.

1. దగ్ధే మనోభవతరౌ బాలాకుచకుంభసంభృతై రమృతైః
త్రివళీకృతాలవాలా జాతా రోమావళీ వల్లీ. (2-77-3)

2. ప్రత్యాసన్నవివాహమంగళవిధౌ దేవార్చనవ్యస్తయా
దృష్ట్వాగ్రే పరిణేతు రేవ లిఖితాం గంగాధర స్యాకృతిం
ఉన్మాదస్మితరోషలజ్జితరసైః గౌర్యా కథంచి చ్ఛిరా
ద్వాలధ్ధస్త్రీ [illegible] పాతువః.(1-23-2)

౩. విరహివనితావక్త్రౌపమ్యం బిభర్తి నిశాపతి
గలితవిభవ స్యాజ్ఞే వాద్య ద్యుతి ర్మసృణా రవేః
అభినవవధూరోషస్వాదుః కరీషతనూనపా
దసరలజనాశ్లేషక్రూర స్తుషారసమీరణః. (2-175-2)

(d) జల్హణుని సూక్తిముక్తావళియందు 'అస్యాలలాటే...' అను శార్ఙ్గ ధరపద్ధతిలోని శ్లోకమును నీక్రిందిదియు భాసునివని తెలుపఁబడినవి,

"యదపి విబుధైః సిన్ధో రంతః కథంచి దుపార్జితం
తదపి సకలం చారుస్త్రీణాం ముఖేషు విలోక్యతే
సురసుమనసః శ్వాసామోదే శశీచ కపోలయో
రమృత మధరే తిర్యగ్భూతే విషంచ విలోచనే.

ఇది భోజదేవుని దని వేఱొకప్రతియందుఁ గలదు. లక్ష్మీధరుని దని సదుక్తికర్ణామృతమువలనఁ దెలియుచున్నది.

(e) సోమదేవునియశస్తిలకమున భాసునిదని యుదాహరింపఁబడినశ్లోకము.

"పేయా సురా ప్రియతమాముఖ మీక్షణీయం
గ్రాహ్యః స్వభావలలితో వికటశ్చ వేషః
యేనేద మీదృశ మదృశ్యత మోక్షవర్త్మ
దీర్ఘాయు రస్తు భగవాన్ స పినాకపాణిః.

మహేంద్రవిక్రమవర్మ రచిత మగు మత్తవిలాసమునఁ గలదు. ఈ విషయములను విమర్శనబుద్ధితోఁ జూచినయెడల సుభాషితావళి మున్నగు గ్రంథముల కెట్టిప్రాముఖ్యత నొసఁగవలయునో మన మూహింపవ చ్చును. ఈశ్లోకము లెవ్వియును తిరువనంతపుర నాటకములఁ గానరావు. అందుచే నవి భాసకృతములు కావని కొందఱు వాదించుచున్నారు. ఇది యసమంజసము. ఆలంకారికగ్రంథముల శ్లోకకర్తల నామములు సరి గాఁ జెప్పఁబడియుండలేదు. సుభాషితావళియం దశ్వఘోషుని వని తె లుపఁబడినశ్లోకములు బుద్ధచరితమునఁ గాని యితరగ్రంథములఁ గాని కానఁబడుటలేదు. మఱియు నొకశ్లోకమే పలువుర కంటఁగట్టఁబడియున్న ది. 'లింపతీవ తమోఙ్గాని' యనుశ్లోకము విక్రమాదిత్యునిదని సుభా

షితావళిలోను, విక్రమాదిత్యమేంతుల దని శార్ఙ్గధరపద్ధతియందును గలదు. దండి శూద్రకభాసుల దని మఱి కొందఱు వ్రాయుచున్నారు. బాలచరితమున నిది యుండుట మనకు విదితమే. భాసనాటకము లన్నియు మనకు దొరకి యుండలేదు. ఇంకను గల వని పండితులు వాదించుచున్నారు. చాటువుల నాధారముగఁ గొని భాసనాటకకర్తృత్వమును నిర్ణయింపరా దనియే నిశ్చితాంశము.

12. భాసునిదేశకాలములు.

విమర్శితాంశములవలన భాసుఁడు కాళిదాసున కొకటిరెండు శతాబ్దములయినను బూర్వుఁడై యుండవలయును. అశ్వఘోషున కర్వాచీనుఁడు. భామహదండివామనులకుఁ బూర్వుఁ డని వేఱ చెప్పనవసరము లేదు. భరతపాణినిపతంజలు లతనికిఁ బూర్వులు. క్రీ. పూ. ౫,౬ శతాబ్దముల భాసుఁ డుండె నను గణపతిశాస్త్రిగారివాద మతిశయోక్తిశైలివలనను, గథావిధానాదులవలనను, బ్రాచీనుఁ డని యంగీకరింపవలసినదే. ఆశ్చర్యచూడామణి మత్తవిలాసాదుల కాలమున నీనాటకచక్రము రచియింపఁబడె ననుట సాహసము. ప్రాచ్యపాశ్చాత్యపండితులలోఁ బెక్కురు కాళిదాసుఁడు క్రీ. శ. 4 శతాబ్దమువాఁ డనియు, గుప్తరాజులకాలమున నుండె ననియు నిశ్చయించిరి. క్రీ. శ. మొదటిశతాబ్దము ప్రాంతమువాఁ డనువాదమును గలదు. కాళిదాసునికిఁ గొన్నిశతాబ్దము లయినను బూర్వుఁ డగుట భాసుఁడును క్రీ. శ. 1, 2 శతాబ్దములవాఁ డని నచో సత్యేతరము గా దని తోఁచుచున్నది. భాసుని ప్రాకృతభాషను విమర్శకదృష్టితోఁ బరిశీలించి లెస్నీ, సుక్తంకరు, ప్రింట్జి మొదలగువారీనాటకములఁ గల ప్రాకృత మశ్వఘోషుని కాలము నాఁటికిఁ జేరువగ నున్న దనిరి. దానినిబట్టి వూల్నరు, కీత్, మున్నగువారు భాసుఁ డశ్వఘోషునికిఁ దరువాతను గాళిదాసునికిఁబూర్వము నుండియుండు నని తలఁచిరి.

ప్రాచీనకవులవలెనే యాతనిదేశ మెద్దియో తెలియుటలేదు. దాక్షిణాత్యుఁ డనియు, ద్రమిళపంచకావ్యముల మణిమేఖలాశిలప్పధికారము లతనికిఁ దెలియు ననియుఁ గొంద ఱూహించుచున్నారు. శిలప్పధికారమున బాలచరితనాటకములోఁ బెక్కు భాసనాటకమే సూ

చింపఁబడిన దంసురు. ఇందలి యథార్థము భావివిమర్శనములఁ దేలవలసి యున్నది. భరతవాక్యములఁ బ్రశంసింపఁబడిన రాజసింహుఁ డెవ రని విమర్శకులు చర్చించిరి. బార్నెట్టుగారు పాండ్యరాజగు ప్రథమరాజసింహుఁ డనియు (675 A. D.) స్టెన్ కోనో (Sten Konow) గారు పశ్చిమక్షత్రపుఁ డగు రుద్రసింహుఁ డనియు (200 A. D.) నిశ్చయించిరి. మఱికొందఱు పల్లవు లగుసింహవిష్ణు (590 A. D.) నరసింహవర్మ (646 A. D.) లలో నొకరని వ్రాసియున్నారు. జయస్వాలు, చౌదరి మున్నగువారు రాజసింహుఁడే కణ్వవంశపునారాయణుఁ డనియు, నతని కాలము క్రీ. శ. మొదటి శతాబ్ద మనియు, శుంగవంశపురాజ నిర్మూలనమే కాలచరితమునఁ జిత్రిత మనియుఁ దెలిపి యున్నారు. రాజసింహుఁ డనుచో రాజశ్రేష్ఠుఁ డని యర్థము గాని యది యొకరిపేరు గా దని గణపతిశాస్త్రిగారి మతము. ఈవిషయము లన్నియు విమర్శనీయములు. అందులకుఁ దగిన యాధారము లింకను మనకు లభింప లేదు.

భాసనాటకముల 'యపనికా' పదప్రయోగమువలనను, యవిమారకమున నగ్నశ్రమణుల ప్రసంశ యుంటువలనను, విశ్రామశబ్దమునకు మాఱు విశ్రమ మనియే వాడఁబడుటవలను, ఆర్యపుత్ర యనుసంబోధన మశోకునిశాసనములందువలె రాజకుమారపరముగా నుపయోగింపఁబడుటను, బౌద్ధజాతకకథలందువలె యక్షిణీశబ్దము క్షుద్రదేవతాపరముగ నుపయోగింపఁబడుటవలనను, భాసుఁడు ప్రాచీనుఁ డనియు, క్రీ. పూ. 2, 3 శతాబ్దములవాఁ డని ఘటకుగారు వ్రాసియున్నారు. ఇది ప్రబలమైన యాధారములు గావు. భాసనాటకములఁ గలప్రతిమాగృహనిర్మాణము, పాటలీపుత్రనాగవనవేణువనప్రశంసయుఁ గాలనిర్ణయమునకు సహాకారులు కావు.

స్వప్నవాసవదత్తప్రతిజ్ఞాయౌగంధరాయణముల నుదయనప్రద్యోతదర్శకుల ప్రశంసయుండుటచే నవి క్రీస్తుపూర్వము 5 శతాబ్దమున కిటీవల రచియింపఁబడినవి. నాటకములఁ గలప్రశస్తపుమునుబట్టియు మిగిలిన

విషయములనుబట్టియు లెస్నీ, వింటర్నిట్జి, స్టెన్ కోనో ప్రభృతులు క్రీ. శ. 2 మొదలు 4 శతాబ్దముల నీనాటకరచనము జరిగియుండవలయు నని నిశ్చయించిరి. క్రీ. పూ. 6 శతాబ్దివను గణపతిశాస్త్రిగారి వాదము ను విమర్శకు లందఱు నిరసించియున్నారు. బార్నెట్టుగా రీనాటకములు మత్తవిలాసప్రహసనమునకు సమకాలికము లని యూహించుటచే బాం డ్యరాజగు రాజసింహుఁడే భరతవాక్యమునఁ బేర్కొనఁబడిన రాజసిం హుఁ డనిరి. శ్రీ కుప్పుస్వామిశాస్త్రిగారు ఆశ్చర్యచూడామణి యభి షేకనాటకములఁ గలసామ్యములను, గేరళనాటకచక్రవాదమును ముఖ్య ముగ నాధారముగఁ గైకొని భాసశక్తిభద్రుల నైక్యతను స్థిరపఱుప యత్నించిరి. సహృదయులు, ఆశ్చర్యచూడామణి మత్తవిలాసముల భాస నాటకములతోఁ బోల్చిన నీవాదములు నిలువనేర వని తెలిసికొనఁ గల రు. ఈనాటకచక్రమంతయు నిటీవల క్రీ. శ. 10 శతాబ్దమున రచింపఁబడి ప్రాచీనుఁడగు భాసుని కంటఁగట్టఁబడిన దను పండితరామావతారశర్మ గారి వాదమును గొందఱు విశ్వసించుచున్నారు. నాటకము లేక కర్తృ కము లగుటవలనను, స్వప్నప్రతిజ్ఞానులు సుప్రసిద్ధాలంకారికులకుఁ దెలి యుటవలనను బలువు రివి భాసరచితములనియే యంగీకరించియున్నారు. ప్రస్తుతవిజ్ఞానమును బట్టి భాసునికాలము క్రీ. శ. 1, 2 శతాబ్దములై యుండు నని నిశ్చయించుటయే సమంజసము. మృచ్ఛకటికము చారుదత్త ముపై నాధారపడిన దని మన మంగీకరించినచో నదియుఁ బైకాలనిర్ణ యమునే బలపఱచుచున్నది.

కర్ణధర్మరాజవృత్తము.

— కీ. శే. తాడూరి లక్ష్మీనరసింహారావు పంతులుగారు —

శ్లో. అవృత్తి ర్భయ మంత్యానాం । మధ్యానాం మరణా ద్భయమ్
ఉత్తమానాం తు మర్త్యానా । మవమానా త్పరం భయమ్.

అని వ్యాసమహాభారతోద్యోగపర్వములో ముప్పదినాల్గవయ
ధ్యాయములో నేఁబదిరెండవశ్లోకము గలదు. ఇది విదురుఁడు ధృతరాష్ట్రు
నితోఁ జెప్పినమాట. దీనికి నా తెలుఁగుపద్యము:—

క. చను వృత్తి యనుచు జడియును
మనుజాధముఁ డరయ జడియు మధ్యముఁడైనం
జను బ్రాణం బని మానము
చను నని యుత్తముఁడు జడియు జగతీనాథా.

ఇందలి కఠినపునియమమును బట్టి కుంతీపుత్రులైనకర్ణధర్మరాజు
లిద్దరలోను గర్ణుఁ డుత్తముఁ డని చెప్పఁదగును. ధర్మరా జధముఁ డని
చెప్పవచ్చును. చూడుఁడు:—

శ్రీకృష్ణుఁడు హస్తినాపురములోని కౌరవసభకు రాయబారిగాఁ
బోయి తాను జెప్పినసంధిమాటలు నిష్ప్రయోజనము లౌటయుఁ గౌర
వుల వీడి పాండవులకడకు మరలఁ బోవుచోఁ దన మేనత్త యైనకుంతియిం
టికిఁ బోయి యయ్యమపాదముల కెఱఁగి,

గీ. నేనువన్నమాటలు గ్రహణీయములు స
హేతుకంబులు సూచు నెంతేని యొప్ప
బలుకు లెన్నేని తెలుఁగులఁ బలికినార
మెల్లఁ డయ్యెను వాని సుయోధనుండు.

గీ. వానికిని వానిపక్షంబు నూనినడచు
నందఱకు నిండెఁ గాల మోయమ్మ యింక
నీదు సెలవును గైకొని నేను వేగఁ
బాండవులయొద్దకుం బోవువాఁడఁ దల్లి.

నీ వేమిచెప్పి తని నేను వారికిఁ జెప్పువాఁడఁ జెప్పుమా యని యడుగుటయు నయ్యమ యుధిష్ఠిరునితోఁ జెప్పవలయు మాట లిట్లు కృష్ణునితోఁ జెప్పెను:—

తనయా ! ధరణీపాలనమున నయ్యెడు నీదుధర్మము సమస్తమును హీన మగుచున్నది. దానిని వృథాపుచ్చఁబోకుమా ! అర్థ మెఱుఁగక వేదాధ్యయనము చేయు నయ్యపండితుని వల్లిచేఁ జెడిన బుద్ధిపోలెను నీ బుద్ధి ధర్మ మొక్కటియే చూచుచున్నది.

మ. అరయన్ ధర్మము ధాత మీకు నెటు లన్నా మున్ను సృష్టించెనో
సరగం గాంచుము క్రూరకర్మముల నిచ్చల్ సేసి సర్వప్రజం
బరిపాలింపఁగ బాహువీర్య మదియొప్పన్ జీవనోపాధిగా
గరిమం జేసి సృజించె క్షత్రియులఁ గొడ్డా బాహులందుండి తా.

ఏనీయర్థంబునఁ బెద్దలచే నొకయుపమ విన్నదాన నది చెప్పెద వినుము. మున్ను వైశ్రవణుఁడు ముచికుందుఁ డను రాజర్షి కీభువనం బెల్లఁ బ్రీతితో నిచ్చిన దానిం గైకొన కతండు బాహువీర్యార్జితంబై పరఁగు రాజ్య మొకండ యేను గుడువంగ వలచెదఁ గాని యొండొల్ల ననవుడు వైశ్రవణుండు కరమ్ము ప్రీతుఁడై విస్మయంబందె. తరువాత భుజబలంబున ధర యెల్లం జయించి క్షత్రధర్మం బెంతయు నిరతిం జరపుచు ముచికుందరాజు ధన్యతతోఁ బరిపాలనంబు చేసెను.

గీ. క్షత్రధర్మంబు చేతను గయ్యమాడు
కొడుక పితరుల ముంపఁబోకు మపకీర్తి
బుణ్య మెల్లను గోల్పోయి పొందఁబోకుఁ
డీవుఁ దమ్ములుఁ బాపులు పొందుగలిని.

ఇట్లు చెప్పి విదులోపాఖ్యానం బను నొక తొల్లింటియితిహాసం బా మూలాగ్రంబుగఁ జెప్పి యదియుఁగూడ ధర్మరాజునకు బోధింపు మని కుంతి కృష్ణుని నియోగించెను. అయ్యితిహాసంబు విదుల యను నొకమూర్ధాభిషిక్తురాలికిని సంజయుండను నయ్యమపుత్రునకును జరిగినసంవాదము. దానికంటెఁ బ్రశస్తంబైనదియు నెక్కుడైనదియు సంవాద మెందును లేదని యయ్యమయే చెప్పెను. అది వినియు నేని రాజవంశమున

బుట్టిన యెల్లవాఁడును వీరము దాల్చి తోఁడేలు మేఁకపిల్లమీఁదఁ బడెను తఱువునఁ దనవైరిమీఁదఁ బడి ముక్కముక్కలుగఁ జీల్పవలయు నని బుద్ధి పుట్టినవాఁ డగును. అది వ్యాసమహాభారతంబులో 143 పద్యంబులు గల యుపాఖ్యానము. మిక్కిలి శ్రావ్యముగను ధర్మయుక్తముగను బల్కిన పలుకులను తెల్ల విని పరమహర్షంబు సూపి యయ్యమకు నమస్కరించి యథావిధిగఁ బ్రదక్షిణించి భక్తి నెఱపి సింహఖేలనగమనంబున నయ్యా సదనంబుననుండి కృష్ణుఁడు వెడలి యుపప్లావ్యంబునకుఁ బోయెను.

అట్లు కుంతీసదనంబునుండి వెడలునపుడు కృష్ణుఁడు తనవెంట నున్న భీష్మాదికురుపుంగవాళిని విడిచి కర్ణుని దనరథముమీఁద నెక్కించి కొని సాత్యకిసహితము పోయెను. హస్తినాపురము దాఁటిన పిమ్మట రథము నిలిపి కర్ణునితో నెంతయేని సేపు మంత్రము చేసెను. ఆమంత్రములో మృదువులై ప్రియములై ధర్మయుక్తములై సత్యములై హితములై యెడఁద కింపులై తుదకుఁ దీక్ష్ణములునై యొప్పుచుండెడి పలుకులు కర్ణునితో నిక్కి రహస్యంబుగఁ బలికెను.

"తండ్రీ! బ్రహ్మపారగులైన బ్రాహ్మణులను భక్తితోడను నీతితో నుపాసించినవాఁడవు. ఈర్ష్యఁ దాల్పని మతిచేఁ దత్త్వార్థ మెల్లఁ దెలిసికొన్నవాఁడవు. సనాతనవేదవాదముల నెఱింగినవాఁడవు. ధర్మశాస్త్రంబులు గల ధర్మసూత్రముల నెల్లఁ బరిపూర్ణంబుగ గ్రహించినవాఁడవు. కర్ణా! కన్యయందుఁ బుట్టిన కానీనునకును సహోఢుఁడైన వానికిని నాకన్యనుఁ బెండ్లియాడినయాతఁడే తండ్రి యని శాస్త్రవిదులు చెప్పుదురు. నాయనా! నీవట్లు పుట్టినవాఁడవగుటచే ధర్మముచేతఁ బాండుపుత్రుఁడవైతివి. ధర్మశాస్త్రనియతిచే నీవే ధరణి కీశుఁడవు. రాజ వగుదువు. తాన పార్థులయొద్దకు రమ్ము. నీకుఁ దండ్రివంకను బార్థు లున్నవారు. తల్లివంకను వృష్ణు లున్నవారు. ఈయుభయులును నీవారే గాని లాఁతివారు గాదు సుమా! ఇంకమండి నాతోడ రమ్ము. యుధిష్ఠిరుని కంటె నీవు ముందుపుట్టినవాఁడ వనియుఁ గౌంతేయుఁడ వనియుఁ బాండవు లెఱుఁగుదురు గాక. భ్రాతలైన వా రేవురును ద్రౌపదీపుత్రులును నపరాజితుఁడైన సుభద్రాసుతుండును భక్తితో నీపాదములు పట్టువారు. పాండవపక్ష

మందుఁ జేరినరాజులును రాజపుత్త్రులును వృష్ణివరులును నంధకులును నీమెల్లవారును నీరెండుపాదములు వట్టికొనువారు. హిరణ్మయామృద కుంభరాజియు నౌషధ్యబీజరత్నవీరుధములును దండ్రీ నీయభిషేచనము కొఱకు రాజన్యులును రాచకన్నియలును మోచికొని రాఁగలవారు; మ ఱియుఁబట్టపురాణియైనద్రౌపదీదేవి దయితయై నిన్ను నాఱవయవసరము నఁగలయఁగలదు. బ్రాహ్మణోత్తముం డైనధౌమ్యుం డాజ్యాహుతిఁజేయువాఁ డు. నాల్గువేదములును జదివినభూసురేంద్రులు నీకభిషేచనము సేయు వారు. మఱియు బ్రహ్మకర్మస్థితుం డైనపాండవపురోహితుండును బాహుష సింహులైన యేవురుపాండవులును ద్రౌపదిపుత్త్రు లేవురును బాంచాలు రును జైద్యులును నేనును నిన్నుఁ బృథ్వీపతిగా మిక్కిలి నైపుణ్యములోఁ డఁ బ్రేమపూర్వకముగా నభిషేకించెదము. అనఘా! శంశితవ్రతుఁడైన ధర్మరాజు నీయనుమతిని రాజ్యమేలుచు నిన్నుఁగొలువ నిమ్మా! శ్వేత చామరము చేతఁ బట్టి భక్తితో నీవెనుకను నీరథముమీఁద వానిని నిలువ నిమ్మా! నీవభిషిక్తుఁడవైన పిదప స్వచ్ఛమైన ఛత్త్రంబు నీశిరముమీఁదఁ బట్టుచు నాగాయుతబలుం డైన యమ్మహాబలనందనుని భీమసేనుని నిలువ నిమ్మా! వెలిమావులఁ గట్టిన యడియఁ బ్రక్కలను బులితోలు గప్పఁ బొలిచెడునదియు గలగలలాడు గజ్జెలు గలదియు నగునీరథమును సురేం ద్రపుత్త్రుఁ డైనయర్జును నడపనిమ్మా తండ్రీ! జనని గర్భములో నున్నసమ యమునందే యస్త్రవిద్యసమస్తంబు నభ్యసించి తండ్రిని మఱపించు నల్ల సుభద్రాకుమారు నీసన్నిధిని నిత్యంబు నిలువనిమ్మా! నకులసహదేవులు నుపపాండవులును మఱియు నెల్లపాంచాలురును మహారథుఁడై వెలుఁ గొందు శిఖండియు నీవెనుక నడచుచుండువారు సుమీ! మఱియు నేను గూడ నీవెనుక నడచువాఁడను. సర్వవృష్ణ్యంధకసహితముగ దశార్హులు ను దాశార్హులును నీపరివారమందుఁ జేరుదురుసుమీ!

గీ. జపములును హోమములు లెస్స సలిపికొనుచు
సలిపికొనుచును వివిధమంగళము లెల్ల
భ్రాతృగణమైన పాండవరాజితోడ
ననుభవింపుము సర్వరాజ్యంబు కర్ణ

గీ. గౌరవంబార సూతమాగధులు బహువి
ధముల స్తుతిసేయుదురు గాక తగఁగ నిన్ను
నవని వసుషేణునకు విజయం బటంచుఁ
బాండవులఁ జేయఁగానిమ్ము ప్రకటనమ్ము.

గీ. తారకాపరివృతుఁడైన తారకాధి
పతియుఁ బోలెను బాండవపరివృతుండ
వగుచు నేలుమా నీవ రాజ్యంబు గొంతి
సంతసింపగఁ జేయుమా గొంతికొడుక.

గీ. అన్న నీమిత్రులఁ బ్రహర్షమందనిమ్ము
వ్యథము పొందఁగనిమ్ము నీవైరిగణము
నాయనా భ్రాతలైన పాండవులతోడ
భ్రాతృభావంబు నెఱపుమా పరఁగ నేడ.

కర్ణుఁడు కుంతీపుత్రుఁ డగుట రహస్యముగఁ దెలియఁజెప్పి వానిని పాండవపక్షమునకు రమ్మని యివ్విధంబున శ్రీకృష్ణుండు మృదువులును ప్రియములును ధర్మయుక్తములును సత్యములును హితములును హృదయమున కింపులును నైయొప్పుచుండెడు మధురవాక్యంబులతోఁ బ్రోత్సాహము చేయుటయుఁ దానుఁ బాండవపక్షముఁ జేరుటకుఁ గలప్రతిబంధకములను సహేతుకముగఁ జెప్పి తనరహస్యము వెల్లడిచేయవల దని కర్ణుఁడు కృష్ణు నిట్లు వేఁడికొనెను.

మహానుభావా! నిశ్చయంబుగ నాపై సౌహృదమునను బ్రణయంబునను సఖ్యమునను నాశ్రేయస్సును గోరియే చెప్పినవాఁడవు. నీచెప్పినట్లు ధర్మముచేతను శాస్త్రవిధానముచేతను బాండుపుత్రుఁడ నని యెఱుంగుదును. సూర్యునివలన నన్ను గర్భముదాల్చి జాతుండ నైన యంతన యాతనివల్లనే నాకు ముప్పగునట్టి విధమున నన్నుఁ గుంతి విడిచెను. అధిరథుఁడను సూతుఁడు దైవవశంబున నన్నుఁ జూచి తన గృహమునకుఁ గొంపోయి మిక్కిలి ప్రేమముతోఁ దనభార్యయైన రాధ కప్పగించెను. నామీఁది ప్రేమచే నప్పు డయ్యమ కద్భుతంబుగఁ బాలు ధ్భవించెను. నామూత్రపురీషంబులు తనమైన సంక నయ్యమయ తాల్చె

ను. ధర్మవిదుఁడును ధర్మశాస్త్రశ్రవణరతుఁడును నగుచుండువాఁడైన మన బోఁటివాఁ డల్లకాంతపిండంబు పడఁగొట్టఁ గడఁగనగునే? రాధయోలెనే సూతకులజాతుఁడైన యధిరథుఁడును నన్ను నందనుఁడుగఁ బ్రేమతోఁ జూచుచున్నాఁడు. నేనుంగూడ వానిని దండ్రిగఁ జూచుచున్నవాఁడ. శాస్త్రవిధానముచే జాతకర్మాది సంజాత మెల్లఁ బుత్రప్రీతిచే నాతఁడే నాకుఁ జేయించినవాఁడు. ద్విజులచేత నాకు సుషేణుఁ డని పేరు పెట్టించినవాఁడు. ఆతఁడు చెప్పినట్టి కన్యలన యౌవనవేళ నేను బెండ్లియాడినవాఁడను. ఆసతులయందుఁ బుత్రపౌత్రులను గూడఁ గన్నవాఁడను. నా మనస్సును నాకామబంధనమ్ములును వారిమీఁదన లగ్నంబు లయ్యెను. మహానుభావా సకలభూమండలము నాకు దొరకినను స్వర్ణరాసులుదొరకినను హర్షముచేతఁగాని భయముచేతఁగాని నే నల్లబంధనములు ద్రెంపనుత్సహింపఁజాలను.

ధృతరాష్ట్రవంశంబునందు దుర్యోధనుసమాశ్రయంబుచేత రాజ్యంబు పదుమూఁడుసంవత్సరము లకంటకమ్ముగ నాకుఁ గుడువంగఁ గలుగనయ్యెను. సూతజాతిపురుషులతోడన కలసి యనేక యజ్ఞములు చేసితిని. వారితోడన కలసి యావాహవివాహములు సలిపినవాఁడను. నన్ను నమ్మి సుయోధనుఁడు పాండవులతోడ వైరమ్ము పెట్టికొని నిర్భీతిగా యుద్ధప్రయత్నము లాచరించెను. ఈకారణంబుచేఁ జుమీ బీభత్సుతోడ ద్వైరథంబున నెదిరి పోరుటకు నన్నుఁ బరమశాత్రవుఁడుగా దుర్యోధనుఁడు కోరికొనియెను.

చ. అనయము చావువచ్చు ననునట్టి భయంబునఁ గాని బాంధవం
బనుమిషచేతఁ గాని యని నా సజయంం బనుభీతిఁ గాని నా
కనువుగ రాజ్య మబ్బు నను నాసనుగాని జనార్దనా సుయో
ధను నెడ బుద్ధిమంతు నెడఁ దప్పఁగ సత్యము నుత్సహింపఁజూ.

అన్యోన్యవధ మాచరించుటకు మే ముభయులమును బ్రతిజ్ఞ చేసియుంటిమి గావున నే నిప్పుడు బీభత్సునితో ద్వైరథంబు చేయనైతినయేని మోయమేయబుద్ధి యాతనికిని నాకును నిద్దఱకును దగని యవకీర్తి వచ్చును. నామేలు కోరికే చెప్పితివి నీమాట లసంశయమ్ము. పార్థులు

దాముసు నిట్లు చేయఁగలవారు. ఇది తథ్యము. అయినను నేను గుంతీ సుతుండ ననునీవిధమైన సంభాషణము మనలోనే యునుపుము. యుధిష్ఠిరునకుఁ దెలియనీయకుము. ఏమిటికంటే నేను గొంతికి జ్యేష్ఠపుత్రుఁడ నని తానెఱిఁగెనేని జితేంద్రియుండును మహాధర్మాత్ముండును నగునాతఁడు రాజ్యమును గ్రహింపఁడు. ఈమహారాజ్యము నాకీ విచ్చితివేని యేను దుర్యోధనునకే దాని నిచ్చువాఁడను. అట్లుగాకుండ ధర్మాత్ముఁడైన ధర్మరాజును రాజుఁ గానిమ్ము !

గీ. ఎవని నేత హృషీకేశుఁ డెవనియోద్ధ
లలఘుభుజులైన భీమార్జునులును గవలు
ద్రౌపదేయులు నైరి యాధర్మరాజ
యీపృథివియెల్లఁ దగినవాఁ డేలుటకును.

దృష్టద్యుమ్నాదిమహారథు లెల్లరును నన్నిటికిం గూడఁ బెన్నిధియైన నీవును నీమహాక్షత్రసముదాయ మెల్లను ధర్మరాజువంకఁ గూడితిరి. భ్రాజితం బైనరాజ్యంబు వానిదే యగును. జగతిలో దుర్యోధనుఁడు శస్త్రయజ్ఞం బొకండు సేయఁగలవాఁడు. అల్ల యజ్ఞమునం దమరవంద్యుఁడవైన నీవుపద్రష్ట వగుదువు. అందు మహాధ్వర్యంబుగూడ నీదియే సుమా ! సాత్యకి ద్వితీయాధ్వర్యుఁడై నీపంపుసేయువాఁడు. తగుదు నని దుర్యోధనుఁడు దీక్షితుఁ డగును. వానిసేనయే వానిభార్య. రాత్రికం బగు యజ్ఞకర్మంబు ప్రారంభ మైనపుడు ఘటోత్కచుండు శామిత్రంబుచేయువాఁడు. దృష్టద్యుమ్నుఁడు దక్షిణ యగును.

గీ. పార్థులను ధార్తరాష్ట్రప్రియార్థ మేను
మాధవా యంటి ననరానిమాట లకట
అల యకార్యకరణమున కాత్మలోనఁ
బఁతపించుచు నున్నాఁడ బహువిధముల.

క్రీడిచేత నన్ను హతుఁడైనవాఁడుగ నెపుడు గంచునో యపుడు యజ్ఞానంతరము జరుగవలయు చయనారంభ మగును. దుశ్శాసనుఁడు ఘోరమైన బొబ్బపెట్టుచుండఁగ వానిరుధిరము భీమునిచే నెపుడు గ్రోలఁబడునో యపుడు సోమపాన మగును. భీష్మద్రోణులను శిఖండి దృష్ట

ద్యుమ్నులు కూల్చునప్పుడు యజ్ఞావసానమగును. మహాబలుండైన భీమసేనుఁడు దుర్యోధనుని జంపునపుడు యజ్ఞము సమాప్తియగును.

మ. ప్రణుతయశోవిశాల ధృతరాష్ట్రసుస్నుషల్ మఱి వాని ప్రస్నుషల్
ఘనులగు భర్తలున్ సుతులుఁ గాలునిప్రోలికిఁ బో ననాథలై
యనయము శ్వానగృధ్రకురరాకులమౌ క్షితి నేడ్వ రాణితోఁ
దనరుపుహోయి యయ్యవభృథం బగుఁజుమ్మి జనార్దనాతగన్.

గీ. విద్దెచేతను వయసుచేఁ బెద్దలైన
రాచవారల నెల్ల నోరాజసింహ
వ్యర్థ మగు చావు చావనీయకుమ యిండ్ల
ననఘ నీమూలమునఁ జేసి యక్కటకట.

గీ. నిండయి వెలుంగు నీక్షత్రమండలంబు
భువనముల మూఁటిలో గూడఁ బుణ్యమైన
యీకురుక్షేత్రమందు మహాయుధముల
మొత్తికొని చావఁగానిమ్ము మోక్షదాయి.

మ. అనఘా యెయ్యది చేయఁగావలతు వీ వద్దాని నాక్షేత్రమం
దనయం బౌరఁగ నయ్య చేయఁగదె యన్నా దాన భూమండలం
బునయందుం గల యెల్లక్షత్రియగణంబుం గూడ సంఘంబుగాఁ
దనరన్ స్వర్గసుఖంబులం గన సమర్థంబౌను దామోదరా.

క. ఏళ్ళుం గొండలుఁ దగనె
న్నాళ్ళుండును జగతిలో జనార్దన తాన
న్నాళ్ళును మన మీమేల్నడ
వళ్ళువలనికీర్తి యెల్లఁ బరఁగఁగ నుండున్.

ఈమహాభారతాహవంబెల్లఁ గృష్ణా భూమిమీఁద బ్రాహ్మణులు వర్ణనము చేయుదురుగాక! ఆహవముల నుపార్జించునట్టి యశము క్షత్రియులకు ధనంబై జరగుచుండును. మనయీసంభాషణము రహస్యముగ దాఁచి యుద్ధముఁ జేయుట కయ్యర్జును నాయొడఁబడుఁ దెమ్మా!

అని యిట్లు స్వార్థపరిత్యాగము సేయుచుఁ బాండవులయెడ స్నేహము సూపుచు యశఃకామియై యకాముఁడై కర్ణుఁడు పలికినదంతయువిని శ్రీకృష్ణుండు చిఱునవ్వు నవ్వుచు భీకరంబుగ నిట్లనియెను. నీకు రాజ్యప్రాప్తికిఁ గానుపాయంబు నేను సంతోషముతోఁ జెప్పిన నీతల కెక్కదయ్యెను. కర్ణా! రాజ్యము సర్వము నేనే నీకీయఁగఁ దానిని నీవొల్లవో? ఇఁకను బాండవులకు జయ మగును. ఇందించుకయు సందియంబు లేదు. అర్జునుని వానరభ్రాజితంబైన జయధ్వజం బిప్పుడె యెత్తఁబడియెను.

చ. తెసరఁగ విశ్వకర్మ యలదానను నిల్పినవాఁడు మాయ దా
న నది ప్రకాశమానమయి నాకపతిధ్వజముల్లె నిల్చుఁ దా
ననిశము దానిమీఁదను భయానకమౌ జయావహంబులై
చనియెడు దివ్యభూతములు చాలఁగ నున్నవి ధర్మనీయముల్.

ఉ. తనరన్ నిల్పును నడ్డ మా ధ్వజము రాధాపుత్ర తానేకయో
జనమౌ రూపముదాల్చి యగ్నిశిఖలన్ సర్వాశలం దా నిరో
ధనముం జేయుచు శైలవృక్షములచేతన్ బొందకే యడ్డమున్
ఘనసౌభాగ్యము దాల్చినట్టి యదియై కర్ణా వెలుం గొందుఁజూ.

ఉ. అని శుభ్రాశ్వముఁ గృష్ణసారథికమౌ నా తేరిపైనుండి ఫ
ల్గునుఁ డైంద్రంబును నాగ్నిమారుతములం గొట్టంగఁ గం దెప్పుడో
డును బోల్గాండివనాద మెప్డు విను దర్పున్ శూన్యమే యౌఁ జుమీ
వినుతం బైనకృతంబు ద్వాపరమునన్ విఖ్యాతమౌ త్రేతయున్.

ఉ. అనిఁ గుంతీసుతు ధర్మసూను జపహోమాద్యన్వితున్ సూర్యతు
ల్యుని దుర్ధర్షు స్వసైన్యపూగమును నెంతో గాచుచున్ వైరిసే
నను దున్మాడఁగఁ గందు వెప్పు డపు డన్నా యుండఁబోవే సుమా
వినుతం బైన కృతంబు ద్వాపరమునన్ విఖ్యాతమౌ త్రేతయున్.

ఉ. అని దుశ్శాసను నెత్రు ద్రావి యపురా యాభీమసేనుండు తా
ను నలిన్ వైరిగజఘ్నుమౌ మదపు సేనుంగుం బలెన్ నృత్యమున్
దనరం జేయఁగఁ గందు వెప్పు డపు డన్నా యుండఁబోవే సుమా
వినుతం బైన కృతంబు ద్వాపరమునన్ విఖ్యాతమౌ త్రేతయున్.

మ. అని వేవేఁ జొరఁబాఱు ద్రోణుఁ గృపు నన్నా భీష్మునిన్ సైంధవున్
జననాథుం డగుతత్సుయోధనునిఁ దా సంరంభ మొప్పార న
ర్జునుఁ డే ప్డడ్డము గొట్టఁగందు వపుడే శూన్యంబులై పోవుఁ జా
వినుతం బైనకృతంబు ద్వాపరమునున్ విఖ్యాతమౌ త్రేతయున్.

మ. అని నేఁగుల్ వలె వైరితేజులను గర్ణా ద్యయ్యలం జేయుచుం
ఘనులై వెల్గెడు మాద్రిపుత్త్రు లెపు డన్నా కౌరవానీకమున్
దనరన్ క్షోభము వెట్టఁ గందు వపుడే తథ్యంబుగాఁ బోవుఁ జా
వినుతం బైనకృతంబు ద్వాపరమునున్ విఖ్యాతమౌ త్రేతయున్.

అని బీభత్సరసం బుట్టిపడఁ బలికెను. కృతయుగమున నంద అను గృతకృత్యులే, ధర్మార్థకామములను నెవ్వఁడు నపేక్షింపఁడు. త్రేతయందు ధర్మమే ప్రధానము. అర్థకామము లానుషంగికములుగా నపేక్షింపఁబడును. ద్వాపరమం దర్థకామములే ప్రధానములు గా నపేక్షింపఁబడును. ధర్మమువాని కంగముగా నపేక్షింపఁబడును. ఇందు గృతము లేదనుటచే మోక్షభ్రంశ మగునని భావము. త్రేత లేదనుటచే ధర్మభ్రంశ మగు నని భావము. ద్వాపరము లే దనుటచే నర్థకామములు గలుగ వని భావము. ఏమిటి కంటే నీయుద్ధములో ధార్తరాష్ట్రుల కందఱకు న వశ్యము మరణము సంభవించుటవలనఁ, పాండవులు కార్యాకార్య విచ క్షణ చేయకయే ధార్తరాష్ట్రులను సర్వసంహారము చేయుదు రని భావము. నీగొంతు కఱపఁబఁ గోయుదురు సుమీ యని భావము. ఇట్టి భావంబుతోఁ బరమేశ్వరుం డైనకృష్ణుండు భీకరంబుగఁ బలికెను. ఈరీతిని

పాండవజయము నిర్ధారణచేసి యుద్ధసన్నాహము సేయుఁడని భీష్మాదులతోఁ జెప్పుమని శ్రీకృష్ణుండుఁ గర్ణునితోఁ జెప్పుటయుఁ గర్ణుడు కానున్న పృథివీవినాశమునకుఁ దాను మొదలుగాఁగలవారు మూలము లని కృష్ణునితోఁ జెప్పి పాండవజయసూచకనిమిత్తములను వర్ణించి వానిం గౌఁగిలించికొని తనయింటికి మఱలిపోయెను.

గ్రంథస్వీకారము.

1. మోహలేఖ. 2. శ్రీకన్యకాపరమేశ్వరీస్తవము. కవి, బాల కవి అల్లమరాజు నారాయణరావుగారు, బెజవాడ. 3 శ్రీ విజయవాడ కనకదుర్గాకంఠమాల- గ్రంథకర్తలు. కుందుర్తి వేంకటశాస్త్రిగారు, అల్లమరాజు నారాయణరావుగారును. పేరులనుబట్టియే గ్రంథవిషయము తెలియుచున్నది. కన్యకాపరమేశ్వరీస్తవము గీతమాలిక. తక్కినవి వృత్తములు. కంఠమాల సర్వత్ర నకారప్రాసయుతములగు వృత్తములతోనున్నది. వెల. మోహలేఖ రు 0 0-6. కన్యకాపరమేశ్వరీస్తవము రు 0-2 0. కంఠమాల రు 0-0 6- మచ్చు.

మ. కనిపాల్ యగ్గులు వోసి పెంచి కళలన్ గాఢంబుగా నేర్పి పె
త్తనదారు ల్గను జేసి భాగ్యమిడి తంత్రమ్ముల్ బ్రసాదించి కీ
ర్తిని జేకూర్చెడు తల్లి దండ్రులను భక్తిన్ బూజలన్ సేవలన్
దనియం జేయని యాత్మజుల్ గలిగినన్ లాభం బభావంబుగా
ఘనశక్తీ బెజవాడ శ్రీకనకదుర్గా తల్లి రక్షింపవే.

ఈనారాయణరావుగారు రచియించినది 219 కందపద్యముల "వాణీసుధాలహరి" యనునీతిబోధకలదు. అది యింకను నముద్రితము. దానిం బ్రకటించుటలోఁ గవిగారి కెవ్వరు సాయపడి ఖ్యాతినందనుండిరో తెలియదు.

4. ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము:—ద్విపద. ఆదోని, గార్లదిన్నె సుబ్బరావుగారు రచియించినది. ఈయన "రామకుమారాభ్యుదయాదు"లు పెక్కులు రచియించియున్నారు. ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.— హరిశ్చంద్రుఁడు కాశినుండి వచ్చిన పిమ్మటికథ. ఉత్తరరామాయణములో రావణాదులవృత్తాంతము దెల్పఁబడినట్లే యిందు- చంద్రమతి, లోహితాస్యుఁడు, వీరబాహుఁడు మున్నగువారి పూర్వచరిత్రము తెల్పఁబడినది. కొమాండూరి అనంతాచార్యులుగారి వచనమునుబట్టి యీద్విపద కావ్యము రచియింపఁబడినది.

ఈద్విపదకావ్యమునకు మూలములు పెక్కులు గలవు. కాని కవిగారి కెవ్వరును గోరినను దెల్పఁకుండి రనుట శోచ్యము. తాటస్థ్యమును వహియించుట మనవారిలోఁ జాలమందికిఁ గలదు. తక్కళ్ల పాటి లింగకవి పద్యకావ్యము గలదు. దాని నముద్రితగ్రంథచింతామణిలో నెల్లూరుఁ బూండ్ల రామకృష్ణయ్యగారు ప్రకటించి యుండిరి. చంద్రశేఖరకవి ద్విపదయొకటి యున్నదఁట. వీనినిబట్టి రచియించినదే మనయనంతాచార్యులవారివచనముగా నగపడుచున్నది. హరిశ్చంద్రచరిత్రము పూర్వోత్తరభాగములంగూర్చి లింగకవి గ్రంథపీఠికలో రామకృష్ణయ్యపంతులుగారు విపులముగా లిఖించిరి.

సుబ్బరావుగారు తొల్లి ద్విపదకావ్యములను రచించినకవులం దెల్పుచోఁ గాలక్రమమును విడనాడిరి. అందుఁ బాల్కురికి సోమనాథుఁడు, రంగనాథుఁడు, గౌరన, యిట్లుక్రమముఁ దెల్పిన నెంతయు నుచితముగ నుండియుండును. శ్రీనాథుఁడు "వచియింతు వేముల వాడభీమవభంగి"నని తొలుత భీమకవిం బేర్కొనుటచే నిప్పుడుకొందఱు భ్రమపడి నన్నపార్యుని వెనుకకుఁ ద్రోయుచున్నారుగదా:

ఈపుస్తకము నాకృతి ముద్దులుమూటగట్టుచున్నది. ద్విపద చక్కగను ధారాళముగను నున్నది. వ్యర్థపదములు తఱచుగ లేవు. రచన నిర్దుష్టము. రాయలసీమలోని కవులకున్నశ్రద్ధ మనప్రాంతముల కవులకు లేక యాబిలోని నిర్బాడులగుచున్నారు. రచనఁ జిత్తగింపుఁడు.

"దేవి నీ కిపుడుప్రాప్తించిన వ్యసన, మేవారలు సహనయింపఁగాలేరు
నాఁపిన్నపంబు విసం దగుసమ్మ, భూవిభునెడఁ గోపమును మానుమమ్మ
ఈతనియెడదోవ మింతైనలేదు, జ్యోతిష్కులం దప్పు సుంతైనలేదు
ఎవరిధర్మంబు వారిల నాచరింపఁ, గవలె నటంచు భగవదాజ్ఞగాదె. పు ౭౨

చంద్రమతి పూర్వజన్మమున నొకకాంపువనిత యనియు నప్పటిపేరు, కలకంధర యనియుఁ గలదు. ఆమె యేకులరాట్నము వడకుట లింగకవి సీసపద్యములో కంటె నిందు మిన్నగ వర్ణింపఁబడియున్నది.

"తోడి చేడెలఁ జూచి దొడ్డరాటంబు, వేడుకఁదానును బెట్టుకొనుచు న
నేవుల కుప్పలను యేకులవృత్తి తోలఁగలదని యెనుచు దాను

రాట్నము ముందట రతనంపుఁ జిన్న, పీటపైఁగూర్చుండి బిసరుహపాణి
నడికాలరాట్నంపు కొనపీటఁద్రొక్కి, యెడమచేజ్జ నిలువు నిలఁ జిక్కఁబట్టి
కడియము ల్గాజులు కట్లు తోడాలు, బడిబడి ఘల్లనిధ్వని సేయుచుండఁ
గుడిచేతితోఁ బిడిఁ గొని త్రిప్పిత్రిప్పి, యెడమ కేలఁ నేకు నేఁయాడ్చియాడ్చి
తనచూడ్కి యేకుతో దారంబుతోడ, ననుగమింపఁగనే దార మప్పుడు నపుడు
కదుకుకుఁ జుట్టిన క్షణమాత్రమందు.

పుట ౧౪౧

ఈకృతింగైకొనిన శ్రీయుతరాబోటి రామయ్యగారి సాయమున నీటిముచిపుస్తకము వెలువడుటచేఁ బాఠకులస్తుతికి వీరెంతయుఁ బాత్రులు.

దీనివెల రు 1-8-0 (చాలనెక్కువయని తలఁచెదము). బల్లారిజిల్లా ఆదోని. రావ్ జీముద్రాక్షరశాలలో దొరకును.

౫. శ్రీవేంకటేశ్వరశతకము:—కర్త శ్రీయుతనల్లా చినరెడ్డినాయఁడుగారు,అమలాపురము. వీరిగురువులు బ్ర॥ మల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారఁట. వారిని "విరచించె నెవ్వఁడుత్తరరామచరితాదికములైన బహువిధకావ్యములను" అని 4 వ పద్యములోఁ గొనియాడియున్నారు. కావునఁ బండితశిష్యులకుఁ గవితలో లోపము లుండవుగదా: కల్పనలు రసవంతములు నీతిభక్తియుతములునై యున్నవి. మాదిరి—

సీ. నీట జాడలఁదీయు నెఱజాణవైనను
గొండ లప్పలఁ దేల్చు గండఁడైన
నువ్వెత్తు ధరయెత్తు నుక్కడీఁడైనను
సింగమై చెలరేఁగు జెట్టియైన
జగమెల్ల నడుగఁదాఁటఁగనీని ఘనుఁడైన
ఘోరాంబునిధిఁగట్టు వీరుఁడైన
నరిరాజవంశ మూటార్చుపోటరియైన
నూళ్లేళ్లలోఁ గల్గు నుగ్రుఁడైనఁ
గాలిచిచ్చుల దిగమ్రింగు గండ్రయైన
ఖలుల నిశ్శేషముగఁ దున్ము బలియుఁడైనఁ
గవిముఖంబునఁ గాకెట్లు గాంచుఁ గీర్తి
వేంకటేశ యనంత రవిప్రకాశ.

దీనివెల రు 0-3-0. తూర్పుగోదావరిజిల్లా అమలాపురములో గ్రంథకర్తగారియొద్ద దొరకును.

6. నెహ్రూచరిత్రము.

శ్రీమాన్ కొమాండూరి శఠకోపాచార్యులు ఎం. ఏ., బి. ఎల్.గారు రచియించినది.

కవిగారు జగత్కథానములు రచించి జగత్ప్రసిద్ధినిగనవారు. కథానాయకులను జెప్పవలసినదేమి: పండితజవహరులాల్ నెహ్రూగారు తత్కాలమున బాచఖండాత్మకమైన పృథ్వీభాగమున వెలుఁగుచున్నవారు. లోకమంతయు నాబాలగోపాలము నెఱిఁగియున్న వీరింగూర్చి వ్రాయవలసినదిలేదు. మేము వ్రాయునట్టిది ప్రత్యక్షముగాఁ గాంచుచున్న లోకులకు రుచింపదని చెప్పుచున్నాము. ఉత్తరహిందూస్థానప్రాంతముహిందీభాషలో నహర్ అనఁగాఁ గాలువయఁట దానినింబట్టి వీరివంశమునకు "నహ్రూ" అనుపేరుగలిగిన దనువిషయములోకమునకుఁ గ్రొత్తయగునని తలంచెదము. "కాశ్మీరమునుండి రాజకౌలు అనుబ్రాహ్మణుఁడు ఢిల్లీపట్టణముచేరి మొగలుచక్రవర్తికడఁ బండితుఁడై యొకజాగీరును యమున కాలువగట్టున నొకగృహమును సంపాదించెనఁట. ఆయన పాదుషాపిల్లలకు పారసీభాషను నేర్పుచుఁ గాలువగట్టునగృహమున నివసించుచుండెనఁట. అందువలన నావిప్రకుటుంబమునకు కౌలు నెహ్రూ లను పేరుకలిగి క్రమక్రమముగ కౌలుపోయి నెహ్రూపదము నిల్చెనదఁట. ఆపండితకుటుంబమునగనిలో వెలువడినయది మోతీ—ఆమోతీ (ముత్యము) నుండి యీ "జవహర్" (రత్నము) ఉద్భవమై వన్నెగాంచినది. ఇది బ్రహ్మజాతిరత్నము. ప్రఖ్యాతికిఁ గొఱంతగలదె: శ్రీమాన్ శఠకోపాచార్యులువారు మఱియు నిట్టి ప్రఖ్యాతపురుషుల చరిత్రమును బ్రకటించి లోకోపకృతి యొనర్తురుగాక. దీనివెల అణాలు ౮. కాకినాడలో గ్రంథకర్తగారియొద్ద దొరకును.

—శ్రీరామునిశీలము ఇతరుల చరిత్రము ప్ర. దవ్వూరి జగన్నాథశర్మగారు రచించినవి. మొదటిదానికిఁ జెన్నపురి యాంధ్రసభవారివలన బహుమాన మీయఁబడినది. శ్రీరాముని బాల్యము, బంతియాట, అల్పులయెడ హృదయవైశాల్యము, సత్యోత్కర్షమునకై సుఖనిరాకరణము, పరస్త్రీలయెడ మాతృభావము, ఉత్తమాచారములందాసక్తి, మిత్రసంపాదనమునందు దూరాలోచనము మున్నగు విషయములు గలవు. 30

పుటల చిన్నపొత్తము. వెల రు 0-4-0. రెండవది మైలికులచరిత్రము. అయ్యరకలని సాధారణముగా వాడఁబడు కులమువారి పూర్వవృత్తాంతము నిదర్శనములతో వ్రాయఁబడినది. ఈమైలికులజులకుఁ క్షాత్రుల బిరుదనామము గలదఁట. పుస్తకము చిన్నదియే గాని విషయము విపులముగా నున్నది. వెల రు 0-2-0 లు కవిగారియొద్ద కాకినాడలోఁ దొరకును

ఇంగ్లీషు కన్నడము నిఘంటువు.

— మైసూరు విశ్వవిద్యాలయమువారు ప్రకటించునది —

కర్ణాట భాషలో కెట్టిల్ గారి కన్నడ-ఆంగ్లేయనిఘంటువు సుప్రసిద్ధమైనది. అది కన్నడ భాషావ్యుత్పత్తులను గూలంకషముగఁ దెలుపుచు వానికి సరియైన యాంగ్లేయపదములను గూడఁ దెలుపుచున్నది. ప్రస్తుతము మైసూరు విశ్వవిద్యాలయము, మైసూరుప్రభుత్వమువారిసహాయమున సమగ్రమగు నాంగ్లేయకన్నడ నిఘంటువును సిద్ధముచేయుటకు నిశ్చయించి- అందు మొదటిభాగము 96 పుటలు (డెమ్మి $\frac{1}{4}$) గలభాగము బ్రకటించినది. ఈనిఘంటునిర్మాణము సుప్రసిద్ధకర్ణాటపండితుల సంపాదకీయ వర్గమున కొప్పగింపఁబడినది. ఇంగ్లీషురాని కన్నడుల యుపయోగార్థము, ఇంగ్లీషునం మగల శాస్త్రీయసాంకేతిక చారిత్రకసాంఘిక జ్ఞానధనమును- వినియోగించుటయే యీసంపాదకీయవర్గమువారి ముఖ్యాశయము- పదములను సంగ్రహించునపు డీసంఘమువారు ఆక్స్ఫర్డు ఇంగ్లీషుసంగ్రహనిఘంటువును మాదిరిగాఁగొనుచున్నారు. శాస్త్రీయసాంకేతికపదములకు సమానార్థకములుకావలసివచ్చినపుడు సంఘమువారు సంస్కృతములోను మఱియితరదేశభాషలయందునుగల నిఘంటువుల నుపయోగించుచున్నారు. కొన్నిదేశభాషలయందు శాస్త్రీయసాంకేతికపదములను గూర్చి విశేషముగఁ బని జరిగి యున్నను జేయఁదగినదింకను గలదు. ప్రస్తుతనిఘంటువునందు- ఇట్టిపని కొంతజరిగినందువలన నిదివఱలోఁ బూర్తి యైనమొదల చేయఁదగిన పనిగూడఁ బూర్తియగుట తెల్లము. మాయొద్దకివచ్చిన భాగమును బట్టిచూడ నీనిఘంటునిర్మా

ణము సరియగు పద్ధతులపై నడచుచున్నదనియు సంపాదకీయవర్గమువా రీయుద్గ్రంథమును బూర్తిగావింతురనియు నమ్ముచున్నారము.

THE MYSORE UNIVERSITY

ENGLISH-KANNADA DICTIONARY.

Kittel's Kannada-English Dictionary is a well known Lexicon. It deals with all the words in the Canarese language in a fairly exhaustive way and gives their English equivalents. The Mysore University has with the support of the Mysore Government now undertaken to compile an exhaustive English-Kannada Dictionary and has just issued the first part of it comprising 96 pages (¼ Demy). The work is entrusted to a committee of editors chosen for their scholarship. The chief aim of this committee seems to be to make 'The rich store of knowledge—scientific, technical, historical, sociological etc., easily available in English available to the Canarese people who have not had the benefit of English Education'. The committee have adopted The Concise Oxford English Dictionary as their guide in the matter of selection of words. In regard to the equivalents of the scientific terms, the committee is making use of dictionaries and glossaries available in other vernaculars and in Sanskrit. There is no doubt that much work has been done in this direction in some of the vernaculars, but a great deal more remains to be done. The need for this work being completed as early as possible is obvious. Judging from the part now before us, the Dictionary under review seems to be done on right lines and we wish the Editors Godspeed in their meritorious work.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౫. { ధాతృనామసంవత్సరము. మార్గశిరపుష్యమాసములు. } సంచిక ౫.

పాశ్చాత్యవిజ్ఞానయుతులు, వారిపద్యాదులు.

—: కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు :—

హృద్యంబుగ ననవద్యంబుగ గద్యంబు రచింపఁ దలంచి భావప్రధాన మనియో రసప్రధాన మనియో వాదించి యాంగ్లభాషావిష్కృతభావాడంబరఘోరణీప్రవాహదుర్వారనిపాతప్రభూతపరిపాటి నానాసష్టైళనాందోళనములో వ్రాయుచున్నారు. వీరేశలింగాది మహామహులాంగ్లసంస్కృతు లయ్యు నాంధ్రసంప్రదాయశిక్షితు లయి యాంధ్రసాంప్రదాయిక దివ్యసత్త్వారాధనీయ గుణానుబంధపూజ్యశీలు రగుటఁ ద్రచనారీతు లుదారవ్యక్తిస్ఫూర్తుల నొప్పును. అట్లు కాక యొకవిధముఁబింకము మనలఁ బెట్టుకొని మద్రాశాలైకగురుకులవాసులై యాంగ్లముగ్ధులై పాశ్చాత్యభావనామూర్తులై యొప్పు కొంద ఱాంధ్రమునకున్నివిషయములలో సంస్కారములఁ బ్రారంభించుచు నవత్వ మిచ్చుచున్నారు. ఆనవకళాప్రతిభాప్రకాశము తత్సహృదయైకహృదయంగమ మగునేమో కాని శాస్త్రీయసంప్రదాయాచారబద్ధముగ భారతీసమారాధన లగువారికిఁ దలతిక్కగనే యున్నట్లు స్పష్టపడుచున్నది. క్రమముగఁ దెల్పెదను. ప్రకృత మారచనలఁ జూచుకొందము.

పద్యములను వ్రాయ మొదలిడి భాషాపరిచయకష్టమున యతులును ప్రాసములు నఱసున్నలు శకటరేఫములు, నేల యని వాదింపఁ దొడఁగిరి. గ్రాంథిక మేల ? వ్యవహారమే ప్రయోగింపఁదగు ననిరి. గణము లేల ? మాత్రాగణములే చాలు ననిరి. సిలబి ల్పద్ధతి మంచి దనిరి. బ్లాంకువెర్సులే లెస్స యనిరి. భాషావిషయ మెట్లున్న నేమి? భావము విశాలముగ నుండవలయు ననిరి. అన్నింట స్వైరవిహారము చేయవలయు ననిరి.

ఆస్వైరవిహారపాటవము దుష్ఫలకమై యన్నింటఁ బొడమినను భాషావిషయమున నగతికత్వహేతువుచే నఖండవీరస్వైరవిహారము సాఁగుచున్నది. వాచ్యవాచక,వ్యంగ్యవ్యంజక,లక్ష్యలక్షకభావములు లేక వక్త్రధీనార్థకములుగాక శబ్దములు ప్రయోగింపఁబడుచున్నవి. చూడుఁడు.

"కన్నీటి కెరటాల వెన్నె లేలా? నిట్టూర్పుగాడ్పులో నెత్తావి యేలా?"

ఏలా ? అనుచు సందేహడోలాశ్రయవిహారము చేయుటేలా? ఎంతమహోగ్రదుఃఖమునందును సుఖలేశ మూహించి యాశాబద్ధుఁ డగు నని బోధించుటకే కదా ! అగుఁగాక. ఆవెన్నెలలు కెరటాలకు సహచరితములా ? ఈయాశయద్విషయకము- ఆనందబాష్పములు కాఁగూడదా ? కన్నీరు మున్నీరై కెరటాలుపుట్టెనా ? అగుచో దుఃఖభావమేకదా ? మరణశోకమా ? సామాన్యమా ? కాక యీర్ష్యావిష్టహృదయ యగు నొకనాయిక యేడ్పా ? ఈవిషయ మసంబద్ధముగ లేదా? దుఃఖసామాన్యసంబంధ ముందురా ? విషాదమాత్రపర్యవసితములును గలవు. పునస్సమాగమరహితస్థితిని శోకించుభావము పూర్తిగ నున్న నే కరుణ మనఁబడును గదా? ఆకరుణరసమున వెన్నెల లేదే. వెన్నెలజిగి మిలమిలమను పొందికయే వర్ణ్య మనుకొందము. అప్పుడును వ్యక్తిసందిగ్ధమే ఇఁక ధ్వన్యాకలమాట నెట్టవలసినదే. అయినను గానవిశేషము గల దని స్థానమువారిప్రభావమువలన ననవలసివచ్చు నందురేని నౌ ననియు గానలౌల్యము విలక్షణమై శాబ్దిపై నధిక మాధారపడియుండు ననియు నందుము. రచనాపరిపాటియుఁ జెడినది. కెరటాల్క్ - అని ద్వితీయ

ప్రథమచరణమునఁ గలదు. ఇతరమున "షష్ఠి"యుఁ గలదు.

నిట్టూర్పుగాడ్పులో నెత్తావి యేలా.

వెన్నెలవంటినిర్దిష్టవిశిష్టస్వరూప మీనెత్తావిలో లేదు. నెత్తావి యద్విధమో తెలియదు. 'గాడ్పు' పదము నిట్టూర్పు నతిశయింపఁజేయుటకా ? నిశ్శ్వాసప్రభంజనమును ఝుఝూమరుత్తును జెప్పుటేమి? ఫెళ పెళార్భటులలో మెరపేలా ? అనుచున్నారు. ఐకకాలికములా యాను పూర్వికములా ? ఉరుముల మెఱపుల యుల్లాసమా ? పూర్వచరణమున దున్న యధికరణకారకసామర్థ్య ముత్తరచరణంబుల లేదు. కెరటాల నధికరించి వెన్నెల యున్నట్లు ఫెళపెళలయందు మెఱపుండదు. ఇట్లే కారకదౌర్బల్యము. క్రమక్రమముగఁ బ్రబల మయ్యెను. ఫెళపెళలతో మెఱపనియా ? అశనిపాతంబులో నంబు వేలా? పిడుగులో నీరేలా ? అని యడుగుచున్నారు. పిడుగులో నీ రేమిటిది ? హాలాహలములో నమృతమున్న దని యెందుఁగలదు ? ఈ యేలపాటలోఁ గ్రొత్తఁదనము గాని భావవిస్తృతి గాని లేకుండుటే కాక భావవైకల్యము గలదు. మొదటి చరణమున నే భావమో యన్నింట నా భావమే కలదు. ఇట్లు తత్త్వాల ధోరణి కంత మాతనియిష్టమే. పాడిన సొంపును లేదు. మానిన వంపును లేదు. చీఁకటిలో మినుకుచు క్కేలా? మండు వేసవిలోను గండుకోయిల లేలా? వేఁపనూనె కంత వెగటుగుణ మేలా ? వెఱ్ఱివాని కంత వైరాగ్య మేలా? ఉప్పుసంద్రములోన గొప్పరత్నము లేలా ? ఉల్లోలకల్లోలకదనంగోత్తాలభీకరాయుధ సంఘర్షణములో గెలుపులచ్చి యేలా ? అని పాడి వినవచ్చును. కవిస్వభావనాభావుకదివ్యప్రపంచమున విహరించుచు గానము చేయుచున్నాఁ డన్నచోఁ దద్గానజాతివిశేషము సువ్యక్తము గావలయును. ఉదాహరణముగ నీక్రింద వ్రాయుదును. "కన్నీటికెరటాల కవెన్నె లేలా ?" అని నిర్దేశించినచో విశిష్టత యుండెడిది.

గీ. నవ్యత యనారతంబు నానందదాయ
కముగదా జనతతికి రక్తాక్షినామ
నూత్నవత్సరమా రమ్ము... స్వాగతమ్ము
పీడవదలఁ బిశాచము పిల్చినట్లు
నీవు మాత్ర మంతకంటె నధికము గావు రక్తాక్షి...

ఏమి స్వాగతము. రక్తాక్షి క్షీత తరువాతవచ్చినపిశాచ మఁట. ఈ పిశాచమునకు స్వాగత మేల ? ఇది స్వాగతములో దురాగతము. ఆంగ్ల

లమర్యాద యట్టిదై యుండ నోపును. "Please" అనుపదమును జేర్చి యెంతకఠినముగనో పల్కనోడరు.

"Please, do not talk too much.
Please go out of my room
You act foolishly please."

ఈప్లీసుపదమున కేమైన శక్తి గలదా; అట్టిసంప్రదాయమున రచింపఁబడి యుండదా? "ఆరక్తాక్షిస్వాగతము". ఇఁక రమణీయత యనునది విజ్ఞులే యరయవలయును. ఆరక్తాక్షిని వే ఱొకరు రమణీయముగ "పాపాత్ము లగువారి పాలిరక్తాక్షి, భారతద్రోహులపాలి రక్తాక్షి, స్వమతధిక్కారులపాలి రక్తాక్షి," అని వినుతించి కవితాధోరణీవిలాసమును బ్రదర్శించిరి.

నాబాలకృష్ణుండు నలు పైన నేమె
నాకాంతు ముద్దాడ నలు పంటునమ్మ.

అని కలదు. నలు పిష్టము మొదటిపాదములో- రెండవపాదములో నలు పనిష్టము, ఏమి రచన.

శబ్దించు నెద్దొ హృత్సరసీజమందు
జీవనప్రసవమ్ము చిఱుగకమున్నె
మకరందఘుని రూపుమూరకమున్నె.

శబ్దించు నెద్దొ యనఁగనే శ్రోతల కెట్లు స్ఫురించునో- పుష్పించుఁగుట యేజాతీయమొ- జీవనప్రసవమ్ము చివుకకమున్నె యన్న నెట్లుండునో? మకరందము మూర్చేమొ? ఏధ్వనియో; కలగూరగంపదిఁపుడుపాటు గాక కవితాపాటవమే యిట్టిది; "ఆపరాధీనతాసూత్రమాదె కలవు వెలుఁగుపెన్నిధులు" అని యొకకవి పల్కెను. పరాధీనత్వమునకు సూత్రారోపణ మేమి; తదంతర్గతము లై పెన్నిధు లుండుటయేమి; ఈసూత్రమునకును బెన్నిధికిని నాధారాధేయసంబంధ మెట్టిది; ఆంగ్లములో "Principle" శబ్దము స్మృతికి రాఁగ దానియాంధ్రీకరణ విఁది కాఁబోలును "మల్లికాసుమతారాప్రఫుల్లసురభికౌముదీదీప్తి, నొకరకము వారరసిరి. ఏమిదీప్తియో, ఆసమాసార్భాటములో నే మున్నదో;

గాన పత్త్రాంచలలసమద్వాంతగీతామృతాస్వాదనపరు లెట్లేని రచింతు రని మెఱింగి "సలాము" కొట్టవలసినదే.

సిరము పాదములతోఁ జేరిపోయినదాఁక
మోదంబుతో నిన్ను మ్రొక్కనిమ్ము
ఎలుఁగు గద్గదికతో నింకిపోయినదాఁకఁ
దెలివితో నిన్నుఁ బ్రార్థింపనిమ్ము-

అనన్యైకాంతికభక్తిరసమును బ్రవర్షింపఁ బై రీతి రచించిరి. వీ రాంగ్లముగులు కామి నాంధ్రసంప్రదాయాభిరతి కలిగి లేనివా రగుట నొకవింతపోణిమితో రాణించు వీరికవితలో నసందర్భములు పెక్కు గలవు. సిరము పాదములతోఁ జేరిపోవుట యన నేమి; నమస్కరించువాఁడు వంగి వంగి క్రుంగి క్రుంగి తనశిరస్సు తనపాదములపైఁ బడునట్లు నమస్కారము సేయుట యెందేనిఁ గలదే. సాష్టాంగనమస్కారము పూర్వులు వర్ణించిరి కావున నష్టాంగనమస్కారమనిదీనివర్ణించిరా; నడుమువిఱుగ నమస్కారమా నిశ్శలాంగకమ్ములు నినుఁ జేరునంతకు మోదంబుతో నిన్ను మ్రొక్కనిమ్ము, అనియో మోదంబుతో నిన్ను మ్రొక్కుకొందు, అనియో వ్రాసిన నెట్లుండునో కాని పాదాలతోఁ జేరిపోవుట యనుమర్యాద బాగుగ లేదు. ఎలుఁగు గద్గదికలో నింకిపోవుట రసవత్తరముగ నుండును.

"సినాట్యమ్ములు నామనఃస్థలినె కానిమ్ము నీగానలీ
లానైర్మల్యమనోహరశ్రుతులు గాల్వల్గట్టి నాకంతమం
దే నిండాగనదింపు మోయి మధుమూర్తీ నీకటాక్షద్యుతుల్
రానిమ్మోయి మదీయజీవితతమిస్రద్వారముం జీల్చుచున్".

ఓయి మధుమూర్తీ రానిమ్మోయి నీకటాక్షకాంతులు. అని యెంతయవినయముగ నడుగుచున్నాఁడో; గూసలో బియ్యము రాగిచెంబులో వేయవోయి ఓయి వేలవాఁడా, అన్నట్లు నీటు, ఠీవి, టెక్కు, కన్పట్టుచున్నది కాని భక్తి లేశమును లేదు. "ఓయి" కవిత్వకళ యిప్పు డందమును బ్రదర్శించుచున్నారు. పోయియు "ఓయి" వంటియగ్రస్థానమునే పొందెను. చెప్పకుపోయి, చేరిపోయి, తన్నుకుపోయి, తప్పిపోయి, పెక్కు లుపయుక్తము లగుచున్నవి. నవ్యసాహిత్యములో "ఓయి" ఘ

హాశక్తియై తాండవించుచున్నది. పోనిండు. ఆమధుమూర్తికి నేనే యా జ్ఞలు చేసికొని విందము. ఓయి మధుమూర్తీ; నీనాట్యమ్ములు కానిమ్ము. రంగస్థలము కావలయునా; నామనస్థలము గలదుగదా ఆడు.........
ఇక గానము చేసి శ్రుతులు నాకంఠములో ధ్వనింపుము. నాజీవితతమి స్రద్వారమును జీల్చుచుఁ బొమ్ము.........ఏమిధ్వనియో! తనయందు దేవుఁడు నిత్యము నుండవలయు నని యాజ్ఞాపించుచున్నాఁడు. గొప్పభ క్తుఁడు. ప్రపత్తి కుదిరినది. నాట్యమాడు మని యనుచున్నాఁడు. కాని స్థలము నుచితము గావింపలేదు. భగవంతుఁడు నటకుఁడే యైన రంగస్థ లము వలదా? అర్థసంపద లేని వా రేమిచేయఁగలరు. రంగనిర్మాణము చేయనేరక మనఃస్థలినె యాడఁ జూపిరి. పాటలశ్రుతులఁ గంఠమందుఁ గావింపవలయు నన్నారు. గాన లీలానైర్మల్యమనోహరశ్రుతులు కాల్వ లట్టుట యే మొ వింతగ నున్నది. తాల్వాదిస్థానము లుచ్చారణాధార ములై యుండఁ గంఠమునందే నిండ నదింపవలయు ననుట యేమి; కా ల్వగట్టి నిండి నదించుట యేమివర్ణనము; కటాక్షద్యుతులు ద్వారమును జీల్చుటయేమి; గుమ్మములు పొడిచి తలుపులు తెఱచిన తస్కరులయ ట్లీపనియేలా; కవాటము లని లక్షణార్థమా; కడపటికిఁ బొమ్మని శాసిం చుట యేల; ఏమిభక్తిరసమో!

మనస్సాగరము తాండవవిశారదత వహియించు నని యొకకవి యనుచున్నాఁడు. సాగరమును దత్తాండవమును నభినవకలాప్రతిభ యై యుండునో;

"రక్తిఁ బల్లవనికరమ్ము రమ్మని జీరు
సధరమ్ముపై మందహాసరుచులు"

ఇత్యాదిగ హరితుఁడుకవిగారు వ్రాసిరి. గుప్తనాములై భాగ్యదే వతారాధనావర్ణనము గావించిరి. దేవతలను వర్ణించుపట్టునఁ బాదాదిగ నుండవలయు ననుట భారతసంప్రదాయ మని యెఱుఁగరో యెఱిఁగి యు సంస్కరించిరో; పోనిండు. మందహాసరుచు లెఱ్ఱగా నున్న పెదవిపైఁ దళ్కొత్తె నని వర్ణించుటలో 'రక్తి-పల్లవ' శబ్దము లశ్లీలార్థకము లగుచు న్నవి. "రక్తి" శబ్దసంయోగము పల్లవశబ్దవాచ్యార్థాన్వితమవిటపదార్థావ బోధనాజ్ఞాపకముగ నున్నది. "జీరు" సరళాదేశ మేదేశమో,

యౌవనోత్తాలోర్మ్ములల్లన నంతకంతకు నణఁగుచున్నవి -
మందరమ్ముగ దరియుచున్నది మరణ యామవతి—

ఈరచయితలు తమలో నుబ్బిపోవు సాహిత్యవేత్తలు. భాషావైదుష్యమును జూపఁదలఁచి పదముల యోజన మనుచితముగఁ జేయుచు నధికపదముల నల్పభావమును బ్రదర్శింతురు. కథకులై యేదియో వ్రాయుదురు. యౌవనానంతరభావి మరణమని నియతమైనదా; మరణ యామవతి దరియుచున్న దని యధీరహృదయమును బ్రదర్శించుచున్నారు. "అల్లన నంతకంతకుగా గడబిడమాటల కవితగాదా; "మరణ యామవతి" స్త్రీత్వము యదుద్దిష్టమో; స్వారస్యము రసికతలేక యేదో యాడంబరముగ వ్రాయుదురు.

"పాదంబు కడుపులో బ్రహ్మాండమెల్ల
నిండను మంజీరనినదంబుతోడ,
నెమిలిపింఛము భవన్నీలాంశుకమున
బాగారుశాలువు బాహుయుగ్మమున
వెన్నకా దాలాటి స్వప్నమానసము,
మధురలోఁ జూపులే మరపింపలేవు.
వీవృతంబుసేయు, తద్విశ్వరూపంబు, ...
"బాహుబలమున సంతరించుచు నుంటి" దీని కంత మెన్నఁటికో—
ఎవ్వరు కాతరెల్లెదరు, ఏమి నీకరుణాకటాక్షము స్వామి ధన్యోహం."

శబ్దాడంబరమాత్రభావశోషితస్వరూపమునకుఁ బైనుదాహరించినవి చాలును. పాదంబు కడుపులో మంజీరనినదముతో బ్రహ్మాండము నిండుట యేమిసంబంధమో తెలియకపడదు. మంజీరధ్వని బ్రహ్మాండసమాకర్షకమనియా? తనయుదరముననే లోకము లున్నవని యాద అనుట విని విసివి పాదగర్భములోఁ బెట్టిరా? ఇది వైదికమని యందురా? "పాదంబు కడుపు" ఏమియోజనము! గర్భాలయ మన్నదానిని 'కడుపుటిల్లు', చేసిన ట్లుండును.

భవన్నీలాంశుకమున నెమిలిపింఛ మున్న దన్నఘట్టము దుర్ఘటమగనున్నది. బాహుయుగ్మమున శాలువవేసికొనెనఁట. క్రాపింగు, క్రాం

చికటింగులు, కారాకిల్లీ, క్రమక్రమముగవర్ణింపఁబడు నేమో? ఏమిచేయ దు. చిత్రము లన్నియు నిప్పుడు మరణదుఃఖానుభవసమయమునం దట్లు జుట్టు విరియఁబోసికొనియే యుండును లెండు. నటకులును దానినే య నుకరించుచున్నారు. కావునఁ గృష్ణునివేషము సంస్కరింపరా? నీలవర్ణ ము, శిఖిపింఛము, మురళి, యింకను గొన్నిదినము లుంతురో త్రుంతురో సంస్కర్తృతదేకాధారాధీనము.

వెన్నకాదు, ఆలాటిస్విన్నమానసము. వెన్నకాదు. అది వెన్న వంటి స్నిగ్ధమానస మను తాత్పర్యము సంగ్రహించి సందేహాసంపుటము నుగావించిరి. ఆలాటి యేపెద్దలాటిదో?"స్విన్న"పద మేలదొర్లి పడినదా?

"మధురలోఁ బౌరు లేమరపింపలేదు" పౌరుల నేమఱపింపలే దని యీ యిాప్రేరణము పాదపూరణమా? వీవృతపదము వివృతయాపాంత రమా? అహా రీతిసారళ్య మెంతలెస్సఁగ నున్నది? నిరంకుశు లరంకుశమ్ము పాటింతురా? ఈఁదుచున్నాననుటకు సంతరించుచున్నా నని ప్రయో గించిరి, సరళమే; కాతరిల్లెదరు భయపడెద రని యర్థము. ఇాచాలు నిల్లు లుభావకవులప్రపంచములోఁ బెచ్చుపెరిఁగిపోవుచున్నవి. "స్వామిధన్యో హం" అనుకరణము లేదు. దండకములయంతమున "నమస్తేనమః" అని యున్నది కావున "ధన్యోహం" అని నిరనుకరణముగ రచించిరా? చిత్తము?

ఇట్లే వీరిరచనములు సందిగ్ధములుగను ననుచితములుగను నుం డును. ఆవర్త మనుపేరితో నొకపెద్దసుడిగుండములో నొకభక్తుని నాత్మ హత్య గావించుకొనుటకు దింపి చంపిరి. ఏమివస్తువు?

రాధపిలుపని వ్రాయుచుఁ గృష్ణుఁ డావ్వమున లేఁడనియు నం తట నున్నాఁడనియు నెక్కడలేఁ డనియు నేమేమొ యవకతవకగ బో ధించిరి. శీర్ష నామ మొకవిధము, శరీరలక్షణ మిం కొకవిధముగను బూ ర్వోత్తరసందర్భవిరుద్ధముగను జెప్పుటలో దిట్ట లగుచున్నారు. వీరిధో ఱ లన్నింట నిట్లే యననుబంధముగ నుండును.

"వేదనాదంబుతోఁ దేటివిప్రుఁ డెగిరి
చిన్నిజిలుగులరెక్కలచేతు లెత్తి
మేలిదీవెన లిడె నూత్నమిథునమునకు"

ఇందలి నూత్నమిథున మెంతవింతగ నున్నదో కనుఁడు. ఆవిప్రుఁడగిరి చేతులెత్తి దీవించెనఁట. అంతట రూపకము గలదా ? ప్రణయదేవత పొంగి ముగ్గులు పెట్టెనఁట. దేవత కుత్సాహము కలిగిన ముగ్గులు పెట్టునా ?

"గాలిమొలకల చాలు రేగెను కలికి కేవల పిష్టమో?"

మొలకగాలులు రేఁగినవఁట. కలికికి కేవలపిష్టమో? అని యనుచున్నారు. విషయము నీడ, యనియు వినిగమము, కేవల పనియు ననుచితముగ వ్రాయుటయే కాక "కలికి—కేవల పిష్టమో" అని పిండిముద్దను గూర్చి మార్చిరి. ఆహా ! ఏమిరచనము !

గీ. ఏది నీ కక్కపెట్టిన దాదిరూపు, చిత్తముండనిమాటేల యుత్తముండ
సొంపు గులుకనిపద్యంబు కం పదేల, సరసవాచానిరూఢప్రశస్తచరిత.

ఇత్యాదిపద్యంబులయం దళ్లీల మున్నట్లు "కేవలపిష్టము" లోఁ బిండిముద్ద లేదా? ఇది పిష్టకష్టరీతి యనుకొందుము.

"ఆకులో ఆకునై - పూవులో పూవునై
కొమ్మలో కొమ్మనై - నునులేతరెమ్మనై
ఈయడవి ఎక్కైన - దాగిపోనా ఇచటనే - ఆగిపోనా"

అడవిలో దాఁగుటకో నాఁగుటకో శంకించుభారము. ఆకులోఁ బొక యాకగుట యనఁగ నాకగుట యనియా ? "లో" షష్ఠియా సప్తమియా? ఆకులలో నొకయా కగుటయా నాకునం దా కగుటయా? అవిచారము చేసిన భావపుష్టి నశించితీఱును. ఆకులో నాకుఁ బువులోఁ బువ్వ నగుధోరణి మాఱి "నునులేతరెమ్మ" యగుట యేమో; రెమ్మలో రెమ్మయన్న రసభంగ మనియా ?

"గలగలని వీచు చిఱుగాలిలో కెరటమై
ఈకరణి వెఱ్ఱినై యేకతమ తిరుగాడ."

ఏకాంతసుఖ మనుశీర్షము క్రింద వ్రాయఁ దలఁచి పర్యవసానముగ వెఱ్ఱి యగుట సుఖాత్యంతికభావవిశేషముగ రచించిరి. ఉన్మాదము మొలక యగుచు విషాదము సంభవించును. గాలిలో కెరట

కర్ణధర్మరాజవృత్తము.

II

కీ. శే. తా. లక్ష్మీనరసింహారావుపంతులుగారు.



ఓహోహో! చూచితిరా కర్ణునిసద్వృత్తము. అవతారపురుషుఁడైనకృష్ణు ననుసరించి మహానుభావు లనేకులు మహావరంబులు వడసినవా రైరి. సాత్యకియును భోజులును కుకురులును జైద్యాంధకులును వార్ష్ణేయులును సృంజయులును కృష్ణుని పరమయుక్తంబయిన బుద్ధి నాశ్రయించి యరులం బోకార్చి మిత్రసంఘములకు సంతోషము నిచ్చిన వా రైరి. మఱియు నుగ్రసేనుఁడును సర్వవృష్ణ్యంధకులును యాదవులును మనస్వు లగుచుఁ బరాక్రమమున వెలుఁగొందుచు సత్యపరాయణత్వమున నుండఁ గల్గి దేవేంద్రుతో నెనయై భోగము లందినవా రైరి. క్రూరుం డైన జరాసంధుని వధియింపించి వానిచే బల్యర్థమై వధింపఁబడుటకుఁ జెఱలో నుంపఁబడిన రాజుల నెల్ల విడిపించి దయాసముద్రుండై మంగళస్నానంబులు సేయించి భోజనతాంబూలంబులం బరితృప్తులం జేసి రథాశ్వసామజాధిరూఢులం గావించి నిజరాజ్యంబులకుఁ బూజ్యులం జేసి పంపినవాఁడుగదా! ఇవిగాక కృష్ణుని యమానుషకృత్యంబులు:—తన గురువైన సాందీపని పుత్త్రు నెన్నఁడో చచ్చినవానిని బ్రదికించి గురుదక్షిణగా నిచ్చుట లోనుగాఁగల యత్యద్భుతంబులైనవిగలవుగదా! ఈమహానుభావుని మాహాత్మ్యంబును నౌదార్యాదిసుగుణంబులును వర్ణింప నెవరితరము? అట్టి మహాపురుషుఁడు ప్రసన్నుఁడై పృథివీరాజ్యము నీకిచ్చెదనన్నఁ గర్ణుఁ డపేక్షింపఁ డయ్యెను. ఇందుఁ గర్ణునిస్వార్థపరిత్యాగము వర్ణనీయ మయినదిగదా!

మ. జలజాతప్రభవాదులున్ మనములోఁ జర్చింప నశ్రాంతమున్
 "బలుకన్ లేని జనార్దనాహ్వయపరబ్రహ్మంబు."

అని బ్రహ్మపుత్త్రుఁ డైననారదునిచే వర్ణింపఁబడ్డ శ్రీకృష్ణుండు నీకు సమస్తరాజ్యంబు నొసంగెదను, నేను నీపరివారజనంబులో నుండు

వాఁడ నని తనకుఁ దానై మృదుమధురంబుగఁ బ్రేమపూర్వకంబుగఁ బలు కనవ్వఁ డైన నొల్లకుండునా ? కర్ణునియొల్లకునికి యాతని యాత్మత్యా గితఁ బ్రకటించుచున్నది. మఱియుఁ దాను సూతవంశజు లైన తనపెంపుడుతలిదండ్రు లగు రాధాధిరథులను విడనాడ ననుటయు వారికి స్వర్గసుఖము కొఱకు వేయవలయు పిండంబులు పడఁగొట్టఁ గడఁగఁదగదనుటచేఁ బితృభక్తిఁ గలవాఁ డనియుఁ బ్రకటించుచున్నది. యీవిషయమై కృష్ణుని మంత్రంబు విన ననుటలోఁ గృష్ణునియం దెంతభక్తి చూపినవాఁడో చూడుఁడు.

గీ. ధర్మవిముఁడును సతతంబు ధర్మశాస్త్ర
ముల శ్రవణమందు రతుఁడౌచుఁ బొలుచుచుండు
వాఁడునై నట్టి మనఁబోఁటి వాఁడె యల్ల
కాంత పిండంబు పడఁగొట్టఁగడఁగ నగునె.

అని తన్నుఁగూడఁ గలిపికొని కృష్ణునియం దెంతగౌరవ ముంచి చెప్పినవాఁడో చూడుఁడు.

మఱియు ద్రౌపది నిన్నా అనయవసరమునఁ గలయు నని కృష్ణుఁడు చెప్పినదాని కొల్లమి కర్ణుని యకామత వెల్లడించుచున్నది.

ఇందుఁ గర్ణుఁడు ధర్మరాజుకంటెను శ్రీకృష్ణ పౌత్రుఁడైన యనిరుద్ధునికంటెను విశిష్టుఁ డని ప్రకటన మగుచున్నది. ఏమిటికంటేఁ దన తమ్ముఁడైన యర్జునుఁ డనన్యసామాన్య ధనుర్విద్యాసామర్థ్యంబుచే భార్యగా సంపాదించికొన్న ద్రౌపదిని మాతృవాక్యపరిపాలన మనుమిషచే సిగ్గులేక ధర్మరాజు తనకుఁ గూడ నుమ్మడిభార్యగాఁ గామించి గ్రహించెను. అనిరుద్ధుఁడు ద్వారకాపట్టణములో నిజసౌధంబున నిద్రవోవుచుండు సమయంబునఁ జిత్రరేఖ తిరస్కరిణీవిద్యచే నందు ప్రవేశించి బాణాసురుని కూఁతు రుషాకన్యకను నిన్నుఁ గూడినట్లు స్వప్నము వచ్చిన దని చెప్పి దానియొద్దకు నిన్నుఁ గొంపోయెద నని నుడువుట తడవుగఁ జిత్రరేఖ ముక్కునను మొగమును దా నెన్నండు నెఱుఁగనివాఁ డైనను వెకలియై గోడనె యంగీకరించి యానిమిషమందే యనిరుద్ధుఁడు తనభార్య ను విడనాడి యర్ధమరేయి చిత్రరేఖతో బాణాసురుని పురికిఁ బోయి యుషాకన్యను దానిసౌధంబున రహస్యంబుగఁ బరిగ్రహించె.

కర్ణునిభృత్యత్వము:—

కర్ణుఁడు దుర్యోధనునకు భృత్యవర్గములోనివాఁడు. సామంత రాజు; సచివుఁడు; భృత్యత్వములో నున్నను శ్రీకృష్ణుఁ డిచ్చెద నన్నమహా రాజ్యపదవి నొల్లమిచే లోకమునం గలభృత్యులలో నెల్ల నితఁ డగ్ర గణ్యుఁ డని ప్రకటించుచున్నది. ఆతఁడు శ్రీకృష్ణునిమంత్ర మనుసరించి తోడనె పోయి మహారాజ్యపదవి గైకొనెనేని వానిని దుర్యోధనుఁ డేమిచేయఁగలఁడు ? అప్పుడు కర్ణునకు వాఁడు భృత్యుఁడు కావలయు వాఁడేకదా ? ఓహో యేమి యాకర్ణుని బుద్ధి ! మఱియుఁ గర్ణునిసత్య ధారిత :—

"అనయము చావువచ్చును" అని పయిని జెప్పిన పద్యమువలనఁ గర్ణునిఁ సత్యధారిత స్పష్టమగుచున్నది ఈవిషయమ్మున ధర్మరాజు కర్ణునిఁ బోలఁగలఁడా ? ధర్మరాజు నీ వెప్పుడు వధ్యుఁడ వగు దని తా నడిగిన పిమ్మట శ్రుతికఠినమును దుఃఖకరమును నగువార్త విన్నప్పుడు తాను యుద్ధముఁ జేయక శాంతి నొందెదనని ద్రోణాచార్యుఁడు చెప్పి యునికిచే "అశ్వత్థామాహత" యని పెద్దయెలుఁగునఁ గేకవేసి యనృతము పల్కి ధర్మరాజు తనగురువైన ద్రోణాచార్యుని మరణమునకుఁ గారకుఁ డయ్యె ను. రాజ్యప్రాప్తికై యనృతము పల్కి గురుద్రోహము చేసెను. కర్ణుఁడు బ్రాహ్మణుఁడ ననిబొంకి పరశురామునియొద్ద శస్త్రవిద్య నేర్చె ననియును, దానిచే వానిసత్యము చెడిన దనియును గొంద ఱందురు. అది పొర పాటు. శస్త్రవిద్యాదానమునకు బ్రహ్మక్షత్రియులు తప్ప నితరు లేమా త్రము పాత్రులు కా రని పరశురాముని నియమము. ఇందు, కర్ణుఁడు ధర్మరాజాదులవలెనే క్షత్రియుఁడు కాని హీనకులుఁడు గాఁడు. బ్రాహ్మ ణుఁడు కాక బ్రాహ్మణుఁడ నని చెప్పినంతమాత్రమున శస్త్రవిద్యాపరి గ్రహమునకు వాఁడు పాత్రభూతుఁడు కాకపోఁడు. కుంతీపుత్త్రుఁడ నని వాని కెఱుక లేనియంతమాత్రమున వాని కుంతీపుత్త్రత్వము చెడలేదు. వాఁడు క్షత్రియుఁడు కాకపోలేదు. వాని బొంకు పేరికి బొంకు గాని నిజముచేత బొంకు కాదు. అజ్ఞానముచే బొంకి వాఁడు సంపాదించినది జ్ఞానముచే వాఁడు బొంకక నిజమాడెనేని సంపాదింపఁగల్గిన శస్త్రవిద్య

భ్యాసమే గాని యన్యము కాదు. ధర్మరాజు బొంకు గురుపుత్రుఁడైన యశ్వత్థామ తనయెలుకను జీవించియుండఁగనే వాఁడు చచ్చినవాఁడని పెద్దయెలుఁగున బుద్ధిపూర్వకముగఁ బలికి గురుహత్య పాపమును నసుధమునకుఁ గారణమైన పార్థివత్వమును సంపాదించెను. కర్ణునిబొంకు పేక్షింపఁదగి యున్నది. ధర్మజునిబొంకు క్షమింప నర్హముగాని పాపకృత్యమై యున్నది. ఆబొంకుచే ధర్మరాజు వ్యాసమతమునుబట్టి తనవృత్తిపోవుని భయపడి బొంకు మనుజాధముఁడును దనప్రాణము పోవు నని భయపడిబొంకు మనుజమధ్యముఁడును నైనవాఁడు.

కర్ణుని పితృభక్తివిషయమై యొక్కటి చెప్పెద:—

వ్యాసమహాముని ధర్మములు చెప్పుచో "ఉపకారము గని తరువాతనుపకారిని లక్ష్యపెట్టనివారి"లోఁ బెడ్డియాడి తల్లి నలక్ష్యము సేయు కొడుకు నొకనిఁ బేర్కొన్నవాఁడు. ప్రజాగరపర్వములో- అధ్యా 33-శ్లో ౬౨-౬3. వానికి నా తెలుఁగుపద్యములు.

౧. కర ముపకృతి గని యార్గురు
తరువాతను లెక్కగొనరు ధర నుపకారిన్
సరి విద్య నేర్చి శిష్యుఁడు
గురువును, బెడ్డాడి తల్లిఁ గొడుకును మఱియున్.

౨. కామము తీఱినపతి పెం
డ్లామును గృతార్థుఁడు సాధనమయిన వాఁడే
డా మనుజు నేఱు దాఁటిన
యామనుజుఁడు నావ పోగి యక్కట వెజ్జున్.

ఇక్కడ రాధ తన్నుఁ గన్నతల్లి కాక పెంపుడుతల్లి యైనను ఉత్తమజాతిస్త్రీ కాకున్నను సూతజాతిలోనిది యైనను దన్నుఁ బెంచినంమాత్రమున దాను రాజ్యపదవీ గరిమంబున నున్నవాఁడైనను దాని యెడ నెంతభక్తి చూపినవాఁడో చూడుఁడు. తన్నుఁ గన్నమహారాజన్య కుంతి తనకు రాజ్యము రప్పించుట కెన్నిశ్రమలు పడ్డదో యవి యుచు కయినఁ గృతజ్ఞతచే నాలోచింపక రాజ్యప్రాప్తి యైనపిమ్మట యనాదరము మాయమ్మయెడ ధర్మరాజు చూపినవాఁడో చూడుఁ

డు. యుద్ధానంతరంబ తిలోదకములు విడువ వలసినప్పుడు మున్నుగా నీయన్నయైన కర్ణున కుదకము విడుపు మని తల్లి చెప్పుటయు యుధిష్ఠిరుఁ డత్యంతకుపితుండై యయ్యమనే గాక లోకములోని స్త్రీల నందఱను శపించినవాఁడు. ఆఁడువారియొద్ద రహస్యము దాఁగఁగూడ దనియుఁ గుంతి చండాలురచేతఁ బూజవడయుఁ గాక యనియును శపించినవాఁడు. కర్ణుఁడు తన కన్న యని యుద్ధమునకుఁ బూర్వము కుంతి చెప్పియుండె నేని ధర్మరాజు యుద్ధముచేయఁడు. వానికి రాజ్యమును రాదు. మఱియు వాఁడు జీవనోపాధిగ వృష్ణ్యంధకరాజ్యములలో నింటింటఁ దిరుగుచు బిచ్చమెత్తికొనవలయువాఁ డగును. ఇట్టి దురవస్థఁ బొందకుండఁ దన్నుఁ గాపాడిన తల్లికి ధర్మరాజు తాను జేయవలసినపూజ యిదియా! అకటా యాతఁడు తల్లియెడ నెంతకృతఘ్నుఁడు! ఏఱుదాఁటి తెప్ప తగులఁబెట్టినవాఁ డయ్యెను. తనయన్నను వధించినదానికిఁ దనకు నిశ్చయముగఁ బరితాపము గల్గెనేని తనకు రాజ్య మక్కఱలే దనియు వనవాసి నయ్యెద ననియు బుడిబుడిదుఃఖములతో ననేకపర్యాయములు చెప్పిచెప్పి మహానుభావుఁడైన శ్రీకృష్ణునిచే మాటిమాటి కుపశమనవాక్యములు వడయనేల? వానికి దుఃఖోపశమనము గల్గఁజేయుటలో నాదేవదేవుఁడు చూపిన మహాశాంత మత్యద్భుతమైనది. నేనే కృష్ణుని యవస్థలో నున్నయెడ నేను విసివివిసివి యడవికిఁ బొమ్మని ధర్మజునితోఁ జెప్పువాఁడ నగుదును. ఆజగన్నాథునిశాంతముఁ జూడ భక్తులయం దాభక్తవత్సలునకుఁ గలయపారప్రేమ సూచించుచున్నది.

ఇంకఁ గర్ణునిదయాళుత్వవిషయమై యించుక చెప్పి గ్రంథవిస్తరభీతిచే విరమించుచున్నాను.

విదురుఁడు కుంతియొద్దకుం బోయి ధృతరాష్ట్రుఁడు సంధి కొడంబడమింజేసి యుద్ధమగు ననియు యుద్ధములో మహావీరనాశన మగు ననియుఁ జెప్పి శోకించుటయుఁ గుంతి మనస్సులోఁ గళవళపడి యిట్లుచింతించెను.

దేనిఁ బొందుటకయి మహాజ్ఞాతివధము సేయవలయునో యల్లక్ష్మి కాల్పనాయేమి? [illegible] సకలబంధు [illegible] ఘనపరాభవం

బగును. పాండవులును జైద్యులును బాంచాలురును యాదవులును గల
సి భరతకులులతోఁ గయ్య మాడవలయును. ఇంతకంటె దుఃఖ మేది
గలదు ? యుద్ధ మాడినఁ బాపము సంభవించును. యుద్ధ మాడకున్న
మాకుఁ గూడు లేదు. భూమిలోఁ జావుకంటె లేమి మిగులఁ గష్టంబు.
జ్ఞాతివధము సేఁత జయము కాదు. ఇది తలంచికొనఁగ నాకు దుఃఖ మె
చ్చుచున్నది. భీష్ముఁడును ద్రోణుఁడును గర్ణుఁడు ను గౌరవులప ట్టయిరి.
వీరిచే నాకు బెంగ పెరుఁగఁజొచ్చెను. ద్రోణుఁడు గురు వగుటచే శిష్య
కోటితోఁ బోరఁ బోఁడు. పాండుసూనులమీఁదఁ బితామహుఁడు పక్ష
పాతము దాల్పఁగలఁడు. ఇంకఁ గర్ణుఁ డొకఁ డున్న వాఁడు. వానిదృష్టి
యిందు వంచితం బయ్యెను. వాఁడు దుర్యోధనుని మోహమునఁ బడి
పోవువాఁడు. పాండవులతోడఁ బగ గొనుపాపి యౌచు వారి కనర్థకర
ములగు పనులు సేయుమూర్ఖుఁడు. బలవంతుఁడు. ఇది యొక్కటియే న
న్నిపుడు దహించుచున్నది. వానిని బ్రసన్నునిఁ జేయుటకు నేను వాని
కడ కేగి వాస్తవంబు దెల్పెదను. వానిమనస్సును బాండవపక్షముగఁ
ద్రిప్ప యత్నంబుఁ జేసెదను. కన్నెనాఁటను దండ్రియింట నున్ననేను
సలిపినపరిచర్యకు సంతసించి భగవంతుఁడైన దుర్వాసుఁడు దేవతాహ్వా
నమంత్ర మొకటి నా కిచ్చినవాఁడు. దానిఁ దలంచి ద్రొక్కి మాత్రము
చూచి కౌతూహలమునను నజ్ఞానమునను సూర్యు నాహ్వాన మాచరింప
సాక్షాత్కరించి యాతఁ డిచ్చినకానీనుఁడైన నాకొడుకు కొడుకుగ
రక్షింపఁబడినవాఁడు. భ్రాతలకు హితంబుగను బథ్యముగను నేను జెప్పి
నమాటఁ గర్ణుఁ డేలవినఁడు ?

అని యిట్లాలోచనచేసి యుత్తమ మైననిశ్చయమ్ము చేసినదై ప్ర
యోజనము మనస్సున నిలిపినదై కుంతి భాగీరథికిఁ బోయెను. పోయి
సత్యరతుఁడును దయాళువు నైనకొడుకు కర్ణుని వేదాధ్యయననిస్వనమ్ము
గ్రహింపం బుగ విని ప్రాఙ్ముఖుండును నూర్ధ్వబాహుండు ను నైన యతని
వెనుక నిల్చుండి యతివినమ్ర మై కార్యార్థ మతనిజపావసాన మెయ్యె
న ప్రతీక్షించుచుండెను.

గీ. వేఁడివెలుఁగువేఁడి వెన్నునకుం దాఁకు
దాఁక జపముఁ జేసి తద్యత్రవ
తుండు వెనుక దిరిగి తోయజాస్యను గుంతిఁ
గాంచి విస్మయమ్ము గదిరి మదిని.

భక్తిపూర్వకంబుగ న్యాయ్య మగురీతి నభివాదనంబు చేసి యంజలిఘటించి ప్రణతుఁడై యి ట్లనియె:—

రాధకు నధిరథునకును గొడుకను నీకు నమస్కారమ్ము చేయుచున్నవాఁడ నిదియె యమ్మా, ఏమికార్యంబు కోరి యిం దేఁగుదెంచితివి? ఏమిచేయఁగవలయు నేను నీకుఁ జెప్పుమా యని యడిగెను.

అంతఁ గుంతి నీవు కుంతీసుతుఁడవు గాని రాధాసుతుఁడవు కావు. అధిరథసుతుఁడవును గావు. సూతకులజుఁడవును గావు. నామాట నమ్ము. కన్నెతఱి నాకుఁ బుట్టినవాఁడవు. భవ్యమగు రీతిని గుంతిభోజభవనమందు నిన్ను మునుగాఁ గన్నదానను. నీవును బార్థుఁడవే సుమా! ఘనమైన తేజమున వెలుఁగుచు సమస్తమునకుఁ బ్రకాశ మొసఁగుచుఁ దనరు సూర్యదేవుండు శస్త్రభృద్రాజైన నిన్ను నాయందు సాంప్రతముగఁ గాంచినవాఁడు. కవచకుండలములతోడ వెలుఁగుచు దివ్యసుందరవిగ్రహంబువడసి మాతండ్రిభవనమందు నాగర్భంబున బుట్టినవాఁడవు. అట్టి నీవు సోదరుల నెఱుఁగక ధార్తరాష్ట్రులను దవిలి మోహంబునఁ గొలుచుచుంటి వది యెంతమాత్రమును దగదుసుమా!

గీ. క్షితిని ధర్మంబు చెప్పవచ్చినపు డనఘ
జనుఁడు తండ్రిని నేకదర్శినిని దల్లిఁ
దనర సంతోషపెట్టెడు దానికంటె
నధిక మగుధర్మఫలము లే దండ్రు బుధులు.

తండ్రీ! అర్జును చేతఁ బూర్వార్జితంబును బిదప దుష్పూరుషుల చేత నపహృతంబును నైన ధర్మరాజురాజ్యంబు ధార్తరాష్ట్రులవలన నుండి లాగికొని నీ వనుభవింపుము. కర్ణార్జునులు గలసి యుండఁ గౌరవులు కన్నులారఁ గాంచెదరు గాక; మీసౌభ్రాతృగరిమఁ గాంచి దుర్నరులు మీకు నమ్రు లగుదురుగాక!

రామకృష్ణులు పోలె నీభూమిమీఁద
గరిమఁ గర్ణార్జునులు పెంపుఁ గాంత్రుగాక
యార లేకమనస్కత మెలఁగుచుండు
రేని మీకు నసాధ్య మిందేది గలదు.

పంచసోదరవృతుఁడవై పరఁగునీవు
గాంచఁగలవు మహాశోభ కర్ణ నిక్క
ముగ మహాయజ్ఞవేదిక యందు దేవ
పరివృతుఁడౌచు వెలుఁగొందు బ్రహ్మపోలె.

అన్న సర్వగుణోపేతుఁ డౌచు నాకు
శ్రేష్ఠబంధుగణమున నగ్రేసరుఁడవు
తగదు నీకింక సూతజుం డనెడిపేరు
గండఁడవు వీర్యయుక్తపార్థుండ వీవు.

నీ యాగతిఁ బల్కినతోడఁతోడనే—

కుంతిచెప్పినట్టి దంతయు సత్యంబు, చేయ వయ్య తల్లి చెప్పినట్లు
కర్ణ నీకుఁ బెద్ద కలుఁగును శ్రేయంబు, తల్లి చెప్పినట్టి దెల్లసలుప.

అనుమహాప్రణయము తెల్పువాక్యొకటి సూర్యబింబంబునుండి
పుబడియెను. అది తండ్రిప్రేమచేఁ గర్ణునకుఁ గర్ణపర్వ మగురీతిని భా
స్కరుఁడే పల్కినట్టి దయ్యెను.

కన్నతల్లి కుంతియును గన్నతండ్రి భానుండును నిట్లుపల్కినను
కర్ణుని చిత్తము చలన మొంద దయ్యెను. ఓహో! యాతఁ డెట్టిస
త్యధారి! ఆతఁడు కుంతితో ని ట్లనియె:—అమ్మా నీమాట నామది కిఁపు
డంగీకరింపఁజాల. నీపనుపును జేసితి నేని ధర్మదూరగుండ నగుదును.
పుట్టినతోడనె నన్ను విడిచితివి. అలపాపమున నాకు వర్ణభ్రంశరూపనాశ
మయ్యె. దానిచే నాయశమును గీర్తియును నాశన మయ్యెను. క్షత్రవం
శమున భూతిపహించిన యింటఁ బుట్టితి నైనను నీకారణంబుచే నెవ్విధ
మైన క్షత్రసత్క్రియలు నెన్నండును నాకు లభింపవయ్యెను. ఇంతకంటె
గొప్పడు చెట్ట యేశాత్రవుఁడు చేయఁగలఁడు చెపుమా తల్లీ! నామీఁద
దయయుంపవలయుకాలమ్మున నెవ్విధమైన దయయు నుంపక సమయ

గీ. వేఁడివెలుఁగు వేఁడి వెన్నునకుం దాఁకు
దాఁక జపముఁ జేసి తద్యత్రవ
తుండు వెనుక దిరిగి తోయజాస్యను గుంతిఁ
గాంచి విస్మయమ్ము గదిరి మదిని.

భక్తిపూర్వకంబుగ న్యాయ్య మగురీతి నభివాదనంబు చేసి యంజలిఘటించి ప్రణతుఁడై యి ట్లనియె:—

రాధకు నధిరథునకును గొడుకను నీకు నమస్కారమ్ము చేయుచున్నవాఁడ నిదియె యమ్మా, ఏమికార్యంబు కోరి యిం దేఁగుదెంచితివి? ఏమిచేయఁగవలయు నేను నీకుఁ జెపుమా యని యడిగెను.

అంతఁ గుంతి నీవు కుంతీసుతుఁడవు గాని రాధాసుతుఁడవు కావు. అధిరథసుతుఁడవును గావు. సూతకులజుఁడవును గావు. నామాట నమ్ము. కన్నెతఱి నాకుఁ బుట్టినవాఁడవు. భవ్యమగు రీతిని గుంతిభోజభవనమందు నిన్ను మున్నుగాఁ గన్నదానను. నీవును బార్థుఁడవే సుమా! ఘనమైన తేజమున వెలుఁగుచు సమస్తమునకుఁ బ్రకాశ మొసంగుచుఁ దనరు సూర్యదేవుండు శస్త్రభృద్వరుఁడైన నిన్ను నాయందు సాంప్రతముగఁ గాంచినవాఁడు. కవచకుండలములతోడ వెలుఁగుచు దివ్యసుందరవిగ్రహంబువడసి మాతండ్రిభవనమందు నాగర్భంబున బుట్టినవాఁడవు. అట్టి నీవు సోదరుల నెఱుఁగక ధార్తరాష్ట్రులను దవిలి మోహంబునఁ గొలుచుచుంటి వది యొంతమాత్రమును దగదుసుమా!

గీ. క్షితిని ధర్మంబు చెప్పవచ్చినపు డనఘ
జనుఁడు తండ్రిని నేకదర్శినిని దల్లిఁ
దనర సంతోషపెట్టెడు దానికంటె
నధిక మగుధర్మఫలము లే దండ్రు బుధులు.

తండ్రీ! అర్జునుచేతఁ బూర్వార్జితంబును బిదప దుష్పూరుషులచేత నపహృతంబును నైన ధర్మరాజురాజ్యంబు ధార్తరాష్ట్రులవలన నుండి లాగికొని నీ వనుభవింపుము. కర్ణార్జునులు గలసి యుండఁ గౌరవులు కన్నులారఁ గాంచెదరు గాక; మీసౌభ్రాత్రగరిమఁ గాంచి దుర్జనులు మీకు నమ్రు లగుదురుగాక!

గీ. రామకృష్ణులు పోలె నీభూమిమీఁద
గరిమఁ గర్ణార్జునులు పెంపుఁ గాంత్రుగాక
మీర లేకమనస్కత మెలఁగుచుందు
రేని మీకు నసాధ్య మిందేది గలదు.

గీ. పంచసోదరవృతుఁడవై పరఁగునీవు
కాంచఁగలవు మహాశోభ కర్ణ నిష్క
మలమహాయజ్ఞవేదిక యందు దేవ
పరివృతుండౌచు వెలుఁగొందు బ్రహ్మపోలె.

గీ. అన్న సర్వగుణోపేతుఁ డౌచు నాకు
శ్రేష్ఠబంధుగణమున నగ్రేసరుఁడవు
తగదు నీకింక సూతజుం డనెడిపేరు
గండుఁడవు వీర్యయుక్తపార్థుండ వీవు.

అని యీగతిఁ బల్కినతోడుతోడనే—

గీ. కుంతిచెప్పినట్టి దంతయు సత్యంబు, చేయ వయ్య తల్లి చెప్పినట్లు
కర్ణ నీకుఁ బెద్ద కలుఁగును శ్రేయంబు, తల్లి చెప్పినట్టి దెల్లసలుప.

అనుమహాప్రణయము తెల్పువాక్యొకటి సూర్యబింబంబునుండి వినఁబడియెను. అది తండ్రిప్రేమచేఁ గర్ణునకుఁ గర్ణపర్వ మగురీతిని భాస్కరుఁడే పల్కినట్టి దయ్యెను.

కన్నతల్లి కుంతియును గన్నతండ్రి భానుండును నిట్లుపల్కినను గర్ణుని చిత్తము చలన మొంద దయ్యెను. ఓహో! యీతఁ డెట్టిసత్యధారి! ఆతఁడు కుంతితో ని ట్లనియె:—అమ్మా నీమాట నామది కింపుగ నంగీకరింపఁజాల. నీపనుపును జేసితినేని ధర్మదూరగుండ నగుదును. కన్నతోడనె నన్ను విడిచితివి. అల్లపాపమున నాకు వర్ణభ్రంశరూపనాశ మయ్యె. దానిచే నాయశమును గీర్తియును నాశన మయ్యెను. క్షత్రవంశమున భూతిపహించిన యింటఁ బుట్టితి నైనను నీకారణంబుచే నెవ్విధమైన క్షత్రసత్క్రియలు నెన్నండును నాకు లభింపవయ్యెను. ఇంతకంటె నెక్కుడు చెట్ట యేశాత్రవుఁడు చేయఁగలఁడు చెపుమా తల్లీ! నామీఁద నీ దయయుంపవలయుకాలమ్మున నెవ్విధమైన దయయు నుంపక సమయ

సత్త్వారార్థసంస్కారము లేనాఁడును జేయింపక పైఁగా స్వకార్యార్థము గుఱించి నేఁ డీరీతిని నీకు నీవై యేతెంచి నమం బనిగొనఁ బ్రయ త్నము చేసితివే ? తల్లి నేయు హితము నెన్నఁడును నాకుఁ జేయవైతివి. ఆత్మహితార్థము నీతియుతమతివై నన్నిపుడు పిలిచితివి. కృష్ణసారథి యై నక్రీడిం జూచి యెవఁడు భయపడకుండును ? పార్థులతో నే నిప్పుడు గలి యుట భయపడినవాఁడ నని దూఱువడుట కగును.

క. ఏ వారి కన్న నని ము, న్నే వారె ఱుఁగంగ రైరి యిపు డాలమురాఁ
గా వారి కన్న ననుచును, నే వారిం గలయ రాజు లేమనువారల్.

నాకోర్కు లెల్లఁ దీర్చి నన్ను గౌరవించి సుఖపెట్టు గాంధారే యుల యాదరణ నేరీతిని విఫలము చేయువాఁడను ? పరులతో వైర ము పెట్టికొని వారు సమస్తవసువులు వాసవునిఁ బోలె న న్నుపాసించి నాకు నమస్కరించుచున్నారు. నాబలముచేతఁ బగవారిని గెలువఁగల మని వారు నమ్మియున్నవారు. వారికోరికి యేరీతిని భగ్నము చేయువాఁ డను ? నేను దెప్పగా నీమరత్యయయుద్ధసముద్రము వారు వాటఁగో రుచున్నారు. అది యపార మగుటఁ జేసి యల్లపారకాముల నెట్లు విడు చువాఁడను జెపుమా ? ధార్తరాష్ట్రోపజీవు లయినవారల కందఱకును గాలము సంప్రాప్తమయినది నేఁడు. ప్రాణములు డాఁపక వాని ఋణము నా కెట్లయినను దీర్చికొనవలయును.

చ. జనవరు సర్వరై గుడిచి చాలఁగఁ బెంపు వహించి యొత ము
దనరఁ గృతార్థులై పెఁగి ధారుణిఁ గొందఱు రాజసేవకుల్
పనివడిన ప్డిసీ కృతము పాటననేయక పాపచిత్తులై
మనము విరోధిపక్షముగ మార్చుచునున్ వెరుదీయువా రహో.

అల్లపాపకర్మ లల్లరాజకిల్బిషు లల్లభర్తృపిండహారులు నైనవారి కెల్ల నిహపరములు లేవుసుమా. నీతోడ వంచనాపూర్వకమ్ముగఁ బల్కు వాఁడను గాను. దుర్యోధనునిపక్ష మూని నీపుత్రులతో నాశక్తికొలఁది యుద్ధ మాడువాఁడను. నీపల్కు లాభకర మయినను నీవు చెప్పినట్లు చే యఁజాలను, గాని, సత్పురుషోచితం బైన వృత్తమును గాని దయనుగాని విడువను. నీ విటు నన్నుఁ గోరుట నేను విఫలము చేయను. నీకొడుకులలో

నెవ్వరు నాకు వధియింప నర్హులును శక్యులు నగుదురు వారిని వధియిం
పక విడిచిపెట్టెదను. వా రెవ రందువేని యర్జునుఁడు గాక తక్కిననలువు
రును. పాండవకులములో నర్జునుతోడన సమకట్టి యుద్ధ మాడుదును.
యుద్ధములో వాని నంతమొందించి రాజ్యఫలమైనను బడయువాఁడను.
అతనిచేతఁ జచ్చి కీర్తిఫలమైనను బడయువాఁడను. నీపుత్రుల సంఖ్య యే
మకంటె నెన్నఁడును దక్కువకాదు నమ్ముము. నరునిబనులు నే నైనను
నా బనులు నరుఁ డైనను నుందువారము.

అని యిట్లు కర్ణుఁడు ప్రాణమున కాశింపక రాజ్యమున కాశింపక
మానాభిమానియై సత్యధారియై తనకు దుర్జయుఁ డని తా నెఱింగిన య
ర్జునుతోఁ బోరు మానసనొల్లక ధర్మయుక్తముగ దయార్ద్రబుద్ధితోఁ బలు
కుచుఁ గుంతి యర్థలాభ మొందఁ గోఁకి గలపెనై

క. ఎలమి నభయమ్ము తమ్ములు
నలువురకును శత్రుకర్శనా యొసఁగితి వీ
వలదాని మఱవకు సుమీ
కలన నలుఁగు లేయునట్టికాలమునందున్.

అని యాతనివర మతనిజ్ఞప్తికిఁ దెచ్చెను. తెచ్చి శుభమును నా
రోగ్యమును నీ కౌనుగాక యని కొడుకును దీవించెను. అట్లే కొడుకును
మడిచెను. అంత వా రిరువురును దమతమ గృహంబులకుఁ జనిరి.

చూచితిరా కర్ణుని దయాళుత్వము. తాయి పుచ్చికొని కొట్టిన
వానిని వెన్నపుచ్చికొని కొట్టవలయు నని లోకములోఁ బేరుకిమాత్రము
సామెత యొకటి కలదు. ఆసామెతకు నిదర్శనం బీకర్ణునివర్తన మొక్కటియే
నాకుఁ గానిపించుచున్నది.

కర్ణుఁడు పాండవుల ననరానిమాట లన్నాఁ డనియుఁ దుచ్ఛుఁ
డనియుఁ గొందఱందురు. శత్రువులవిషయమై యుద్ధోద్యోగములోను
యుద్ధములోను బీరపుమాటలు స్వాభావికముగా ననికొనుట మర్యాద
యైయున్నది. మహాత్ముఁడు నవతారపురుషుఁడు ను నైన పరశురాముఁడు
భీష్మునితో యుద్ధముచేయునపుఁ డేమన్నాఁడో చూడుఁడు.

గీ. అంపు మచ్ఛితబాణశతాచితుండ
వై మృతిం గని గృధ్రకంకాదిపక్షి
భక్షితుండ వౌచుఁ బాలమునఁ బడిన నీదు
కాయమును గంగ నీతల్లి గాంచుఁగాత.

సీ. నిర్భాగ్యుఁ డైనట్టి నినుఁగన్న యాతల్లి
యాభగీరథరాజు నాఁడుఁబట్టుచు
సిద్ధులుఁ జారణుల్ సేవింపఁగా వచ్చి
యనఘ మహాభాగ యల్లదేవి
యుద్ధకామము చేత నుబ్బి తబ్బిబ్బయి
హతుఁడవై నాచేత నాజిలోన
ద్రిక్కులే కిలమీఁద నక్కటా పడియున్న
నిను గాంచినట్టిదై నేఁడు భీష్మ
యింకఁ గంటికి నేలకు నేకధార
గాఁగఁ గన్నీళ్లు వలవల గార్చుచున్న
దగుచు నేడ్చెడుఁ గావుత మక్కటకట
తగనికష్టము వచ్చె నీతల్లి కిపుడు.

గీ. యుద్ధ మనఁ బ్రాణ మిచ్చెదవోయి భీష్మ
రమ్ము నాతోడఁ బదపద రథము మొదలు
గాఁగలుగు నట్టి పరికరగణము గొంచు
భారతర్షభ దుర్మద పౌరవేంద్ర.

ఇట్లు బీరములు ప్లలిన మహానుభావుఁడు భీష్ముని జూపఁగలిగెనా. ఆయనతుచ్ఛుఁడా. ఆయనపల్కులు భీష్ముని కవమానకరము లైనవా! భర్త యోడిన ద్రౌపదిని నన్యుని వరింపు మని కర్ణుఁ డనుట తప్పైనదో! భర్త యైన యుధిష్ఠిరుఁడు భార్యనోడుట తప్పా? ఆతఁ డోడినభార్య నన్యుఁ గోరికొను మని కర్ణుఁ డనుట తప్పా ? ఈరీతివే స్వల్పవిషయములు గ్రహించి కర్ణుని నిందింతురు.

మఱియుఁ బాండవులు జూదపుసమయమును బట్టి తమయజ్ఞాతవాసమునకు నిర్ణయింపఁబడ కాలమయ్యిన య్యొకయేఁడు సంపూర్ణముగఁ

గడపకమున్నే కాన్పించినారని గోగ్రహణారంభసమయమందు దుర్యోధనునకు సంశయము పుట్టినది. ఆసంశయము భీష్ముఁడు తీర్పఁగలవాఁడని ద్రోణుఁడు చెప్పుట యును దనకుఁ గలజ్యోతిశ్శాస్త్రపాండిత్యప్రకర్షము చూపి పదుమూఁడుసంవత్సరములలో వచ్చిన యధికమాసములు గణింపఁగా నప్పటి కైదు నెలలుఁ బండ్రెండుదినము లధికము లయిన వనియును దానిచే సమయము యథాశాస్త్రముగ నడపఁబడియె ననియును నాదినమునకుఁ బూర్వదినముతోఁ బదుమూఁడుసంవత్సరములు నిండె ననియు భీష్ముఁడు తీర్పుతీర్చినవాఁడు.

ఆతీర్పు నిష్పక్షపాత మయిన దనుట చింత్యము. సంవత్సర మని వక్కాణించి మితిపెట్టినప్పుడు పండ్రెండు నెలలను బట్టి గాక సంవత్సరమును బట్టియును నెల యని వక్కాణించి మితిపెట్టినప్పుడు ముప్పది దినములను బట్టి గాక నెలను బట్టియును లెక్క చూడవలయుఁ గాని యొండు విధముగఁ జూడఁగూడదు. ఈవిషయ మిప్పటి రాజభృత్యు లెల్ల లెస్సగ నెఱింగినదియే. ఈమానముచేత లెక్క చూచియే ద్రుపదపురోహితునితోఁ గర్ణుఁడు.—

గీ. తొల్లి దుర్యోధనునకు నై ద్యూతకేళి
సేసి యోడించెఁ దా యుధిష్ఠిరుని శకుని
సమయమును బట్టి తా నల్ల యమతనూజుఁ
డడవిలో నివసింపంగ నరిగినాఁడు.

క. సమయము నడప కిపుడు రా
జ్యముఁ దనతండ్రి దగుదాని నాతఁడు వడయం
గమకించె ద్రుపదమాత్స్యుల
చమూసమూహములఁ జేరఁజని మూర్ఖుండై.

గీ. బలిమిచేసిన బెదరి యోపండితుఁడ
యీసుయోధనుఁ డడుగైన నీఁడు తుదకు
ధర్మమున నైన నీతఁ డీధరణియెల్ల
నెట్టిపగవానికైనఁ దా నిచ్చు నెలమి.

క. తమపితృపై తామహారా
జ్యము మఱలం బడయఁ గోర్కి యయ్యెన యేనిం
దమప్రతిన చొప్పునం గా
లము ననిలో జరపుఁగావలయుఁ గౌంతేయుల్.

క. అప్పుడు నిర్భయులై తా
మొప్పగ రారాజుచేత నుండఁగఁదగు వా
రిప్పుడు కేవలమూర్ఖత
నొప్పదు తాల్పఁగ నధర్మయుత మగుబుద్ధిన్.

అని నిర్భయముగఁ జెప్పినవాఁడు.

వ్యాసోద్యోగపర్వములో నిరువదియొకటవ యధ్యాయములోని 10_11_12_13_14, పద్యములు చూడవలయును. ఆమూలపద్యము లనుబట్టి తెనుఁగున నేను రచించిన పద్యములే యివి. దీనింబట్టి కర్ణుఁడు తుచ్ఛుఁ డని చెప్పవచ్చునా? కర్ణునియీమాటలకు సరియైన యుత్తరము చెప్పినవాఁడా భీష్ముఁడు? కర్ణునిమాటలు పూర్వపక్షము చేసినవాఁడా? చేయఁడయ్యెను. చేయక —

క. ఈమాట లేమి కార్యం
బామేటి మగం డొకండ యర్జునుఁ డని లోఁ
డా మన యాచ్యుర గెలువం
డే మొన్నను దలఁచికొమ్మ యెద నది సూతా.

క. ఆనాఁడు విరటుపురమునఁ
గానీనా నీవు నీవె కయ్యములోనం
గానవె యాజయశీలుని
చే నపుడైనట్టి వీరచేష్టల నెల్లన్.

కం. ఇది యీబ్రాహ్మణు చెప్పిన
యది యీగతిఁ జేయమేని యని వారలచేఁ
దుదిఁ జచ్చి నోట మన్నే
యదిరా కట్టికొని పోదు మట మనమెల్లన్.

అని మాత్రము చెప్పినవాఁడు. ఇవి యయ్యధ్యాయములోనే 16-16(a)-17 నగుపద్యములు. ఇవి ద్రుపదపురోహితుని మాటలకు సదుత్తరములా, కావు. ఆమాటలకు సంబంధించి లేవు. తనవాదమంచు బల మున్నయెడ ద్రుపదపురోహితునివాదము భీష్ముఁడు పూర్వపక్షమే చేయును. అట్లు చేసినవాఁడు కాఁడు. పాండవులకు సమయభంగ మైన దని బలరాముఁడు కూడఁ జెప్పినవాఁడు. అభిమన్యుని వివాహానంతరంబ విరాటరాజు కొలువుకూటంబున శ్రీకృష్ణుం డధ్యక్షుం డయి పాండవుల రాజ్యప్రాప్తివిషయమై దూతను గౌరవులయొద్దకుఁ బంపవలయు నని తీరుమానించినపు డాతఁ డే మన్నాఁడో చూడుఁడు:—

ఉ. ఎన్నఁడు వారి కల్ల యొకయింతయుఁ బుట్టఁగఁ జేయరాదు రా
జ్యోన్నతిచే మదించి కడుద్యూతమునందుఁ బ్రసక్తుఁడౌచుఁ దాఁ
బన్నుగఁ గోలుపోయె ధరఁ బాండవవర్యుఁడు వీరిపంతపుం
బన్నముచే బలీయులుగ వారల కయ్యది సంక్రమించెఁ జూ.

వ్యాసోద్యోగపర్వమున రెండవయధ్యాయములో నెనిమిదవ పద్యము. ఇందు సమయభంగ మైన దని చెప్పిన కారణమున బలరామునిఁ దులువ యని చెప్పవచ్చునా? కూడదు కూడదు. కావునఁ గర్ణుఁ డుత్తముఁ డయిన ప్రెగ్గడయును భటుండును గాని యధముఁడు గాఁడు.

బాలకవి శరణ్యము-రెండు నైషధ ప్రయోగములు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.



శ్రీ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు తమ బాలకవి శరణ్యమున (పు. 89) 'చేతురు. కోతురు' మొదలగు శబ్దముల ప్రామాణికత్వమును జర్చించుచు, లాక్షణికుల సర్వజ్ఞత్వమును, బరిష్కర్తల మహాత్మ్యమును గర్హింపుచు నీక్రిందివాక్యముల వ్రాసిరి.

'శ్రీనాథుని' నైషధమునందు (2-88) వ పద్యములో పూర్వముద్రణమున సేతురు అనేపాఠ ముండగా బ్ర॥ వేదము వేంకటరాయశాస్త్రిలవారు తాము పరిష్కరించి అచ్చువేయించిన పుస్తకములో పాఠము సవరించి వ్యాఖ్యానములో పూర్వముద్రణపాఠమున చేతురు-అపశబ్దము-చేయుదురు- సాధువు. అని వ్రాసినారు. మేము చూచిన తాటాకుపుస్తకములలో 'చేతురు' అని ఉన్నది. ఎన్నో పద్యాలు వీరిపరిష్కరణమువలన మారిపోయినవి. ఏమిజెప్పను.'

నైషధములోనిపద్యమిది.

తే. హంసతూలికాతల్పంబు నందు మేను
సేర్చినప్పుడు నేత్రరాజీవయుగముఁ
జేరి చుంబించి మోహింపఁజేయ నతని,
నతివ, నిద్రయు నీవు నే మాడు రాకొ ? (2-88)

ఇది వేదమువారి ముద్రణమున గలపాఠము. వ్యాఖ్యానమున 'చేయ రతని' 'చేతు రనిన' యనుపాఠములు నిరసింపఁబడినవి. వావిళ్ళవారి ముద్రణమునఁ 'చేయుదురన' అను మఱియొకపాఠము గననగుచున్నది. ప్రాచ్యభాండాగారమునఁ గలమూఁడు తాటియాకుప్రతులఁ బరిశీలించ వానియందు 'మోహింపఁజేయునతని' అనియే గలదు. (గ్రంథ

సంఖ్య- 99, 887, 3920,) 'చేతురు' అని యాతాళపత్ర ప్రతులం గన్పడదు. 'మేము చూచిన తాటియాకుపుస్తకములలో 'చేతుర' అని యున్న' దని పంతులుగారు వ్రాసియున్నారు. ఏ యే ప్రతుల వీరు చూపిన పాఠము గలదో, యవి యెచట నున్నవో తెల్పినచో బాగుగనుండి యుండును. పరిష్కర్తలకు గ్రంథముల సవరింప నెట్టిస్వాతంత్ర్యము కల దనువిషయమును గూర్చి కాని లాక్షణికులసర్వజ్ఞత్వము గూర్చిగాని నేను విమర్శించుట లేదు. వారు దహరించిన ప్రయోగములు కలవా లేవా యను విషయమే మనకు ముఖ్యము.

(2) 'శృంగారనైషధములో (6-33) శ్రీనాథుడు విసీవిననిభంగి అని ప్రయోగించినాడు. సీతారామాచార్యులవారు వినిన్వినని అనేపాఠము వేసుకొని ప్రౌ. వ్యా. 116 లో అనుశాసించినారు. కళాప్రపూర్ణ వేదం వేంకటరాయశాస్త్రిలవారు క్త్వార్థకముపైనువర్ణము యువర్ణహీనముగా నుండుట ప్రశస్తముకాదనిన్నీ ఆచార్యులవారు అభారతప్రయోగ ముద హరించినారనిన్ని ఆక్షేపించినారు.' (పు. 253-254)

సీతారామాచార్యులవారి యనుశాసనము, వినిన్వినని యను దాని ప్రామాణికత్వ మటుండఁ, బహుమత్పుస్తకభాండాగారమునఁ గల మూఁడు ప్రతులయందును 'వినిన్వినని భంగి' అనియే గలదు. 'విసీవినని' యను ప్రయోగ మెచ్చటనుగానరాదు. ఇదియు నెచ్చటిదో వీరు దెలిపి యుండ లేదు.

పండితులు గాని గ్రంథభాండాలయాధికారులుగాని శృంగార నైషధపుప్రతులందుఁ బై సందర్భముల నెట్టిపాఠాంతరములు గలవో తెలి పినచోఁ గృతజ్ఞులము.

ఆముక్తమాల్యదలో నొకపద్యము.

ఆముక్తమాల్యదయందు ప్రథమాశ్వాసమునఁగల (1-15)

ఆ. తెలుఁగదేల యన్న దేశంబు దెలుఁ గేను
తెలుఁగువల్లభుఁడఁ, దెలుఁగొకండ
యెల్లనృపులుగొలువ నెఱుఁగవే బాసాడి
దేశ భాషలందుఁ దెలుఁగులెస్స.

అను పద్యమునకుఁ బండితులు భిన్నార్థముల వ్రాసియున్నారు.

(1) వేదమువారి గ్రంథమున- తెలుఁగొకండ యనునది ప్రత్యేకముగఁ గైకొనఁబడి, తెలుఁగొ=తెలుఁగు భాషయన్ననో, కండ=పులకండము అని యర్థమువ్రాయఁబడినది. ఇది సమంజసముగఁ గన్పడదు. దేశ భాషలందుఁ దెలుఁగు లెస్సయని నాల్గవపాదముననుండ, దెలుఁగు పులకండమువంటిదని వ్రాయనవసరము గన్పడదు.

(2) ఆముక్తమాల్యదకు గట్టుపల్లి శ్రీనివాసకవిరచించిన వ్యాఖ్యానమునకువ్రాఁతప్రతియొకటిప్రాచ్యభాండాగారమునఁ గలదు. అందు- 'నేను తెనుగువల్లభుడను । అటుగనక । తెనుగొకటే । కావ్యమొక్కటే తెనుగా । సకలమున్ను తెనుగనుట । మరిన్ని సకలదేశాధిపతులున్ను నిన్ను కొలిచేటప్పుడు వారితో ఆయాభాషలతో మాట్లాడేటప్పుడు దేశభాషలలో తెనుగుమంచిదని యెరగవా అనుట' అని వ్రాయఁబడినది. దీనిలో, తెనుఁ గొకండ యనుదానికి వ్రాసిన యర్థము కూడ సందర్భరహితముగ నున్నది.

(3) వావిళ్లవారి ముద్రణమున (1907) రుచిసమాఖ్యాన మను వ్యాఖ్యానముగలదు. అందు 'తెలుఁగొక్కటియే అనఁగా సదివింతగాదనుట—ఎల్లనృపులు గొలువఁగ=సకలరాజన్యులు సేవింపఁగా, బాసాడి=నీవు సంభాషించి, యెఱుఁగవే=కాళ్వర్థమువలన సకలదేశభాషల నెఱుఁగుదువనుట, దేశభాషలందుఁ దెలుఁగులెస్స' అని కలదు. ఈవ్యాఖ్యా

మునఁగూడ 'అనఁగానది వింతగాదనుట' యనుటలో విశేషార్థము స్ఫు
రించుట లేదు.

ఈపద్యమునఁ బాఠాంతరము లున్నటులు గన్పడుట లేదు. అట్టి
యెడ రెండవపాదాంతమున 'తెలుఁగొకండ' యని విరామముతోఁ బఠిం
చుట సందర్భరహితముగనున్నది. తెలుఁగదేలయన్న దేశంబు తెలుఁగు,
నేను తెలుఁగువల్లభుఁడను, యెల్లనృపులు గొలువఁదెలుఁగొకండబాసాడి
యేభాషలందుఁ దెలుఁగు లెస్సయటంచెఱుఁగవే యనునర్థమును గైకొ
నినచో నన్వయకాఠిన్యము గాని సందర్భరాహిత్యము గాని యుండదే
మో ? ఇట్టియర్థమును గైకొనిన కృష్ణరాయలసభలో నాంధ్రమే రాజ
భాషయని తేలుచున్నది(Court language)ఆంధ్ర మాతని మాతృ
భాష యగుటయే యందులకుఁ గారణ మని మన మూహింపవలయును.
వివిధభాషలు గలదేశములలో నొకభాష రాజభాషగఁ బరిగణింపఁబడు
టయు వింతగాదు. నేఁటిన్యాయస్థాన విద్యాలయముల నాంగ్లమునకుఁ
గల ప్రముఖతయే దీనికిఁ దార్కాణము. అందును సార్వభౌమునకు మా
తృభాషయగుటచేఁ గృష్ణరాయల యాస్థానమున నదియే యగ్రస్థానము
ను వహింపనోపును. ఈసందర్భమున వేంకటరాయశాస్త్రులవారు
'ఆది. తెనుఁగును రాజులతో నాడి నేర్చెనే గాని చదివి నేర్చినవాఁడుగాఁ
డు. నృపులు అనుటచే తెనుఁగు ఆతని ఇంటిభాషగాదు' అని వ్రాయు
ట ప్రమాణరహిత మనియు, మూలమునకు విరుద్ధ మనియు నెఱుంగవల
యును. ఎల్లనృపులుఁ గొలువ బాసాడి యనుచో నాంధ్రము కృష్ణరా
యల మాతృభాష కాదని యేల స్ఫురింపవలయును? విజ్ఞు లీవిషయ
ముల నిదమిత్థ మని నిర్ణయింతురుగాక.

రామాయణము—జైన బౌద్ధ గ్రంథములు.

కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

రామాయణమునందలి కథను జైనులును బౌద్ధులును తమమతానుగుణ్యమగు మార్పులతోఁ గైకొనిరని మనము తెలిసికొనవలసియున్నది. బౌద్ధుల జాతకకథలయందు రామాయణకథయు, దశరథుని శాపవృత్తాంతమును, ఋష్యశృంగునికథయుఁగలవు. దశరథజాతకమునకును రామాయణేతివృత్తమునకుఁ జాల భేదముగలదు. దశరథుని శాపవృత్తాంతము ననుసరించు కథయొకటి సామజాతకమునఁ గలదు (Jataka Stories No. 540). సాముఁడనుఋషికుమారుఁడొకఁడు, అంధులగు తనపితరుల సేవింపుచుండెను. కాశీరాజగు పిలియక్ఖుఁడు మృగయావినోదియై బాణముతో నాతనిఁగొట్టెను. సాముఁడును శాంతుఁడై తనతలిదండ్రులకై విచారించి యాతనికి వారునుచో టెఱింగించి మూర్ఛనొందును. రాజందులకు విచారింపుచుండ నాయరణ్యదేవత సాముని తలిదండ్రులను భక్తిశ్రద్ధలతోఁ గొలిచిన నతని పాపము తొలఁగునని పలుకును. ఆసార్వభౌముఁడంత జలఘటంబును గొని వారిం జేరి తన్నెఱింగించుకొని, వారొసంగిన సపర్యలనొంది, కుమారునిమరణమును వారికిఁ దెలుపును. వారు విషాదగ్రస్తులై తమ్మాతనిచెంతకుఁ గొనిపొమ్మని యాతనివేఁడిరి. సామునిమృతశరీరముచెంత వారు మంత్రములఁ బఠింప నిద్రఁజెందినవానివలె నాతఁడు పునర్జీవితుఁడయ్యెను. రాజాతనినాశ్రయించి యాతనివలన రాజధర్మముల నెఱింగి తన పట్టణమునకుఁ బోయెను.

మూలమునఁగల శాపవృత్తాంత మిటవిడువఁబడి, సామునియొక్కయు నాతని తలిదండ్రులయొక్కయు శాంతస్వభావమునకు, సత్ప్రవర్తనమునకుఁ బ్రాముఖ్య మొసఁగఁబడినది. ఋష్యశృంగునికథయు రెండుజాతకములఁ గలదు (No. 523, 526). నళినికాజాతకమున ఋష్యశృంగుఁడు (పాళీలో ఇసిసింగుఁ డని కలదు). అలంబుస యను నచ్చరకన్నె

మాయలంజిక్కి మోహితుఁడాయెననికలదు. రామాయణమునఁగల శాం
తావృత్తాంత మిందు లేదు. ఋష్యశృంగుఁడొకయాఁడు లేడికి జన్మింప నొక
ముని దయార్ద్రచిత్తుఁడై యాతనిఁ బెంచె నని కలదు. ఈవృత్తాంతమే
బార్హూట్ (Barhut Stupa) స్తూపమునఁ జిత్రింపఁబడినది.

జైనులును రామాయణకథను మార్చి వివిధ కావ్యముల రచించిరి.
అందుఁ బ్రాచీనమగునది విమలసూరి రచితమగు పఉమచరియ (పద్మచరిత)
మనునది. ఈగ్రంథము మహావీరుని నిర్వాణానంతరము 530 సంవత్సర
ములకు రచింపఁబడె నని యందే తెలుపఁబడియున్నది. ఇది జైనమహా
రాష్ట్రి యనుప్రాకృతభాషలో నార్యావృత్తములలో రచింపఁబడెను.
రాముఁడే పద్ముఁడు. వాల్మీకి రామాయణమున నసత్యములు పెక్కులుండు
టచే మహావీరుని శిష్యుఁడగు గౌతముఁడు బింబిసారునికిఁ దెలిపినరీతిని
నా నాగ్రంథమును రచించితి నని కవి గ్రంథాదిని వ్రాసెను. వానరుల
కు మానవజాతిగ వర్ణించుట పొసఁగదని వారు విద్యాధరవంశజు లని
వా గృహపట్టణద్వారములందును కేతనములందును కపిచిహ్నమునుం
డుటచే వారు వానరులని పిలువఁబడిరని కవి యుత్ప్రేక్షించియున్నాఁడు.
రాక్షసులును రాక్షసులుగారు. విద్యాధరులపాలనమున నుండిరి. రావ
ణుతల్లి యాతనికంఠమున నొకముక్తాహారము నుంచెననియు నందాతని
మొగము తొమ్మిదిసారులు ప్రతిబింబితమగుటచే నాతఁడుదశగ్రీవ దశానన
నామధేయుఁడాయెననియు గల్పింపఁబడినది. ఆతఁడొకగొప్పజైనభక్తుఁడు.
జైనదేవాలయములఁ బునరుద్ధరణ మొనర్చెను. హనుమంతుఁ డతనికి
యుద్ధములసహాయ మొనర్చెను. దశరథున కనంతరథుఁ డనుసోదరుఁడుం
డెను. అతఁడు వార్ధక్యమున రాజ్యముచు విడిచి జినభక్తుఁడయ్యెను. దశ
రథునకు అపరాజిత, సుమిత్ర, కైకేయి యనుముగ్గురుభార్యలు కలరు.
అపరాజితకు, పద్ముఁ డను రాముఁడును, సుమిత్రకు లక్ష్మణుఁడును,
కైకేయికి భరతశత్రుఘ్నులును జన్మించిరి. సీతయు నాఁగటిచాలున దొర
కినది లేదు. జనకునకు నాతని భార్యయగు విదేహకును బుట్టిన కూఁ
తు. వా రామెను పద్మునకు వివాహము చేయ నిశ్చయించిరి. కాని

విద్యాధరులరా జగు చంద్రగతి యను నాతఁడామెకొఱకువచ్చి తనకార్య కమును జనకునకు నొసఁగెను. దానిని భంగమొనర్చిన రాకొమరునకు సీత నిచ్చెదనని జనకుఁ డనెను. పద్ముఁడు ధనుర్భంగ మొనర్చి సీతం బెండ్లి యాడెను. తరువాతివృత్తాంతమునఁగూడ నిట్టిమార్పులు పెక్కులు గలవు. భరతు నతనితల్లియగు కైకేయియు, సోదరుఁడగు పద్మఁడును రాజ్యముచు గైకొనుమని యాజ్ఞాపింప నాతఁడు పద్ముఁడు మరల వచ్చువఱకు రాజ్య ము నేలుట కంగీకరించును. సీతాపహరణము, హనుమంతుని యన్వేష ణము, రావణవధ, సీతాసమాగమము, పౌరు లామెను దోషిగఁ దలఁ చుట, వనవాసము, కుశలవుల జననము మొదలగునవి పెక్కులుపాఖ్యా నములతో వర్ణింపఁబడినవి.

విమలసూరి యొక్క కథయే తరువాతి రామకథలకు మూలముగ నుండెను. దాని ననుసరించియే రవిసేనుఁడు తనపద్మపురాణమును క్రీ. శ. యేడవశతాబ్దమున రచించెను (678 A. D). ఇందును రాముఁడు పద్మఁ డని పేర్కొనఁబడియెను. కుశలవులు లవణాంకుశులయిరి. జీవహింసమాం సాహారవర్జనము, మొదటి జైనతీర్థంకరుఁడగు ఋషభుని మహిమానువ ర్ణనము మొదలగువిషయములు చాలఁగలవు. ఈరామకథయే గుణాఢ్యు నియుత్తరపురాణమున నఱువదియెనిమిదవపర్వమునఁ గలదు.

హేమచంద్రుఁడు (పండ్రెండవ శతాబ్దము) తన త్రిషష్టిశలాకపు రుష చరిత్రమున నేడవపర్వమున నీకథను మఱల రచించెను. దీని నే హేమచంద్రుని రామచరితమనియు, జైనరామాయణమనియుఁ బిలుతు రు. అదియు రాక్షసవానరుల వృత్తాంతములతోఁ బ్రారంభమగును. నాల్గవసర్గము మొదలు పదియవ సర్గాంతమువఱకు సీతారామలక్ష్మణు లకథవర్ణింపఁబడినది. ఈగ్రంథము ననుసరించియే పదునాఱవశతాబ్దము రాజవిజయసూరి శిష్యుఁడగు దేవవిజయగణిచే రామచరితమను గద్యకా వ్యము రచింపఁబడినది. కృష్ణదాసుని పుణ్యచంద్రోదయ పురాణమను మఱియొక గ్రంథము కూడఁ గల దని రాజేంద్రలాలుమిత్రగారు వ్రాసి యున్నారు.

గ్రంథస్వీకారము.

1 ఆంధ్రుల చరిత్రము: అయిదవసంపుటము.

(కాకతీయాంధ్రరాజయుగచరిత్రము.)

గ్రంథకర్త—శ్రీచిలుకూరి వీరభద్రరావుపంతులుగారు.

శ్రీవీరభద్రరావుపంతులుగారు 1912 వ సంవత్సరములోఁ బ్రకటించిన యాంధ్రులచరిత్ర రెండవభాగములోనివిషయములనే యిటీవలఁ బ్రకటింపఁబడిన శాసనములలోని నూతనచరిత్రాంశములు క్రొత్తవిషయములును జేర్చి యితిహాసతరంగిణీ గ్రంథమాలలో మొదటిపుస్తకముగా నీ గ్రంథమును బ్రకటించియున్నారు.

మొదటిప్రకరణములోఁ గాకతిశబ్దవిచారణయుఁ, గాకతీయవంశమునకు మూలపురుషుఁడు కాకర్త్యగుండ్యన యగునా కాదా యను విషయమును జర్చింపఁబడినవి. రెండవప్రకరణములో లక్ష్మణరాయపరిశోధకమండలివారు ప్రకటించిన "తెలింగానా శాసనముల"లోని గూడూరు మాటేరు శాసనములలోని విషయములపై విపులమగు చర్చ గలదు. విరియాలవంశము కాకతీయరాజవంశముకంటె భిన్నమైన దనియుఁ గాకతిరాజవంశమే తరువాతి బ్రహ్మాణ్యరాజవంశ మైనదనియు వీరభద్రరావుగారి యభిప్రాయము. మూఁడవప్రకరణమందుఁ జక్రకోట్యమండలచరిత్రమును నాల్గవప్రకరణమునఁ గాకతీయరాజుల పరిపాలనారంభమునాఁటి యాంధ్రదేశస్థితియు, కాజీపేటశాసనమువలనఁ గాకతీయరాజచరిత్రములోఁ గల్గిన మార్పులును జర్చింపఁబడినవి.

పంచమప్రకరణములో పలనాఁటివీరచరిత్రమును ఆఱవప్రకరణము మొదలు పదునైదవప్రకరణమువఱకుఁ గాకతిరాజుల పరిపాలనాంశములును వివరింపఁబడినవి.

మహాదేవరాజు రాజ్యపాలన చేసెనా లేదా యనువిషయమును రుద్రమదేవి ప్రతాపరుద్రులను గూర్చియు, రుద్రమదేవిభర్త చాళుక్య

వీరభద్రునిగూర్చియు, కోనహైహేయులనుగూర్చియు నూతనవిషయము లనేకములు తెలియఁజేసియున్నారు. ప్రతాపరుద్రునితల్లి ముమ్మడంబకు రుద్రమదేవికిని గలసంబంధము, ముమ్మడంబభర్త మహాదేవరాజునకుఁ జాళుక్యవీరభద్రునకుఁ గలసంబంధమును గూర్చి చరిత్రచతురాననులు చాలఁ జర్చించియున్నారు. గ్రంథము స్వల్పకాలములో నచ్చొత్తింపఁ బడుటచేఁ గాఁబోలును కొన్నియచ్చుతప్పులు దొరలినవి. ఈతప్పులను దీసివేసి కాకతీయులశిల్పకళ ఆర్థికపరిస్థితులపైఁ గొన్నిక్రొత్తప్రకరణములఁ జేర్చి రెండవముద్రణములో దీని నింకను జరిత్రకారుల కుపయోగించునట్లు చేయుదురుగాక. కాలనిర్ణయములోఁ గొన్నితప్పులు, ప్రమాణగ్రంథము లుదాహరించుటలోఁ గొన్నితప్పులు గ్రంథమునఁ గలవు. వీనిని రెండవముద్రణమున సవరించి 'ఆంధ్రులచరిత్రము'లోని మిగిలినభాగములను గూడఁ బ్రకటించి దేశీయులకృతజ్ఞతకుఁ బాత్రులవుదురుగాక.

వ. శ్రీ. రా.

---

2 ఆంధ్రకథాసరిత్సాగరము—పద్యకావ్యము.

లా వా ణ క లం బ క ము.

పీఠికాపురసంస్థానాస్థానవిద్వత్కవు లగువేంకటరామకృష్ణకవులు రచించినది. ప్రస్తుతోపలబ్ధబృహత్కథాసార మగుకథాసరిత్సాగరములోనీ లావాణకలంబకము మూఁడవది. ఆఱుతరంగములతో నిది ముగిసినది. మొదటి రెండులంబకములను విడిచి మూఁడవదానినే ముందుగాఁ బ్రకటించుటకు హేతువు తెల్పఁబడియుండలేదు; కావునఁ బాఠకులకు మొదటిరెండును రచింపఁబడనే లేదా రచియింపఁబడినఁ బ్రకటించుట కభ్యంతర మేమి గల్గిన దను నూహలకుఁ గారణము కాకమానదు. ఆవిషయము కొంత ముందు తెలుపవలసినది. మాకిచ్చిన భాగములో లేదో మొదటఁ జేర్పనే లేదో పీఠికలేదు, విషయసూచిక లేదు, వెలలేదు. దొరకుతావు వ్రాయలేదు. మఱియు నిట్టియుద్గ్రంథము ౨౫౦ ప్రతులు మాత్రమే ప్రచురించిరి. పయివిషయములకుఁ గవులయాశయ మేదో ముందుఁ దెలిసికొందము.

ఈసంపుటములో వివిధవృత్తములు ౧౩౭౫, గలవు. కవిత చ
క్కనిది, యుభయభాషానైపుణి గలది. హృద్యపద్యగద్యగమనిక గల
ది మృదుమధురపదయుతము—. చూడుఁడు:—

ఉ. కర మనురక్తి వల్లభునిఁ గన్గొని దిగ్గున లేచి హర్ష ని
స్సరదురు బాష్పపూరములఁ జయ్యన నాతనికర్ఘ్యమీయఁగా
నరుగుచు నున్నభంగిఁ జని యట్టె తదీయగళంబునన్ మనో
హరనిజబాహుమాలికల నాదర మొప్పఁగఁ జుట్టి బిట్టుగన్. 4-333.

దీర్ఘసమాసములు, నతికఠినపదములుం గానరావు. పురాణశైలిం
బఠ చదివినంతన దెలియుచున్నది, కఠినపదవ్యవధానమై యర్థమున కడ్డు
పడుట లేదు. ఇంతకంటె వ్రాసిన నది స్తుతియగును.

పద్యములమచ్చు:-

ఉ. కని శోకాతిశయంబుచే నవశమై గాత్రంబులూడఁదీఁ
సిన చందంబున వ్రాల నానృపతి నిశ్చేష్టత్వముంబొంది చ
య్యనధాత్రీస్థలిపైఁ బడెన్; భయసముద్యత్కంపభూయిష్ఠమై
తనికెన్ వాసవదత్త డెంద మతిమాత్రం బబ్జపత్రాంబువై. 2-125

ప్రాణనాయక! నాఁటిరాత్రి దేవీగృహం
గణమున విన్నవాక్యమ్ము నీకుఁ
దలఁపున నున్నదే? తప్పక నిన్నొక్క
నెల వైనపిదపఁ దన్నిలయమునకుఁ
దోఁగి రమ్మని కదా దివ్యవాణి వచించె?
మఱచితో నీవది మానసమున?
నేఁటితోఁ బూర్తిగా నెల్లాళ్లుఁ గడచెఁగా
వున నోప్రియా! యిట్లు వినుపవలసె
నవుడు విదూషకుండు నెయ్యమునఁ జేసి
న మనోహర పల్కిన తదుచితోక్తు
లాలకించి గతం బెల్ల నాకళించి
పరమసంతోషపరిపూర్ణ భావుఁ డగుచు. 4-184

చ. తెలియఁగవచ్చె నీకుఁగల తీయము నాయెడ నార్యపుత్త్ర! కే
వలమును నీవ నాకు నిఁకఁ బ్రాణమవైతి విఁ కేల నాకు నీ
చెలువలు నిర్యెడన్ గలుగుసిద్ధులు? నే భవదీయ సద్గుణం
బుల విలువంగఁబడ్డ యొక పొత్తుల దాసిక నైతి నోవిభూ! 4.340

గద్యంబున వేంకటరామకృష్ణకవులు రచించిన ట్లున్నను షష్ఠ రంగము కడపట—క. పలుకుల వెలంది మెట్టెటు పలికించిన నట్టు లేను బలికితి దొసఁగుల్ గలిగిన మన్నింపుఁడు— అను దానిలో వేంకటరామ శాస్త్రిగారొక్కరే రచియించినట్లు కనఁబడుచున్నది. ఈకృతిని శ్రీపీఠికా పురయువరాజుగారి కంకితము చేసినను ప్రథమతరంగము, రెండవపద్య ములో" అనవరత భారతాదిమహాపురాణ పఠనరంజిత పరిశుద్ధభావులార! విషయగౌరవ విజ్ఞాన విమలధీ ప్రశస్తులారా! త్రిలింగదేశస్థులార!"

అని వీరిని గూడ సంబోధించుటయు షష్ఠతరంగాంతమునం గాక తక్కినతరంగాద్యంతములఁ గృతిపతిప్రశంస లేకుండుటయుఁ గ్రొత్తదారి.

ఈ కథాసరిత్సాగరము నిజముగాఁ గథలకు సాగరమే. ఇందు లేనికథలు లేవు, గాథలు లేవు, హాస్యములు లేవు, న్యాయములు లేవు. రాజనీతులు లేవు. లోకములోనున్న ముద్రారాక్షస, మల్లికా మారుత, నాగానంద, రత్నావళీ ప్రభృతి సర్వనాటకములకు మూలమీసాగరమే. కాదంబరికథ యిందులోనిది. విక్రమార్కకథ లిందులోనివి, బేతాళపంచ వింశతి యిందులోనిది, పంచతంత్ర మిందులోనిది. మనవారు ప్రకటించు కాశీమజిలీలకు పేరుపెట్టినవి యిందులోనివి. భారత భాగవతరామాయణ ముల కథ లిందులోనివి. నవరసములతోడి సర్వవిషయములు నిందు లోనివి. ఇందు లేనివి మన భరతఖండములో నెందును వేఱుగా లేవు. ఈ సాగరకథాపేచి నొక్కింత యాధారము చేసికొని, యీయుదధిగాథా బిందువు నొక్కదాని నూఁతగొని మన పూర్వకవు లనేకములు పెద్ద నాటకము లాడినారు. వేంకటరామకృష్ణకవు లీపద్యకావ్యమును రచింపఁ బూనుటఁ గడుమెచ్చఁదగినది.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౫. { ధాతృనామసంవత్సరము. మాఘఫాల్గునమాసములు. } సంచిక ౬.

విజ్ఞాపనము.

ఇ

పాఠకమహాశయులారా !

ఈసంచికతోఁ బరిషత్పత్రికకు ౨౫ సంవత్సరములు పూర్తియగు చున్నవి. రజతోత్సవసమయము వచ్చినది. ఇది యంతయుఁ బాఠకుల యాశీర్వాదబలము. అభిమానులకు దురభిమానము మెండయినను, నభిమానము తగ్గినను, రుచి సడలినను, స్నేహితులు (భాషావిషయమున) వైరులైనను, స్వభాషాభిమానులు పరభాషాదరులైనను, గ్రాంథికవాదులు గ్రామ్యవాదులైనను, సంస్కృతమిశ్రితము తెనుఁగు తల్లిభాషకాదని తాము సంస్కృతసమాసములను గుప్పించువారున్నను, నెవ్వరేమైనను పెద్దలయాశీర్వాదమునను భాషాదేవి కరుణవలనను బరిషత్తుచు బత్రికయు నవిచ్ఛిన్నముగా నడచుచున్నవి. స్థాపించిన మహనీయుల సత్యసంకల్పబలము—రజతోత్సవము గావింపనున్నది.

కాలానుసారముగా మార్పులు చేయవలయు ననువారు బైలువెడలిరి. కాలమే మార్పవలయును గాని తదనుసారముగ మానవుఁడా మార్పఁగలవాఁడు. మానవునిమార్పులు పెట్టితలలు వేయుటకే.

ఎవ్వ రెన్ని వంకలు పెట్టినను, ఎవ్వ రెంతయాక్షేపించినను, నున్మార్గగాములను, వారుపెట్టుతొందరలను సహించి శాంతముగా హంసము వలె సన్మార్గమున నడచుచుఁ బరిషత్తు వఱలుచు "యోజించికొనుము, నిజము నిలుకడమీఁదఁదెలియఁగలదు, వాగాడంబరముచాలు, ముగ్ధమాపిచ్చినమ్మకములు తగ" వని వాత్సల్యమునఁ జెఱునగవుతో లోకమునకు మౌనముగా సంజ్ఞలతోఁ దెల్పుచున్నది.

"శూరు న్నిర్దయుఁగా" నన్నట్లు వెఱ్ఱియాక్షేపణలకుఁ బ్రత్యుత్తర మీయకున్న నూరకున్న దని తలంచులోకమును బరిషత్తు దూరాలోచనము లేనిదానింగాఁ జింతించుచున్నది.

భాషాభిమానుల యాదరము తొల్లిటికంటె నింకనుం దెక్కుడు కావలసియున్నది. రజతోత్సవోచితముగ నింతవఱకుఁ బరిషత్తు ప్రకటించిన గ్రంథములు నుపన్యాసములు విలసిల్లి యలంకారప్రాయములైనవి. సువర్ణోత్సవమునకుఁ దగునట్లు ముందుఁ బండితులుఁ, గవులు,విమర్శకులు సువర్ణశోభం గూర్చువ్యాసరాజములను దయచేసి ప్రసిద్ధు లగుచు స్వభాషావిభవము నాంధ్రలోకమున వెల్లివిరియింపఁ బ్రార్థన.

పరిషత్తుప్రకటించిన యుత్తమ గ్రంథములను భాషాభిమాను లాదరించి తాముచదివి మిత్రబృందముచేఁ జదివించి వానిలోని విశేషములను దిలకింతురుగాక.

అపూర్వతాళపత్త్రగ్రంథములను సేకరించిన వారు వానిని బరిషత్పుస్తకభాండాగారమునకు దయచేయుదు రని ప్రార్థన.

పత్త్రికాగ్రాహకులు తమతమచందా ధనమును బంపుచు మిత్త్రులను బ్రోత్సహించుచు యథారీతిఁ బరిషత్తు నాదరింతురుగాక.

కవిజనోజ్జీవని-సమస్యలు.

సమస్య లనఁగాఁ గవిని బరీక్షించుటకై పెద్ద లిచ్చెడు పద్యాది భాగములు. వీనిని గైపదము లందురు. కవికిఁ గలభాషాపాటవమును గనిపెట్టుటకై కవితయందలి యభ్యాసవిశేషములను దెలిసికొనుటకై యడుగఁగెడు ప్రశ్నలు. సమస్యలు సంస్కృతమునందును గలవు. తద్ద్వారమునసే మన తెనుఁగులోనికిని దిగినవి. సమస్య యిచ్చుట యనునది కవిని బరీక్షించుటలోని కఠినభాగము. చదివిన శాస్త్రాంశముల నడిగిన నట్టె చెప్పవచ్చును గాని సమస్య లట్టివి కావు. అష్టావధానములో నిది ముఖ్యాంగముగా నున్నది. సమస్యలిచ్చుటలో ననేకవిధములు. సాధారణముగాఁ బద్యము నాల్గవచరణము నిచ్చి మొదటి మూఁడుచరణములను సందర్భానుసారముగాఁ బూరింపు మందురు. కడపటిచరణములో నక్షరగోపనమో యర్థవంచనమో-యుండును. కొంద తేదియో యొక వాక్యము నిచ్చి యిది యేవృత్తములో నిముడు నని యడుగుదురు. కొన్ని పదములనిచ్చి వీని నీవృత్తములో నిముడింపు మని యడుగుదురు.

నగరు, వగరు, తొగరు, తగరు ననుమాటల నిచ్చి భారతభాగవతరామాయణార్థముల నిచ్చునట్లుపద్యములు చెప్పుమని రాధామాధవకవి నడిగినారఁటగదా. స, సే, మి, రా. - అ, ప్ర, శి, ఖ. అను సంస్కృతప్రశ్నలును సమస్యలలోనే చేరును.

గోలకొండ, మాలముండ, పూలదండ, కొత్తకుండ యని సమస్యయిచ్చినఁ బద్యములో నొకకవి యిమిడించెనఁట గదా: ఇట్టివే సమస్యలు. ఇందుఁ గొన్ని చాలఁ దేలికగాఁ గనఁబడును. పూరించుటకుఁ గూడఁ దేలికయే యగును. కొన్నిచిక్కులుపెట్టునవి కలవు. సమస్యలను బూరించుటకుఁ గవి కుభయభాషలలోనేకాదు పరభాషలలోఁ గూడ ననుభవము కొన్నింటి కవసరమైనట్లు కనఁబడుచున్నది.

"తలకాయలపులుసు ద్రావి తనిసిరి బాపల్"

"కప్పను గని పాము భీతి గడగడ వడఁకెన్."

ఇట్టివి చాలఁ దేలికగా నుండును.

"ఏకాదశినాఁడు సప్త మేడేగడియల్."

దీనిపూరణమునకై కొంతయూహా యుక్తియు నవసరము.

"గుండ్రాతికిఁ గాళ్లు వచ్చి గునగున నడిచెన్."

దీనిని బూరించుటయే ప్రధాన మైనది గాని-కోదండ్రాముఁడు, "ఇంద్రాప్రాసము" "ఈంద్ర" యాతఁడు సమస్య యిచ్చె ననుట యంత సరసముగాదు.

మొత్తముమీఁదఁ గవులను బరీక్షించుటకే సమస్యలు పుట్టిన వనుకొనవచ్చును. సమస్యాపూరణము వలన సాహిత్యబలము వృద్ధియగును. కొందఱకుఁ జదరంగపు వెఱ్ఱివలెనే సమస్యలవెఱ్ఱి యెక్కుడు. ఒక్కయష్టావధానిం గాంచిరా, యొక్కకవి తారసిల్లెనా, చాలఁజిక్కులసమస్య లిచ్చెదరు.

"ఇఁక నొకలక్షయిచ్చెదను నింపుకుఁ బద్యము చెప్పు సత్కవీ" యని సమస్యయిచ్చిన-" ఇఁక నొకలక్ష యిచ్చినను నింపుకుఁ బద్యము లేదు సత్ప్రభూ" అని చెప్పినట్లు విందుము.

"సంస్కృతవాసనామహిమ చాలదుగా భువి నెంతవానికిన్" అని యెవ్వరో -మాఘుగులస్థానములోఁ గాఁబోలు- సమస్య యిచ్చినట్లును అల్లమరాజు సుబ్రహ్మణ్యకవిగారుకాఁబోలును రెండుచరణములు పూరించినట్లును వినియుంటిని. విషయమును దెల్పుటకే కాని దీనిని యథార్థవిషయముగా నన్నింటిలో నెంచుటకుఁ గాదు. అతివిస్తారము వలదు.

ఈసమస్యల పుస్తకమును తిరిచునాపల్లిజిల్లా, నవసాలపురమను పుదుకోట (క్రొత్తకోట) రాజైన రఘునాథభూపాలుఁడు రచియించెను. పుదుకోట స్వతంత్రసంస్థానము. ఈరాజవంశమునకు, తొండమాను లను

మదనామము గలదు. ఈరఘునాథతొండమాన్ భూపాలుఁడు 1767వ సం. మొదలు 1789 వ సం. వఱకుఁ బరిపాలించెను. ఈతనియొద్దఁ బెద్ద విద్వాంసుఁడు నుమరుపాటి వేంకనార్యుఁడని యొకఁడు కలఁడు. ఈరాజు తండ్రి విజయరఘునాథతొండమాన్ మహీపాలునియొద్ద నీవిద్వాంసుని తండ్రి యుద్దండకవి బిరుదుగల సీతారామశాస్త్రి యుండెను. ఈవెంకన కుమారులు సాంబకవి మున్నగువారుండిరి. వీరందఱును ననేకగ్రంథములను రచించిరి. ఈసమస్యలను వెంకనకవి యిచ్చుచుండిన రఘునాథభూపాలుఁడు పూరించినట్లు పుస్తకములోఁ దెల్పఁబడినది. ఈరాజు మున్ను పార్వతీపరిణయమను ప్రబంధమునుగూడ రచియించియున్నాఁడు. దానిలోఁ దన యాస్థానమునందలి విద్వాంసుఁడగు వెంకన్నకవిని బ్రశంసించియున్నాఁడు. దానింబట్టి కొందఱు వెంకనకవియే రచియించి పార్వతీపరిణయమునకు రాజుపేరు పెట్టినాఁ డందురు. అట్లే దీనినిగూడ భావించెదరు. మనలో నున్నదియే, కృష్ణదేవరాయలు నేనాముక్తమాల్యదను రచించితి నని యెన్నోసాక్ష్యములతోఁ దెల్పుచున్నను మనవారు దానిని పాటింపక పెద్దనార్యుఁడు రచించినాఁ డని చెప్పెదరు. ఇఁకఁ దక్కినవారి మాటెందుకు. కల్పనలలో, నంకురనను నిస్సారకల్పనలలో, వానిని నమ్ముటలో మనవా రందె వేసిన చేతులుగదా! సుప్రసిద్ధులు విద్వదగ్రణులు వేదము వేంకటరాయశాస్త్రులవంటివారు, ఆముక్తమాల్యదను శ్రీకృష్ణరాయలు రచించిన దని యొప్పుకొనక పెద్దనపేరు లోకులు చెప్పుచున్నను దాని బాటింపక, చివరకుఁ బుస్తకముమీఁదఁ దమ పేరైన వేసికొన్నారు గాని రాయలపేరు గాని పెద్దనార్యునిపేరు గాని వేయఁ జేయాడినవారు కారైరి. ఇంక నితరుల లెక్కయేమి. మల్లినాథసూరి మొత కొట్టుకొనుచున్నను బెద్దిభట్టుగారని మనవారు వాడుటమానరుగదా? పండితబృందము పొలో నుండఁగా రాజు రసికుఁడు కారాదా, కాఁడా? రాజు లంతయజ్ఞానులా! భోజరాజుమాట యేమిచెప్పెదరో వీరు. ఇంక విస్తరింపరాదు. పండితుడగు నుమరుపాటి వెంకన్నకవి కవిత్వమునకును ఈరాజుకవిత్వమునకు

ను భేదమున్నట్లు విమర్శకులుఁ బాడితులునిదివఱకొప్పుకొన్నారు. ఏవి వెంకన్న వంటివాఁడుప్రయోగింపఁడని రఘునాథరాజునెత్తిని రుద్దినాకో యట్టివియే యీసమస్యలలోఁగూడఁగలవుగావున దీనిని వెంకన్నకవి కంటఁగట్టరనితలఁచెదను. ఆర్యులారా! నానుడులను నమ్మక నానుడులను విశ్వసింపుఁడు. ఇటీవలి మృత్యుంజయ కవివంటివారు ధనాశచేఁ బలువురపేర బహుగ్రంథములు రచించినట్లు కనఁబడుచున్నదిగాని- ఆంధ్రభాషార్ణవమువంటి శ్రేష్ఠతరాంధ్రనిఘంటువును రచియించి యాంధ్రులకు భిక్షపెట్టినవిద్వాంసుఁడు డబ్బుకక్కుఱితిని హీనకార్యమును జేయఁడు. భోజమహారాజు మొదలిప్పటి చిన్నచిన్న ప్రభువులవఱకును వారివారిగూస్థానములలో ననేకులు కవులుఁ బాడితులు నిల్చియున్నారు. అరసికులయినరాజులు కవుల నాదరింతురా.

ఏవయిన దోషపదములు (వరించేవేళ, దివ్యరత్నాకలితంబగుఁ ద్యుతివిభంబున)కలిగిన నవి యప్పటికిగ్రామ్యకత్ష్యలోఁ జేర్పనివారుకొందఱుండియుందురని తలంచుట లెస్స. కవులు సమ్మతించి రనవచ్చును. అతియకాని రాజులుచెప్పినవి తప్పులు వారికవులుచెప్పినవి యొప్పులు ననుట సమంజసముగాదు. ఏవియోకొన్నిపదములు విరుద్ధములు దొరలినను- వానిని రాజు కవికిఁ జూపించిన సమర్థించి సందర్భశుద్ధిగా నున్నందుననో దిద్దిన నచ్చుట సరిగాఁ గుదుర దనియో ప్రభువును దప్పులు వట్టుటకు శంకించియో యట్టివానిని సమ్మతించినంతన యేమాయె. మఱియు నొక్కరు రచించిన తప్పుల పుస్తకమును విద్వాంసుఁడు దిద్దిన నది యతనిశైలికే వచ్చును. భేద మెట్లు తెలియును. ఇప్పు డిట్టివెన్ని వెలువడుటలేదు! శాంతము పాపము!

ఈకవిజనోజ్జీవని పరిషత్పుస్తకభాండాగారములో 385శవ సంఖ్యను గలదు. ఈకాగితముపుస్తకము పరిషత్తునకుదక్షిణదేశమునఁ బుస్తకసంపాదన మొనర్చిన బ్ర. హరి సేతురామయ్యగారు సంపాదించినది. ఇదివారి స్వహస్తలిఖితము, ఈయన వెంకనకవిగారి బంధుకుటుంబములోనివారు,

[వ]రుచునాపల్లిలో నున్నారు. ఇందలివివరణములలోని కొన్నిమాటలు
[మే]మము సవరణ చేసితిమి. కొన్ని యిప్పటివారికి రుచింప వనితొలఁగించితిమి.
౧౦౮ పద్యములకు ౮౯ మాత్రమే ప్రకటించితిమి. తొలఁగింపఁ బడినవి
[చూడ]యభిలాషగలవారు మూలగ్రంథములోఁ జూడవచ్చును.

లికుచంబులు కొండలంత లేదావాదా.

రాళ్లు తనుదాన గూసెను రాజవదన.

మగదానికి వైరి యూఁడవాఁడే తలఁపఁగ.

ధారుణి పొడవయ్యె గిరులు తలక్రిందయ్యెఁగ.

అగ్నికిఁ గాళ్ల యిదుగాక యధికముగలదే.

ఇట్టివి పూరణములోఁ జమత్కృతి లేనివి, యసభ్యముగా నుండు
[న]నేమో యనుకొన్నవి తొలఁగింపఁ బడినవి. "పగటఁ జంద్రిక" యను
[౨౮]వ సమస్యకు రెండుపద్యములున్నవి. మొదటిపద్యముందొలఁగించితిమి.
[ఇ]ప్పటికిని గొన్ని పూరణములు శ్లేషలమూలమునఁ జక్కగాఁ గుదురుట
[లే]దు. వంకాయ, వంకాయె, బీర(ఱ)కాయ-జంబీర కాయ యను నిట్టివి
[చూ]డుఁడు.

ఇది నిజముగాఁ గవిజనోజ్జీవనియే. 73వ పద్యము గ్లాప్రాసయుత
[ము].75వది-గోగ్రణిగోఅగ్రణీగవాగ్రణి.-ఇట్టివిపండితుఁడు కానివాఁడుపూ
[రి]చినవికావు. పాండిత్యము లేనివాఁడు పార్వతీపరిణయమును రచింపఁ
[గల]఼డా. అందెంత లోకానుభవవిషయమున్నదో చిత్తగింపరా! అతురగో
[ప]వృత్తగోపన సమస్యలు, సాధారణములా. అవి సాధారణులకు సాధ్య
[ము]లా! మాపరాహునసే కావచ్చును-గ్రంథముచివర కాగితములో నొక్క
[చ]క్కచు "౨౮ (a) నాలుగేళ్లును నెనిమిదే నలినసయన-

[తే].గీ. ఏసునొక్కటికిని నాలుగెద్దులుండ
నిరుడు కొలుచుండె గాడెలఁ దఱచుగాను
అల్లమెద్దులలో సగ మమ్మివేయ
నాలుగేళ్లును నెనిమిదే నలినసయన."

అనుష్టుప్పద్యముగలదు. మొదట విడువఁబడినది. మూలముఁలోఁ జేరలేదు. అర్థమేని జేర్చుకొనుఁడు. అంగములలో దొరకుసమస్యల పుస్తకముకంటె నిందనేకవిధముల విశేషములతోఁ గూడిన పద్యములుగలవు. చదువరులకు నేను దెలుపనక్కఱయుండదు.

కవనమునం దాదరముగలపాఠకులార ! సమస్యలనాదరింపుఁడు; సమస్యాపూరణమునందును సమస్యల నిచ్చుటయందును నిపుణుల రగుఁడు. పెక్కులు సమస్యలం జదివినఁగాని మీకు దానియం దుత్సాహము కలుగదు, కలిగినంగాని చమత్కారముగ సమస్యల నీయఁజాలరు, పూరింపఁజాలరు. సమస్యాదరణము-భాషాభివృద్ధికి మూలమగును.

పుదుకోట, దానిప్రభువులను, ఆ రివిద్వాంసులను, వారివారి గ్రంథములం దెలుపుచు విరివిగాఁ బఱిమత్తువారు చక్కని చరిత్రము వ్రాయింపనున్నారు. కావున నీచిన్నిపొత్తము పీఠికలో విశేషింపలేదు.

విద్వద్విధేయుఁడు,

క్రొత్తపల్లి సూర్యారావు.

సాహిత్యసంస్కారము.

— కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు, సాలూరు —

మనము కావ్యవిషయ మరయుదమన్న ఖండకావ్యములు కావున నామూలాగ్రమరయ నక్కఱలేదు. ఒకటిరెండు విషయములే చాలును. ఈఖండకావ్యములును నల్పాల్పఖండకావ్యములు కాని మేఘదూతాదుల వంటివి కావు. చాటుపద్యములవంటివి. ఇట్టివి మనమహాకావ్యములలోఁ బఠ్యతములున్నవి. ప్రాస్తావికశ్లోకములు, సుభాషితనీవి, విశ్వగుణాదర్శము, సుభాషితత్రిశతి, సుభాషితరత్నభాండారము, మున్నగుమహాగ్రంథములు గలవు. శతకములు నట్టివే యనవచ్చును. భ్రమరగీతాదులు నట్టివే. ఆంధ్రమునందు ననేకము లున్నవి. చాటుపద్యమణిమంజరి నరయుఁడు. ఇఁక నేఁడీఖండకావ్యములే మనోహరము లనియు నూతనము లనియు ననక్కఱలేదు. అయినను నేఁడు పుట్టుచున్న వానియందే నవత్వ మున్న దనుకొందము. కాని "పూర్వులవి" నేఁటివారివి భావములను మేళవించి రచించుచున్నారు. అప్రయత్ననిపతితపూర్వసద్భావసౌభాగ్యమునకు సంతసించి యధునాతనభావసత్తాపరిశీలనమును జేయుదము.

భారతిలో భావకవిత్వప్రభావమును భాషాభ్రంశప్రశంసయు విస్తారముగ నున్న దని తత్తత్ప్రకటితపద్యాంతర్విన్యస్తాంగ్లప్రశ్నచిహ్నాంకితములే చెప్పుచున్నవి. తత్సంపాదకులును ప్రబుద్ధాంధ్రాదిపత్రికలలోఁ దమకున్న భావకవిత్వభావమును చేటపఱచియే యున్నారు. అయినను స్త్రీ నిర్బంధ ముంటఁ బ్రకటించుచున్నారు. ఇట్లే కొంద ఱున్నను మఱికొంద ఱుద్దండస్వాతంత్ర మంతయును వాఙ్మయంబునఁ జూపుచుఁ గవులమని స్తోత్రు లనుచు నేకలంఘనముగ విహరించుచున్నారు. ఇట్టి సాహిత్యమును సంపాదనయు గర్హ్య మని బ్ర. శ్రీ నండూరు బంగారయ్యగారు రాజమహేంద్రవరమున నుపన్యసించిన ట్లాంధ్రపత్రిక ప్రకటించెను. ఆయామహామహులు తమలోఁ దాము వితర్కించుకొన్నచోఁ గొన్నియథార్థతలు బోధపడకపోవు. ఆత్మశిక్ష, ధర్మశిక్ష.

నేఁటివారు కొందఱు తమరచనములను బరిష్కృతములను గావిం పనొల్లరు. పండితపరిష్కృత మనియుంట స్వవిజ్ఞానలోప మని తలఁతురు. ఇదియుఁ గాలమహిమయనియుఁగాలోచితముగ నయ్యె మార్పులు వచ్చు ననియు నొకముడిమాట పట్టుకొని యనన్వితముగ విమర్శించుకొనరాదు.

కాలమునుబట్టి సాధారణపరిణతి యున్నను సార్వత్రికము గాదు. అందను గళావిషయ మట్టిది కాదు. కొన్నిలక్షణము లచంచలములై యుండకున్న మూలచ్ఛేద మగును. ఈరహస్య మెఱుంగక పరిణామవాద మాత్రసర్వవాదము గావింతురు. చూడుఁడు- పదికోట్లవత్సరములకుఁ బూర్వమున మనుష్యుఁడును నేఁటిమనుష్యుఁడును మనుష్యతత్త్వప్రత్యా యకముఖ్యసాక్షాల్లక్షణమున సమానుఁడుగనే యుండును. బాహిరము లెట్లున్నను నాంతరము శరీరనిర్మాణానుబంధసత్తాకమూలరూపము సమా నము. కాకున్న సమతాబోధకతాజ్ఞానమును బ్రతీతముగాదు. అనుభవ విరుద్ధము. బోధనారూపవ్యవహారసౌలభ్యమునకుఁగ్రహింపవలసివచ్చినతత్త్ త్వాదములను బరమార్థముగ గ్రహించుట ప్రాచ్యులకు నచ్చనిదే కదా? మనకు గోచర మగునది మాధ్యమికస్వరూప మనియు నామాధ్యమిక మునే భ్రాంతిచే నాదిమధ్యాంతవిభాగము చేసి కొని తృప్తిపడుచుంటి మనియు భగవద్గీతలో శ్రీకృష్ణుఁడు "అవ్యక్తాదీనిభూతాని" ఇత్యాదిగా నుపదేశించెను. మనలోకమును మధ్యములోకమే. మన మనుభవించునది యంతయునైంద్రియికమగుటనదియును మాధ్యమికమే. జడాద్వైతవాదు లును నాద్యంతముల నిరూపణమున నిరుత్తరులు గావలసినదే. పరిణామ మనుటకన్న వివర్త మనుటయే న్యాయ్యముగ నుండును. ఈపరిణామ చ క్రము నియతభ్రమణముతో నున్నది. కాని కాలాదిపరిచ్ఛేదకత్వ మైకాంతికలక్షణముగాదు. కావునఁ గాలోచితపరిణామ మగుట దుర్నివార మని పూన్కి మానరాదు. లాంకషైరులాగులే కాలమునకుఁ దగిన వని యూరకుండిరా! నాటుగుడ్డలనీటు పాటింపలేదా! ఆంగ్లమే విద్యా మూల మని చేతులు ముడుచుకొనిరా! స్వభాషాముఖదర్శనము సేయ లేదా; ఇంతయేల? కాలమువలనఁ బ్రాప్తమైన జ్వరాదివ్యాధులను నిర్వర్తింపలేనా? స్వస్థవృత్తము నుపదేశింపలేదా? దేహము కాల

ళోమున నడలినను నవరింప సాధనాంతరములఁ గనుఁగొనరా? అపరి
హార్య మని యలసుల మగుదుమే ? మార్పు నాఁపుట యన నేమియో
పృథముగ నెఱుఁగఁదగును. వ్యాధినిదానము నెఱింగి స్వస్థునిఁ జేయున
వ్యాధిలక్షణమును దెలిసి స్వస్థము గావింపవలయును. సాహిత్య మ
స్వస్థమై మూల్గుచున్నది. చికిత్సగావింపవలయును. అస్వాస్థ్యరూప మగు
మార్పు నాఁపవలయును.

సాహిత్యము కాలబద్ధమా యనుశంక నుత్తరించుకొందము.
అప్పుఁ దదీయ స్వస్థత్వాది విచికిత్స వివేకింతము. కాలకృత మన్నచో
సనాతనధర్మము సత్యము ననుట కల్లయై వేదాదుల సాహిత్యము ప్రకృ
తోపయోగి కా దనవలయును. తత్తత్కాలీనము లయ్యెయంశము లున్న
ప్రకృతకాలీనలీనములై యుండవలయును. కాకున్నఁ బ్రకృతమును
గాదు. నిన్నఁటి దేవదత్తుఁడు నేఁటిదేవదత్తుఁ డని యభిజ్ఞాత మగుటలో
తత్కాలాద్యనవచ్ఛిన్న దేవదత్తేత్యభిజ్ఞానప్రతిజ్ఞాంశైక్య మఖండముగ
యుండవలయును గదా ? అట్లే కాలకృతమునకుఁ బార్థక్యమును జూప
వలెను. కాలకారణకసాహిత్య ముండు నన్నఁ గాదనము. తత్తద్విభాగ
కారణకము తత్తత్పదార్థ మనుటలో విప్రతిపత్తి లేదు కాని తత్తదసపేక్షి
తము తత్తదభివ్యక్త మనుటలో విప్రతిపన్నులము గావలసివచ్చును. అం
దుఁ బరస్పరతత్పరక మగును. తీఁగఁ గదలింప డొంక యంతయుఁ
గదలును. సారస్వతసాహిత్యకళాలలితకేంద్రస్థానము సుభగంభావుకదివ్య
పదం బగుటఁ దత్పదవికిఁ గాలవ్యవచ్ఛేదకత పొసఁగని దగుటనే నిరత
భావనఘనప్రాబల్యమున భారతి యేకస్థాయిఁ దనకచ్ఛపిని మీటి వినో
దనము సేయుచు సత్యసౌందర్యాపాదకదివ్యశక్తి ప్రస్ఫురింపఁజేసి
మానసము ముగ్ధునిఁ జేయుచున్నది. హంస పై మఱచియున్నది. అదియే
భారతీసత్యసుందరగానవిశిష్టత. కావునఁ గాలసాన్నిధ్య మఖండదివ్య
జ్ఞానసంధాయకకృతికిఁ గలుగునే.

పరిణామవాదులును మూలభూతకణముల సామ్యమును సమ్మ
తించియే యున్నారు. పరిణామ మనఁగఁ బూర్వభూతవిఘాతము గాదు.

పూర్వభూతవిశేషము పరిణామము. పరిణామమున స్వాంశత్యాగ ముం డదు. స్వాంశవికసనమును స్వాంశాభ్యుదయవిధానానుకూలవ్యాపార విశేషమును బరిణామము.

ఈపరిణామమును జక్రభ్రమణకమే కాని యేకధారగ నట్టు మాఱుట కాదు. అనంతత్వ మైక్య మని గణితజ్ఞసమయము. సాంఖ్య తత్త్వమును నట్టిదే. అందువలన వర్తమానకాలమునఁ బొడసూపు నీపరి ణామము స్వస్థము నుచితముఁ గాఁ సంస్కరింపవలయును.

సాహిత్యమస్వస్థమా ? నానాజాతీయభావనలసాంకర్య మనన్వి తముగ ననాత్మ్యముగ నంటుటచే సాహితికి వ్యాధియే సంభవించెను. వ్యాధిపరీక్ష కష్టస్థానము లితరమున నున్నను నిందుమాత్రము స్థానస్థాని విచక్షణము గావించి త్రిదోషముల యుపశమనము నాచరించిన స్వస్థ ప్రకృతిక మగును. ఈవ్యాధికి స్థానము- పరధర్మాభిరతి. స్వత్వచ్యుతికి మూలము పరధర్మాభిరుచియే ప్రధాననిదానజ్ఞులవలనఁ జెప్పఁబడెను. వివిధపదార్థము లారగించినను నవి యన్నియుఁ నెట్లు శరీరరక్షారసత్వ రూపైకస్వరూపము నొంది యారోగ్యము నిచ్చునో యట్లే నానాభావ ములును మూలభూతస్వభావమునఁ గేంద్రీకరింపఁబడిన భావప్రభ దివ్యా లోకరమణీయమై యానందమును గూర్చును. స్వధర్మహృదయకుహర మున నీభావము లన్నియుఁ జొచ్చి తమసార్థక్యమునువిడిచి యేకస్వరూ పమును బొందునట్లు చేయవలయును. చేయకున్న రోగమే. ఆరోగము జీర్ణించి స్వరూపనాశము గావించును. మేల్కొనుఁడు.

ఆంగ్లహృదయము నాంధ్రవచనముచు నాంగ్లధర్మము నాంధ్రక ర్మమును నాంగ్లవేషము నాంధ్రదేహమును నాంగ్లాంతరము నాంధ్రబా హిరము నగుచో నంకు సొంపగుట ముమ్మాటికిని గల్ల. స్వసంప్రదాయా భినివేశముతో స్వాంశప్రశంసతో స్వాచారాభిరతితో స్వత్వసమాన్న త్యముతో స్వజనాద్యాదరగౌరవభావముతో స్వదేశాభిమానముతో స్వభాషామాధుర్యాస్వాదనాభిరుచితో స్వవేషనిష్ఠతో స్వీయమును రమణీయమును గావింపఁ దలంపు గలదేని ఫలకమును వరేణ్యమును

ఘను గాని కేవలపరాధీనసర్వాంతఃకరణచతుష్టయదుష్టస్థితినున్న నీకుఁ గమనీయత్వాదిహృద్యగుణము లేనివ.యమునను బోనఁగవని యనుభవజ్ఞులకు సుగోచరము, విస్తరింపనేల ?

నేఁటిసాహిత్య మట్టియస్వస్థత నుండుటచే సంస్కరింపఁబడవలయును. అసంప్రదాయముగ నుండుటయే యస్వస్థత. అభిప్రాయములు స్వతంత్రము లగుట వికటము గాదు. కాని యనుకరణములును దుష్కార్యములును ననాచారములును గారాదు. అన్నియు నట్టివి యగుచు స్వత్వవినాశాగ్ని రగులుచున్నది. దానిజ్వాలలు వ్యాపించుచున్నయవి. ఏమగునో? ఆంధ్రసంస్కారములనాంధ్రత్వప్రతిభతో నాంధ్రకావ్యములను బుట్టించిన హితమును బథ్యమును నగును. సీతాదులఁ గులటలఁ జేసి రామాదులను "కాడీ"లను జేసి వ్యాసాదుల సభాజనులఁ జేసి కాళిదాసాదులఁ గల్లబొల్లి చేసి నన్నయాదులఁ జిన్నపుచ్చి పూర్వకళాప్రతిభలఁ బూదిచేసి యిఁకఁ దా నేమిచేయఁగలఁడు ? ముక్కుపచ్చలాఱని పాలబుగ్గలబాబులు కవిశిఖామణులు నటోద్భటులు నాటకరచనాధురీణులు శాస్త్రకర్తలు విమర్శకవీరులు నగుచో నెట్లుండదో ?

ఇఁక వర్తమానకాలమున సంప్రదాయబద్ధసారస్వతమే లేదందుమా ? ముమ్మాఱుఁ గలదు కలదని చూపఁగలము. వడ్డాది సుబ్బరాయకవిశేఖరుల కావ్యములును, వేదము వారి విఖ్యాతవాఙ్మయంబును, చిలకమర్తివారి మధురరచనలును, జయంతివారి సారస్వతమును కాశీభట్టవారి గంభీరసాహిత్యమును, వేటూరివారి విమలధోరణులును, ... రాజుగారి విచక్షణలును, దాసుగారి నవవైఖరులును, కవిగారి ప్రౌఢోక్తులును, వఝులవారి నిశితవివేకవిమర్శనములును, సెట్టివారి సిద్ధ... ప్రసంగములును, సిద్ధాంతముదొరల యురుకావ్యకళలును, వీర... ద్రుల చారిత్రకగ్రంథములును, ప్రాచిపురమురాజుల ప్రవిమలవాగ్విలాసములును, సాలూరుపండితుల సాహిత్యపటిమయు, తాతావారి ... కాతీతశాస్త్రచర్చలును, మఱియు నెన్నియో కలవు. పింగళివారి ... దరవాచకములు, స్థానములవారి నటనాకౌశలములు, కవిహంసల ... న్నడకలును, కవిరాజుల నవకల్పనలును, లేవా ? చాలవు. పుట్టిన

దంతయును దేశహితమునకుఁ బుట్టవలయు నని యాశించుటయే పర మార్థము. మఱియు నన్నింట దేశాభ్యుదయనవకలాప్రతిభలు విస్ఫురి.వ వలయును. అహమిక లేనియమలశిక్షాభద్రబుద్ధులై విజ్ఞాగని విన్న నువుతో నందఱును వెలయుదురు గాక యనియే పరమతాత్పర్యము.

ఇఁక సంస్కారవత్త్వవిత్వపటుత్వాదుల నుదాహరణముగఁ గ్రమ వికాసవిలాసవిశేషములతోఁ దెలిసికొందము. సంస్కృతమునఁ గాళిదా సు నుదాహరించు కొందము. కాళిదాసు సంస్కరించుకొనుచు నిరహం కారముగఁ గావ్యములఁ గళాప్రతిభలఁ బ్రదర్శించెను. ఏగ్రంథము తరువాత దేనిని వ్రాసెనో సప్రమాణముగఁ జెప్పనేరకున్నను శాకుంతలమునకుఁ బూర్వము కొన్నిగ్రంథములు రచియింపఁబడిన వనియు నవి కుమారసం భవాదు లనియు ననుకొనవచ్చును.

ప్రారంభగ్రంథములు కావుననే వస్తునిర్దేశమాత్రముగ రచింపఁ బడినవి. మేఘదూతము, కుమారసంభవము ను ప్రార్థనాశ్లోకములు లేక రచింపఁబడినవి. వస్తునిర్దేశముమాత్రము చేయుటవలననే లాక్షణికు లు "వస్తునిర్దేశోవాపి తన్ముఖమ్" అని యనిరి కాని "వస్తుమాత్రనిర్దేశ ము" పక్షాంతరము నార్యసర్వధానంగీకార్యము నగుట "అపి" శబ్దము చేర్పఁబడెను. మఱియును వాఙ్మయమునందును దత్సదృశరచనములు విరళములు. అట్లగుటచేతనే యనంతరకావ్యములం దెల్లఁ బ్రార్థనాశీ ర్వాదశ్లోకములతోఁ బ్రారంభము గలదు. ఇది సంస్కారలక్షణము గదా?

కావ్యములును విశిష్టవస్తుభావ్యములై యుండవలయు నని తలం చినవాఁ డగుటనే మేఘదూతమునఁ దక్షి ణితరముల వస్తువులఁ బవి త్రముగఁ బొందుపఱచెను. శాపహతుఁ డగునొక క్షుద్రయక్షునిఁ బ్రధా నముచేసికొని చెప్పుటకంటె నుత్తముల గ్రహించుటయే తగునని మెచ్చి నవాఁ డగుటనే 'వస్తుపురుషబహుమానాద్వా' అని యనంతరగ్రంథ మునఁ జేర్చెను. ఇట్లే యన్నివిషయములయందును సూక్ష్మముగఁ బరి శీలించుచో సంస్కరించుకొనుచుఁ గాళిదాసకవి ప్రసిద్ధుఁ డైనట్లు తోఁచు ను. సంప్రదాయములు నట్టివే కలవు.

వ్యాసమహర్షియు సంస్కృతుఁడై భగవదేకగ్రంథములను వ్రాసె

...దురు. నానావిధదైవపరీక్షల నాఱితేఱిన కవనమునే పాటించినట్లు
...గలదు. ఆంధ్రభాషయందును రసికులు స్వభాషాకావ్యముల నాద
...రని చెప్పి నన్నయభట్టు తెనుంగున సంస్కారవంతముగ భారతము
...రచించెను. పెక్కువిధము లగునియమములతో నిష్ఠలతోఁ బరమపవి
...త్రాంధ్రకవితామాత నుపాసించి యాతల్లిని జూచి చూపించెను. ఎన్ని
...ధములనో సంస్కరించుకొనుచు వ్రాయుటచేతనే యాంధ్రభారతము
...కేవలాంధ్రీకరణము గాక యాంధ్రీకరభారతమై యపూర్వశోభతో వెలుఁ
...గొందెను. తిక్కన్నకవియుత్తరరామాయణరచనముకన్న భారతమునందు
...న్నగ రచనాపటిమ ప్రదర్శించెను. కాని కాలము గడచినకొలఁదియు
...కటమార్గములఁ ద్రొక్క లేదు. శ్రీనాథపోతన్నలును సంస్కారయుక్త
...ముగ రచియించిరి. పెద్దన్న తిమ్మన్న మున్నగు కవులును సంస్కారమును
...పాటించిరి. శృంగారరసము నందతివేలముగఁగొందఱు కవులు వ్రాసినను
...ఇతరవిషయముల జాగరూకులై సంప్రదాయానుకూలముగనే వాఙ్మ
...యమును వృద్ధికిఁ దెచ్చిరి కాని నేఁటివారివలె వెగటుఁదనమును గూర్ప
...రు. పూర్వసంప్రదాయావేదకకథలుఁ దత్త్రిమము నెట్లున్నను మొ
...దనుండి శిక్ష, పరీక్ష, పెద్దలగువారు వినుట, సంతసించుట, సంస్కరిం
...చుటయుఁ గలదనుటకు మాత్రము పరమప్రమాణము లనఁదగును.

వ్యాసుఁ డటనట భాషాపాటవప్రదర్శకముగ రచన ముచితస్థల
...ఁ బ్రదర్శించె నని యు నవియే వ్యాసఘట్టము లనియు ననుటకలదు.
...కార బహుళముగా వ్రాయుటచేత నితఁడు "చకారకుక్షిగాఁ"
...ట్లును గలదు. కాళిదాసునందు సమన్వయపఱచి హృదయంగమ
...నుపమలతోఁ దెల్పుశక్తిగల దని "ఉపమా కాళిదాసస్య" అనియం
...రు. భారవి కర్థగౌరవ మన విందుము. దండికవితయందుఁ బదలాలిత్య
...దురు. ఇట్లే పూర్వులు తమసంస్కారబలమునఁ దమరచనలయందుఁ
...ప్రత్యేకవిశిష్టతను గడించిరి. వేదాంతముకంటెఁగడుమిన్న యని కవితను
...కొనియాడిరి. ఇతరశాస్త్రము లన్నియు నట్లే శ్లాఘాపాత్రము లయ్యెను.
...సర్వ మావాఙ్మయమునకుఁగలుగుటయందలిసంస్కారసత్త్వావిశేషమని
...తెలుంగుదురు. అవ్వైరచనములయందలి ప్రసాదాదిగుణమ్ముల

యిమ్ము నేఁటికినిసర్వబుధారాధనీయమై రమణీయమై కడువెలుంగుట యె ఱుంగమే. ఆప్రసన్నతయు నాపావనభావనాదీక్షయు నాసంస్కారసామంజ స్యము నేఁటివాఙ్మయంబునఁగొఱవడి దేశీయహృదయసుప్రకాశవికసనము ను గావింపక యుఁ దత్తద్గ్రంథముల యాదరము సన్నగిల్లుచున్నది. అంత యుఁ గాకున్నను విశేషభాగ మట్లున్న దన్నఁ బెక్కండ్రు సమ్మతింతురు. నేఁటిరచన లించుమించుగఁ గేవలదేశీయులఁ బ్రబుద్ధులఁ జేయనివే యగు చున్నవి. సంప్రదాయదూరములు నగుచున్నవి.

వాఙ్మయతత్త్వము:—సాహిత్యము వాఙ్మయము ననునవి తదా శ్రితులకు దివ్యానందమును దదఖిలకల్యాణగుణాభివృద్ధికారకముగ నొ సంగకున్న లాభ మానంతయు నుండదు. సమస్తకర్మములును నిష్కామ ములై చిత్తశుద్ధి నిర్వాహకములై జ్ఞానస్వరూపవంతము లగునో యట్లే నిరంతరపూర్వగ్రంథసమాలోకనాపరిణతధీవిశిష్టతతో సాహిత్యస్వరూప ము నొందకున్న లాభ మేమి ? పదికావ్యములైన దృఢముగ నెఱుంగక కావ్యరచనమునకు మొదలిడిన నేమిసంస్కార ముండును ? పూర్వజన్మ వాసన, గురుప్రసాదము, కావ్యావేక్షణము, బుధసహగోష్ఠి, విశ్రుతపరి తోషకరచనాపరతయు, గతిపయనియమనిస్సాధారణమును లేక యెం దో ప్రజ్ఞగల దనియు నన్నింటికిఁ దగుదు ననియు ననుకొనుట కానిపని గాదా ! లావరి గారుడ మెఱుంగునా ? అందగాఁడు పండితుఁడా ? ఆంగ్ల మాత్రసంస్కృతుఁ డాంధ్రాద్యగతికభాషల కాచార్యుఁడా ? నటకుఁడు కవియా ? ధనికుఁడు తగవరియా ? ఖద్దరుధారి కాంగ్రెస్సుమూర్తియా? పాటగాఁడు పరమపండితుఁడా ? జడలవాఁడు సాధువా ? మత్తుమాట లుదాసీనభావములా? పంద యమాయికుఁడా? పిఱికి శాంతుఁడా? క్రోధి వీరుఁడా ? అరసి యందలి యానుపూర్వకత నెఱుఁగవలయును. తమ్ముఁ దామే పరీక్షించుకొనుచు నున్న నెల్లదియు లెస్స యగును. కాని నోరి కొలంది వాకొన్న నది పసందగునా ?

కినియక మనవిని విని మన్నించి చక్కనిబాట గలదేని దానితే ట తెనుంగుతేనియలఁ బోని పలుకుల పుప్పొళ్ల వలపించి మఱియ నర యిక మెలఁగుదముగాక యనుటయే యనంతరవిచార్యము.

సౌగంధికప్రసవాపహరణము.

(పదునాఱవశతాబ్దమునందలి కమ్మవీరులు.)

—కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ. కాకినాడ.—

"సౌగంధికప్రసవాపహరణ"మను ద్విపద కావ్యమును రత్నాకరము గోపాలకృష్ణకవి రచియించి, వెల్లుట్లగోత్రీయుఁడగు రావిళ్ల లింగభూపాలు నకంకిత మిచ్చెను. ఈవెల్లుట్లగోత్రసంజాతు లగు రావిళ్లవారు కమ్మకులజులు. వీరు సుప్రసిద్ధదండనాయకులై విజయనగరసామ్రాజ్య మేలిన తుళువ, ఆర్వీటి వంశనరపాలు రగునరపతుల సామంతులుగ నుండి, గజపతులతోడ, నశ్వపతులతోడను వారొనర్చినయుద్ధములం బాల్గొని, విజయమును జేకూర్చుచుండిరి. ఈద్విపదకావ్యపీఠికనుండి, కమ్మవీరుల యుదంతమును సంగ్రహముగ వివరించుచున్నాఁడను. బాహుబలదర్పశౌర్యసంపన్ను లగు రావిళ్లవారి వృత్తాంతము కమ్మవారికే గాక, యఖిలాంధ్రలోకమునకు సంతోషదాయకముగ నుండఁగలదు. పీఠికభాగములోనుండి చరిత్రకు సంబంధించినభాగము మాత్రమే కైకొనుచున్నాను.

కృతజ్ఞత-గ్రంథపరిశోధనము:—ఈద్విపదకావ్యము క్రీ.శ. 1868 సంవత్సరములో, చెన్నపట్టణమునందు నేలటూరి సుబ్రహ్మణ్యముగారి విద్యావిలాసముద్రాక్షరశాలయందు పిళ్లారిసెట్టి రంగయ్యనాయనివారిచే ముద్రించి ప్రచురింపఁబడియెను. ఆప్రతి నామిత్రు లగు శ్రీనిడుదవోలు వేంకటరావుగారు నా కిచ్చి, దానియందలి చరిత్రాంశములను గూర్చి వ్యాసమును వ్రాయఁగోరిరి. తర్వాత గ్రంథపీఠికభాగమును జదివి, పీఠికలోని చరిత్రాంశములకు సంబంధించిన భాగములు తప్పులకుప్పలుగా నుండుటచే, నాంధ్రపరిషత్పుస్తకభాండాగారములో వ్రాఁతప్రతుల నరసి చరిత్రకు సంబంధించిన పీఠికభాగమును, నేను వ్రాసికొంటిని. పరిషత్తువారి పుస్తకభాండాగారములో మూఁడు తాళపత్రగ్రంథము లున్నవి. మూఁడును శిథిలములె. కాని విశేషశ్రమకోర్చి, పరిషత్కార్యవ్యవహర్తలును, పరిషత్పత్రికాసంపాదకులు నగు శ్రీ కొత్తపల్లి సూర్యారావుగారు వ్రాఁతప్రతులను జదివి, లేఖకప్రమాదములను సంస్కరించి, నాకుసాయపడని

చో నే నీవ్యాసమును వ్రాయలేకుందును. శ్రీ వేంకటరావుగారికిని, సూర్యరావుగారికిని నాకృతజ్ఞతాపూర్వకనమస్కారములు. ఈసౌగంధికాప్రసవాపహరణకావ్యముయొక్క వ్రాఁతప్రతి చెన్నపురి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములో నున్నట్లు తెలియుచున్నది[1]. శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యాలయములో నొకవ్రాఁతప్రతి యున్నది, కాని, దానిలో లేఖకులు చరిత్రాత్మకమైన పీఠికభాగమును బూర్తిగ వదలివేసి, ప్రథమ ద్వితీయ, తృతీయాశ్వాసములను మాత్రము వ్రాసియుంచిరి.[2]

ఈవ్యాసము వ్రాయుటలో నేను సంప్రతించిన గ్రంథములనామము లధోజ్ఞాపికలలోఁ బేర్కొనినాను. అందు రామరాజీయము, వసుచరిత్రము, బాలభాగవతములు ముఖ్యములు. ఈ బాలభాగవతము దోనూరి కోనేరునాథుఁ డనుకవి క్రీ శ. 1547-48 సంవత్సరములో రచించి, అవుకు చినతిమ్మరాజున కంకితమిచ్చెను. ఈగ్రంథమును చెన్నపురిలో విజ్ఞానగ్రంథమాలిక ప్రథమసంపుటముగ వేదము అండ్ కంపెనీవారు ప్రకటించిరి.[3] తంజనగర దేవరాజసుధీమణి పరిశోధించి చక్కనిటీకనువ్రాసెను. ఈగ్రంథమిట్లు తాము వ్యాసమునువ్రాయుటకుఁ గొన్నియేండ్లపూర్వమే ప్రకటితమైనసంగతి యెఱుఁగక శ్రీడాక్టరు నేలటూరి వేంకటరమణయ్యగారు, భారతీపత్రికలో ద్విపదబాలభాగవతములోని ఆరవీటివంశావలిని ప్రత్యేకముగ వ్రాసి, యితరగ్రంథములనుండి దానిలోఁ జెప్పఁబడినవిషయములను గూర్చి, ప్రకటించిరి.[4] ఈ బాలభాగవతముద్రితప్రతి ఆంధ్రపరిషత్పుస్తకభాండాగారమునందుఁ గలదు. దానినే నే నుపయోగించుకొంటిని. గ్రంథము శ్రీవేంకటరమణయ్యగా రూహించినట్లు చెదపురుగులకాహారముగాక, ముద్రాపకుల పరిశ్రమచే, కొంతవఱకు ముద్రితరూపమును దాల్చియున్నది.

1. Triennial Catalogue of manuscripts Vol. II. Part 3. Page 528 -530.

2. శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యాలయములో "సౌగంధికము" అను పేర గల వ్రాఁతప్రతిని జూడుఁడు.

3. బాలభాగవతము—దోనేరు కోనేరుకవి.
విజ్ఞానగ్రంథమాలిక-ప్రథమసంపుటము. (1914)

4. బాలభాగవతపీఠిక- భారతిసంపుటము 6. సంచిక 6.

- మల్లభూరమణుఁడు
  - తిప్పభూపాలుఁడు=పెద్దమాంబ
    - పాపనృపతి=లక్కమాంబ
      - తిప్పనృపతి=వెంగమాంబ
        - లింగభూపాలుఁడు=సిద్ధాంబిక
          - కొండభూపాలుఁడు=రంగమాంబ
            - వేంకటనృపాలుఁడు
            - లింగభూపాలుఁడు=భాస్కరాంబ
              - రామభద్రుఁడు
            - ముద్దులనాయఁడు=తిరుమలాంబ
              - వెంగనృపతి.
          - అయ్యంనాయకుఁడు=అంగమాంబ
            - కొండనృపతి
    - వేంకటాద్రి

మల్లభూరమణుఁడు.

ద్వి. ఆకమ్మవంశసుధాంభోధియందు, రాకానిశాకరురమణఁ జెన్నొంది
యనుపమాటోపసాహసవిక్రమార్కుఁ, డనుచు రాయకుమారు లభినుతింపఁగను
గొమరొంద గుడిపాటికోటచెంగటను, ...
కుతలాధిపతు లెల్లఁ గొనియాడి మెచ్చ, కుతుబుశాహబలంబు ఘూర్ణించి నఱికి
చెల్లుగా రాయలచే హెచ్చుబిరుదు, లెల్లఁ గైకొని మదాహితరాజహృదయ
భల్లప్రతాపప్రభావుం డనంగ, మల్లభూరమణుఁడు మహిఁ గీర్తిగాంచె
....

తిప్పభూవిభుఁడు.

రవివంశమునను శ్రీరామచంద్రుండు, భువి నుద్భవంబైన పోల్కి జన్మించి
జననాథు లెన్నఁ గా జగతిపై వెలసె, ...
ధీరుఁడు రావిళ్ల తిప్పభూవిభుఁడు, హేరాళముగ ధాత్రి యేలుచునుండి
భుజబలోద్దండుఁడై పొదలుచు వచ్చు, గజపతిదళములు గదిసి చెండాడి
వికలంబుగాఁజేసి వెన్నంటితఱిమి, ...
జనపాలు లెన్న రాజ్యము సేయుచుండె
పరమసాధ్వీమణి పటుశీల యనఁగఁ, బరఁగు శ్రీపెద్దమాంబాగర్భమునను
హరిహరసదృశులై యలరినసుతుల, నిరువురఁ గాంచె మహేశసన్నుతులఁ
వరశౌర్యధనుఁడు పాపక్ష్మాతలేంద్రు, నలఘుతేజుఁడు వేంకటాద్రిభూవిభుఁడు
నరయ నాయిరుపురియుం దగ్రజుండు, పరమపావనుఁడు పాపక్ష్మాతలేంద్రుఁ
డతిశీలవతి లక్కమాంబికయందు, సుతుని తిప్పన్న వసుంధరాధిపుని
గని పెంచి సకలభూకాంతులు గొలువ ....

పాపభూకాంతుఁడు.

పగలుగుల్కా? రాయవజీరుఁ డనుచు, ముగురు దునేదార్లు మొగి సన్నుతింప
బాపురే మాయయ్య భళిభళి యనుచు, గోపాలరాజుఁ జేకొనిమాచి మెచ్చ
నళుకు బెళుకు లేక యావహభూమి, తెలుఁగుబిజ్జలుమాడ్కిఁ బెగువతోఁ జొచ్చి
మొనసి కర్నూల్ కోట ముట్టడివేసి, మునుమున్నె విడిపించి మోహరం బైన
బలుదునేదారుల భంజించివైచి, పొలుపొంద గంధేభముల మగ్గఁజేసి
పొదలుఁగనీబుల బొంక మణంచి, యెదురుపట్టాణీల నెల్లముట్టాడి
చెలరేగి యెగసి హాజీరుల దునిమి, కలడక్కనీల చీకాకు గావించి
దేరాల త్రాళ్లన్ని తెగనఱికించి, కోరి భండారము లొల్ల లాడించి

ళనపేరివారి కందనవోలుకోట, యనురాగమునఁ జొచ్చి యారాజుచేత
మెచ్చులుగైకొని మేదినీపతుల, నిచ్చమెచ్చులు చూచి నృపులెల్ల నితఁడె
గెలుపులరాజని కీర్తించి పొగడ, విలసిల్లి రణకేళి విహరించె నెలమి.
....

తిప్పనృపతి.

అలనితనూభవుం డగుతిప్పనృపతి, కుతలాధిపతులెల్లఁ గూర్మితో మెచ్చ
ధరణి పేరైన యాదవని దుర్గంబు, సురతాణిలగ్గగాఁ జూఱలాడించి
తగువజీరుల దునేదారులఁ జంపి, పోరుతురుష్కులఁ బోనీక చంపి
సకలపాలియగాండ్ల జీకాకుచేసి, చెలరేగి జయలక్ష్మి చేకొనివచ్చి
చల్లనివాఁడని జనులు నుతింప, నిల మహీస్థలినెల్ల నేలుచునుండె.

లింగభూపాలుఁడు.

అంగనామణి... యలినీలవేణి, శృంగారవతియని చెలువొందినట్టి
వెంగమాంబికయందు వితరణకర్ణు, లింగభూపాలు లాలితయశోధనుని, గనియె
....

కొండభూపాలుఁడు.

అలింగభూకాంతశేఖరుఁడు, పరఁగ నక్షత్రావుల పర్వతాధిపుఁడు
గన్నసిద్ధాంబిక కరుణావలంబ, నెన్నఁగాఁ బెండ్లియై యొసఁగుచునుండి
వీరజాప్తప్రభానిశితాధివిదిత, ఘోరటాతనృపాలు కొండభూపాలు
సతతవదాన్యప్రసన్నసత్కాంతి, జితచంద్రు నయ్యులక్షితినాథు
పుత్త్రిలుగాఁ గాంచి పాలుపువహించె.

కొండభూపాలుని కుమారులు.

ఆకుమారులలోన నహితరాజన్య, భీకరశౌర్యుండు భీమబలుండు
బలభేదివిభవుండు పటుబెళగంటి, జలరాశి టంకశుంభత్ప్రౌఢిరాజ్య
పురహారకల్లోల, భువనబేతాళ, పరసైన్యభైరవ, బల్లాలరాయ
గండోగ్రగజగనొబ్బ చండప్రచండ, గండరగండ విఖ్యాతకేళాది
రాయబాళాసి దుర్గవిభాసిచటుల, గాయగోవాళ రక్తచ్ఛత్ర బసవ
శంకరసర్వేశ నిశ్శంకసాహసుని, వేంకటభూపాలు విమలచారిత్రు
సంగరాటోపప్రచండాధిరాజ, పుంగవు ప్రాభవు భుజగర్వహరణ
కరుణాపయోనిధి గాయగోపాల, బిరుదాంకుఁ డగులింగపృథ్వీతలేంద్రు
గద్దరి రిపువీరగజసింహమూర్తి, ముద్దులనాయని మోహనాకారు
నిటునంటి తనయుల నిరవొందఁగాంచి, పటుసత్యశీలుఁడై ప్రబలుచునుండె.

అయ్యపనాయఁడు.

బలియుఁ డాకొండభూపాలసోదరుఁడు, విలసితసాహసవిక్రమార్కుండు
గురతరపరవీర కోలాహలుండు, వరభవ్యగాంగేయవర్ణకేతనము
రాజిల్లవెలయు కర్ణాటశ్రీరామ, రాజసత్యకిరీటరమ్యభూషణుఁడు
మనసిజాకృతి చెంచుమలచూరకార, ఘనబిరుదాంకుండు కలితతేజుండు
వరనుతు నయ్యపనాయకేంద్రుండు, ధరణీశు లెన్న భూస్థలి వార్తకెక్కె

అయ్యపనాయనిపుత్త్రుఁడు కొండనృపతి.

ఆమోద మెసఁగ నయ్యపనాయకేంద్రు, భామిని యంగమాంబామణిగర్భ
జలనిధిసంపూర్ణచంద్రునిలీలఁ, గలిగె శ్రీకొండభూకాంతశేఖరుఁడు.

లింగనృపతికుమారుఁడు కొండభూపాలుని శౌర్యము.

రాజతేజుండగు రావిళ్ళలింగ, భూజాని కొండభూవిభుఁడు మోదమున
సొలయుచుఁ బుత్త్రిల శుభముహూర్తమునఁ, జెలఁగుచు రాజ్యాభిషిక్తులఁ జేసి
మంతు కెక్కిన మేటిమన్నీలతోడఁ, బంతముల్గలధరాపాలురతోడ
బలువిడి చతురంగబలములతోడ, వలనొప్పు బలువైభవంబులతోడఁ
గరవరదీప్తుల కరవాలుఁబూని,... సల్లీలచికిలిపచ్చలబాకు వట్టి
కరలకెంపులు బాసికంబులు దాల్చి, తరలక కరవీరదామంబు బూని
సిరిగుల్కు రత్నాలసింహతలాటు, బిరుదాంకములు చాల పెంపొందుజవన
తురగంబు నెక్కి యాతురమగు వేడ్క, సరసులు వీరసేసలు చల్లుచుండ
గొప్పయెత్తినిపట్టు గొడుగులనీడ, నొప్పు చల్లనిగాలి యొసఁగుచునుండఁ
జెలువొంద జయలక్ష్మి చేకొనుకొఱకు, కులుకుచు నని పెండ్లికొనుటకు చందమునఁ
బొదలుచు మానవపురిచెంత జేరి, వదరి నేశులు బాహుబలములమీద
కొదవక హరిణంపు గుంపులుగాంచి, కొదమసింహము చొచ్చుకొనుచు చెన్నొంద
....
నెదుర రావంతుల నెలమి హజీర్ల, బొదలు దునేదార్ల పుడమిపైఁ గూర్చి
హత్తివెంబడి వచ్చు నవనీశు లెల్లఁ, దత్తరం బగు వేడ్క దండంబు వెట్టి
నిరుమొనల్ నఱకిన నేదిక్కుగన్న, ధర దొల్లి యాడెడు తలలును మఱియు
నెడనెడు గాత్రంబు లెగురురక్తములుఁ, బొడిమైనశల్యముల్ పొలియు రాహుతులు
గలిగి యొప్పెడు మహాకదనరంగమున, నళుకు బెళుకును లేక నని సేయు వేళ
వేయాలు పెద్దగా వీఁపున వెడలు, గాయముల్ మణిపతకంబులు గాఁగ
వెక్కసంబున మేన విఱిగిన యలుగు, లక్కజంబగు వరహారముల్ గాఁగఁ
బెనఁగొని మైమ్రేలు వ్రేపులసొబగు, తనరు నుత్తరజన్నిదంబులు గాఁగ
................................., భూచక్రము వహించి పోరిలో వెలసె.

కొండభూపతికుమారుఁడు లింగనృపాలునిశౌర్యము.

ఘనుఁడు రావిళ్ల లింగనృపాలచంద్రుఁ, డెనయు వేడ్కల ధాత్రి నేలుచునుండె
..........................,రతిదేవి యనఁగ ధరాస్థలి వెలసి
పరఁగు శ్రీభాస్కరాంబాపయోజాక్షి, వరముహూర్తమున వివాహమై ప్రేమ
లొనర భావింపుచు నుచితవైఖరుల, వినుతకీర్తుల ధాత్రి వెలయుచునుండె
..........................,పరఁగు శ్రీభాస్కరాంబామణియందు
సరసరూపవిలాససత్కళామూర్తి,..........................
రామభద్రనృపాలురమణీయశీలు,..........................
బలరామసత్వసంపన్నుని గాంచి, చెలువు మీఱఁగను బోషింపుచునుండె
..........................,ధరణీశలేశు లెంతయు సన్నుతింపఁ
దీరమణికోటలో స్థిరముగా నిలిచి, పరవీరదుర్గముల్ పట్టణంబులును
సదలించి ఛేదించె ననువార్త దెలిపి, పొదలుచు నాతఁడు పొసఁగుమార్గముల
మలయు మన్నెదార్ల మన్నీలఁ బిలిచి, సెలవుసన్నించిన శీఘ్రంబె మరలి
చతురంగబలహితసంరంభు లగుచు, ధృతిమీఱఁగా నలుదెసలను గ్రమ్మి
యుదయాస్తపర్యయములనురిమిలగ్గ,లుదరించినఁ జకి మహోగ్రశౌర్యమున
డాబలునైఁబడి డాగులుచేసి, జీబులు బలసిన సేనల దురిమి
మన్నీలదొరల సామంతులఁ జెండి, వన్నెకు నెక్కు రేవంతులఁ జడిపి
..........................,యాలంబులోఁ జొచ్చి యఖిలశాత్రవులఁ
దోలి పెన్గొండకుఁ దోవలు చూపి, కురువీరబలములఁ గూల్చినయట్టి
నరుఁడీవిభుం డని నరనాథు లెంచఁ, గదిమిన శత్రువు ల్గళవళమందఁ
జెదరిపోవఁగలేక చేతులు మొగిచి, కావుము బసవశంకరబిరుదాంక
ప్రోవుము బెళగంటి పురిశిలాటంక, శరణుగండరగండ శత్రువిభాళ
కరుణించి రక్షించు గాయగోవాళ, కీర్తించెదము మిమ్ము కేళాదిరాయ
యర్థుల మన్నింపు మర్థి వేడెదము, అనివేడుకొనిన దయాదృష్టిఁ జూచి
యనర వేడ్కల ధర్మదారవట్టించి, సమరంబు చాలించి చయ్యన మరలి
రమణతో దారల రమణుల చేత, దళవాయి వేంకటధరణీశుచేత
నలరుచు హెచ్చగు నటు మెచ్చులంది, రావిళ్ల లింగభూరమణచంద్రుండు
పావనచరితుఁడై ప్రబలుచునుండె,..........................

లింగభూపాలునిసోదరుఁడు ముద్దులనాయనిశౌర్యము.

ఆలింగధరణినాయకసోదరుండు, ...
నలువొంద ముద్దులనాయకేంద్రుండు, బలభేదివైభవభాగ్యసంపదల
సమరాంగణకిరీటి శాత్రవధరణి, రమణత్రిదశకోటి రణరంగవిజయ

ధాటి ఘోటకఖురోద్ధతవైరికోటి, కోటీరవాటిసద్గుణమణి పేటి
యగు కోటపాటి మాకావనీంద్రునకు, తగనుద్భవించిన తరుణీలలామ
సరసకళాధామ సౌందర్యసీమ, తిరుమలాంబామణి స్థిరలగ్నమునను
చెలఁగి కల్యాణమై సిరులచే నలరి, యెలమి ధరాస్థలి నేలుచునుండె
..........................,గాంగేయనగధైర్య గాంగేయశౌర్య
వెంగధాత్రీనాథు విమలచారిత్రుఁ, దనయునిఁగాఁగాంచి ధరణీశు లెన్న
వినుతసంపదలచే వెలయుచునుండె.

ప్రథమాశ్వాసాంతమున కృతిపతివర్ణనము.

సుకవిపోషణు పేర శుభమూర్తి పేర, సకలపురాణార్థసంగ్రహు పేర
నాదవనీదుర్గహరణుని పేర, చేదిభూవరదత్తసింహతలాట
కరహాటనృపదత్తకనకపతాక, నరపతిదత్తనానావర్ణరాయ
బిరుదాంకు పేర గంభీరాబ్ధి పేరఁ, గర మొప్ప జగనొబ్బగండని పేర
శతనృపాలకశైలశతకోటి పేరఁ, గతిన చౌరాసిదుర్గవిభాళి పేర
....

తృతీయాశ్వాసాంతమున.

వహికెక్క నశ్వరేవంతుని పేర, మహనీయచిత్రహేమధ్వజు పేర
సరసారుణోజ్జ్వలచ్ఛత్రుని పేర, గురుతర వెల్లుట్లగోత్రుని పేర
నరపతిదత్తనానారత్నభూష, కరితురంగ శతాంగఘనభాగ్యు పేర
సింధురాజార్పితసింధురచిత్ర, సైంధవబంధురస్యందను పేర
సౌరాష్ట్రనృపదత్త సలలితరత్న, హారుని పేర దీనావను పేర
రణధీర ఘంటానిరాతంకమల్ల, ప్రణుతసింహతలాట పరబలభీమ
నిత్యాభిరామ నిర్నిద్రప్రతాప, సత్యహరిశ్చంద్ర సంగతరతు
పాలకగాయగోవాళహమ్వీర, కేళాదిరాయ సత్కీర్తికలాప
చలమర్తి వరగండ జగనొబ్బగండ, కవితాదవనిదుర్గగర్వవిభాళ
హత్తుమువ్వరగండ హర్యక్షశౌర్య, మత్తారిమదభంగమదనావతార
కనకవసంతాంక గగ్గోలురాయ, ఘనతరప్రజమెచ్చు గండాదిఘోర
బిరుదాంకు పేర గంభీరాబ్ధి పేర, వరభోగనిర్జిత వాసవు పేర.
....

రావెలవారి వృత్తాంతము.

కుమారధూర్జటి కృష్ణరాయవిజయమునం దీరావెలవారిని గూర్చి ప్రశంసించెను. కృష్ణరాయలు కళింగదిగ్విజయయాత్ర వెడలినప్పుడు తోడ్పడిన వీరనికాయములో రావెలవారు గలరు. వీరు కృష్ణరాయలపక్షమున నుండి సమరరంగమున గజపతిదళముతోఁ బోరాడినవిధ మీక్రింది విధమునఁ గవి వర్ణించెను.

ఉ. కీవిగ సాకువారును గడిందిరహిన్ వెలుగోటివారలా
రావెలవారుఁ గూడుకొని రాత్రిపగల్ చతురంగసేనతో
నేవగఁ జూచినం దెలియ నెంతయుశక్యము గానిదుర్గ మా
భూవరమౌళిగాంచి యొకపూఁటనె దీసెదనంచు నుగ్రుఁడై. 3-59

విశ్వనాథనాయని స్థానాపతివ్రాసిన రాయవాచకము (పుట 65) లోఁ గమ్మనాయకుల ప్రశంసకలదు.

"పెమ్మసాని రామలింగనాయడు హండే మల్లారావు బోయి రామప్ప హరివాణం కొమాళ్లయిన పదునెనిమిది కమ్పణాలవారున్ను దళనాయకులు అప్పరపిల్ల కుప్పరపిల్ల సాళువనాయడు కొమారతిమ్మప్ప సంగ్గరాజు చెర్వప్రధాని తిప్పరసు అయ్యప్పనాయడు కొటికం విశ్వనాథనాయడు చెవ్వప్పనాయడు అక్కప్పనాయడు కృష్ణప్పనాయడు వెలిగోటి యాచమనాయడు కన్నడ బసవప్పనాయడు సాళువ మేకరాజు మట్ల అనంతరాజు తిమ్మరాజు వీరమరాజు మొదలైనవారుంన్ను బొమ్మిరెడ్డినాగారెడ్డి బసువారెడ్డి మొదలైనరెడ్డికొమాళ్ళుంన్ను కమ్మనాయకులు వితలప్పనాయడు."

రాయలు మహమ్మదీయులపై దండు వెడలిన యెడ కమ్మనాయకును గూడ యుద్ధరంగమునకుఁ గదలిరమ్మని కబురుపంపించెనఁట. (రాయవాచకము పుట 84)

"సాళువతిమ్మరుసయ్యగారినింన్ని పట్ణమంద్దు వుంచి దండ్డుయాత్రను జయధ్వనిగా దిక్కులు పిక్కటిల్లేటంద్దుకు భేరితాడనము శేశి డమామి

టోకించమని ఉత్తరువు శేశి శాతులకు మావుత్తులకు అమరనాయకంవార్లను, అళ్లుండ్లు, కొమాళ్ళకు, రాజులకు, జెట్లకు, కంమ్మనాయకులకు అందరినిన్ని పయనం చెప్పిరమ్మని"

కృష్ణరాయవిజయ, రాయవాచకముల ననుసరించి, యీకమ్మదండనాయకులు రాయుల సామంతులై యుండి, యాతఁ డొనర్చినదండయాత్రలయందు గజపతులతోడను అశ్వపతులతోడను యుద్ధ మొనర్చుచుండి రని విశదము కాఁగలదు.

సౌగంధికప్రసవాపహరణమునందు కవివర్ణించిన విషయములు చరిత్రాత్మకములై యుండుటయే గాక, పదునాఱవశతాబ్దమునందు విజయనగరసామ్రాజ్య మేలిన సాళువ,తుళువ, ఆర్వీటివంశనరపాలురు కృతులందిన ఆంధ్రకావ్యములందును వర్ణితము లయ్యెను. ఈకమ్మదండనాయకులు విజయనగరసామ్రాజ్యచక్రవర్తులకు సామంతులుగ నుండి, రాజకార్యనిర్వహణపారీణులై, విక్రమధనంజయులై, వితరణరాధేయులై, పండితపోషకులై ప్రఖ్యాతిని గాంచి, కీర్తిశేషు లయిరి. సౌగంధికప్రసవాపహరణకృతికర్త యగులింగభూపాలుఁడు దళవాయి వేంకటధరణీశుచే మెచ్చు లందె ననియు, నతఁడు, ఆదవనిదుర్గవిభాళుఁ డనియు, నరపతిదత్తనానారత్నభూషకరితురంగశతాంగఘనభాగ్యుఁ డనియు, శత్రునికాయము నను గెల్చి వారిని యుద్ధభూమినుండి పలాయనులఁజేసి, పెన్గొండకు దోవలు చూపె ననియుఁ దెలియుచున్నది. ఇతనిపినతండ్రి యగుఅయ్యప్పనాయఁడు "రామరాజసత్యకిరీటరమ్యభూషణుఁడు"కావున, కృతిపతి, అళియరామరాయలకాలములో నుండె ననుట స్పష్టము. అళియరామరాయలకు "పెనుకొండ దుర్గసాధకుఁ డనియు, ఆదవేనిదుర్గాపహారణుఁ డనియు" బిరుదు లున్నట్లును నాతఁడు వానిని గెల్చినవిధమును రామరాజీయములో (ప 278-79) వర్ణింపఁబడెను.

గీ. అవని నిటువలెఁ బుత్రపౌత్త్రాభివృద్ధి
రహిని వర్ధిల్లు తిరుమలరాయవేంక

టాద్రిరాజానుజద్వయ మధికభక్తిఁ
గొలువ నళిరామభూపాలుఁ డలరు మిగుల.
గీ. సలకవిభుతిమ్మరాజుసేనలను ద్రుంచి
గుత్తిఁ బెనుకొండ మఱిగండికోటఁ గంద
నోలుపుర మాదవని నవలీల గెలిచి
తొలుదొలుత రామనృపతి దోర్బలము మెఱపె.

రామరాజభూషణుఁడు వసుచరిత్రములో రామరాయలనుగూర్చి వ్రాయుసందర్భమున (ఆ ౧. ప ౪౪) పెనుగొండ, ఆదవని (Adoni in the present Bellary District) దుర్గములను సాధించినక్రమము నీక్రిందివిధమున వర్ణించెను.

సీ. పట్టాభిషేకవిపర్యయంబునఁ బ్రోలు
వెడలి ప్రియానుజు ల్వెంటఁ గొలువఁ
జిత్రకూటాభిఖ్యఁ జెలఁగు పెన్గొండ సాం
ద్రహరిద్విపేంద్ర నాదవనిఁ జెంది
ఖలజనస్థానవాసులఁ బల్వుర వధించి
మహిమ సలకఖరస్మయ మడంచి
హరివీరభటమహోద్ధతి నబ్ధిగంపింప
దురమునఁ గదిసి తద్ద్రోహిఁ దునిమి
తే. యనఘుతరపార్థివేందిర నధిగమించి
సాధుకర్ణాటవిభవసంస్థాపనంబు
పూని శరణాగతుల నెల్లఁ బ్రోచె రాముఁ
డతఁడు నిజచరితంబు రామాయణముగ.

రామరాజరమ్యకిరీటభూషణుఁ డైన అయ్యపనాయఁడు, కృష్ణరాయలకాలములో నుండి, యతని దండనాయకుఁడుగా నున్నట్లుతోఁచెడి. రాయవాచకము (పుట 65) లో, వివరింపఁబడిన నాయకులలో నొకఁడు. లింగభూపాలునితండ్రి యైనకొండభూపాలుఁడు మానవ

పురిచెంత నేదులఖానుని జయించినట్లును, ఈకొండభూపాలునితాత యగుతిప్పన్న యాదవనికోటను సాధించినట్లును సౌగంధికప్రసవాప హరణమునందుఁగలను. ఈపౌత్రుఁడును పితామహుఁడును-అళియరామ. రాయల తండ్రియుఁ దాతలకాలములో నుండి, వా రొనర్చిన సంగరరం గములందు సాయపడుచుండిరి. అళియరామరాయలతండ్రి మైనతిమ్మ రాజు మానవపురికడ నేదులుఖానుని జయించినట్లును, ఆదవేనిదుర్గము ను సాధించినట్లును ద్విపద బాలభాగవతమునందును బద్య బాలభాగవత మునందును వర్ణింపఁబడెను.

"రాజచంద్రుఁడు రామరాజుతిమ్మయ్య ... ...
కడిమిమై మానువకడ రణక్షోణి, గడుసరి నేదులఖాను జయించె
విక్రమంబున నాదవేని దుర్గంబు, విక్రాంతులెన్న వేవేగ సాధించి.[1]
"... ... ...మానువకడ సవాబూని పోరను బరా
జయమునొందించె నేశౌర్యశాలి.[2]

తిప్పనృపతి తండ్రియగు పాపనృపతి కర్నూలుకోటను ముట్టడి వేసె నని వర్ణింపఁబడిన విధముననే, అళియరామరాయలతాత యగు (తిమ్మరాజుతండ్రి) రామరాజు కందనవోలు (కర్నూలు) ముట్టడి వేసిన విధమును, బద్య బాలభాగవత, ద్విపద బాలభాగవతములందును, రామ రాజీయవసుచరిత్రకావ్యములందును వర్ణితము.

"రామనృపాలుండు రాజేంద్రుఁ డౌదవె
నెందు నెన్నఁగఁ జాలునిద్ధశౌర్యమునఁ, గందనవోలిదుర్గంబులోనుండి
బుక్కయరామభూభుజుఁడెల్లనృపులు, నెక్కువయిదియని యెన్నంగఁజాలి
వీరులు డెబ్బదివేవు రాశ్వికులు, చేరికొల్వంగ వచ్చినసవా నెదిరి
కలనంది పంచబంగాళంబు సేసి, గెలిచెఁ దచ్చరితంబుఁ గీర్తింపఁదరమె"[3]

1 ద్విపదబాలభాగవతము ప్రథమస్కంధము. పంక్తులు 261-270 పుట 20.

2 శ్రీవేంకటరమణయ్యగారు ప్రచురించిన ద్విపదబాలభాగవతపీఠిక. భారతి. సంపుటము 6 సం 6. దానిలో వారు పద్యబాలభాగవతమునుండి వ్రాసినసీసపద్యపాదము బాలభాగవతము. ప్రథమస్కంధము పంక్తులు 191-195 పుట 15.

3. Sources of Vijayanagar History, pages 205-206.

"గబ్బుల్ డెబ్బదివేవురాశ్వికులు వేడ్కన్ గొల్వఁగాఁ గిన్క పె
న్నబ్బుల్ గప్పఁగఁ గందనోలు కొనువేడ్కన్ జుట్టుముట్టగ సవా
బిబ్బీ నుబ్బణఁగించి తోలె నరిరాడ్భీముఁడు లంకాసర
ణ్యబ్బంద్రాభుఁడు బుక్కభూవిభునిరామాధీశుఁ డాహాయనన్." [1]

సీ. మదకరి కొకటి కిర్వదిగుఱ్ఱములు గుఱ్ఱ
మునకును విలుకాండ్రు మగురు విచ్చు
కత్తులవారిఁ బెకాండ్రట్ల వరిల
నిట్టియేనుఁగులను జుట్టి మూఁడు
వేలయేనూఱు నుదగ్రవృత్తితో నడపంగఁ
గందనోల్సాధింపఁగాఁ దలంచి
మొనద్రుంచి గట్టిగా ముట్టడి దిగిన నా
బిబ్బిని మిక్కిలి యుబ్బణంచి
[ఆ.] ప్రకటసప్తాంగములఁ గొని రామవిభుఁడు
కందనోల్రాజధానియుఁగాఁగ వసుమ
తియును నేలి మహాహవదీక్షఁ బూనె
బలిమి కలిమి నాశావనీపకులఁ బెనుప. [2]

వసుచరిత్రములో (1 ఆ. ప. 29-30) రామరాజు కందనోలిపురీని
[కాం]తుఁ డని వర్ణింపఁబడెను.

[క]. ఆబుక్కనృపతి కతులభు
జాబందీకృతమదాంధశత్రురమావే
ణీబంధవిలసదసిధా
రాబంధురుఁ డైన రామరాజు జనించెన్.

... ...

1. పద్యబాలభాగవతము నుండి శ్రీ వెంకటరమణయ్యగారు వ్రాసినపద్యము.
2. రామరాజీయము. పుట38-39ప. 209.

గీ. అతఁడు మతిమంతుఁ డతిశాంతుఁ డరికృతాంతుఁ
డనుపమస్వాంతుఁ డాశ్రితవనవసంతుఁ
డనఘతరకందనోలిమహాపురీని
శాంతుఁ డగురామమేదినీకాంతుఁ డలరు.

అళియరామరాయలతాత యైనరామరాజు సాళ్వ నరసింహరాయల సామంతుఁడుగ నుండి యతనిదండనాయకుఁడై, యాతని యాజ్ఞానుసారముగ కర్నూలుకోటను ముట్టడివేసినట్లుచరిత్రవల్లఁ దెలియుచున్నది. అట్టి కమ్మకులచంద్రుఁడైన పాపనృపతియు, నొక సేనానాయకుఁడై రామరాయలకర్నూలు దండయాత్రలోఁ బాల్గొనియుండును.[1]

పాపనృపతి తండ్రి యైన తిప్పభూపాలుఁడు గజపతిదళములతోఁ బోరాడినట్లును మల్లభూరమణుఁడు కుతుబుషాహిబలమును జెండాడినట్లును గవి వర్ణించెను. సాళువ నరసింహరాయ లొకవంక గజపతుల తోడను, మఱి యొకవంక నశ్వపతులతోడను యుద్ధము లొనర్చిన సంగతి చరిత్రప్రసిద్ధము. అతనికాలములోఁ, దెలింగానా, బహమనీసుల్తాను సామంతుఁడుగ కూలీకుతుబుల్ముల్క్ అనునాతఁడు పాలించుచుండెను. ఇతఁడు క్రీ. శ. 1495 మొదలు క్రీ. శ. 1512 వఱకు సామంతుఁడుగ నుండి, తర్వాత బహమనీసుల్తానుని ద్రోసిరా జని, ఆసంవత్సరముననే కుతుబుషాహ యనునామమును దాల్చి స్వతంత్రుఁడై గోలకొండనుండి పరిపాలన మారంభించెను.[2] ఆ కాలములో బీజపూరు,

---

1. Kurnool District Manual, Page 24.

"Narasingarajah further instigated by the minister of the last Bahamani King Mahmad, who bore ill-will towards Mahmud-Yusuf Hdil Savai, the then Governor of Bijapur, despatched his general Ramarajah(grandfather of his name sake who afterwards fell at Tallikota) aganist Kurnool, then part of the Estate of Savai."

2. Brigg's-Ferishta Vol. II Page 544—549.

...ను, తెలింగానాలను బాలించెడు నవాబు లందఱును, విజయనగర ...లతోఁ దఱచుగాఁ బోరాడుచుండిరి. మల్లభూపాలుఁడు పోరాడి ..., యీఁకుతుబుల్ ముల్కుతోడ నై యుండును. కావున సౌగంధికాప ...ణకావ్యమందలి చరిత్రాంశములు సత్యవృత్తాంతములును సమకాలి ...ధ్ర కావ్యములందు సహితము వర్ణింపఁబడిన చరిత్ర విషయములును, ...ప్రసిద్ధములు నగుట మనము గ్రహింపఁగలిగితిమి. ఈద్విపదకావ్య ...లోఁ గవి యతిశయోక్తుల నేమియు వ్రాయక జరిగిన చరిత్రాంశ ...ల మనోహరముగ వర్ణించెను..

సౌగంధికప్రసవాపహరణమునందుఁ గవి వ్రాసిన రావెలవంశీయు ... దండనాయకుల యుదంతమె గాక, తద్వంశీయులైన మఱికొందఱు ...గ్రగణ్యుల చరిత్ర మనకుఁ దెలియవచ్చుచున్నది. వారిలో రావెల ...కొండ వెంకటాద్రి యొకఁడు. ఇతఁడు మట్ల అనంతభూపాలునిచే ...భూమిని సంహరింపఁబడెను.[1] తోపూరు యుద్ధములో తంజావూరి ...నాథభూపాలునిచే నోడింపఁబడిన రావెల వెంకభూపాలుఁడొకఁ... ఇతనిపేరు సంస్కృత రఘునాథాభ్యుదయములో రావిళ్ల వెంకయ ...డఁగా విజయరాఘవనాయకుని యాంధ్రరఘునాథాభ్యుదయనా ...ములో రావిళ్ల మాదన్న యని యున్నది.[3]

శాసనములందలి రావెలవారి వృత్తాంతము.

నెల్లూరిజిల్లా శాసనసంపుటములనుండి రావెలవారిచరిత్ర మనకుఁ ...యవచ్చుచున్నది. రాజరాజదేవుని పంద్రెండవపరిపాలనాసంవత్సర ...నమునం దొక రావిళ్లనాయకుని ప్రస్తావన గలదు. ఇదియె రావిళ్ల ...గూర్చి చెప్పెడి యత్యంతమైన ప్రాచీనశాసనమును, ప్రథమశాసన ... యున్నది.[4]

శాసనములలో వీరిని 'రావేల,' 'రావుల' 'రావెల' వా రని ...ఁబడినది. వీరు నెల్లూరిజిల్లాలో నుదయగిరి, పొదిలి సీమలను, ...కోటసీమను బాలించుచుండిన సామంతనాయకులు. వీరంద

1. Sources of Vijayanagar History P. 249.
2. Sources of Vijayanagar History P. 290.
3. Sources of Vijayanagar History P. 263.
4. Butterworth Venugopalachetti, Nellore Inscriptions. S. (6) (1257 A. D. ?)

ులను విజయనగరసామ్రాజ్యమును పెనుగొండనుండి పాలించిన, సదాశివరాయ, శ్రీరంగరాయ, వేంకటాద్రిరాయలకు సామంతులు. వీరిలో రావెల తిప్పానాయకుఁడు పొదిలిసీమను, రావెలకోనేటితిమ్మానాయకుఁడుదయగిరిసీమను బాలించిరి. ఔరంగజేబు పాదుసా రావిళ్ల తిమ్మానాయకుని కొచ్చెర్లకోటసీమపాలకుఁడుగ నియమించినట్లు కొచ్చెర్లకోటకైఫీయతులోఁ గలదట.* సౌగంధికప్రసవాపహరణ కావ్యమునందలి రావెలవంశీయులును శాసనములలోని రావెలవంశీయులును వెల్లుట్లగోత్రులె. వారికిని వీరికిని నెట్టిసంబంధము గలదో వంశవృక్షములననుసరించి చెప్పుటకు వీలుపడకున్నది. ఆశాసనములలోని రావెలవారి వంశవృక్షము లీక్రింద నుదాహరించుచున్నాను.

N. 124 (క్రీ. శ. 1582-83)

రావెల కంటినాయకుని
పౌత్రుఁడు
|
తిరుమలయ్య
|
చినతిమ్మానాయఁడు.
(ఉదయగిరిసీమపాలకుఁడు)

P. 19 (క్రీ. శ. 1563-64

రావెలతిప్పానాయునింగారి
పౌత్రుఁడు
|
(తి)ప్పానాయనింగారు
|
తిరుమలనాయనింగారు
(పొదిలిసీమపాలకుఁడు)

G. 112. (క్రీ. శ. 1617-18)

వెంగళప్పపౌత్రుఁడు
|
రావెల వెంకటప్ప
|
వెంగళప్ప

ఈపరస్పరసంబంధములను గూర్చి పరిశోధన సల్పుమటిరియొకవ్యాసమును వ్రాసెదను.

---

* నెల్లూరిజిల్లా శాసనసంపుటములలో నీక్రిందిశాసనములను జూడుఁడు.
D. 35; G. 52; G. 84; N. 33; N. 124; G. 112; P. 19.

'సంస్కృతవాఙ్మయచరిత్ర' సమాలోచనము.

[శ్రీయుతులు వేంకటవీరరాఘవాచార్యులుగారు యం. ఏ.]

ఆంధ్రగీర్వాణభాషోపన్యాసకులు,
పిఠాపురరాజకళాశాల, కాకినాడ.

'సంస్కృతవాఙ్మయచరిత్ర'-ద్వితీయసంపుటము: లౌకికవాఙ్మయము.
కర్త ఆంధ్రవిశ్వకలాపరిషత్కళాశాలలోఁ బ్రధానపండితులగు బ్రహ్మశ్రీయుతులు మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు.
పుటలు 2 + 2 + 8 + 7 + 3 + 3 + 417, 419-457. [సరస్వతీపవర్ప్రెస్ రాజమహేంద్రవరము.] వెల: రు. 2—4—0.
'ఆంధ్రవిశ్వకలాపరిషత్ప్రచురణములు'—13 సంఖ్య. వాల్తేరు. [1936.]

- ౧ -

ఈకృతి శాస్త్రిగారు రచించి, 1933లో నాంధ్రవిశ్వకలాపరిషత్సమాదరణమున సూర్యాలోకము నందించిన 'సంస్కృతవాఙ్మయచరిత్ర'-[ప్రథమసంపుటము: వైదికవాఙ్మయము] యొక్క రెండవసంపుటము. శ్రీశాస్త్రిగారు జగ మెఱిఁగినబ్రాహ్మణులు, కవులు, పండితులు, నాటకకర్తలు, విమర్శకులు, ఆంధ్రభాషానుశాసకులు. ఆంధ్రగీర్వాణభాషావాఙ్మయములకుఁ జిరకాలమునుండి యమూల్యసేవ యొనరించుచున్నారు. ఆంధ్రగ్రంథము లనేకములు రచియించుటయే కాక, సంస్కృతిరూపకములను, దశరూపకమును ననువదించియు సంస్కృతకవిచరితమును రచించియు గీర్వాణశారదారాధన మొనరించి, యిపుడు సంస్కృతసారస్వతేతిహాసమును సమగ్రముగ రచించి ధన్యులైరి. నాకుఁ జిరకాలముక్రిందటనే వీరిపరిచయస్నేహభాగ్యము లభించినది. వీరి వైదికవాఙ్మయచరిత్రతో నాకించుక సంబంధము గలదు. ఈలౌకికవాఙ్మయసంపుటముతోడ నా కించుక బాదరాయణసంబంధము గలదు. అందువలన దీనిని విమర్శించుట నాకు ముదావహము.

సంస్కృతసారస్వతసాగరమును గూలంకషముగ మథించి, లౌకిక సంస్కృతవాఙ్మయచరిత మను బృహద్గ్రంథరాజమును రచించి ప్రచురింప నున్న డాక్టర్-మాడభూషి కృష్ణమాచార్యచరణులు [M.A.,M.L., Ph. D., M. R.A.S.] దీని కాంగ్లమునఁ బ్రాక్కథనమును రచించిరి. రాజమహేంద్రవరమున న్యాయవాదులుగా నున్న శ్రీయుతులు వడ్డాది అప్పారావుగా రాంగ్లమున 'భూమిక'ను రచించియున్నారు. అందు [పు. vi] శార్ఙ్గధరుని 'పద్ధతి'ని బేర్కొనుచు 'శారఙ్గధరుఁడు'[Saranga-dhara] అని రెండుసారులు వ్రాసినారు. ఇది పొరపాటు. వేంకటాధ్వరికృత 'విశ్వగుణాదర్శము'ను (నీతికావ్య) సుభాషితగ్రంథములలోఁ జేర్చిరి. ఇది సరికాదు. విజయనగరమహారాజసంస్కృతకళాశాలాప్రధానాచార్యులగుశ్రీమత్పండిత పరవస్తు రామానుజస్వామిచరణులు [M. A.] దీనికాంధ్రమున నొకభూమికను రచించియున్నారు. ఇందు నాగానందాదిరూపకత్రయకర్తను 'శ్రీహర్షుఁడు' అనిపేర్కొనియున్నారు. 'శ్రీహర్షో నిపుణః కవిః'అని యాతఁడు దననాటకములఁ జెప్పుకొనినను నీతనిని హర్షవర్ధనుఁ డనియు, నైషధకారుని శ్రీహర్షుఁడనియుఁ బేర్కొనుట యుచితము.

ఈచరిత్రమును రచించుట కుపకరించిన గ్రంథనామముల పట్టిక యొసఁగఁబడెను. ఒకగ్రంథమునకే యనేకము లగుప్రతు లుండును. అందుచేఁ దా మేప్రతి నుపయోగించిరో యది యేసంవత్సరమున ముద్రితమో వీరు సూచించి యుండవలసినది. ఈలోపము పురాతత్త్వాన్వేషకులకు విశేషప్రతిబంధకముగా నుండును. ఈగ్రంథపట్టిక సమగ్రముగా నుండవలసినది. అల్పజ్ఞులుకూడఁ జేయనితప్పు లొండురెండు దొరలి నవ్వుపుట్టించుచున్నవి.

1. 'Catalogues Calalogorum' (P. xviii.) ఇది 'Catalogus Catalogorum' అని యుండవలెను.

2. విల్సన్ పండితుని 'Hindu Thoador' ఇట Hindu Theatre' అనవలెను.

3. చింతాహరణచక్రవర్తి 'భారతీయేతిహాసత్రైమాసికపత్రికలు'. ఇది డాక్టర్ నరేంద్రనాథలా' పండితుని సంపాదకత్వమున వెలువడు 'ఇండియన్ హిష్టారికల్ క్వార్టర్లీ' (Indian Historical Quarterly) యనుటకు వచ్చినతిప్పలు. ఈపత్రికను శాస్త్రిగారు చూచియైన నుండలేదని దీనివలనఁ దేలుచున్నది. ఈపత్రికలోఁ బ్రకటింపఁబడిన చింతాహరణచక్రవర్తిపండితుని 'సంస్కృతదూతకావ్యచరిత్రము'ను నే ననువదించి యాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ జరకాలముక్రిందటనే ప్రచురించి యున్నాను. మూలమును జూడక నాయనువాదమును మాత్రము వీరు సంగ్రహించి మూలముగల యాంగ్లపత్రికను చింతాహరణపండితుని కంటఁగట్టిరి. ఇది చింత్యము.

ఈపట్టికయందు వీరు చేర్పవలసిన పరశ్శతగ్రంథములమాట యటుంచి, కాళిదాసుని కృతులలో వీ రొక్కమాళవికాగ్నిమిత్రమును మాత్రము చేర్చుట యెంతయు ననుచితము. కాళిదాసుని రఘువంశాదికావ్యరత్నములను, శాకుంతల- విక్రమోర్వశీయములను జేర్చకపోవుటకు హేతు వేమో తెలియకున్నది. వీని యన్నిటికంటెను 'మాళవిక' మిన్నయని వీరి యభిప్రాయ మేమో !

'ఎపిగ్రాఫియా ఇండికా' 'Cambridge History of India' అని వ్రాసినారు. ఈరెండు నొకటి యనియేనా వీరితలంపు! ఇఁక 'అకారాదిపదపట్టిక-(200పు.) దండిభామహులపౌర్వాపర్యమును 'పేథక్' నరసింహాయ్యంగారు, కాణేపండితులు విమర్శించినట్లు వ్రాయఁబడెను. ఇది 'పాఠక్' [Dr. K. B. Pathak.] అని యుండఁదగును. ఈవిషయములు పట్టికను వ్రాసినవారి కచుంబితము లగుటచేఁ గావలయు నిందును 'పేథక్' అనియే వ్రాయఁబడెను. (ii) వాసవదత్త 246, 247 మొ. పుటలలోఁ జేర్చఁబడినట్లు 'ఇండెక్సు'నఁ గలదు. ఇది సరికాదు. 246 వ పుటలోఁ జేర్చఁబడిన వాసవదత్త 'మహాభాష్య'కారునిచే నుదాహరింపఁబడుటచే సుబంధుని 'వాసవదత్త' కంటె భిన్నము, ప్రాక్కాలికము. కావునచే నది వేఱుగా సూచింపఁబడవలసినది.

- ౨ -

ఇఁక నీసంపుటమునందలి తొమ్మిదియధ్యాయములయందలి విషయములను దిఙ్మాత్రముగా సూచించి, శ్రీశాస్త్రులవారిచే నెడనెడ విడువఁబడిన కొన్ని ముఖ్యవిషయముల ననుబంధించి, నా కందందు కలిగిన సందేహములను నభిప్రాయభేదములను బేర్కొనెదను.

I. ఈయధ్యాయమున- ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, శిల్పవేదము- అను నుపవేదములు వివరింపఁబడినవి. ఉపవేదములను గూర్చి కొన్ని సంవత్సరములక్రిందట నాంధ్రపత్త్రికాసంవత్సరాదిసంచికలో శ్రీయుతులు మానవల్లి రామకృష్ణకవి [యం. ఏ.,]గారొకచక్కనివ్యాసమును బ్రచురించియున్నారు.

II. రామాయణమహాభారతములు. 'బెరిడేల్ కీత్' మొదలగు పాశ్చాత్యసంస్కృతపండితులు రామాయణమహాభారతములను బురాణోపపురాణములను వైదికవాఙ్మయమునకుఁ జెందినవిగా నెంచి, తమ లౌకికసంస్కృతవాఙ్మయచరిత్రలలో వీనిని గూర్చి చర్చింపలేదు.

III. పురాణోపపురాణములు, తాంత్రికవిద్యలు. పురాణములం గూర్చి 'పార్జిటర్' [Pargiter] అను పాశ్చాత్యసంస్కృతపండితుఁడును, విశాఖపట్టణవాస్తవ్యులును, స్వర్గత మహామహోపాధ్యాయులు-శ్రీమత్పరవస్తు వేంకటరంగాచార్యార్యవరగురుపౌత్త్రులు నగు శ్రీపరవస్తు లక్ష్మీనరసింహస్వామిపాదులును గభీరవ్యవసాయ మొనరించి,చక్కనివిమర్శల వెలయించిరి.

IV. వివిధదర్శనములు. షడ్దర్శనములంగూర్చిన 'మ్యాక్స్ మూలర్' [Max Muller] అను జర్మనీదేశసంస్కృతపండితుఁడు రచించిన బృహద్గ్రంథరాజము లోకవిదితమే. వివిధదర్శనములం గూర్చి ప్రత్యేకముగా 'కీత్' మొదలగు పండితులు కొన్నిగ్రంథముల రచించిరి. కీ. శే. కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు, [యం. ఏ.,] శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యపాదులు మొదలగువారు తెలుఁగున న్యాయవైశేషికదర్శనములం గూర్చి విమర్శగ్రంథములఁ బ్రకటించిరి. విశిష్టాద్వైతాచార్యులుఁ బరశ్శతగ్రంథకర్తలునగు శ్రీమద్వేదాంతదేశికచరణులు నిర్మించిన

'పరమతభంగము' నిట స్మరింపఁదగును. 24 అధికారములలో వివిధ మతదర్శనములను పీసుఖండించి విశిష్టాద్వైతవేదాంతమును సయుక్తిక ముగ సిద్ధాంతీకరించియున్నారు. "మణిప్రవాళ" మను సంస్కృతద్రావిడ సమ్మిళితభాషలో రచింపఁబడిన యీకృతి సంస్కృతాంధ్రములలోని కను పదింపఁబడుట యత్యవసరము. శాస్త్రులవారిం దక్కడక్కడ స్వనిర్మితముల గు నాంధ్రపద్యముల నుదాహరించి యుండిరి. ఇవి యస్థానపతితములు గాఁ గానవచ్చును. ఇది సంస్కృతవాఙ్మయచరిత్ర కదా ?

V. శాస్త్రములు: వ్యాకరణము, జ్యోతిశ్శాస్త్రము, సాముద్రి కము, అర్థశాస్త్రము, రాజనీతి, కామశాస్త్రము. వ్యాకరణశాస్త్రచరి త్రను 'బెల్వల్కర్' [Dr. S. K. Belvalkar, M. A., Ph. D.,] అను మహారాష్ట్రదేశీయసంస్కృతపండితుఁడు 'Systems of Sanskrit Grammar' అను గ్రంథమునఁ జక్కగ వ్రాసియున్నాఁడు. 'వాక్యార్థచంద్రిక' దండిభట్ట విశ్వనాథశాస్త్రి కృతమని, 'చిత్రప్రభ' భాగవతుల హరిశాస్త్రి కృతమనియు మల్లాదివారు. ఇదితప్పు; రెండును హరిశాస్త్రికృతములే! వ్యాకరణశాస్త్రమున నుద్గ్రంథములను రచించిన యీయాంధ్రదేశసంస్కృతపండితులను [146-7 పు.] శాస్త్రిగారు పేర్కొ నియున్నారు. కాని 'గురుప్రసాదమ' ను వ్యాకరణగ్రంథరాజమును రచి యించిన మహామహోపాధ్యాయులు తాతా సుబ్బారాయశాస్త్రిచర ణులను బేర్కొనరైరి.

VI. అలఙ్కారశాస్త్రము: ఈశాస్త్రమును గొన్నికొన్ని లక్షణ ములనుబట్టి వివిధయుగములుగా విభజించియుండినచోఁ జరిత్రరచనకు విశేషముగా ననుకూలించి రసరీత్యలంకారధ్వన్యాది వివిధసిద్ధాంతముల తత్త్వము సుగ్రాహ్యముగా నుండెడిది. జర్మనీదేశసంస్కృతవిద్వాంసుఁ డగు 'జాకోబీ' [Dr. Jacobi] యీశాఖలోఁ బ్రత్యేకకృషి సల్పి యున్నాఁడు. పాశ్చాత్యదేశీయులలో 'నోబెల్' పండితుఁడును [Dr. J. Nobel] భారతీయపండితులలో 'పాండురంగ వామనకాణే' [యం. ఏ., యల్.యల్. యమ్.,] పండితుఁడును, ఆచార్య 'సుశీలకుమారడే'

[M. A., D. Litt.] యును, 'శంకరన్' పండితుఁడును [Dr. Sankaran, M. A., Ph. D.,] సంస్కృతసాహిత్యచరితము నాంగ్లమున రచించిరి. సాహిత్యశాస్త్రమునకుఁ గిరీటమువంటి భరతాచార్యుల నాట్యశాస్త్రమును- అభినవభారతితోఁ బరిష్కరించి ప్రచురించుచున్న శ్రీ మానవల్లి రామకృష్ణకవి, [యం. ఏ.,] గారి భగీరథప్రయత్నము నిట స్మరింపఁదగదా ?

(1) పుట 229:-భోజుని 'శృంగారప్రకాశము' లోనివిగా రెండు శ్లోకములు తెలియవచ్చిన వనియు నీగ్రంథము ముద్రితమైనట్లు కనఁబడదనియు వ్రాయఁబడియున్నది. ఇది సరికాదు. 36 ప్రకాశములు గల యీకృతి కొంతకాలముక్రిందట లభించినది. 26 వ ప్రకాశమును 25, 27, 29 వ ప్రకాశములలోఁ గొంతభాగము నుత్పన్నము లైనవి. దీనిం గూర్చిననాసమాలోచనమును మత్కృత 'సంస్కృతసారస్వతచింతామణి' [1 వ మరీచి] లోఁ గనఁదగును.

(2) అలంకారసర్వస్వము [పు. 233]: ఈకృతిని గుఱించియు, రుయ్యకునిగుఱించియు-మదీయ 'సంస్కృతసారస్వతచింతామణి' యందలి 3, 4 వ మరీచులం గనునది.

(3) ధర్మసూరి 'సాహిత్యరత్నాకరము'- [పు. 244] క్షయసంవత్సరాంధ్రపత్త్రిక-ఉగాదిసంచికలో శ్రీరంగము సోమేశ్వరశాస్త్రిగారి 'సాహిత్యరత్నాకరము' అనువ్యాసమును, మదీయ సం. సా. చింతామణిలో 'సాహిత్యరత్నాకరము-సౌకామందరములు' [5 వ మరీచి] అనువానిం గనఁదగును.

VII. కావ్యములు: పద్యకావ్యములు, చారిత్రకకావ్యములు, కథాకావ్యములు, పౌరాణిక కావ్యములు, సందేశకావ్యములు, కల్పితకావ్యములు, నీతికావ్యములు, దైవతకావ్యములు, గద్యకావ్యములు, చం'పు'కావ్యములు నీయధ్యాయమున వివరింపఁబడినవి. గద్యకావ్యములను, చంపూకావ్యములను బ్రత్యేకాధ్యాయములలో నింతకంటె విపులముగా వివరించిన బాగుగానుండెడిని.

(1) [పు. 246]—వల్లభదేవునికృతి 'సుభాషితావళి'గాని 'సుభాషితరత్నావళి' గాదు.

(2) ,, సదుక్తికర్ణామృతకర్త 'శ్రీధరదాసుఁడు' గాని, 'రాజశేఖరుఁడు' గాదు.

(3) [పు. 251] 'కుంతేశ్వరదౌత్యము'- కుంతలేశ్వరదౌత్య మనఁదగు. ఇది రఘువంశకారునిది గా దని శాస్త్రిగారు- ఇది సరిగాదు. దీనినిగూర్చిన నావ్యాసమును 'భారతి' (1930) లోఁ గనునది. ఋతుసంహారము గూడ నీతనిదే. [చూ. శ్రీఅరవిందఘోషుని Kalidasa's 'Seasons.']

(4) [పు. 253] 'మాఘుఁడు క్రీ. 550 ప్రాంతమువాఁడు'—ఇది సరికాదు. క్రీ. 700 ప్రాంతముల రచింపఁబడిన 'న్యాసము'ను బేర్కొనిన [II. 112] మాఘుఁడు, క్రీ. 800 ప్రాంతములకుఁ జెందినవామనునిచేఁ బేర్కొనఁబడెను. అందువలన మాఘుఁడు క్రీ. 750-800 లలో జీవించియుండె ననఁదగు.

(5) రామభద్రాంబ [పు. 262] సంస్కృతకవయిత్రులను గూర్చి యొక యధ్యాయము వ్రాయవలసినది.

వీరినిగూర్చి వెనుక నాంధ్రసాహిత్యపరిషత్సభలో నేనొక యుపన్యాస మిచ్చియున్నాఁడను. నాకు 50 మందికిఁ బైఁగాఁ గవయిత్రులు తెలియవచ్చినారు.

(6) [పు. 280] ధనంజయుని 'ద్విసంధానకావ్యము' ముద్రితముకాదఁట లభింపలేదఁట—ఇది సరిగాదు. ఇది చిరకాలము క్రిందటనే [క్రీ. 1895] వ్యాఖ్యతో నిర్ణయసాగరముద్రాలయమువారిచేఁ బ్రకటింపఁబడినది. ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక [భావ] లో నేను బ్రచురించిన 'సంస్కృతద్వ్యర్థిత్ర్యర్థికావ్యచరితము'ను జూచునది.

(7) [పు. 282] వేంకటాధ్వరి—రాఘవయాదవీయము'—యాదవరాఘవీయ మని యుండఁదగును, ఇది 30 శ్లోకముల కావ్యము, కాని

'మూఁడువందల శ్లోకములు' కలది కాదు. ఇది వ్యాఖ్యతోఁ జిరకాలము క్రిందటనే తెనుఁగులిపిలో మైసూరులోఁ బ్రకటింపఁబడినది.

(8) [పు. ౬88] బాలభారతము—'పన్నెండుసర్గలకావ్యము'- ఇందు 20 సర్గలు గలవు. దీనిని రచించిన యగస్త్యుఁడే ప్రతాపరుద్రీయ కర్త యగు విద్యానాథుఁడు. ఇతఁడు రచియించిన 'నలకీర్తికౌముది'లోని 2 సర్గలు మాత్రము కొంతకాలముక్రిందట -ఆం. సా. పరిషత్పత్త్రికలోఁ బ్రకటింపఁబడినవి. ఈకవిని గుఱించి, తత్కృతులను గాలమును గూర్చి నా'అగస్త్యుఁడు—బాలభారతము' అను లఘుగ్రంథమును జూచునది.

(9) [పు. 293-302] : సందేశకావ్యములు: ఇట శాస్త్రిగారు నావ్యాసములను సంగ్రహించి నాకు గౌరవ మొసంగినందులకు వారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

(10) [పు. 305-6]: మహిషశతకము-వాంఛేశ్వరుఁడు:—ఈకవి కుట్టికవి యనునామమునఁ బ్రసిద్ధుఁడు. ఈకృతి వ్యాఖ్యతోఁ దెనుఁగు లిపిలో క్రీ. 1875 లో ముద్రింపఁబడినది.

(11) [పు. 312]: జల్హణుని 'సూక్తిముక్తావళి' ముద్రిత మని, శాస్త్రిగారు-ఇది నేఁటివఱకు ముద్రింపఁబడలేదు. 'గైక్వార్ప్రాచ్య గ్రంథావళి' లోనిది ముద్రింపఁబడనున్నది.

(12) [పు. 315] కృష్ణకర్ణామృతము 'త్రిశతక' మనఁబడును గాని యిందు 112 శ్లోకము లున్నవి'-ఇది సరి గాదు. వావిళ్లవారి ప్రతిలోను, బొంబాయిలోఁ బ్రకటింపఁబడిన యొకానొక నాగరీపుస్తకమునను- త్రిశతకమును గలదు.

(13) [పు. 320] 'కపీనా మగళ ద్దర్పః-'ఈశ్లోకము బాణుని దగునా కాదా యనువిషయము విచారణీయము.' ఇది బాణునిదే; క్రీ. 12 వ శతాబ్దికిఁ జెందినశంకరపండితుఁడు (హర్షచరితవ్యాఖ్యాత) ఈ శ్లోకమునకు వ్యాఖ్య వ్రాసియున్నాఁడు. అందువలన వాసవదత్తాకారుఁడగు సుబంధుఁడు బాణునికంటె నవీనుఁ డనువాదము సరిగాదు. [చూ. కాణేపండితుని కాదంబరీపీఠిక-పు. xi-xiii; Indian Historical Quarterly-Vol. V. No. 4. P. 699-714.]

(14) [పు. 326] చంపూరామాయణకర్త 'ధారానగరాధీశుం డగు భోజమహారాజని చిరకాలప్రసిద్ధి?' ఇది సందేహాస్పదము. ఈభోజుఁడు మాళవదేశాధీశుఁడు; చంపూరామాయణకర్త యన్ననో విదర్భాధిపతి యని యాగ్రంథముననే కలదు.

(15) [పు. 328] భోజచంపూపూరక మగు రాజచూడామణి 'యుద్ధకాండ మముద్రితము'-ఇది కొన్నివత్సరములక్రిందట-కలకత్తాలోఁ బ్రకటింపఁబడుచున్న 'ఇండియన్ హిస్టారికల్ క్వార్టర్లీ'పత్త్రికలోఁ బ్రచురింపఁబడినది. [Indian Historical Quarterly- Dec. 1930.]

(16) [పు. 329] వేంకటాధ్వరి 'ఉత్తరచంపువు'-ఇది యముద్రితమఁట! ఇది తెనుఁగులిపిలోను, బొంబాయిలోని 'గోపాలనారాయణ కంపెనీ' వారిచే నాగరిలోను గూడ నచ్చొత్తింపఁబడినది.

VIII. రూపకములు:-

(1) రామాభ్యుదయనాటకము యశోవర్మకృతము కాదేమో యని శాస్త్రిగారిసందేహము. వీరు పరిశీలించిన 'ధ్వన్యాలోకలోచనము' లోనే [పు. 148] యభినవగుప్తుఁడు-'రామాభ్యుదయే యశోవర్మణా'—అని వ్రాసియుండుటచే నీకృతి యశోవర్మకృత మని సిద్ధాంతీకరింపఁజనును.

(2) [పు. 368] కుందమాలను '1923 లో, శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు సంపాదించిన లిఖితపుస్తకమును బట్టి శ్రీ జయచంద్రశాస్త్రిగారు లాహోరునగరమున ముద్రించిరి.' ఇదితప్పు. దీనిని మొట్టమొదట రామకృష్ణకవిగారే 'దక్షిణభారతీ గ్రంథమాల'లోఁ బ్రచురించిరి. దానిని బట్టియే తాము మరల ముద్రించుచున్నట్లు జయచంద్రశాస్త్రిగారు వ్రాసికొనియున్నారు. ఆంధ్రులకు రావలసినకీర్తి నాంధ్రేతరుల కంటఁగట్టుట శోచనీయము.

(3) [పు. 375] అనర్ఘరాఘవము-మురారి: రత్నాకరుని 'హరవిజయము' నందలి 'అఙ్కే౽థనాటక' అను శ్లోకములోని- అంక, నాటక, కవి మురారి- పదములప్రకృతముగా మురారిని దెల్పుచుండుటచే, రత్నాకరునికంటెఁ బూర్వుఁడైన మురారి క్రీ. 790-840 నడుమ

నున్నవాఁడను ప్రాచీనవాదమునే శాస్త్రిగారు పేర్కొనియున్నారు. ఉత్తమనాయకుఁ డగురామునివధ'అనర్ఘ రాఘవము'నలేదు. కావునఁ బైశ్లోకమీనాటకమును నప్రకృతార్థముగా మురారిని సూచించుటలేదు. "కవిః కునాటకే అస్మిన్ ఉత్తమనాయకస్య నాశ మివ మురారి రిత్థం యస్య నాశం వ్యధిత సః ఆక్రాన్తకృత్స్నభువనః దైత్యనాథః హిరణ్యకశిపుః సహబన్ధువర్గైః క్వగతః"—అని పైశ్లోకము నొకానొక ప్రాచ్యవిద్యావిచక్షణు లన్వయించిరి. మురారికాలనిర్ణయమునకుఁ బ్రమాణాంతరము గలదు:-'అనర్ఘ రాఘవము' లోని [I. 58]. 'యదిన్దో రన్వేతి'- అను శ్లోకము క్రీ. 900 ప్రాంతమువాఁడగు రాజశేఖరుని 'కావ్యమీమాంస' లోఁ [xvi అధ్యా.] గానవచ్చుచున్నది. కావున నీతనికంటె మురారి ప్రాచీనుఁ డని చెప్పఁదగును.['మురారిమహాకవి'-(1936)-అనునాగ్రంథమును జూచునది.]

(4) [పు. 380]'భీమటకవి యైదునాటకములు నిర్మించెను.' ఈకవి 'ప్రతిభాచాణక్యము'ను గూర్చి సమదర్శిని యుగాదిసంచికలో నే నొకవ్యాసమును బ్రచురించియున్నాను. [1931-32 సం. ప్రజోత్పత్తిసంచిక, 98-99 పు.]

(5) [పు. 383] ప్రసన్నరాఘవము: జయదేవుఁడు-'12 వ శతాబ్దిలోని వాఁడని కొందఱందురు. ఈయుత్తమనాటకములోని శ్లోక మొకటియు విశ్వనాథకవిరాజు సాహిత్యదర్పణమున లేకపోవుటచే నతనికితఁడు పరుఁ డని కొంద ఱందురు' ఇది సరి కాదు. 'కదలీ కదలీ కరభః' అను ప్రసన్నరాఘవమునందలి శ్లోకము సాహిత్యదర్పణమున [IV పరి.] నుదాహరింపఁబడి యున్నది. అందువలన క్రీ. 1300-1350 నడుమనున్న విశ్వనాథకవిరాజుకంటె జయదేవుఁడు ప్రాచీనుఁడు. మఱియు—రసార్ణవసుధాకరమున సింగభూపాలుఁడు (క్రీ. 1330) ప్రసన్నరాఘవమును రెండుసారు లుదాహరించుకొనియెను. అందువలన జయదేవుఁడు క్రీ. 1300 కంటెఁ బ్రాక్తనుఁ డనఁదగును.

(6) [పు. 389] విశ్వనాథుని 'సౌగంధికాపహరణ' మముద్రిత ...ట! ఇది నిర్ణయసాగరముద్రాలయమున నేఁటికి 35 సంవత్సరముల ...దటనే [1902 లో] ముద్రింపఁబడెను.

(7) [పు. 390] కుమారదాసుని 'జానకీహరణము' కావ్యము ...వున, నాటకప్రకరణమున దీనిప్రసక్తి యప్రస్తుతప్రశంస.

(8) [పు. 391] 'ప్రవరకవి కాదంబరీరామ మనునాటకమును ...చెను.'-ఇది సరికాదు. 'అకాలజలద' ఇత్యాదిశ్లోకమునకు-* అకాల ...దుని శ్లోకములను దనవిగాఁ జూపి, కాదంబరీరాముఁడు నాటకరచన ...నఁ గవిప్రవరుఁ డని పేరొందెననికదా తాత్పరము. దీనికి శాస్త్రిగా ...ర్థము చేసిరి.

IX. నిఘంటువులు-ఛందశ్శాస్త్రము.

నిఘంటుచరితమును జర్మన్ భాషలో 'జకారియా' యను పాశ్చా ...పండితుఁడు రచించెను. పిమ్మట కీ. శే. మ. మ. రామావతారశర్మ ...ను కల్పద్రుకోశమునకుఁ బీఠికారూపమున నిఘంటుచరితము నాంగ్ల ...న రచియించిరి. దీని ననుసరించి శ్రీమేడేపల్లి వేంకటరమణాచార్యుల ...ను తెలుఁగునఁ దచ్చరితమును రచించి, 3 వత్సరములక్రిందట- ఆంధ్ర ...హిత్యపరిషత్ పత్రికలోఁ బ్రచురించిరి.

(1) [పు. 413] 'మ. మ. రంగాచార్యులవా రొకగొప్పనిఘం ...వును నిర్మింప నారంభించిరి గాని, యది నెఱవేఱినది కాదు.' ఈనిఘం ...రచనము పూర్తియైన దనవచ్చును. కాని, 'అ, ఆ' లతోఁ బ్రారంభిం ...పదములకు రెండుసంపుటములు తెనుఁగులిపిలోఁ జిరకాలముక్రింద ...నే ప్రకటింపఁబడినవి. ఇది వాచస్పత్యమువలెనే విజ్ఞానసర్వస్వము. [Encyclopaedia.]

(2) [పు. 415] వృత్తరత్నాకరకర్త యగుకేదారభట్టు 'దేశకా ...ములు దెలియకున్నవి'- చండూపండితుఁడు (క్రీ. 1297) నైషధవ్యా

*శ్లో. 'అకాలజలదశ్లోకైః శ్చిత్రమాత్మకృతైరివ
జాతః కాదమ్బరీరామో నాటకే ప్రవరః కవిః.'

ఖ్యానమున- వృత్తరత్నాకరము నుదాహరించుకొనుటచే నీతనికంటెఁ గేదారభట్టు ప్రాచీనుఁ డనఁదగును.

- 3 -

సంస్కృతవాణి యుత్కృష్టపాశ్చాత్యభాషలకంటె మిన్నయని పాశ్చాత్యసంస్కృతపండితులు ముక్తకంఠమునఁ బ్రశంసించియున్నారు. 'సర్ విలియమ్ జోన్సు' [Sir William Jones] వాక్యమును జూడఁదగు: 'The Sanskrit language, whatever be its antiquity, is of a wonderful structure, more perfect than Greek, more copious than Latin, and more exquisitely refined than either.' సామాన్యముగా నిందే శాఖను జూచినను నసారత్వము, నగాధత్వమును బొడకట్టుచుండును. అట్టివాఙ్మయచరిత్రను వ్రాయఁబూనుట సముద్రమున కేతా మెత్తుట వంటిదే. సంస్కృతవాఙ్మయవిచారకములగు గ్రంథములు 'జర్మన్, ఆంగ్లము, ఫ్రెంచ్' మొదలగుపాశ్చాత్యభాషలలోను, హిందీ మొదలగు భారతీయభాషలలోను బగళ్శతములుగా రచింపఁబడినవి. అందువలన నానాశాఖలలోఁ బ్రత్యేకముగాఁ గఠోరవ్యవసాయ మొనరించి, యాధునికగవేషణావిధానమున నారితేఱినపండితులచే సాహిత్యపరిషత్తులు గాని, విశ్వకళాపరిషత్తులు గాని రచియింపింపఁదగును. 'కేంబ్రిడ్జి' విశ్వవిద్యాలయమువా రాయాభాగములఁ బ్రత్యేకకృషి సల్పినవారిచే నాంగ్లవాఙ్మయచరిత్రమునం దాయాభాగముల రచియింపఁజేసిరి. ఈపద్ధతిని రచియింపఁబడిన కృతియందు రచనాశయ్యాభులం దేకత్వము లేకపోవుట, పూర్వాపరవైషమ్యము, పునరుక్తి మొదలగులోపము లుండవచ్చును. కాని ప్రధానసంపాదకుఁ డట్టిలోపముల సాధ్యమైనంతవఱకుఁ దొలఁగించును. ఏభాగమును జూచినను సమగ్రత, ప్రామాణ్యము నుండును.

పాశ్చాత్యపండితుల సంస్కృతవాఙ్మయసేవ, మహమ్మదీయ సంస్కృతపండితులసేవయు వివరింపఁదగును. ఆంధ్రవిశ్వకలాపరిషత్తువారి

ప్రచురణ మగుటచే నాంధ్రులు గీర్వాణవాణికిఁ జేసినపరిచర్యను విపులముగ నొకప్రకరణమున వివరింపవలసినది. ఆంధ్రుల సంస్కృతసేవ యేమండలమువారిసేవకును వెనుకఁ బడదు. ఏశాఖయందుఁ జూచినను నీ రఖండసేవ యొనరించియున్నారు. వీరినిగుఱించి ప్రత్యేకముగా వ్రాయుచో నీసంపుటమంతగ్రంథ మగును.

భారతవర్షమున సంస్కృతపత్త్రికారాజము లనేకములు విలసిల్లి సురభారతీప్రచారమునకు విశేషముగాఁ దోడ్పడినవి. 'భిన్నరుచేర్జనస్య బహుధా ప్యేకం సమారాధన' మ్మను న్యాయమున నీపత్త్రికలు విచిత్రరుచులుగల సంస్కృతసారస్వతరసికుల సాహిత్యపిపాసను రగులుకొల్పి సంస్కృతవాఙ్మయాభ్యుదయమున కెంతయు నుపకరించినవి. అందుచే 'సంస్కృతపత్త్రికావాఙ్మయచరిత్ర'ను శాస్త్రీగా రొక ప్రకరణమునఁ బ్రత్యేకముగా వివరింపవలసినది. నేఁటివఱకుఁ దెలియవచ్చిన సంస్కృతపత్త్రికల నామముల నిట నొసఁగెదను-

1. అమృతభారతి [కొచ్చిన్]. 2. ఆర్యప్రభ [Vedavel Tora, Manbhum Dt.] 3. ఉద్యానపత్త్రిక [తిరువాడి]. 4. ఉద్యోతము [సం. సా. పరిషత్తు-పంజాబు].5. కావ్యమాల [బొంబాయి]. 6. గ్రంథరత్నమాల [బొంబాయి.]. 7. పండితపత్రిక ['The Pandit'-Benares]. 8. బ్రాహ్మణమహాసమ్మేళనపత్రిక [కాశీ]. 9. మంజుభాషిణి [కాంచీపురము]. 10. మంజూష [కలకత్తా]. 11. మధురవాణి [బెల్గామ్]. 12. మిత్రగోష్ఠి [కలకత్తా]. 13. మీమాంసాప్రకాశము. [పూనా]. 14. మైసూరుమహారాజసంస్కృతకళాశాలాపత్రిక. 15. విజ్ఞానచింతామణి. [పట్టాంబి]. 16. విద్యావైజయంతి [కాశీ]. 17. విద్యోదయము. 18. శారద [ప్రయాగ]. 19. శ్రీశారద [మైసూరు]. 20. 'శ్రీ'పత్రిక [కాశ్మీరము]. 21. సంస్కృతకళాశాలాపత్రిక [కలకత్తా]. 22. సంస్కృతచంద్రిక [కొల్హాపురము]. 23. సంస్కృతపద్యవాణి [కలకత్తా]. 24. సంస్కృతభారతి [బర్ద్వాన్]

25. సంస్కృతమహామండలపత్త్రిక [కలకత్తా]. 26. సంస్కృతరత్నాకరము [జయపురము]. 27. సంస్కృతవాదిని. 28. సంస్కృతసాహిత్యపరిషత్తు [కలకత్తా]. 29. సం. సా. పరిషత్పత్త్రిక [శ్రీనగరము]. 30. సహృదయ [శ్రీరంగము]. 31. సుప్రభాతము [కాశి]. 32. సురభారతి [కాశి]. 33. సూర్యోదయము [కాశి].

భారతవర్షమునందలి ప్రభువు లనేకులు సంస్కృతపండితులను, గవులను బోషించుటయేకాక తాము విద్వాంసులును గవులునయి యనేకగ్రంథరాజముల రచించియున్నారు. భోజుఁడు, అవంతివర్మ, యశోవర్మ, అర్జునవర్మ, లక్ష్మణసేనుఁడు, కృష్ణదేవరాయలు మొదలగురాజకవులనుగూర్చి ప్రత్యేకముగా వ్రాయఁదగును. కాశీ, కలకత్తా, లాహోరు, బరోడా, పూనా, మైసూరు, మద్రాసు, తిరువాన్కూరు మొదలగుస్థలముల ననేకగ్రంథమాలలు బయలువెడలి యపూర్వసంస్కృతగ్రంథరత్నములఁ బ్రకాశింపఁజేసినవి. వీనిచరిత్ర, యించుక వ్రాయుట వాంఛనీయము. 'ఓరియంటల్ బుక్ ఏజన్సీ' (పూనా) నిర్ణయసాగరసంఘము (బొంబాయి) మోతీలాల్ బనార్సీదాస్ (లాహోరు), మెహర్ చంద్ లక్ష్మణదాస్(లాహోరు) మొదలగుప్రాచ్యగ్రంథవిక్రేతలు, ప్రకాశకులు సురభారతి కఖండసేవ యొనరించిరి. కావున వీరిని మఱువఁజనదు. శాస్త్రివర్యు లచిరకాలమున- ద్వితీయసంస్కరణమున- నీలోపములఁ దొలఁగింతురుగాక !

జవ్వనము-యవ్వనము.

కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్., కాకినాడ.

బాలకవిశరణ్యమున (పుట 32) జవ్వనమునకు యవ్వనము రూపాంతర మనియు నందులకు మహాకవిప్రయోగములు గల వనియుఁ, బరిష్కరణంబుల నవి మార్పఁబడిన వనియు శ్రీ గిడుగు రామమూర్తి పంతులవారు వ్రాసియున్నారు. శ్రీనాథుఁడు శివరాత్రిమాహాత్మ్యమున యవ్వనపదమునే వాడియుండఁ బరిష్కర్తలు దాని యౌవన మని మార్చి రని వీరి వాదము. శివరాత్రిమాహాత్మ్యమున కొకటియే ప్రతి గలదు. (పరిషద్భాండాగార సంఖ్య 3105) ఈగ్రంథమున శ్రీనాథుఁడు యౌవనజవ్వనపదముల వాడిన స్థలములను యథామాతృకముగా నిందుఁ జూపితిని.

	ముద్రితప్రతి.	తాళపత్రప్రతి.
(1) 2.17	శరలతా కాననమువోలె జవ్వనంబు—	జవ్వనంబ్బు
(2) 2-83	జవ్వనం బావిర్భవించిన—	జవ్వనం బావిర్భవించిన
(3) 2.86	ఆదిగర్భేశ్వరత్వంబు యౌవనంబు—	యవ్వనంబ్బు
(4) 2.88	యౌవనారంభంబున—	యవ్వనారంభంబ్బునా
(5) 2-93	యౌవనము దోషములకెల్ల నాస్పదంబు—	యౌవ్వనము దోషముల...
(6) 2-95	నాదిగర్భేశ్వరత్వంబు యౌవనంబు—	యౌవ్వనంబ్బు
(7) 2-105	జవ్వనమునను—	జవ్వనములు
(8) 2-109	నవయౌవనాంకుశోన్నత—	నవయవ్వనాంకుశా...
(9) 3.17	యౌవనసంప్రాప్తి—	యవ్వనసంప్రాప్తి
(10) 3-34	చారుయౌవన—	చాహుయొవ్వన

ఇందు 1,2,7 స్థలముల జవ్వన మనియే గలదు. 3,6 స్థలముల 'ఆదిగర్భేశ్వరత్వంబు యౌవనంబు' అను దానికే యొకచో యవ్వనంబ్బ అనియు, మఱొకచో యౌవ్వనంబ్బు అనియుఁ గలదు గదా. ఇందు

మూల మేమై యుండును. 2-93 వ పద్యమున 'యౌవ్వనము' అనిర్రా సిన వ్రాయసకానివ్రాతల ప్రామాణ్య మే మనవచ్చును.

ఆ. 3-17 పద్యమును జూడుడు.

క. దేవరప్రతినిధిఁగా సం
సేవింతుము యజ్ఞదత్తు సిద్ధమ యతనిన్
భావింతుము దత్తనయుని
యౌవనసంప్రాప్తి లేనియటము న్నెల్లన్.

ఇందు ప్రాసస్థానమున యౌవనశబ్దము గలదు. తాటియాకు ప్రతియందు 'యవ్వనసంప్రాప్తి' యని కలదు. శ్రీనాథుఁడు దేవర, సేవింతుము, భావింతుము అనువానితో యవ్వన మని ప్రాసస్థానమున వ్రాసి యుండునా ? అట్టిప్రాసము కవిసమ్మతమా ? లాక్షణికమా ? పద్మపురాణమున, ప్రాసస్థానమున యవ్వన ముండుటచే 'యవ్వనము' కవిప్రయుక్త మని వాదించు శ్రీపంతులవారు ప్రాసస్థానమునఁ గల పదము యౌవనమై యుండును గాని యవ్వనమై యుండ దని యంగీకరింపక తప్పదు. ఆ 2-109 నవయౌవనాంకురోన్నతపద మైన యనుచో సంస్కృతసమాసమున యవ్వనశబ్దమును శ్రీనాథుఁ డుపయోగించె నన వచ్చునా ? వ్రాఁతలో యౌవన మని వ్రాయుటకు మాఱుగ యవ్వన మని వ్రాసియుండుట స్పష్టముగదా ? ఆ 3-34 చారుయౌవనరూప సంపన్నమై యనుచో యొవ్వన మనియే మూలమునఁ గలదు. దీని వలనఁ గూడ శ్రీనాథునిప్రయోగ మేమై యుండునో యూహింపఁ దగును. ఒకపదమునకే యిన్నివిధముల వ్రాఁతలఁ గల్పించినవ్రాయస కాని వ్రాఁతల కేమనవచ్చును ? వానిప్రామాణ్యమును గ్రహింపఁదలఁచినచో శబ్దస్వరూప మే మగును ? యౌవనశబ్దము ప్రాకృతమున జొవ్వణ మగు నని మన మంగీకరించి జవ్వన మనుదానికియవ్వనము రూపాంతర మని యనుకొన్నను శ్రీనాథునిప్రయోగమువిషయమై సందేహ ముండుటకు వీలులే దని గ్రహింపనగును. మఱియొకయూహ- యౌవనము పలుకుబడిలో 'యవ్వన'మగు నని సుస్పష్టము. అందువలన నిట్టి

ప్రమాదము వ్రాఁతలో సహజము. ఈసందర్భముల విజ్ఞు లూహింతు రుగాక.

సింగన పద్మపురాణమునఁ బ్రాసస్థానమున యవ్వన మని ప్రయోగించె నని వీరు వ్రాసియున్నారు. పరిషద్భాండాగారమునఁ బద్మపురాణమునకు మూఁడుప్రతులు గలవు. (గ్రంథసంఖ్య 115, 1106, 2057). బాలకవిశరణ్యమున (పుట 322) నీయఁబడినపాఠ మిది.

క. అవ్వనములు దమమయమై, యవ్వనమున......క్రొవ్వి......

దీనికి 1106 సంఖ్యగల ప్రతియందు

క. యవ్వనముల దమమయమై

అవ్వనముల నొకటి యొకటి నరుము చు మిగులన్.

అనియు, 115, 2057 సంఖ్యగల ప్రతులయందు

క. యవ్వనములు మృగమయమై

నవ్వనమున నొకటికొకటి నరుముచు మిగులన్

క్రొవ్వి కడు మసరుకవిసిన

నవ్విపినంబుల మృగంబు లవనీనాథా!

ఈపాఠములు సరియగు నర్థము నొసఁగుటలేదు. సింగన ప్రాసస్థానమునఁ 'యవ్వన' మని జవ్వనశబ్దమునకు రూపాంతరముగ వాడినను, శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యమునఁ గలపాఠములను బట్టి, యవ్వన మని శ్రీనాథుఁడు వాడియుండె ననుట పొసఁగదు.

రెండు శృంగారనైషధ ప్రయోగములు.

క్రిందటి సంచికలో శృంగారనైషధపు వ్రాతప్రతులయందు 'జేతు రనిన, (౨ 88) 'విసివిసనిబంగి' (6-33) యను పాఠములు గానవచ్చుట లేదని తెలియఁ బఱచితిమి. పరిషద్భాండాగారమునఁ గల యితరతాళ పత్ర ప్రతులయందుఁ గూడ నట్టిపాఠములు గననగుటలేదు. (గ్రంథసంఖ్య 1230, 2018, 2508, 2869). మోహింపజేయునతని, వినిర్విసని భంగిన యని యన్నిటియందును గలదు. ఇన్నిప్రతులందు సమానముగ నేమార్పును లేక కన్పడుచుండుటచే నవియే సరియగుపాఠములని మన ము నిర్ధారణ మొనర్పవలసియున్నది. అర్థముకూడ సుస్పష్టము. హంస తూలికాతల్పంబునందు మేనుసేర్చినప్పుడు నేత్రరాజీవయుగము జేరి చుంబించి యతని మోహింపఁజేయు, నిద్రయు నీవు నేమాదురొక్కొ. కొన్ని వ్రాతప్రతుల 'చుంబించు' అనికలదు. దానికన్న 'చుంబించి' యను నదియే సరియగుపాఠ మనుకొందును. 'మోహింపఁజేయుదు రన' యను నదట్టియర్థమునే యిచ్చినను, తాళపత్రప్రతులఁ గన్పడదు. వినిర్విస నిభంగి యని శ్రీనాథుఁడు ప్రయోగించె నని మనకు వివిధప్రతులవలన స్పష్టము. కాని వినిర్విస యనుచో యకారలోపము లాక్షణికసమ్మతము కాదు. బచ్చుకు ఇత్యాదులవలెఁ గవిసమ్మత మనవలెను. వినియర్విస అని వ్రాయుటకు మాఱు వినిర్విస అనియే ప్రయోగించె ననవలసియున్నది.

శైలి విలాసిని.

— కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు, కాకినాడ. —

ఇటీవలి కలికాలకవితారంగస్థలిని, నవీనశైలీనీలాలక యొకర్తుక తనవర్తనవిలాసములచే, లోకమును మోసగింప మొదలిడినది. ఈకుటిల కుంతలావిలాసలీలాతళుకుబెళుకుభంగములు, సాగరతరంగమాలికాడోలి కలవలె నిలుకడలేక పలుతెఱంగులఁ బరుగిడుచున్నవి.

గ్రాంథికారణ్యప్రాతోటజనివాసనూరులును, క్రొందెలుంగుగూ డెంపుగుడిసెల విహరించు సంస్కారధూర్వహులును గూడ, నీశైలీచేడీ విలోలలీలలఁ బ్రకటింపఁ బాటుపడుచున్నారు, కాని, యీచంచలవంచకు రాలు స్వీయశైలీలీలల వెలుపలి పదవిన్యాసములందే కాక, వుత్తేజకము లగునాంతరంగికభావతరంగవీచికావాతూలపరంపరలయందు కూడఁ బ్ర దర్శించుచుండుటచే భాషాద్వయసామ్రాట్టులకు సహితము పట్టువడక, టక్కరితనముచే వారల కులుకెత్తింపఁజూచుచున్నది.

ఓ! కళాసామ్రాజ్యజేఁడులారా! కంటిరా! ఈకలువకంటి కొం టెసంపుచేఁతల! అబలయగు శైలీనర్తకి కళాప్రౌఢ లగుమన్మథపీఠల్లజుల స్త్రీ కాంత మేలు సింహము లన్నట్లు, ట్రబుల్సు (troubles) పాల్సే యుచున్నదియో! అబ్బా! ఏమి! ఈవండర్ (wonder) ఇది సాదా నీకామినీనీరజాక్షికిఁగూడఁ బట్టువడ సాధ్యముకాని ట్రిక్కు (tricks) చూపుచున్నది. విద్యున్నటిని లాంగెస్టు (longest) యినుపపోష్టు యగ్రంపైకి దింపనచ్చును, కాని, యీశైలీశైవలినీనీలవేణినిలుపఁబెట్టు టకు మాత్రము పాత్తు (path) చూపట్టకున్నది. నేనీమధ్య యీన్యూ (new) శైలీసారంగిణీసంగతుల వాచి (watch) చేయఁ దలంచి, సాహిత్యారణ్యపాలిమేరలోని కేఁగి, వనమంతయు గాలించితిని గాని,

ఈనడుమఁ గ్రొత్తగాఁ బ్రకటితము లగుచున్న సాహిత్యసారస్వత శైలీసంపదలఁ జూచినచో నాసహజేకూ సవిజ్ఞానానందము వెల్లడించుట కీవ్యాసము వ్రాయఁబడినది.

డకైలీ నేడి శఖు శై ః మో పొడకట్టదాయె. అంతట నేనలసటచే డస్సి బె దవ వసుశ్యశజో ంశములతో నలరారు సురపొన్నట్రీ (tree) నీడ ను బస్టో ు (stone) పై గూర్చుండి యిట్లు తింకింప (think) ప్రారంభించితిని. "శైలియన పదవిన్యాసమా? లేక, యర్థంపుముద్దయా? అదికాక, భావసౌభాగ్యగరిమయా? ఆర్, (or) ధ్వనిసంపదయా? ఇ వెవ్వియూ గాక స్టయిలు (style) రీతియా? లేక మాటల బ్యూటి ఫుల్ నెస్సా? (beautifulness) అని వి స్లొంత కొట్టుకొన్ననూ, దీని తస్సాదీయ అసలుసత్తా మాత్రముదొరికినదికాదు. ఇటులుండ, కొంతవడి కావనీస్టోనుగుట్టలలోనుండి తమాషాతాషా గభీరధ్వానమువలె రోదో కుహరకూపగర్భగోళములఁ బూరించుచు నొక మెం డగు సౌండు (sound) కర్ణరంధ్రములలోఁ జొరఁబడినది. తిరిగి యానాదకళ నుపా సింపఁజూతునుగదా! ఆజంఝూధ్వాన మంతర్ధాన మాయెను.

నిజమే! శైలిబ్యూటీ యిట్లుండవలె నని నిర్ణయించుట గొప్ప డిఫెక్టు (defect) వై యుండురా? దానిసౌందర్యము యొక్క పసం దును నిరూపించు రోడ్డు లేనే లేదు. అందుమూలముచే నాచార్యబిను దాంకితులకుఁ గూడ, దీనినిజరూపము నుపాసించు వే (way) దొరక కున్నది. ఈక్రిందివానియందు శైలీకళావిలాసముల నాదోపాసకనరసిం హుల నిరూపింప నాహ్వానించుచున్నాను. కోపింపక, కామ్గా (calm) సంజాయిషీ నీయవలయు.

హంసతూలికల కోమలమార్దవమునకును, మదకుంభికుంభవిరా జమాన కేశజాలము మెత్తందనమునకును, శైలి యొక్క రీతి నుంట సాధ్య మా? కళాసౌందర్యమాధుర్యభాగ్యసారము నాస్వాదించు నాంగ్లాంధ్ర కోవిదులకే యీవిభాగమున భ్రమపరంపరామేఘము లడ్డుతగులుచుం డునే! యిక తక్కుంగల యార్డినరీ (ordinary) పండితులమాట చెప్పనేల.

ఐసుపీసుముక్క (ice piece) యొక్క చల్లఁదనమునకును మ లయమందమారుతానిలశైత్యమునకును, నొకచక్కి శైలీవిభ్రమ ముందు

నా? చింకిచేటనాద మాధుర్యము ను మానసము చిగు రొత్తునట్లు వర్ణిం చ నేర్పుగల కలము క్రొంక్రొంపెట్టునినదము నెట్లు ప్రస్తుతింపఁజాలును? ఇది యింపాసబుల్ (impossible) కదూ! పాట్టులోఁ దమన మెదుగు లీతికిని, నదీవెల్లువదరిని రెల్లుపెరుఁగుదాటికిని కంబైండుశైలిచొప్పదునా?

మంజులతర కాకలీకంఠరవకలిత మగుకోకిలకూఁతలఁ జిత్రించు కుంచీసంచారములఁ బ్రదర్శించు చిత్రకారుని మేధాశక్తిని జూపట్టుశైలికిని, కాకోదరభీకర మగుకేకినీవాణీవిలాసమును లిఖించు కవివ్యాఘ్రుని లేఖినీలీలనకును, సామానాధికరణ్య మెట్లొడఁగూడును? ఈరెంటను వ్యత్యాస ముండుట న్యాయమేకాని అన్నాచురల్ (unnatural) కాదు. దీనిం గాదను సారస్వతకళాకోవిదు లుండరు. ఒకచో నుండిన నుండనిండు. వారివాదము లొట్టి చొప్పబెండు లగును కాని, రస్సుల్లాలు కానేరవు.

స్నానసంధ్యాది మర్యాదాకలితుఁ డగుభక్తకవివరుని సరసలేఖినీ పావనకవితాధార కుండుస్టయిలు, ఉభయభాగప్రక్షాలనాదూరుఁ డగు నాంగ్లాచారకవిమార్తాండుని కవితకుఁ బట్టుపడుట యెట్లో తింకుచేయుఁడు. పైప్రశ్నల కేమి గాని, తెలుంగుపూఁబోఁడి జుట్టుముడికిని, కంబోడియాదూదిపిడికిని శైలిలోఁ దారతమ్యము లేదందురా? లేక కలదందురా? ఉన్నచో, వర్ణించి చూపుఁడు. చూతము మీకవితావెరైటీని (variety).

బాగుగా, పండి మ్రాకునుండి క్రిందఁబడిన రెండు ఎండుటాకులు కూడినచో ఫెళఫెళ నినదము చొప్పుకునుగాని, ముద్దుమాటల కలయిక యంగవలె స్వీటుబ్యూటీ (sweet beauty) పొడకట్టదుకదా! పెక్కుపంక్తులు చిత్రింప నేల. జరామృతుల దూరమొనర్చి, సప్తధాతురసముల సొంపును పెంపుచేసి, మనసును సలసల మరగింపఁజేయఁజాలు పీయూషరససోనల పానముచేయుటచేఁ, గైపెక్కి, నందనసుందరమందిరాంతమున బృందారబృందముల నడుమ పురందరుని ముందర మందహాససుందరవదనారవిందమునుండి పైకిలెగుచు భావకళాఫ్లేమ్సు (flames)

నిర్జరహృదయములకు హీ టెక్కింప, (heat) కాళ్లయందలి చిరిగజ్జియలకింకిణీసొండ్లు వియచ్చరజంపతీలతలకు యాశ్చర్యపల్లవముల తొడ్గింప, రింగున నాట్యరంగమున దిగి నర్తనముచేయు- యుంగరముంగురయగు డివైను లేడీడ్యాన్సుకును, (divine lady dance) కడుపాకలిని పూరితిగా మాన్పఁజాలని యరసోలెఁడు యవాగూ వాటరును గ్రోలి, శరీరనీరసముచే నూఁగాడుచు, తిండికై నడుసుగుంటలో దిగి, చిందులు ద్రొక్కు కూలియాలి వాలుకన్నుల భావకళా శైలికిని తారతమ్య ముండుట యొకవింతయా ?

కొంద ఱాంగ్లసారస్వతసాహిత్యసారపారావారమును దరించిన నవకోవిదులు మిల్టనుకవి మేటిపేరడైజులాస్టులో (Paradise Lost) చూపిన స్టయిలురమ్యతను, ఇప్పటియాంధ్రపొయిట్రీ (poetry)లోనికి దింపఁజూచుట యడియాసయే గాని, యుపయోగకారి కా దనుచున్నారు. మఱికొందఱు సాంస్క్రిట్టుస్కాలర్సు (Sanskrit scholars) కవిసార్వభౌముఁ డగుకాళిదాసవిబుధేంద్రుఁడు వర్ణించిన మబ్బుకబ్బములోని నాచురల్సొబగును, నవయవనకవనములోనికి దిగలాగుట రొంబకష్టమనుచున్నారు. వేఱుకొందఱు త్రిలింగులు తెనుంగుశ్రేనెకవితలోని నీటువెరైటీని (neat variety) వంగపొయిట్రీలోనికిఁ దేఁజూచుట వృథాత్రబు లనుచున్నారు.

పరికింప, పరమాణువులు మొదలు మహాగొప్పమాంటెనుపంక్తులవఱకును గలపదార్థం గుంపంతయు, శైలీవిలాసినీసౌభాగ్యకళాకాంతిసంపదతోఁ దనరారుచున్నది. ఈసృష్టిలో శైలిలేని నలుసుకూడఁ గన్పట్టదుకదా ! కావున శైలీవిలాసినీసొబగుభాగ్యము మైండుకుమాత్రము టచ్చగును (touch) గాని, మాటల కంటనేరదు. ఆంధ్రశైలీస్వీటుమరబత్తులో యింగ్లీషుస్టయిలువైను పోసినఁ జక్కనికాంబినేషన్ (combination) సమకూరునేమో ! అడాడా ! ఏమి. ఈశైలీగడబిడ. వడగాలికి టెండరు (tender) పల్లవములవలె రసికజనమానసకుందములు కందిపోవుచున్నవే.

అన్నలారా ! ప్రకృతము నూత్నత్రైలింగ్య కవితాకన్యకామం గళకాయమానవితానమునకు శీలశ్రీ కాంతికలితము లగు పదపారదగుళ్ల కాగుంభనములు ముఖ్యములు కాని, కేవలశైలీశైవాలతోరణ డికరేష న్సు (decorations) ముఖ్యములు కావు. ఇది నాయూహ. ఆపైని యాజు యూలైక్కు. (as you like) కాని, చక్కగా పూరించిన సారాయి వారిపూరంపుకుండలో సాలిగ్రామసంపుట ముంచినంతమాత్రాన దానికి తిరుతరవాణీసిరసారగౌరవము రానేర్చునే ? చప్పిడిచొప్పదంటుపదకదం బముల కావ్యంపుపేజీలలో స్టోరికరించినంతనే, ఆయది బాలరసాలసాల కోమలనవ్యకావ్యకన్యకాపేశలమేలిమేనును, పులకింపఁజేయఁగలదా !

స్వాతంత్ర్యజంఝూమారుతప్రేరితము లగునిర్లక్ష్యమబ్బులు చల రేగు యీాహల్యాణశకమున సాహిత్యనిబంధనబాధల సరకుసేయువా రె వ్వరు ? ఎవరి శైలి వారిది. హిందూముస్లీముశైలులు వేరువేరుగా భార తావనియందు ప్రవహించుట లేదా ? అట్లనే గ్రాంథికగ్రామ్యస్టయిల్సు కూడ వేరువేరుగా సాగవచ్చును కదా ! ఇందు కింత రంపేల. భావకు తాకట్టువస్తువులకువలె వాడుకొనఁగూడదనుకట్టుఁబాట్లు లేవుకదా? కవి తాకళకు కొళాయినీటికున్నట్లు కొలఁతమిాట ర్లుండఁదగునా? శాంతినక్ష త్రము సంసారికార్యమున కడ్డుదగులునట్లు శాస్త్రము కావ్యరమ్యతనడ్డు కొనఁగలదా ? విశాలహృదయులు, “ నీవ్యాసం, యీాజ్ వెరీ బ్యూటీ ఫుల్లు” (is very beautiful) అనుదు రనెడి మహాహోప్సుతో (hope) వ్రాసితిని. ఆపైని దయామయుని వి ష్షెట్లుండునో (wish).

ఇట్లు వ్రాయుటచే శైలీవిలాసినీశిరోజచిక్కుజాటల వివేకసువా సననూనెచే సంస్కరించి, సాపుసేయువ్యాపారమునకు నాభావము తెగే సెష్టులని యూహింపకుఁడు. నేనాసించునది కవితాకళాసువాసినీకేశపాశ శైలీమండనము కాని హాలేన్సలుముండనము మాత్రము కాదని విన్నవిం చుచున్నాను.

బ్రహ్మ విద్యా.

అడయారు విద్యాలయప్రకటితము. (సంపు-1 సంచిక-1)

అడయారులోని దివ్యజ్ఞానసమాజమువారి గ్రంథాలయమునఁ జాలవిలువ గల యముద్రితగ్రంథములు గలవు. ఆగ్రంథములఁ బ్రకటించుట కాస మాజమువా రీపత్రికను నెలకొల్పియున్నారు. ప్రథమసంచికయందు మాధవకృత మగు ఋగ్వేదభాష్యమును దేవస్వామిభాష్యసహితముగ నాశ్వలాయనగృహ్యసూత్రములును మొదలిడఁబడినవి. యోగోపనిషత్తు లాంగ్లభాషాంతరీకరణముతోఁ బ్రకటింపఁబడుచున్నవి. ఇవిగాక- అడయారువిద్యాలయ మెట్లు స్థాపింపఁబడినదో మొదట వివరింపఁబడినది. కల్కి యనుపదమును గూర్చి ఆటోశ్రేడరుగారిచే రచియింపఁబడిన విమర్శకవ్యాసమును దిఙ్నాగుని ప్రమాణసముచ్చయముపై లఘుటీకయుఁ గలవు. ప్రాచ్యవిజ్ఞానమును గూర్చి యిట్టి యమూల్యగ్రంథములఁ బ్రకటింపఁబూనిన దివ్యజ్ఞానసమాజమువారికి మనమందఱము కృతజ్ఞులమై యుండవలసియున్నది. ఈపత్రిక వార్షికమూల్యము రు 6/— సంవత్సరమునకు నాలుగుసంచికలు వెలువడును.

THE ADYAR LIBRARY BULLETIN Vol. I. Part I.

A very useful Bulletin called Brahma Vidya is now started under the auspices of the Theosophical Society, edited by Prof. C. Kunhan Raja M. A. D. Phil. (Oxon). Very many invaluable manuscripts have been collected by the society in the past and the society's attempt to bring forth this bulletin is an extremely laudable one. In the issue under review are commenced Madhava's commentary on Rgveda and Aswalayana's Grihya-sutras with the commentary of Devaswamin. An illuminating article from the pen of Prof. F. Otto Schrader attempts to give a derivaton of "Kalkin." We wish success to the publication of this journal and hope that all interested in Oriental Studies would encourage the same by becoming patrons and subscribers thereof. The Bulletin will be published in four parts per year and the annual subscription for the same is only Rs. 6.

ఆంధ్రసాహిత్యపరిషత్తు — ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురముమహారాజావారు; పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

కీ. శే. శ్రీ బొబ్బిలిమహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు-ఉయ్యూరు జమీందారువారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకసభావర్గము.

కార్యనిర్వాహకసభాధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు, బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

చింజమూరి వెంకన్న పంతులుగారు ఎం. ఏ.

—కార్యనిర్వాహకసభాసభ్యులు.—

దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయఁడుగారు, (కోశాధ్యక్షులు)

పెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ. "

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., ఎల్. టి.

దర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. యల్.

కళక్కి- వేంకట్రామయ్యగారు.

కేశవరపు కామరాజుగారు.

...కా వేంకటసుబ్బారావునాయఁడుగారు.

..శేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

..మగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారు.

..శ్వారిసెట్టి రం. బ్రహ్మారావునాయఁడుగారు.

శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని, రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమసంపుటము ముద్రితమై విక్రయమునకు సిద్ధముగా నున్నది. ఇందు, అకారము మొదలు, ఔకారమువఱకును గల యచ్చు లాదియందుఁ గల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁ గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నింటికంటె నిది సర్వవిధముల నుత్తమమైనది. ఈ భాగము శబ్దరత్నాకరములో 186 పుటలలో నిమిడినది. దీనినిబట్టి యీ రెండు నిఘంటువులకుఁ గల తారతమ్య మూహింపవచ్చును. ఈనిఘంటువునందు, సంస్కృతశబ్దములు పూర్వనిఘంటువు లన్నింటియందుకంటె మిక్కిలి యధికముగా నీయఁబడినవి. కావున సంస్కృతవిద్యార్థులకుఁ గూడ మిగుల నుపయోగకరముగా నుండును. ఇది యున్నచో సంస్కృతనిఘంటువు నపేక్ష యుండదు. ఆచ్ఛికపదములకుఁ గల యర్థభేదములఁ గనఁబఱిచి వానికిఁ బ్రమాణవాక్యములను బూర్వగ్రంథములనుండి విపులముగా నీయఁబడినవి. లభ్యమైనంతవఱకుఁ దెనుఁగుశబ్దములకు సంస్కృతద్రావిడాదిభాషలయందుఁ గల సజాతీయపదములు చూపఁబడినవి. కేవలము విడిశబ్దములే కాక సందర్భానుసారముగ సమస్తపదములు (Phrases)ను దానికిఁ గలయర్థములును బ్రయోగములును గూడ నీయఁబడినవి. జనకశబ్దములక్రింద జన్యశబ్దములు చూపఁబడినవి. ఏవిధముగఁ జూచిన నిది యిదివఱకున్న నిఘంటువు లన్నింటికంటె మిన్నయని మఱియొకసారి నిస్సంశయముగఁ జెప్పవచ్చును. దళసరికాగితములమీఁద నచ్చువేయఁబడినది. చక్కనియక్కరములు, తోలు, క్యాలికోలతో గట్టి బైండుచేయఁ బడినది. గిల్టు అక్షరములతోఁ బేరు గలదు. పుస్తకభాండాగారముల కిది యలంకారముగ నుండును. విద్యార్థులకు సహకారి. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకే గాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయునను తలంపుతో సాదాప్రతి వెల రు. 5 లు, ఆర్టు పేపరు ప్రతి రు. 7 లు, మాత్రమే నిర్ణయింపఁబడినది. రైలు, పోస్టువ్యయములు, కొనువారే భరింపవలయును. కావలసినవారు, కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్తు కార్యదర్శులకు వ్రాయఁగోరెదము.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works, Cocanada

